8518

CHARLES PHILIP BROWN

(1798-1884)

[A Biography of a British civilian in the Madras Presidency, who was also a Telugu Scholar]

BY

DR. KOTTAPALLI VIRABHADRA RAO
Dept. of Modern Indian Languages
University of Delhi,

ANDHRA PRADESH SAHITYA AKADEMI
HYDERABAD
1963

1000 Copies
March, 1963
Saka 1884

PRICE Rs. 5.00

Printed at
SHIVAJI PRESS
Secunderabad (A. P.)

సీ. పీ. బ్రౌన్

(1798 — 1884)

[19 వ శతాబ్దిలో ఆంధ్రభాషాభివృద్ధికై కృషిచేసిన 'కుంఫిణీ' ఉద్యోగి చరిత్ర]

రచయిత

కొత్తపల్లి వీరభద్రరావు



ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి

తిలక్ రోడ్, హైదరాబాదు.

1963

C. P. BROWN (1798 - 1884)

[*A Biography of a British Civilian in the Madras Presidency, who was also a Telugu scholar :*]

" నూర్లార్లు లెక్క చేయక
పేర్లెక్కిన విబుధవరులఁ బిలిపించుచు, వే
మూర్లర్థ మిచ్చు వితరణి
చార్లెసు ఫిలిప్పు బ్రౌను సాహెబు కరుణన్ "

—వాయువు

Author's address :
Dr. K. V. RAO
Dept. of Modern Indian Languages
University of Delhi
Delhi - 6 INDIA

Copies can be had from :
Secretary
Andhra Pradesh Sahitya Akademi
Tilak Road, Hyderabad (A. P.)



అకాడమి అధ్యక్షులు
డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారితో
గ్రంథకర్త
శ్రీ కొత్తపల్లి వీరభద్రరావు

To

Dr. B. GOPALA REDDI

President, Andhra Pradesh Sahitya Akademi

Union Minister of Information & Broadcasting

విషయసూచిక

ప్రకాశకుల విజ్ఞప్తి

భారతదేశములో ఆంగ్లేయ పరిపాలనముగూర్చి యిప్పుడు నిష్పక్షపాతముగా సమీక్షించుకొన్నచో మనకు కలిగిన నష్టాలతోపాటు కొన్ని లాభాలుకూడ కనుపించు చున్నవి. ఆంగ్లేయ సివిలియన్ అధికారులు మనదేశ భాషల నభ్యసించి వాని అభివృద్ధికై చేసిన కృషి యీ లాభాలలో గణనీయమైనది. ఈ కృషి మనదేశము నందలి అన్ని భాషలలోను కనుపించుచు భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదము గావించినది.

తెలుగు దేశము సదా సంస్మరించ వలసిన ఆంగ్లేయులు కొందరు మనకు కనుపించు చున్నారు. కృష్ణా గోదావరి నదీజలాల వినియోగానికి మార్గదర్శకుడై తెలుగు నేలను సుభిక్షము గావించుటకు చరిత్రాత్మకమైన కృషి గావించిన కాటన్‌తో పాటు ఆంధ్రదేశ చరిత్ర పరిశోధనకు పునాదులు వేసిన మెకంజీ ప్రభృతులు వీరిలో పేర్కొన దగినవారు. ఆంధ్రభాషకు నిఘంటువును, వ్యాకరణమును సమకూర్చి ఆంధ్ర సారస్వతములో ఉత్తమ గ్రంథాలను ప్రకటించి తెలుగు భాషను సుసంపన్నము గావించుటకు తమ అమూల్యమైన శక్తిని, కాలమును వినియోగించి ఆంధ్రులకు చిరస్మరణీయుడైన మహాపురుషుడు సి. పి. బ్రౌన్. ఈ మహాపురుషుని సమగ్రమైన జీవితచరిత్రను వ్రాయించవలెనని ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమి నిశ్చయించినది. తెనుగు సాహిత్యముపై ఆంగ్లభాషా ప్రభావమును సమగ్రముగా సమీక్షించిన శ్రీ కొత్తపల్లి వీరభద్రరావుగారు (ఎం. ఎ. పిహెచ్. డి. రీడర్, ఢిల్లీ విశ్వవిద్యాలయము) బ్రౌన్ చేసిన సాహిత్య సేవను గూర్చి గూడ సమగ్రమైన పరిశోధన గావించినారు. అకాడమి పక్షాన కోరిన వెంటనే శ్రీ వీరభద్రరావుగారు యీ గ్రంథ రచనకు పూనుకొని, దానిని యీ రూపములో ఆంధ్రావళికి అందించుటకు మాకు తోడ్పడినారు. వారికి అకాడమి పక్షాన కృతజ్ఞతానేక వందనములు. ఈ సంవత్సరము మేము ప్రకటించిన ఆంధ్రదేశ చారిత్రక భూగోళముతో పాటు, బ్రౌన్ జీవిత చరిత్ర ప్రచురణ కొరకు ఆర్థిక సహాయము గావించిన కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక వైజ్ఞానిక వ్యవహారాల శాఖకు అకాడమి పక్షాన ధన్యవాదములు. ఆంధ్ర మహాజనులు యీ గ్రంథమును ఆదరించగలరని విశ్వసించుచున్నాము.

హైదరాబాదు.
శోభకృతు-ఉగాది

దేవులపల్లి రామానుజరావు
కార్యదర్శి
ఆంధ్ర ప్రదేశ సాహిత్య అకాడమి.

ము న్ను డి

పది పండ్రెండు సంవత్సరముల క్రిందట నేను, 'తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము' అను విషయముపై పరిశోధన సాగించుచుండగా, సి. పి. బ్రౌను చరిత్ర వ్రాయవలెనను సంకల్పము కలిగినది. నాటినుండి వీలున్నప్పుడెల్ల, ఈ విషయముపై సామగ్రిని సేకరించుచుంటిని. నాటి కుపలభ్యమానమైన సామగ్రితో, 1961 లో 'బ్రౌన్ చరిత్ర' లిఖిత ప్రతి నొకదానిని సిద్ధముచేసి, దాని ముద్రణమునకై ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ వారి సహాయ్యము నర్థించితిని. ఇంతలో నేను, అమెరికాలోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయము (University of Wisconsin) వారి ఆహ్వానముపై, అచ్చటి 'ఇండియన్ స్టడీస్' (Indian Studies) లో తెలుగున కాచార్యునిగా పోవుట జరిగినది. పాశ్చాత్య దేశములలో లభించెడి అదనపు చరిత్ర సామగ్రితో, సి. పి. బ్రౌన్ చరిత్రను విపులీకరింప వచ్చునను తలంపుతో, లిఖిత ప్రతిని నాతో తీసికొనిపోయితిని. తరువాత కొంత కాలమునకు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ వారు, తామే ఈ గ్రంథము నచ్చొత్తింతుమని, నా నిర్ణయమునకై వ్రాసిరి. అకాడెమీవారి సాహిత్యసేవను ఎరింగియున్న నేను, వెంటనే అంగీకారము తెలిపి ; గ్రంథమును - క్రొత్తగా లభించిన సామగ్రితో విపులీకరింపుచు - తిరిగి వ్రాసితిని.

ఈ విపులీకరణమునకు కావలసిన చరిత్ర సామగ్రిని ; అమెరికాలోని వివిధ గ్రంథాలయముల నుండియు, ఐతిహాసిక సంఘములనుండియు, లండను నుండియు సేకరించితిని. అమెరికాలోని ముఖ్య గ్రంథాలయములలో - మిషనరీ రిసెర్చి లైబ్రరీ (Missionary Research Library, New York), పెన్సిల్వేనియా యూనివెర్సిటీ లైబ్రరీ (University of Pennsylvania Library, Philadelphia), న్యూయార్క్ పబ్లిక్ లైబ్రరీ (New York Public Library, New York), లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ (Library of Congress, Washington), అమెస్ లైబ్రరీ

(Ames Library of South Asia, St. Paul), ఏల్ కాలేజ్ లైబ్రరీ (Yale College Library), కోల్బీ కాలేజ్ లైబ్రరీ (Colby College Library, Waterville, Maine), కేలిఫోర్నియా యూనివెర్సిటీ లైబ్రరీ (University of California Library, Berkeley), విస్కాన్సిన్ స్టేట్ హిస్టారికల్ సొసైటీ లైబ్రరీ (Wisconsin State Historical Society Library, Madison) అనునవి చాల సాయపడినవి. లండనులోని రాయల్ ఏషియాటిక్ సొసైటీ (Royal Asiatic Society), ఇండియా ఆఫీస్ లైబ్రరీ (India Office Library), లండను యూనివెర్సిటీ లైబ్రరీల వలన చాల సామగ్రి సమకూరినది. వీనిలో కొన్నింటికి నేను స్వయముగా పోయి, విషయమును గ్రంథములనుండి ఎత్తి వ్రాసికొంటిని. మిగిలిన స్థలములనుండి పుస్తకములు ఎరువుగా వచ్చుటకు, నాకు మిక్కిలి సాయపడినది విస్కాన్సిన్ విశ్వవిద్యాలయముయొక్క, మెమోరియల్ లైబ్రరీ (Memorial Library) లోని ఇంటర్ లైబ్రరీలోన్ (Inter - Library Loan) శాఖ. విసుగు కొనకుండ, గౌరవమర్యాదలతో ఆ శాఖవారు నేనడిగిన ప్రతి పుస్తకమును - అక్కడ లేనిదానిని - పైనుండి 'ఎరువు' గా తెప్పించి యిచ్చిరి. వారికి నా కృతజ్ఞతలు.

బ్రౌనుదొర చిత్రపటమునకై చాల ప్రయత్నములు మనదేశమునుండియు,* విదేశములనుండియు చేసితిని. అనేక సంస్థలకు జాబులు వ్రాసితిని. బ్రౌనుదొర కుటుంబమువారితో సంబంధమున్న ఆనాటివారి వంశజులలో కొందరికి వ్రాసితిని. కాని లాభము లేకపోయినది. మనమిప్పు డాతని యశోమూర్తిని మాత్రమే చూడగలము.

ఈ రచన జరుగుచున్నప్పుడు, విస్కాన్సిన్ విశ్వవిద్యాలయములోని నా సహోపాధ్యాయులు, నా విద్యార్థులు చాల ప్రోత్సాహము చేయుచువచ్చిరి. వారికి నా కృతజ్ఞతలు.

ఇది ముద్రణభాగ్యము పొందుటకు కారణము ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడెమీ, కమక, అకాడెమీ సభ్యులకు, కార్యనిర్వాహక వర్గమునకు నా కృతజ్ఞతా పూర్వక వందనములు. ఇందు ముఖ్యముగా అకాడెమీ అధ్యక్షులైన డాక్టరు బెజవాడ

---

* ఈ ప్రయత్నముల వివరణ 'అనుబంధము'న కలదు.

గోపాలరెడ్డిగారిని, కార్యదర్శులైన శ్రీ దేవులపల్లి రామానుజరావుగారిని పేర్కొనవలసి యున్నది. శ్రీ రెడ్డిగారు సహజౌదార్యముతో, సహృదయతతో నా సాహిత్య వ్యాసంగమును ఆదరించుచున్నారు. వారికి నా కృతజ్ఞతాపూర్వక వందనములు. శ్రీ రామానుజరావుగారు, సానుభూతితో ఈ రచనను చూచి, నాకు చాల సాయము చేయుచున్నారు. వీరికి నా కృతజ్ఞతాపూర్వక వందనములు.

ఈ రచన పూర్తియగుటకు సమస్తవిధముల 'చేదోడు, వాదోడు'గా నున్నది, నా భార్య శ్రీమతి లలిత.

ఇంక ఈ రచననుగూర్చి కొంత చెప్పవలసియున్నది. ఇది కేవలము జీవిత చరిత్రకాదు. ఇందు బ్రౌనుదొరయొక్క సాహిత్య జీవితమునకు ప్రాముఖ్య మధికము. కనుక, ఆతని జీవితములోని సామాన్య విషయము లిందు విపులముగా వర్ణితములు కాలేదు. తెలుగు ప్రజలకు, తెలుగు భాషా సాహిత్యములకు; బ్రౌనుదొరతో సంబంధమున్నంతవరకు ఇందు విపులముగా విషయ వివరణ కలదు. సాధ్యమైనంత వరకు ఆధార రహితమైన విషయము చెప్పరాదని తలంచుటచే; విషయ వివరణ మున్నచోట ఆధారములును - అవి ఆంగ్లములో నున్నను - విపులముగా ఉల్లేఖింపబడినవి. మూలములను తెలిసికొననెంచు పరిశోధకుల కివి ఆవశ్యకములుగదా! ఇంగ్లీషులోని ఆధారములను తెలుగు చేయునప్పుడు, భావానువాదమే చేయుట జరిగినది. ప్రాసంగికములైన ఆధారములు పునరుక్తమగుటయు కలదు. అన్వయ కాఠిన్యము లేకుండుటకై ఈ మార్గ మవలంబింపబడినది. ఇందు విషయ విభాగమునకు ప్రాముఖ్య మధికమగుటచే, అధ్యాయములు ఒక్కొక్కచోట కాలక్రమానుసారముగ నుండకపోవుటయు కలదు. బ్రౌనుదొర కృషిని కేంద్రముగా విడుకొని, నాటి రాజకీయ సామాజిక పరిస్థితుల చిత్రణమును కొంత చేసితిని. బ్రౌనుదొర యొక్క వ్యక్తిత్వమును, ఆతని కృషియొక్క వైశిష్ట్యమును పూర్ణముగా అర్థముచేసికొనుటకు ఆయా పరిస్థితులు పృష్ఠభాగముగ సాయపడునని తలంచుటయే ఇందులకు కారణము. బ్రౌనుదొరకు, ఆతని తండ్రికి, మనయందున్న సదభిప్రాయములతో బాటు, దురభిప్రాయములును కొన్ని కలవు. సత్యదృష్టితో వానినికూడ వివరించితిని. గుణదోష విచారణ దృష్టిలో పెట్టుకొనలేదు. తెలుగు తెలియని వారి చేతులలో ఈ పుస్తక మొకవేళ పడినచో కలరూపు కొంత తెలియుటకు పనికి వచ్చునను దృష్టితో, బ్రౌనుదొర సాహిత్య కృషినిగూర్చి లఘువుగా ఆంగ్లములో వ్రాసి ఇందు చేర్చితిని.

వివిధదేశముల, భిన్నజాతుల ప్రజలనడుమ సుహృద్భావము, సామరస్యము పెంపొందవలసిన ఈ దినములలో; తన మాతృభాషకాని, ఇంకొక ప్రజలభాషను ప్రేమించి, దాని అభివృద్ధికి పాటుబడిన పాశ్చాత్యుడైన బ్రౌను చరిత్ర మనకు మార్గదర్శకమగును గాక।

ఈ రచన ఆంధ్ర సహృదయుల ఆమోదమును పొందగలదని నా తలంపు.

కొత్తపల్లి వీరభద్రరావు

C. P. Brown and his Literary Pursuits.

"To rivive the literature of a language was an arduous task for one man and he a foreigner"

— C. P. Brown.

Telugu literature was "just glimmering in the socket", and C. P. Brown relumed its light with the promethean heat of his ardour and sacrifice. He did it single handed and accomplished something remarkable in the manner of Dr. Johnson who compiled his famous dictionary single-handed.

Brown successfully battled against native pedantry and prejudice, against the initial difficulties of mastering a foreign language, against the dishonesty of his own countrymen, and the apathy of the College Board, against the professional jealousy of rivals; bore cheerfully the orb of official duties without neglecting his research, stuck to his Telugu studies despite multifarious activities and pursuits, and remained contendedly poor. "Want of leisure, so often lamented in India", he says, "usually denotes want of inclination. I have always had leisure", only a person with undeviating will to create opportunities for himself for study could have remarked so hopefully.

Referring to the rough sketch of the English — Telugu Dictionary he says, "This work may render English literature accessible to all the Hindus who fill the Indian Peninsula. I did not labour for one tribe alone". But, he did labour and do yeoman service for one tribe - the Telugu - speaking people who are now, according to the census, next only to the Hindi-speaking people in numbers in India. Whether the native pandits knew anything about Brown or not, they could not ignore his dictionaries. It is no exaggeration to say that every dictionary published after

Brown's dictionaries, drew its inspiration to some extent, and meterial to a large extent from his dictionaries. Practically every Telugu classical poem, now read with delight by the Telugu people, was copied on good paper from the old palm - leaf manuscript at Brown's instance and commented upon by his pandits at his expense. He spent his money and used his influence as an officer of the East India Company to collect manuscripts from remote corners of the Telugu Country. He had in his pay, "....ten to twenty......employed in transcribing native authors in preparing correct editions, in framing indexes and commentaries" Brown's works may be superseded by the works of Telugu scholars of succeeding generations, like the dictionary of Dr. Johnson by the great Oxford volumes of the New Dictionary, but they remain as unfading monuments to a great man of letters. And more than that: his dictionaries are still usable with great profit.

A character in Eliots play 'The family Reunion' observes ;

"And people to whom nothing has ever happened.
Cannot understand the unimportance of events"

There was nothing exciting about Brown's life. He began his career at Cuddapah and then continued working in various capacities in Judicial and Revenue departments of the East India Company in the Madras Presidency for over thirty five years, before leaving to England in 1855 on health grounds. Most of his time in India was spent in the Telugu area which gave him an opportunity to study and appreciate the Telugu people and their literature. After completing his services in India, he accepted a professorship of Telugu in the London University, and engaged himself in Telugu Studies till he died in 1884. Very few civil servants, then or now, can point to a life consumed in great undertakings, apart from the wooden mechanical round of officialdom. But those were spacious days and there were civil servants who were crusaders for a cause.

Early Training

Brown's father, Rev. David Brown (1763-1812) was a well-known figure in the Christian circles at Calcutta. He was for sometime Provost at Fort William College and a Chaplain to the

Brigade stationed there. In the words of a contemporary : With the Society for promoting Christian knowledge, he nearly began his career of ministerial labour; with the British and Foriegn Bible Society, he closed it". He was a close friend of all the distinguished missionaries who visited Calcutta in those days, and received almost all of them as a host when they first arrived in Bengal. He was a scholar himself and knew many Indian languages. It was his desire to give to his children the same bent of mind. "He intended they should be well grounded in the languages". In the words of his son Charles Philip Brown : He wished to give us a learned education : We were taught the elements (and little more) of Hebrew and Syriac, Arabic and Persian, Greek and Latin." This was the home atmosphere of Charles Philip Brown who lateron distinguished himself as a great scholar in many Indian and European languages, and particularly Telugu.

Charles Philip Brown was born in Calcutta in the year 1798 when his father was at the zenith of his popularity and fame as a scholar and as a good Christian, among the European people at Calcutta, C. P. Brown was in India till his father's death in 1812, and later when his family moved to London was educated at Haileybury to take up service in the East India Company. He returned to India in 1817 and landed at Madras to take up a job in the civil service. Almost at the same time, his two brothers were placed in the Bengal Civil Service. It is a matter for 'curious' reflection that he never heard of Telugu before he came to Madras.

His final examination took place in the presence of Sir Thomas Munro who was then the Governor of Madras. He exhorted the Junior Civil Servants to learn the languages of the people to enable the officers to understand the people of the Country and their problems, better. This impressed C. P. Brown who began studying Telugu earnestly. His first appointment at Cuddapah under one Mr. Hunbury who spoke Telugu fluently, strengthened his resolve. "Impelled by zeal as well as necessity, in two years....", he became very fluent in Telugu and excelled Mr. Hunbury in Telugu scholarship. But it was only from the time he was in Masulipatam that he began acquiring real taste for Telugu literature and deep scholarship in the language. He says of this thus : "In 1824 when I already talked Telugu easily, I

was induced to commence a regular study of some Telugu poems".

Brown has some interesting observations to make about the pedantry of the learned native instructors. All that was ordinary, natural and in daily use, he writes, they despised, one of his tutors made him break his shins on a crabbed treatise on Telugu grammar. The pandits placed emphasis on "learning by rote". We hear it remarked even today that the pandits are amazing instances of a type of scholarship which has amazing demerits also. Brown mentions an assistant who was an aged poet, who spent his youth in Benares and was quite familiar with Sanskrit grammar but was helpless about problems of syntax in his mother tongue. It is sometimes observed that fine Greek scholars are not equally fine writers in English.

Unhelpful Commentaries

When Brown began studying the Telugu classics the commentaries that were available did not help him much because they were just pegs for the critics to hang their noisy erudition on. But some of them applied to him for instruction and liked Robinson Crusoe, the Pilgrims' Progress and the Bible. At the desire of Mr. Wilson, he undertook to write an explanation of the Yoga Sastra. But no two books agreed and no two readers gave the same interpretation. "So I dismissed my Guru", he remarks, reminding one of what Chesterfield's mystagogue thought of the herald. "I find this silly fellow does not understand his own silly trade".

On one occasion a learned assistant mystified Brown by giving him several meanings of a difficult word each contradicting the other and when remonstrated with, replied; "Perhaps the word in question is unknown to me or I recollect no equivalent". When Brown was studying 'Ramastavarajam', the pandit, failing to explain a mystical passage and unheeding Brown's advice to give it up, turned up a week later with a trumped-up commentary unrelated to the text.

In the course of thus equipping himself he made an excellent observation, particularly interesting to a student of language. Language is primarily what is spoken; literature is what is written. Sounds stand for ideas and letters represent sounds; thus they are

at a second remove from the real thing. This was what he said; "Books alone will not teach the living language. I used the everyday dialect in the Police Office. There cannot be a better school. Whenever I had a conversation with a plaintiff, witness or prisoner, with a learned native judge, or an ignorant menial; everyone became my teacher for the time".

Though he did not spare the vain pedantry of the pandits, he is not without a word of appreciation. "I discovered some excellent scholars, poets, grammarians and critics, half of whose learning I never attained, living in poverty mere mendicants and they were glad to be thus employed on wages as moderate as those we pay to our menial servants".

If we turn to his labours in rescuing Telugu classics and publishing them or compiling his own famous dictionary or grammar or his translation of the Bible or his study of Hindu chronology, we notice how he started with a scratch and piled Ossa on Pelion of achievement. In this connection we have to note two things:

(1) His method of deciding the texts (such a vexing problem in the study of Shakespeare); and (2) the innovations brought by him in actually printing the Telugu script.

Printing Problems

Two long extracts from his writings reveal to us his methodical and scientific bibliographical procedure and his keen awareness of the problems involved in printing.

In his great undertaking, it is imperative to notice, he was hampered by the prejudices of the pandits and the ignorance of his countrymen. He found that "the Hindus are jealous of lending manuscripts and are shocked at the idea of selling them; but when they find us punctual in restoring volumes lent, they will freely aid us". He wrote letters to distant villages for manuscripts and secured them through gentle persuasion. He came to know that the Hindus regarded the printing of their authors a profanation. Such were the hurdles.

The way in which he settled the text of a classic is interesting. "Before studying a poem I had it copied in a clear hand, on

English paper, numbering the verses to facilitate reference. The manuscripts were full of errors. My learned assistants adjusted them by guess as they went along; but having read of the processes used by Lambinus, Erasmus, Heinsius, Casanbon, Kennicott and other restorers of learning, I followed their example so as to elicit an authentic text". Telugu and Tamil poems were then being published by the Madras College Board. But the Board could not print them without errors and this state of affairs continued for 20 years. The Board failed, in the words of Brown, because "every manuscript was faulty, and the members were not aware of the methods whereby the learned in Italy and Germany had elicited a pure Greek text out of defective manuscripts; just as a judge frames a decree out of conflicting evidence." Brown deviced a plan to tackle the problem and it was this :

"I first had a copy made from any manuscript of tolerable accuracy, the alternate pages being left blank, and the verses duly numbered; then the volume was bound. I collected twelve or fifteen other manuscripts (few of them complete), lent me by various natives. A clerk sat with the newly-written copy ready : and before him were two each having charge of five or six manuscripts, the oldest I could discover. Three professors sat by, masters of grammar and prosody, both Sanskrit and Telugu; but the others knew only their mother tongue. Each assistant in turn read a stanza, which thus was recited ten or twelve times; the scribe recorded every deviation; the pandits formed their judgements on each line, and then one of them taking the blotted copy, selected the pure text, and dictated it to a reader".

Scientific Attitude

Brown took such pains to get a correct text of our famous poem 'Manucharitra'. Just as in days of old Krishnaraya presided over scholars' meetings to find the merit of a great work, Brown in his days presided over scholars' disputations to renovate a great book. We find in all such things the scientific attitude of the Westerner operating amidst difficult oriental conditions.

The following extract of his shows the innovations he introduced in printing. "In those days Telugu printing was tedious because the (crara) letter 'R' was shaped as a cup containing

another letter. ఱ To remedy this I invented two substitutes, one resembling a rectangle-like "L" ఱ the other like the numeral "I". ఱ The compositors found that this contrivance removed the difficulty. Numerals of pages, running titles, printers' stops, divisions of chapters, and (in a slight degree), spaces between words, all these and other innovations are coming more and more into vogue, as I perceive in the Telugu volumes printed in 1860, and 1870.

"The Hindus read their national poems with delight : yet the printing of their authors was regarded as a profanation. I knew that this literature would never flourish until the book-sellers took it up as a profitable business. I now see my advice is followed, and in 1866 the Telugu printing trade is as fairly established as the Bengali was eighty years before, and the Tamil earlier still."

All this was a labour of love. He was not the richer by a penny. His books never brought him money. "By some I lost the money I expended", he says cheerfully, "but I looked for this result and was satisfied." His passion for collecting Telugu and Sanskrit manuscripts was so great that there were always ten to twenty men in his pay engaged in transcribing authors, in preparing correct editions, in framing indexes and commentaries.

Even when he was on Government furlough, the visits, jaunts, sightseeing and tours left him daily leisure which he spent on his dictionary and grammar. "To benefit the Hindus", he observes, "was always my primary object. My leisure for these pursuits was chiefly between five and ten in the morning, six days every week". It is not surprising if the people with whom he worked, remarked that Brown had the Bible, Sahakespeare, and Milton by heart. And they were engaged in three separate sets under his roof which people called "Brown's College".

These labours were sometimes defeated by ignorance. For instance the Bible Society-Committee rejected the first specimens which he prepared because the members knew nothing of Telugu. Referring to the purge of the system of college examination, he says that his style in Telugu teaching (as also in the dictionary and the grammar) was considered too high; others blamed it as too low and draws the quaint and admirable conclusion : so probably it was right. I disregarded idle cavil and every diligent student

found in me a true friend". He prevailed on the Board to permit native tutors to sit by while he examined the candidates. This publicity put an end to slanders about his austerity.

He opened free schools—two at Cuddopah (Kadapa), two at Masulipatam and one at Madras. They were conducted for seven years well and later handed over to the Rev. Christian Arulapen because of his inability to superintend their working.

His labours were not confined to Telugu alone or to classics like Vemana. He caused a new and complete edition to be prepared of 'Sauda', the best poet in Hindustani and presented the copy to the India House library. In February 1830 he printed in Madras a statement in a newspaper regarding trade which he discovered twenty years later in an American edition of Miss Robert's *Characteristics of Hindustan.* He was busy about a Dictionary of Mixed Telugu, explaining the modern phrases, chiefly Arabic. In this the Telugu alphabet is used. In a fourth volume, called the Zillah Dictionary, he gives in the English characters all the words that occur in the 'zillah business' in India.

He did all this without mixing with Hindus. For such social gatherings, perhaps, he had no time. He had few acquaintances and was rarely visited by Indians. His pluralism might have, to a considerable extent, hampered his activities, though he explicitly tells us that he had always leisure. He held the office of the Post-Master General, was Telugu translator to the Government after Morris' resignation, was nominated member of the Council of Education, Government Director of the Madras Bank and the Curator of Manuscripts in the Madras College Library. Later, when invited, he accepted Professorship of Telugu in the London University.

The surprise is that he did so much and failed so little. He does not complain against his duties, as Arnold does that his official duties were "a dance with death". Brown reminds one of an Elizabethan – in his daring, achievement, multiplicity of interests and a buccaneering raid on the argosis of the mind in the unchartered seas of a foreign tongue. The legacy of Brown to Andhras is "what he might have done". What he did – a foreigner – is a pointer and an exhortation and perhaps an accusing finger. "The

undone vast" is a richer legacy and a greater responsibility entrusted to all lovers of Telugu literature.

The achievement of Brown, in spite of 'vexatious' failures, can be summed up in his own words, which have the least savour of exaggeration. "I have done what I could to awaken the Telugus to the advantages of printing and after more than twenty years' exhortation they are following my leading. When I began these tasks, Telugu literature was dying out......The Madras College, founded in 1813, preserved a little spark, but the pandits expressed to me their grief that the ruling powers regarded them as useless pensioners. The ancient Telugu classics were in a deplorable state ; like that of Greek and Latin authors before the invention of printing, but a version made in my house grounded on a collation of manuscripts has successfully reproduced the leading Telugu poems in a pure and complete state. These have been printed and to these are added many Sanskrit volumes in the Telugu character. With these facilities I think Telugu will no longer be considered the most difficult language in India".

He had the genuine scholar's humility. "Certainly I have printed a good deal but I perceive in every page things which I could amend", he says He had tolerance and sympathetic understanding. He removed an attack on Hinduism when he was printing 'Nistara Ratnakaram' – a short account of Christianity in Telugu metre – and reflects admirably : "The Apostles taught Christianity without reviling idols. Why should not modern teachers imitate this courteous method ?" – a remark which demands daily practice by the fanatics of any religion or of any – doxy.

Throughout his life he preferred "the European method of study". Thus C. P. Brown was the first man, and perhaps the only notable foreigner, who paved the way for "the European method of study" in Andhra for subsequent generations of writers and critics to follow.

పూర్వరంగము : సామాజిక రాజకీయ పరిస్థితులు

భారతదేశ చరిత్రలో అత్యంత ప్రాముఖ్యముగల కాలమున 'బ్రౌను కుటుంబము', మనదేశముతో సంబంధము కలిగియుండెను. ఛార్లెసు ఫిలిప్పు బ్రౌను (Charles Philip Brown) తండ్రియైన రివరెండు డేవిడ్ బ్రౌను (Reverend David Brown) 1786 లో మనదేశమునకు వచ్చి (కలకత్తా. వంగరాష్ట్రము), 1812 లో ఇచ్చటనే చనిపోవువరకు, తన కృషిని కొనసాగించెను. కుమారుడైన బ్రౌనుదొర 1798 లో కలకత్తాలో పుట్టిపెరిగెను. తండ్రి మరణానంతర మాతడు విద్యాభ్యాసమునకై ఇంగ్లండు వెళ్ళినను; 1817 లో మనదేశమునకు తిరిగి వచ్చి (మద్రాసు రాష్ట్రము) న నాటినుండి 1855 లో స్వదేశమునకు తిరిగిపోవువరకు ప్రత్యక్షముగను, తరువాత 1884 లో చనిపోవువరకు పరోక్షముగను మనదేశముతో సంబంధము కలిగియుండెను. ఈ విధముగా 'బ్రౌను కుటుంబము', ఇంచుమించు ఒక నూరు సంవత్సరములు (1786-1884) మనదేశముతో - ముఖ్యముగా వంగ మద్రాసు రాష్ట్రములతో - సంబంధముకలదై యుండెను. ఈ కాలము, ఇంగ్లండు భారతదేశముల చరిత్రలో విశేషప్రాముఖ్యము గలది. ఈ కాలముననే, ఈస్ట్ ఇండియా కంపెనీ (The East India Company) మనదేశములో సామ్రాజ్యమును స్థాపించి, అత్యున్నత స్థానమును ఇంగ్లండునందును పొంది; 1857 తరువాత కాలగతి నొందుటయు జరిగినది. 1855 వరకు మనదేశమున కంపెనీ ఉద్యోగిగా వ్యవహరించిన ఛార్లెసు ఫిలిప్పు బ్రౌను, కంపెనీయొక్క ఉచ్చస్థితియందు మన దేశమున నుండెను. ఆతని తండ్రి, కంపెనీకి వంగరాష్ట్రము వశమైన (ప్లాసీ యుద్ధము - 1757) తరువాత మనదేశమునకు వచ్చి, కంపెనీ జయించిన భారత భాగమున విశృంఖలముగ, ఉద్యోగులు విహరించుచున్న దినములలో నుండెను. నాటికింకను భారతదేశము పూర్తిగా కంపెనీకి లోబడకున్నను, అట్లు జరుగునను విషయమున సంశయమెవరికిని లేదు. కొడుకు కాలమునాటికి కంపెనీ ప్రభుత్వము సుస్థిరమగుటయే గాక, పరిపాలనమును కొంతవరకు క్రమబద్ధముగ నుండెను. కనుక, నాటి సాంఘిక రాజకీయ పరిస్థితులను గమనింపనిచో, ఈ ఇద్దరి - ముఖ్యముగా ఛార్లెసు ఫిలిప్పు బ్రౌను యొక్క - వ్యక్తిత్వములు, విశిష్టగుణములు,

మనకు పూర్ణముగా అవగతముకావు. కుమారుడైన బ్రౌను దొరయొక్క ప్రత్యేకత, ఆతని భాషా కృషియొక్క ప్రముఖత, మనకు – ఈ పరిశీలనములేని నాడు – గోచరించుట కష్టము. గోచరించినను, ఆతని కృషిని పూర్ణముగా మెచ్చుకొనలేక పోయెదము. ఎట్టి పరిస్థితులలో ఆతడు, ఎంతటి కృషిచేసెనో తెలిసికొనిననాడు; ఆతని కృషియొక్క గొప్పదనము ఇనుమడించును : కనుక, ఈ పరిస్థితుల పరిశీలనము, ఆతని కృషియొక్క చిత్రణమునకు మంచినేపథ్యము (Background) కాగలదు. ఇట మనము పరిశీలింపవలసినవి (1) కంపెనీ ఏర్పడునాటికి పాశ్చాత్య దేశముల – ముఖ్యముగా ఇంగ్లండుదేశము యొక్క – పరిస్థితి, (2) భారత దేశము యొక్క స్థితి , (3) భారతదేశములో ఇంగ్లీషువారి పరిస్థితి – అనునవి, ఈ మూడు విభాగములును పరస్పర సంబంధము లేనివి కావు. వీనికి పరస్పరము సంబంధముండుటయే గాక, ఒక దానిపై నొకటి ఆధారపడియున్నది కూడ.

పాశ్చాత్య దేశము లన్నియు, ఇంచుమించుగా, నాలుగు అవస్థా భేదములలో తమ తమ రాజకీయ సామాజిక జీవితములను నడుపుకొన్నవి. గ్రీకు–రోమను కాలమున, యూరపు నాగరకతా సంస్కృతులకు నగరము కేంద్రము. దీని చుట్టు ఆనాటి జన జీవితము గూడు కట్టుకొని యుండెను. ఈ వ్యవస్థ సుమారు పండ్రెండు వందల సంవత్సరములు (800 B. C. నుండి 400 A. D. వరకు) శక్తి మంత ముగ నుండెను. రెండవ అవస్థ జాతులుగా యూరపు వాసులు, ప్రభుత్వములను ఏర్పాటు చేసినది. ఇది నాలుగు వందల సంవత్సరములు మాత్రమే (500 A. D. నుండి 900 A. D. వరకు) తన ప్రభావమును చూపగలిగెను. మూడవది ఫ్యూడలు అవస్థ. ఇది తొమ్మిదవ శతాబ్దిలో ప్రారంభమై, పరిణామములను పొంది పదుమూడవ శతాబ్ది నాటికి పూర్ణవికాసమును పొందెను. పదుమూడవ శతాబ్ది నుండి, యూరపులోని ప్రజలు ఫ్యూడలు వ్యవస్థ నుండి క్రమపరిణామము పొందుచు స్వతంత్ర రాజ్యములను ఏర్పరచుకొనిరి. ఇది క్రమముగా వ్యాపారము అధికమగుటకు అవకాశములు కల్పించెను. వాణిజ్య రాజ్యములుగ దేశములు మార్పును పొందుట మొదలిడెను. ఈ మార్పులు క్రమక్రమముగ, పారిశ్రామిక విప్లవమునకు దారి తీసెను. ఈ విప్లవముతో, ఫ్యూడలు వ్యవస్థ అడుగంటెను. ఈ నాశనము, ఒక్కొక్క దేశములో ఒక్కొక్క శతాబ్దిలో జరిగినది. ఇంగ్లండులో ఇది పదునేడవ శతాబ్దిలో, ఫ్రాన్సులో పదునెనిమిదవ శతాబ్ది తుదను, జర్మనీ రష్యాలలో ఇంకను తరువాతను; ఈ వ్యవస్థలో మార్పు వచ్చెను. ఈ విధముగా

రివరెండ్ డేవిడ్‌బౌగ్రిన్, పదునెనిమిదవ శతాబ్ది తుదను మన దేశములో అడుగు పెట్టు నాటికి, ఇంగ్లండు పారిశ్రామిక వ్యవస్థకు మారుచు; తాను ఉత్పత్తి చేయు చున్న సరకులను అమ్ముటకు వెనుకబడిన దేశములను, ముడిపదార్థములు చవుకగా లభించు దేశములను; తన ప్రభావములోనికి, అధికారములోనికి, తెచ్చుకొను చుండెను. భారతదేశములో అప్పటికప్పుడే; మిగిలిన పాశ్చాత్య వాణిజ్య సంఘ ములు రంగములో నుండి తప్పు కొనుటయు, ఈస్ట్ ఇండియా కంపెనీ ఏకైక పాశ్చాత్య వాణిజ్య సంఘ మగుటయేగాక, భారతీయ రాజకీయములలో ప్రముఖ పాత్ర వహించుటయు జరిగినది.

ఇంగ్లండునకు ఇటు ఇండియా, అటు అమెరికా (1776 వరకు); తన సరకుల నమ్ముకొనుటకు లభించుటతోడనే, వాణిజ్య రంగమున విజృంభించెను. దానితో వర్తకుల ప్రభావము 'ఇంటా–బయటా'కూడ అధికమైనది. ఈ వర్తకులకు రాజకీయ బలము కూడ లభించుటతోడనే; వెనుకబడిన వారిని కొల్లగొట్టుట – స్వదేశమునను, పరదేశములలోను సమముగా సాగినది. అప్పుడప్పుడు మతము దీనికి 'చేదోడు–వాదోడు'గా నుండుటయు జరిగినది.

నాడు, భారతదేశములోని పరిస్థితులును విషమముగనే యుండెను. మొగలు చక్రవర్తి ఔరంగజేబు మృతి తరువాత (1707), మొగలు చక్రవర్తుల ప్రభుత్వము నిస్సారమైన అంతఃకలహములకులోనై; దేశమునుగాని ప్రజలను గాని రక్షింపగలుగు స్థితిలో లేదు. సామంతు లందరు ఇంచుమించుగా స్వతంత్రుల వలె మెలంగజొచ్చిరి. దక్షిణమున, పశ్చిమమున, మొగలు చక్రవర్తుల ప్రభావము నామమాత్రమైనది. వంగ దేశములో 'దివాను'లుగా ఉన్న వారందరు క్రమక్రమ ముగా స్వతంత్రులై, మొగలు చక్రవర్తులకు పేరునకు మాత్రము 'కప్పము' చెల్లించుచుండిరి. ఉత్తర దేశము ఆఫ్గనుల దండయాత్రలలో నలిగిపోవుచుండెను. ఈ పరిస్థితులలో వంగ దేశమునకూడ, నవాబైన ఆలీవర్దీఖాన్ మృతి (1756) తో, అరాజకము ప్రబలునట్లుండెను. ఆతని మనుమడైన సిరాజిద్దౌలా, అనుభవము లేని యువకుడగుటయు, పరిస్థితులను మెరుగుచేయ లేదు. వంగ దేశమున–కొంత వరకు భారతదేశ మందంతటను–ఇంగ్లీషువారు ప్రబలులగుటకు తగిన వాతావరణ మంతయు ఇట్లు సుముఖముగా నుండెను. ఇది 1756 నాటి స్థితి. 1757లో ప్లాసీ యుద్ధముతో చరిత్ర అంతయు తారు మారైనది.

ఔరంగజేబు నెదుర్కొని దెబ్బతిన్న కంపెనీ వారు, తగిన అదను చూచి దెబ్బతీయవలెనని పొంచి యుండుటచే; సిరాజిద్దౌలా నవాబగుటతోడనే కార్యరంగమునకు దిగిరి. అప్పటి కప్పుడే క్లైవు మద్రాసులో ప్రముఖుడై వంగ దేశములోని ఇంగ్లీషు వారికి, నవాబు నెదుర్కొను విషయమున సాయము చేయ గలిగి యుండెను. క్లైవు మద్రాసు సేనతో వంగదేశమున అడుగిడుటతోడనే, పరిస్థితులు విషమించెను. ఒకప్పుడు మొగలు చక్రవర్తికి "పాదరేణువు"ను నేనని, వంగ దేశములో గల ఇంగ్లీషుస్థావరముల గవర్నరు జాన్ రసెల్ వ్రాయవలసి వచ్చెను.[1] అట్టి కంపెనీవారు, ఇరువది ముప్పది సంవత్సరములలో దేశమున ప్రబలులగుట జరిగినది. దక్కనులో జయములను పొందిన క్లైవు, వాట్సన్‌లు; ఆ విజయ గర్వముతో 'సిరాజిద్దౌలా'కు వ్రాసిన లేఖలు నాటి వంగదేశ స్థితిని మన కనుల ఎదుట పెట్టగలవు.[2]

ప్లాసీ యుద్ధములో సిరాజిద్దౌలా ఓడిపోయెను. ఇంగ్లీషు వారికి ఒక్కసారిగా స్వర్ణఖనియైన వంగదేశము వశమయ్యెను. ప్లాసీ యుద్ధములో నవాబు ఓడిపోవుటకు; అంతఃకలహములు, అనైక్యము కారణములు. ప్లాసీ యుద్ధముతో

---

1. "....the supplication of John Russell who is as the minutest grain of sand and whose forehead is the tip of his footstool who is absolute monarch and prop of the Universe.." (British India, its Races and its History by J. M. Ludlow; Cambridge, 1858. Vol. I; Page—139.)

2. క్లైవు నవాబున కిట్లు వ్రాసెను:– "Your Excellency will hear from others what force is come to Bengal. Such a force was never seen before in your province. When your Excellency comes to hear all those things and to consider seriously of them I hope you will have so great a regard for yourself, for us, and for the trade of your province, as to give the company full satisfaction for all the losses they sustained", (Bengal in 1756-57 by S. C. Hill, Vol II, Page - 73.)

వాట్సన్ వ్రాసిన లేఖలోని భాగము:--"I will kindle such a flame in your counrry as all the water in the Ganges shall not be able to extinguish". (Ibidem)

ఇంగ్లీషు వారికి అధికారము హస్తగతమయ్యెను.[3] బక్సారు (1764) యుద్ధముతో దేశమున హక్కులు సంక్రమించెను. మొగలు చక్రవర్తి ఇచ్చిన ఫర్మానాతో కంపెనీ వారికి–బీహారు, బెంగాలు, ఒరిస్సా రాష్ట్రములలో 'దివాని' హక్కులు వచ్చెను.

పరిపాలన, కంపెనీ హస్తగతమగు నాటికి దేశీయమైన పరిపాలనయు బాగుగా లేదు. నవాబు యొక్క అధికారి వర్గము ప్రజలను పీడించి డబ్బు గుంజు టయు, దానిని విలాసములకై వెచ్చించుటయు, ఆదర్శములుగా కలిగి యుండెను. వారికి నైతిక భీతిగాని, న్యాయదృష్టిగాని లేవు. మతమును వారును పేద వారిని కొల్లగొట్టుటకై వాడిరి. కనుక ప్రజలు జాతీయ దృష్టితో నవాబు వెనుక నిలువలేదు[4]. స్వార్థపరులైన సేనానులు ఆపత్కాలమున యుద్ధ విముఖు లగుటయు కలదు.

భారతీయ సమాజము కూడ హీనస్థితిలోనే యుండెను. కులమత కక్షలు సామూహిక జీవితము ప్రజలకు లేకుండ చేసెను. సంఘములో ఉన్నత కక్ష్యలలో ఉన్నవారు, తమ విజ్ఞానమును సామాన్య ప్రజలతో పంచుకొనక, వారికి దూరముగా నుండిరి. సామాన్య ప్రజలు సమస్తములైన మూఢ విశ్వాసములతో మునిగి తేలు చుండిరి. దేశమంతయు ఒకటి, మన మందరము దేశ క్షేమమునకై కలిసి పని చేయవలెను–అను భావము ప్రజలలో వ్యాపించ లేదు. సమాజ వ్యవస్థయే చీలికలను పెంపొందించు నట్లుండెను.

కంపెనీ ఉద్యోగులు కూడ ఏమంత ఉన్నత నైతిక జీవనము కలవారు కాకున్నను, వారి సేనలును అంత ఎక్కువగా సామరస్యము కలవి కాకపోయినను–

---

3. సిరాజుద్దౌలా రాజ్యమునకు వచ్చినప్పటి స్థితి —
"......came to his long-assigned throne in a house divided against itself, with a hostile faction in the army and a disaffected subject population." (History of Bengal by Jadunath Sarkar; Vol II, Page–470.)

4. శ్రీ జదునాథ సర్కార్ నాటి భారతీయాధికారులను గూర్చి ఇట్లు వ్రాసెను. "......... a small, selfish, proud and unworthy ruling class."
ఈ అధికారుల వలన, "....the purity of domestic life was threatened ....Religion had become the handmaid of vice and folly...." (Ibidem)

వారి జయమునకు ముఖ్యకారణములు—శిక్షణ,[5] లక్ష్యశుద్ధి. ఇవి భారతీయులలో కొరవడి యుండెను. దీనికి తోడు ఏకోన్ముఖమైన కృషితో, ఏకాదర్శము గల నాయకులును దేశమున లేకుండిరి. ఇట్లు పదునెనిమిదవ శతాబ్దిలో మన పరిస్థితు లుండెను.

రివరెండ్ డేవిడ్ బ్రౌన్, కలకత్తా వచ్చునప్పటికి, మత విషయమున పాశ్చాత్యులలో గల పరిస్థితు లిట్లు చక్కగా చెప్పబడినవి.

"But, to speak in the mildest manner, Mr. Brown found, on his arrival at Calcutta in 1786, that a deep ignorance on religious subjects, and a careless indifference to Christian duties, were but too generally prevalent there...."[6]
ఈ పరిస్థితులే, రాజకీయ సామాజిక రంగములలోను కలవు.

సృష్టిలో ఎన్ని లోపములు మానవులలో ఉండుట కవకాశములు గలవో, ఇంచుమించుగా, అన్నియు; నాటి కంపెనీ ఉద్యోగులలో, నూటికి తొంబది మంది యందు కలవు. డబ్బు చేసికొనుట వారి ముఖ్యోద్దేశము. కంపెనీ ఉద్యోగులలో చాల మందికి; పాశ్చాత్య నాగరకతా సభ్యతలుగాని, ధార్మిక నైతిక విషయములు గాని, పట్టలేదు. చాల మంది కవి తెలియవు. యోగ్యులైన కంపెనీ ఉద్యోగులు, 'కొంగలలో హంసలవలె', మౌనముగా నుండవలసి వచ్చెను. వా రల్పసంఖ్యాకు లగుటయు, వారును కాల ప్రభావమునకు లోనగుటయు కూడ ఈ మౌనమునకు కారణములుగా చెప్పవచ్చును.

ఆ కాలమున ఇంగ్లండే, గొప్పగొప్ప మార్పుల సుడుల నడుమ నుండెను. ఇంగ్లీషు సమాజము "ఫ్యూడలు" (Feudal) వ్యవస్థనుండి, పారిశ్రామిక వ్యవస్థకు

5. కారన్ వాలిస్ సేనలిట్లుండె నట —"....very inferior quality especially as regards the 6,000 Europeans of the Company's army, the riff-raff of the London streets and the gleanings of the jails, officered by ruined youths or greedy seekers for money.". (A Constitutional history of India by A. B. Keith; 1937 edition; Page—104.)

6. Christian Biography, Page— 32.

మారుచుండెను. అందులకు కావలసిన పెట్టుబడి, ఇండియా నుండి పిండబడు చుండెను. ఇట్లు వచ్చిన డబ్బుతో, ఈస్టిండియా కంపెనీ డైరెక్టర్లు స్వదేశమున కూడ ప్రముఖ స్థానముల నాక్రమించి, కంపెనీ యొక్క "లాభము"లను రక్షించు కొనుచుండిరి. ఈ విధముగా, నాటి స్థితి విషమ చక్రమువలె నుండెను. ఇంగ్లండు లోని వర్తకులకును, ఇది అనుకూలముగ నుండుటచే, దీనిని ప్రతిఘటించు వారు లేరైరి. డబ్బుతో, ఇహలోకమున పరలోకమున కూడ "సుఖము"ను కొనవచ్చు నను నమ్మకము, ఇంచుమించుగా, సర్వసమ్మతమై యుండెను. దీనికి; నైతిక బలమును, ధార్మిక మార్గమును 16 వ శతాబ్దిలో యూరపులో బయలుదేరిన మతోద్యమములు సమకూర్చి పెట్టెను. మత గ్రంథములలో చెప్పబడిన నైతిక సూత్రముల ప్రభావము, ఈ నూతనోద్యమముల ప్రభావము వలన తగ్గుచువచ్చెను. నవ్యవ్యాఖ్యలు బయలుదేరెను[7]. యూరప్‌లో బయలుదేరిన ఈ ఉద్యమముల ప్రభావము ఇంగ్లండు నందును వ్యాప్తిని పొంది; మత సంస్థలకు మానవుల వాణిజ్య సంబంధములైన వ్యాపారములలోని నీతి అవినీతి విషయములపై నిర్ణయించు అధికారములేదను భావము స్థిరపడెను[8]. క్రొత్తగా ప్రాచ్యదేశములలో వాణిజ్య సంబంధములైన హక్కులను పొంది, ఆ దేశముల ప్రజలను కొల్లగొట్టి ధనరాశులను స్వదేశములకు చేర్చుచున్న పాశ్చాత్య వాణిజ్య సంఘములకు, వాటి అధిపతులకు, ఈ "నవ్యభావములు"-ధైర్యమును కలిగించెను. తృప్తి నిచ్చెను.

ధనముతో ప్రపంచములోని వస్తువులనేగాక, స్వర్గమునుకూడ కొనవచ్చునను భావము; పాశ్చాత్యదేశములలో, పాశాత్యవర్తకులలో పదునైదవ శతాబ్ది నుండి

---

7. ఈ నూతనోద్యమములలో ఒకదానికి ప్రవక్త యని చెప్పనగు John Calvin, "లాభ సంపాదన" చేయుటనుగూర్చి ఇట్లొకచోట చెప్పెను. "What reason is there, why the income from business should not be larger than that from land-owning? Whence do the merchant's profits come, except from his own diligence and industry?" (As quoted from 'Religion and the Rise of Capitalism' by Prof. R. H. Tawney. A Mentor Book, New York, 1961. Page—93.)

8. "But in England there were all three, and, from the begining of the last quarter of the Sixteenth century, ecclesiastical authorities who attempted to enforce traditional morality had to reckon with a temper which denied their right to exercise any jurisdiction at all above all any jurisdiction interfering with economic matters.". (Ibidem)

ప్రబలుచు వచ్చెను[9], మతసంస్థలు "మానవులు సోదరులు" అని చెప్పుచు వచ్చి, మానవుని మానవుడు కొల్లగొట్టకుండ చూడవలెనని తలంచినను: సామ్రాజ్య వాదము పాశ్చాత్య దేశములలో వ్యాపించుచు వచ్చిన ఆ రోజులలో, "వర్ణవిభేదము లేకుండ మానవు లందరు సోదరులే, కనుక నైతిక దృష్టి ముఖ్యమైన"దని – ఈ సంస్థలు ధైర్యముగా చెప్పి తమ ప్రభావమును చూపలేక పోయినవి[10]. అందు వలన మతమునకు సామాజిక వ్యవస్థను శాసించు అధికారము లేదనియు, అది అధ్యాత్మిక విషయములను గూర్చియే ఆలోచింపవలెననియు ధనవంతులు, ధనము సంపాదించుచున్నవారు అగు వర్తకులు ఇంగ్లండులో నిర్ణయమునకు వచ్చిరి. ఈ నిర్ణయానుసారము, మత సంస్థలకు సమాజిక సంస్థల యొక్క విషయములలో జోక్యము కలుగ చేసికొను హక్కులేదని, ఇంగ్లీషు పార్లమెంటులో తీర్మానింప బడినది[11]. దీని తరువాత వర్తకులు ఏ విధమైన "నైతిక భయము" లేకుండ, వాణిజ్య" వ్యాపారములలో తమ ఇష్టము వచ్చినట్లు, 'ధనసంపాదనమే ముఖ్యమ'ను

---

9. అమెరికాను కనుగొన్న కొలంబస్ (Columbus) అను పోర్చుగీసు నావికుని (Portuguese sailor) వాక్యములు. "Gold constitutes treasure, and he who possesses it has all he needs in the world as also the means of rescuing souls from Purgatory and restoring them to the enjoyment of Paradise." (రామకృష్ణ ముఖర్జీయొక్క 'The Rise and Fall of the East India Company, Berlin, 1958; నుండి ఉదాహృతము Page – 5.)

10. "It (the Church) had insisted that all men were brethren. But it did not occur to it to point out that, as a result of the new economic Imperialism which was beginning to develop in the seventeeth century, the brethren of the English merchant were the Africans whom he kidnaped for slavery in America, or the American Indians whom he stripped of their lands, or the Indian craftsmen from whom he bought muslins and silks at starvation prices". (Religion and the Rise of Capitalism. Pages, 156–157.)

11. "Then came the Long Parliament, the fierce denunciations in both Houses of the interference of the clergy in civil affairs, and the legislation abolishing the Court of High Commission, depriving the ordinary ecclesiastial Courts of penal jurisdiction, and finally with the abolition of episcopacy, sweeping them away altogether." (Ibidem. Page – 158.)

దృష్టితో, ప్రవర్తింపజొచ్చిరి. మత సంస్థలు మానవులలో నైతిక దృష్టిని, ఆధ్యాత్మిక జీవనమును పెంపొందింప వలెనని ప్రయత్నించినను, 'లాభదృష్టి'గల వర్తకులు వాటిని గణింపలేదు. క్రమక్రమముగ వాటి బలమును తగ్గిపోయినది. ఇండియాలో, ఈస్టిండియా కంపెనీ బలపడు నాటికి ఇంగ్లండులో సామాజిక వ్యవస్థ ఇట్లుండెను. ఇంగ్లండులోనే మానవుల సోదరత్వమునందు నమ్మకము - ధనార్జన యొక్క ప్రసక్తి వచ్చినప్పుడు - తగ్గినప్పుడు; ఆ ఇంగ్లీషు వర్తకులకు భారతీయుల ఎడల అట్టి భావ ముండునని యూహించుటకును అవకాశము తక్కువ గదా! ఉన్నవా రసలు లేకపోలేదని కాదు. తప్పక ఉన్నారు కూడ. కాని, వారు తమ ప్రభావమును చూప గలిగినంత మంది లేరు. రివరెండ్ డేవిడ్ బ్రౌన్, భారతదేశములో అడుగుపెట్టు నాటికి ఇంగ్లండులోని స్థితి ఇది. ఇండియాలోని ఇంగ్లీషు కంపెనీ ఉద్యోగుల స్వరూప స్వభావములును దీనికి తగినట్లే ఉన్నవి.

ఇండియాలో, కంపెనీ ఉద్యోగులుగా ఉన్నవారిలో చాల మంది, కంపెనీ డైరెక్టర్ల సిఫారస్సు మీద వచ్చిన వారగుటచే, వారికి తమ పనులు ఇంగ్లండులో విమర్శింపబడునను భయమావంతయు లేకుండెను - కనుక కలక్టర్లు జడ్జీలు వీరు వారననేల ఇంచుమించుగా అందరు, సొంత వ్యాపారములు సాగించుకొనుచుండిరి[12]. ఇది వీలుకానప్పుడు తమ బంధువుల పేరనో, మిత్రుల పేరనో-ఇవేవియు కుదుర నప్పుడు-ఎవరో ఒక భారతీయుని పేరు మీదనో, వాణిజ్యము చేయుచుండిరి. దీని వలన కంపెనీకి లాభములు తగ్గుటయేగాక, న్యాయవిచారణయు సరిగా జరుగ కుండెను. ఈ పరిస్థితులలో గవర్నరు జనరలు కూడ ఏమియు చేయలేక, 'బోర్డ్ ఆఫ్ కంట్రోల్' (Board of Control) నకు చెందిన ఒకనికి వ్రాసికొనవలసి

---

12. "I am sorry to say that I have every reason to believe that at present almost all the collectors are, under the name of some relation or friend, deeply engaged in commerce, and by their influence as judges and collectors or Adaulat, they become the most dangerous enemies to the Company's interests and the greatest oppressors of the manufacturers." (ఇది లార్డ్ కారన్ వాలిస్, మిస్టర్ డన్డస్‌నకు వ్రాసిన లేఖలోని భాగము. Sir J. W. Kaye వ్రాసిన Lives of Indian Officers (New Edition) London, 1904 నుండి గ్రహింపబడినది. Pages — 94, 95.)

వచ్చినది ; 1784 లో వచ్చిన ఇండియా బిల్లు, ఈ ప్రైవేటు వ్యాపారమును అరికట్ట నెంచినను పూర్తిగా జయమును పొందలేక పోయినది.

వారికి నిర్ణయమైన కంపెనీ పనిలో ఈ ఉద్యోగులు చిత్తశుద్ధితో నిమగ్నులై యున్నారా ? అన్నచో, ఏకొద్ది మందియో తప్ప, మిగిలిన వారందరు పనులను ఎగవేసి, తమ క్రింది భారతీయోద్యోగులచేత ఆ పనులు చేయించి, పెత్తనము చేసెడివారు [13]. 1757 లో ప్లాసీ యుద్ధము తరువాత వంగరాష్ట్రము నాక్రమించు కొనిన ఇంగ్లీషువారు; 1765 లో మొగలాయి చక్రవర్తి దగ్గరనుండి ఫర్మానా సంపాదించుకొని, రాష్ట్రమునకు పాలకులైరి. వర్తకులే పాలకులగుటచే, రాజకీయ బలము నుపయోగించి తమకు కావలసిన రీతిగా వస్తువుల ధరలను నిర్ణయించికొని, ఉత్పత్తిదారులను హింసింప మొదలిడిరి [14]. వంగరాష్ట్రము స్వాధీనము కాక పూర్వము వారు వస్తువులను చవుకగా కొనుటకు "హక్కు"లను సంపాదించిరి [15]. వంగరాష్ట్రము స్వాధీనమైన తరువాత, వస్తువుల ధరలను వారే నిర్ణయించుచు వచ్చి ఉత్పత్తిదారుని శాసించి హింసింప మొదలిడిరి. ఈ మార్గమునే, వారు స్వాధీనము చేసికొనిన, భారతదేశ భాగములందు అవలంబించిరి. దీనితో-భారతీయ వర్తకులు,

---

13. "It was not then the fashion to fatigue ourselves with hard labour; there were abundance of native scribes in all the officers to do the drudgery, and our taskmasters were not strict." (కంపెనీ ఉద్యోగి, రాబర్ట్ లిన్డ్సే వ్రాసిన జాబులోని భాగము. Ibidem. Page-92)

14. "The merchants were now rulers. Thus, being ' favourably placed in relation to the individual producer, whether weaver or peasant, to dictate terms favourably to himself, ' the company was now 'able to throw the sword into the scales to secure a bargain which abandoned all pretence of equality of exchange.' The policy of the Company was established to extract from the Indian producers as much as possible, and to give them in return virtually nothing............" (The Rise and Fall of the East India Company by Ramkrishna Mukherjee, Berlin, 1958. Page - 301.)

15. "....in the pre-conquest days, while the "Concessions" helped the Company much in "buying cheap", still its business had to be conducted mainly in exchange for silver" (Ibidem. Page, 301.)

వ్యవసాయదారులు, పేద రైతులు, కార్మికులు; సమస్తమైన వారును, కంపెనీ ఉద్యోగుల యొక్క ఇనుప పాదముల క్రింద నలిగిపోజొచ్చిరి. ప్రభుత్వ యంత్రమున చిక్కి స్రుక్కిరి. ఈ ఉద్యోగుల ప్రవర్తనను గూర్చి జేమ్స్ మిల్ (James Mill) అను ఆంగ్లేయు డిట్లు వ్రాసెను.

"The conduct of the company's servants,.........furnishes one of the most remarkable instances upon record, of the power of interest to extinguish all sense of justice, and even of shame. [16]"

తన కాలమున ఇట్టి నిరంకుశత్వమునకు, లంచగొండి తనమునకు, స్వార్థపరత్వమునకు ప్రాతినిధ్యము వహించిన 'లార్డ్ క్లైవ్' (Lord Clive) వంటి వాడు కూడ; కంపెనీ ఉద్యోగులు - వంగ రాష్ట్రమునకు నవాబయిన 'మీర్ కాశిం' రోజులలో, చేసిన పనులను గూర్చి ఇట్లు వ్రాసెను.

"The trade has been carried on by free merchants, acting as 'gomastas' to the Company's servants, who under the sanction of their names, have committed actions which make the name of the English stink in the nostrils of a Hindu or a Mussulman; and the Company's servants themselves have interfered with the revenues of the Nawab, turned out and put in the officers of the government at pleasure, and made every one pay for their preferment."[17]

ఈ విధముగా నవాబులను, ప్రజలను సమానముగనే పీల్చి పిప్పి చేసిన కంపెనీ ఉద్యోగులు, భారతదేశమున - వారికి స్వాధీనమైన భాగమున, ముఖ్యముగా వంగ రాష్ట్రమున-విశృంఖల విహారముచేయుచున్న దినములలో, గవర్నరు కౌన్సిలు సభ్యుడైన వారన్ హేస్టింగ్స్ ("I mean the oppression committed under the sanction of the English name.") కూడ గవర్నరునకు కంపెనీ ఉద్యోగుల

16. The History of British India by James Mill, London, 1858. Vol III; Page - 234.

17. Life of Robert Lord Clive by Sir John Malcolm. London, 1836. Vol. II, Page - 379.

చర్యలను గూర్చి ఖండించుచు వ్రాసిన దినములలో; నైతిక సూత్రముల, ధార్మిక పద్ధతుల విషయమున విచికిత్స అనావశ్యకము గదా ! రివరెండ్ డేవిడ్ బ్రౌన్, 1786లో కలకత్తాలో అడుగుపెట్టు నాటికి కూడ కంపెనీ ఉద్యోగులలో మార్పంతగా రాలేదు. దేశమును న్యాయ సమ్మతముగ పరిపాలింపవలసిన బాధ్యత వారికున్నను, లాభములను సంపాదించుకొను వాణిజ్య సంస్థ యొక్క ప్రతినిధుల మనస్తత్వమే వారి కుండెను. రాజకీయ బలమును, లాభములను తీయుటకు వినియోగింపవలెనను కుతూహల మున్నంతగా, మంచి ప్రభుత్వమును ప్రజల కీయవలెనను వాంఛ, కంపెనీ ఉద్యోగులకు నాడు లేదు.

భారతదేశములోని పాశ్చాత్యుల నైతిక జీవనము, వారి వాణిజ్య జీవనము కంటె, ఏమంత ఉన్నతముగా లేదు. వెట్టితలలు వేసిన విషయ వాంఛలు[18], వాటిని సహించి ఊరుకొనిన-అప్పుడప్పుడు నీతి బోధచేయుచు వచ్చినను-ధార్మిక సంస్థలు, విశృంఖలతను పట్టించుకొనని సమాజము-ఇవి నాటి పాశ్చాత్యుల జీవితము లందు ముఖ్య పాత్ర వహించెను. మోసముచేనైనను, ఈ వాంఛలను తీర్చికొనుటకు కావలసిన ధనమును సంపాదింపవలెనను, తహతహ ! ఇది లేని వారు, సాధ్యమైనంత తక్కువ కాలములో, వీలైనంత ఎక్కువ ధనమును సంపాదించి స్వదేశమునకు పోవలెనను ఉత్కంఠ కలవారు !

త్రాగుడు, జూదము, వీటి వలన వచ్చు ఇతర వ్యసనములు-ఇండియాలోని నాటి పాశ్చాత్య సమాజమున,ఇంచుమించుగా, సర్వసామాన్య మనవచ్చును .అవివాహితులైన పాశ్చాత్యులందరు, ఇంచుమించుగా (నాడు వివాహితుల సంఖ్య చాల తక్కువ) మన దేశమున ఉంపుడు కత్తెలతో నివసించుచుండిరి. ఇది

ఒక వార్త :

18. "At Tranquebar, H. Meyer, Esq., aged sixty-four, to Miss Casina Couperas, a very accomplished young lady of sixteen, after a courtship of five years". (Late 18th Century notice in *Bombay newspaper as quoted by Hilton Brown in 'The Sahibs', London, 1948. Page - 146.)*

నాడందరు అంగీకరించినదే! బహిరంగముగాజరిగినదే![19] దీనికి కంపెనీ వారి "ఆశీస్సులు" కలవు!

ఇండియాలోని పాశ్చాత్య సమాజములో ప్రముఖస్థానము నాక్రమించిన 'వారన్ హేస్టింగ్స్' (Warren Hastings) మొదలైనవారి కుటుంబజీవనమును, విమర్శ కతీతము కాదన్నచో, ఇతరుల సంగతి చెప్పనక్కరలేదు గదా![20] మత ప్రచారకులు, మతోద్యోగులు, నైతికముగ జీవించినను, వారును నాటి పాశ్చాత్య

---

19. Drunkenness, gambling and profane swearing were almost universally practised. The public journals testify to the absence of "decency and propriety of behaviour" in social life."

"Nearly all the unmarried Europeans — and few were married in those days — lived in acknowledged concubinage with native women. In 1810, a work, called The East Indian Vade Mecum, was published by Captain Thomas Williamson. It was intended to contain a compendium of information valuable to persons about to settle in India, and was dedicated to the Honorable Court of Directors of the East India Company, as designed particularly to be a guide to young gentlemen in their service. In this work concubinage is regarded as a matter of ordinary necessity, and advice is given as to the female establishment a young man should set up, its proper cost, &c." (The Good old days of Honorable John Company by W. H. Carey. Simla, 1882. Vol. II. Pages — 63, 64. ఈ రచయిత; సుప్రసిద్ధ బాప్టిస్టు మిషనరీ, బహుభాషాకోవిదుడు, తెలుగునకు 1814 లో ఇంగ్లీషున వ్యాకరణము రచించినవాడునైన, డాక్టర్ విలియమ్ కెరే (Dr. William Carey) యొక్క మనుమడు.

20 "....in the days of Warren Hastings it was a faux pas to invite "Mr. So-and-so and his wife"—you referred tactfully to Mr. So-and-so's "Lady", Hickey was not married to his *Charlotte, and indeed the exact legal relationship between* Hastings himself and his adored (second) wife the ex-Baroness Imhoff remained open to some question" (The Sahibs. Edited by Hilton Brown London, 1948. *His introduction to the* chapter—'Some Morals, Modes And Customs'. Page 142)

సమాజముపై తగినంత ప్రభావము చూపలేకపోవుచుండిరి ; వారిలో కొందరు కాలప్రభావమునకు కొంత లోనగుటయు కలదు ;[21]

సర్వసాధారణముగా, ఇండియాలోనున్న నాటి పాశ్చాత్యులలో చాలమందికి మతమందు పట్టుదల తక్కువగానుండెను. వారి విషయాసక్తి తమ మత ప్రచారమునకు ముఖ్యమైన అడ్డుగా నున్నదను నమ్మకము మత ప్రచారకులలో నాడు ప్రబలియుండెను.[22] చిత్తశుద్ధితో క్రైస్తవ మతప్రచారము చేయుచున్న మిషనరీలకు ; తమ దేశీయులే అయిన పాశ్చాత్యులు విషయలంపటులగుట మత ప్రచారమున కడ్డుగా బాధగానుండెను. కాని, నాటి లౌకికజీవితమును శాసింపగల శక్తి వారికి తక్కువగా నుండెను. చిత్తశుద్ధితో మతప్రచారము చేయుచు, నైతిక జీవనమునకు తన జీవితమే ఆదర్శమగునట్లు జీవించుచు, సాటివారిచే మన్ననలను పొందిన రివరెండ్ డేవిడ్ బ్రౌన్ వంటి సత్పురుషుడు కూడ, నాటి మతోద్యోగులలో

21. "The chaplains who had been sent out in the latter part of the eighteenth century were, with a few exceptions, men who, if they did not disgrace their religion by their immorality, degraded it by the worldliness of their lives. The prevailing taint of cupidity was upon them as upon their brother settlers, and they grew rich like the rest. It is not uncharitable to surmise that men who, after a few years of ecclesiastical service in India, carried home with them considerable fortunes, did not derive their wealth from the legitimate gains of the ministry. It has been stated, on credible authority, that one chaplain, Mr. Blanshard, after a service of little more than twenty years, carried home a fortune of £ 50,000; that another, Mr. Johnson, after thirteen years' service, took with him from Calcutta £ 35,000; and that a third, Mr. Owen, at the end of ten years, had amassed £ 25,000." (Lives of Indian Officers by Sir J. W. Kaye. London, 1904 Page–499).

22. "......there had been no greater obstacle to the diffusion of Christianity among the heathens than the ungodly lives which were commonly led by professing christians". (Ibidem. Page—502.)

కొందరిని విమర్శింపవలసి వచ్చెనన్నచో, వారి జీవిత విధానమెట్లుండెనో వ్రాయ నక్కరలేదు గదా ![23]

లౌకికులైన కంపెనీ ఉద్యోగులలో చాలమందికి, మతమందు నమ్మకము గాని, నైతిక జీవనమునందు విశ్వాసముగాని లేదనవచ్చును. మతమునుగూర్చి పట్టించుకొనుట, వారికి ఛాందసత్వమనిపించినది.[24] మతసంబంధములేని 'నీతి', వారికి ధనార్జనమునకు అడ్డమనిపించినది. రెండు విధముల వారు, నీతిబాహ్యులైరి.

'భారతదేశములోని ప్రజలలో అధిక సంఖ్యాకులు క్రైస్తవులుకారు గనుక, మనము వారికి నైతిక జీవనమున ఉదాహరణ ప్రాయము కానక్కర లేద'ను భావము, నాటి కంపెనీ ఉద్యోగులలో - పాశ్చాత్యులలో సాధారణముగ - ప్రబలి యుండెను[25]. మతానుసారముగ పవిత్రదినమైన ఆదివారమునాడు, 'గుఱ్ఱపు పందెములు' మొదలైన వాటిలో పాల్గొనుటయు, కంపెనీ ఉద్యోగులలో ప్రబలి యుండెను. ఈ పరిస్థితులను చక్కదిద్దుటకై, కంపెనీ డైరెక్టర్లు, ఇంగ్లండు నుండి

---

23. "Mr. Brown concluded a letter to a correspondent in England with the words, 'I might finish with giving you some account of our wicked chaplains. Out of nine (the full complement), four are grossly immoral characters, and two more have neither religion nor learning'. (Ibidem. Page—500.)

24. "Religion was at a low ebb in Calcutta during the last century ("18 వ శతాబ్ది" - రచయిత.) Even in high quarters there was not only no respect to outward religious observances, but there was a want of even common morality. It was reckoned unfashionable to attend church on Sundays." (The Good old days of Honorable John company by W. H, Carey. Simla, 1882. Page — 65.)

25. "It was frequently urged, that there could be no use in keeping holy the seventh day in a heathen country; since the common people not being, as in England, Christians, the example was not needed !".

(Memoir of the Rev. David Brown; The Asiatic Journal. November, 1819; Page — 419. London.)

ఆ దేశమును పంపవలసివచ్చినదన్నచో, మనకు నిజస్థితిస్పష్టముగ గోచరించును.[26] ఈ ఆదేశమున, మతోద్యోగులును పేర్కొనబడిరి।

నాటి· పాశ్చాత్యులు – ఇంగ్లీషు, డచ్చి, పోర్చుగీసు, డేనిష్, ఫ్రెంచి మొదలైన వారు — భారతీయులైన వారిని బానిసలుగ అమ్ముట, కొనుట మొదలైన "లాభదాయకము" లైన పనులలో కూడ నిమగ్నులైయుండిరి. పదునెనిమిదవ శతాబ్దిలో భారతదేశమున పాశ్చాత్యులు బానిసవ్యాపారము బాగుగ సాగించిరి. మతప్రచారకులు, సర్వమానవ సౌభ్రాత్రమును గూర్చి ఉపన్యసించుచు

---

26. "In May 1798, the Court of Directors addressed a letter to the Governor General of India, in which attention was called to the flagrant profanation of the Lord's day by the officers of Government, and general neglect of public worship was severaly censured :- "We have now before us", wrote the Honorable Court, "a printed horse racing account, by which it appears, that not less than eight matches were run at Chinsurah, in one day, and that on Sunday. We are astonished and shocked at this wide deviation from one of the most distinguished and universal institutions of Christianity. We must suppose it to have been so gradual, that transitions from one step to another have been little observed; but the stage at which it is now arrived, if our information be true, must appear to every reasonable person highly discreditable to our Government, and totally in compatible with the religion we profess. We enjoin that all such profanations of the sabbath as have been mentioned be forbidden and prevented; and that divine service be regularly performed, as in England, every Sunday at all the military stations, and all European officers and soldiers, unless hindered by sickness or actual duty, are required punctually to attend, for which such an hour shall be fixed as shall be most suitable to the climate. The Chaplains are to be positively ordered to be regular and correct in the performance of their duty: and if any one of them neglect it, or by his conduct bring discredit on his profession, we direct that he be dismissed from our service."

(The Good old days of Honorable John Company by W. H. Carey. Simla, 1882. Page-121.)

కూడ, బానిసల విషయమై "శీతకన్ను" వేసినట్లున్నది ! పోర్చుగీసు పాదరీలే కొందరు, బానిస పనివాండ్రను పెట్టుకొనుచుండిరి ! 'వికార్' (Vicar) హోదాలో నున్న, వారి మతోద్యోగులు, బానిసల నమ్ముచుండిరి ![27]

నాడు కంపెనీ పరిపాలన క్రింద ఉన్న భారత భూభాగమున, బానిస వ్యాపారము చాల విరివిగా జరుగుచుండెను. ఇంగ్లీషువారే గాక, మిగిలిన పాశ్చాత్యులందరును కూడ దీనియందు పాల్గొనుచు లాభములను పొందుచుండిరి. ఒక్కొక్క బానిస, ఈస్టిండియా కంపెనీకి, నాలుగు రూపాయల నాలుగణాలు సుంకము చెల్లించుచుండెనట ![28] ఇంత "లాభసాటి బేరము" మానుట పాశ్చాత్యులకును, మానిపించుట కంపెనీ వారికిని కష్టమగుచు వచ్చినది. కాని, సర్ విలియమ్ జోన్సు (Sir William Jones 1746-1794) వంటి ఉదారులైన పాశ్చాత్యోద్యో

---

27. "During the last century ("18 వ శతాబ్ది" - రచయిత.) the generality of Europeans in Calcutta kept slave boys to wait on them at table. Slavery was a recognized institution, and as the following advertisement, taken from a Calcutta paper of 1781, shows, the trade was openly carried on even by persons holding holy orders :- "To be sold by private sale ; Two Coffree boys, who play remarkably well on the French horn ; about eighteen years of age ; belonging to a Portuguese Padrie lately deceased. For particulars enquire of the Vicar of the Portuguese Church."
(Ibidem. Page-73.)

28. "Slaves were regularly purchased and registered in the kutcherry or court house, and in 1752 we find each slave paid a duty of four rupees and four annas to the East India Company for such registry" (Ibidem. Page, 71.)

2

గులు,[29] బానిసత్వముయొక్క ఘోరములను చూచిన వారగుటచే, దానిని ఖండించుటయు కలదు. కాని వీరి సంఖ్య స్వల్పము. అయినను, విశిష్టమైనది.

కాని, ఈ అల్పసంఖ్యాకులే భారతీయులలో భావవిప్లవము తెచ్చినవారు. తమ తోడి ఉద్యోగులలో అధిక సంఖ్యాకులు ధనసంపాదనమున, విలాసజీవనమున కాలము గడుపుచుండగా; వీరు భారతీయ భాషలు నేర్చికొనియు, భారతీయుల ప్రాచీన నాగరకతా సంస్కృతుల నర్థము చేసికొనుటకు ప్రయత్నించియు, మన దేశములో కొంత చైతన్యము తెచ్చుటకు ప్రయత్నించిరి. మరుభూములలో మంచినీటి బావుల వలె, ఈ పాశ్చాత్యులు నాటి సమాజమున తప్ప బుట్టిన వారనవచ్చును. వీరిలో తలమానిక మగు వ్యక్తి సర్ విలియమ్ జోన్స్. ఈతని ప్రోత్సాహముననే, "ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్" 1784 లో, జనవరి 15 వ తేదీని స్థాపింపబడినది. అప్పుడు గవర్నర్ జనరల్ అయిన వారన్ హేస్టింగ్స్ దీనికి అధ్యక్షునిగ ఉండుట కంగీకరింప కుండుటచే, కలకత్తా సుప్రీంకోర్టు జడ్జి అయిన సర్ విలియమ్ జోన్స్, తానే దీనికి మొదటి అధ్యక్షుడయ్యెను. బహుభాషాకోవిదుడు, విశాల హృదయుడు, మానవత్వవాది అయిన ఈతడు సంస్కృత భాషలో కూడ మంచి

---

29. "Sir William Jones, in a charge to the Grand Jury at Calcutta, in 1785, described the miseries of slavery existing at that period, even in metropolis of British India — "I am assured from evidence which, though not all judicially taken, has the strongest hold on my belief, that the condition of slaves within our jurisdiction is, beyond imagination, deplorable; and that cruelties are daily practised on them, chiefly on those of the tenderest age and the weaker sex, which, if it would not give me pain to repeat and you to hear, yet for the honour of human nature I should forbear to particularise ... ... Hardly a man or woman exists in a corner of this populous town, who hath not at least one slave child either purchased at a trifling price, or saved perhaps from a death that might have been fortunate, for a life that seldom fails of being miserable. Many of you, I presume, have seen large boats filled with children, coming down the river for open sale at Calcutta. Nor can you be ignorant that most of them were stolen from their parents, or bought, perhaps, for a measure of rice in a time of scarcity." (Ibidem. Page-74.)

పాండిత్యమును సంపాదించి, అభిజ్ఞానశాకుంతలాది బహుగ్రంథముల నాంగ్లీకరించి, సంస్కృత భాషయొక్క ఘనతను ప్రపంచమునకు చాటినాడు. ఈతడు పార్సీ భాషలోను గొప్ప పండితుడు. ఆ భాష కాతడు [30] వ్రాసిన వ్యాకరణము చాల గొప్పది. పాశ్చాత్యులు సంస్కృత భాషను గ్రహించుటలో, భాషాశాస్త్ర పఠనము ననే గొప్ప విప్లవము వచ్చినది. నాటి సంస్కృతభాషా పఠనము, నేటి భాషాశాస్త్ర వికాసమునకు పునాది వేసినది[31].

పదునెనిమిదవ శతాబ్ది ఉత్తరార్ధముననే, పందొమ్మిదవ శతాబ్దిలో భారతీయుల, సహృదయులైన పాశ్చాత్యుల నాయకత్వమున జరిగిన భారతీయ సమాజములోని భావవిప్లవమునకు, బీజములు పడెను. ఒకవంక దురాశాపూరితులైన కంపెనీ ఉద్యోగుల జులుము సాగుచుండగనే, రెండవ వంక ప్రతిభావంతులైన పాశ్చాత్యో ద్యోగుల ప్రభావమున, శతాబ్దులుగ నిద్రాణమైయున్న భారతజాతి మేల్కొను చుండెను. ఈ జాగృతికి, రాజారామమోహనరాయల (1774 – 1833) వంటి ప్రతిభా వంతులైన భారతీయుల సాహాయ్యమును కారణము. ఇదంతయు, ముఖ్యముగా పందొమ్మిదవ శతాబ్దికి సంబంధించినది.

ఛార్లెస్ విల్కిన్స్ (Charles Wilkins), హెన్రీ థామస్ కోల్‌బ్రూక్ (Henry Thomas Colebrooke) మొదలైన ప్రతిభావంతులైన పాశ్చాత్యులు;

---

30. "The Sanskrit language, whatever be its antiquity, is of a wonderful structure, more perfect than Greek, more copious than Latin and more exquisitely refined than either, yet bearing to both of them a stronger affinity, both in the roots of verbs and in the forms of grammar, than could possibly have been produced by accident; so strong indeed that no philologer could examine them all three, without believing them to have sprung from some common source."
(2-2-1786 న, సర్ విలియమ్ జోన్స్ ఇచ్చిన ఉపన్యాసమునుండి.)

31. "It was largely due to the rediscovery of Sanskrit by Sir William Jones and others towards the close of the Century (18th) that this Latin domination was shaken, that the ancient Indo-European languages were re-constructed, and that the modern science of linguistics was initiated." (Language in the Modern World by Simeon Potter (A Pelican Book, 1960. Pages-12, 13.)

సంస్కృతాది భారతీయ భాషలలో పండితులై; వాటిని గూర్చి పాశ్చాత్యులకు చెప్పి సహృదయులైన పాశ్చాత్యులనుండి భారతీయుల ఎడగల దురభిప్రాయములను, తొలగించుటకు ప్రయత్నించుచుండిరి. ఈ ప్రయత్నములు, భారతీయులలో ప్రతిభావంతులైన వారియందు ఆత్మవిశ్వాసమును పెంచి, వారు తమ జాతీయ జీవనమున గల మంచిచెడ్డలను పరిశీలించి. చెడ్డను విసర్జించునట్లు చేయుటకు చాల తోడ్పడెను. వారన్ హేస్టింగ్స్, తన పరిపాలనమున చేసిన మార్పులు; కంపెనీ డైరెక్టర్లు జానిస వ్యాపారమును, తమ ప్రభుత్వముగల భారత భాగమున, నిషేధించుచు చేసిన ఉత్తర్వులు మొదలైనవి పనిచేసి, 1800 నాటికి దేశమున కొంత వరకు శాంతిభద్రతలు ఏర్పడినవి. కంపెనీ ఉద్యోగులును కొంతకు కొంత మారుచువచ్చిరి. ఎన్ని మార్పులు వచ్చినను; వారి జీవిత విధానమున గాని[32], భారతీయుల ఎడల, అధిక సంఖ్యాకులైన ఉద్యోగులకు వారి భార్యలకుగల భావములలోగాని[33], ఆకస్మిక పరివర్తనము రాలేదు. ఈ పరివర్తనము, కొంతైనను వచ్చుటకు, ఇంకను చాల సంవత్సరములు (పందొమ్మిదవ శతాబ్ది రెండు మూడు దశలవరకును) ఆగవలసి యుండెను. అప్పటికిని పూర్తిగా వచ్చినదని చెప్పలేము। [34]

---

32. "One hundred and 10 servants to wait upon a family of 4 people. Oh monstrous! and yet we are economists ......" (The Sahibs. London, 1948. Page — 211)

"Every horse has a man and a maid to himself the maid cuts grass for him; and every dog has a boy. I inquired whether the cat had any servants.... " (Ibidem, Page-212.)

33. "She knows a good deal of the gossip of the Europeans, but little of the ways and habits of the natives." (Ibidem, Page-117.) (Mrs. Sherwood - 1809.)

34. "I asked one lady what she had seen of the country and the natives since she had been in India, "oh, nothing!" said she; "thank goodness, I know nothing at all about them, nor do I wish to; really I think the less one sees and knows of them the better." (Ibidem. Page-225) (Letters from Madras, 1837)

సి. పి. బ్రౌన్ తల్లిదండ్రులు - వంశాదికము

ఆంధ్ర భాషాభివృద్ధికై తన జీవితకాలమంతయు కృషిచేసిన ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (Charles Philip Brown. 1798–1884) యొక్క తండ్రి, రివరెండ్ డేవిడ్ బ్రౌన్ (Rev. David Brown 1762 – 1812). కుమారునిపై తండ్రి యొక్క ప్రభావము చాలగలదు గనుక, తండ్రిని గూర్చియు, ఆతని పూర్వులను గూర్చియు మనము కొంత తెలిసికొనవలసియున్నది. ఇదిగాక, రివరెండ్ బ్రౌన్ యొక్క జీవితములో చాలభాగము, పదునెనిమిదవ శతాబ్దిలో భారత దేశమున (1786 నుండి 1812 వరకు) గడచుటచే, ఆతని జీవితచరిత్ర ; పందొమ్మిదవ శతాబ్దిలో ఇంచుమించుగా నలుబది సంవత్సరములు (1817 నుండి 1855 వరకు) మనదేశమున ఉద్యోగము చేసిన ఆతని కుమారుడైన బ్రౌను దొరయొక్క కృషికి చక్కని నేపథ్యము (Background) కాగలదు. రివరెండ్ బ్రౌన్ జీవితము ; ఇరువదవ శతాబ్దివరకు ఇంగ్లీషువారి పరిపాలనకు కేంద్రమైన, కలకత్తాలో గడచి నది. పదునెనిమిదవ శతాబ్దిలో కలకత్తాకు, ఇంగ్లీషువారి పాలనమున విశేషమైన ప్రాముఖ్యము, స్థానము కలదు. వారి సాంస్కృతిక, రాజకీయ జీవితమునకు కలకత్తా కేంద్రము.[1] క్రైస్తవమత ప్రచారమునకు కూడ, కలకత్తాయు, తత్పరిసర ములును ముఖ్యకేంద్రములు.

తండ్రి జీవిత మిట్లు వంగదేశమున – ముఖ్యముగా కలకత్తాలో – గడవగా, కుమారుని జీవితములో నలుబది సంవత్సరములు మద్రాసు ప్రెసిడెన్సీలో గడచినది. ఈ రెండు ప్రెసిడెన్సీలును నాడు ఇంగ్లీషువారి పాలనమున, చాల ప్రాముఖ్యమును గన్నవే ; తండ్రి కాలమునాడు కంపెనీ పరిపాలన, ఇంకను

---

1. "We must not quit Calcutta, the Athens of the East...." (Rev. David Brown in 'The Memorial Sketches', London, 1816. Page — 89.)

బాగుగ స్థిరపడలేదు. ఆ రోజులు కంపెనీ యొక్క ప్రభుత్వమున ప్రారంభ దశలు. కుమారుని కాలమునాటికి, కంపెనీ ప్రభుత్వము సుస్థిరమై, పరిపాలన క్రమబద్ధమైనది. ఇదిగాక, తండ్రి ఉద్యోగము మతసంబంధమైనది. కుమారునిది లౌకికము. తండ్రియొక్క ఆదర్శములు – క్రైస్తవ మతప్రచారము; దాని వ్యాప్తి. కుమారుని ఆశయములు – న్యాయసమ్మతమైన పరిపాలన, భాషాసేవ. ఈ ఆశయభేదములు; వ్యక్తుల మానసికావస్థలను బట్టియే గాక, వారు జీవించిన శతాబ్దులనుబట్టియు, సామాజిక రాజకీయ పరిస్థితులను బట్టియు కూడ; వచ్చినవే. తండ్రి కొడుకులలో, ఏ ఇరువురి నడుమ ఇంత వైవిధ్యయుతమైన భేదము గాని, అంతర్వాహినిగా ఇన్ని పోలికలు గాని సామాన్యముగా నుండవన వచ్చును. పోలికలలో ముఖ్యమైనవి – వారి భాషాభిమానము, భారతీయుల ఎడ సహనముతో కూడిన స్నేహభావము, భారతీయులనుండి కూడ నేర్చుకొనవలసినవి కొన్నియున్నవను విశాలదృష్టి – అనునవి. ఈ సద్గుణములు తండ్రినుండి కుమారునకు సంక్రమించినవి. అనగా, కేవలమివి పుట్టుకతో వచ్చినవని కాదు; సహజముగ బ్రౌను దొరలోని ప్రతిభ; తండ్రి ప్రోత్సాహమున, శిక్షణమున, వికసించెనని చెప్పుట. కుమారుని మనోవికాసమునకు తగిన వాతావరణము తండ్రి కల్పించెను. కుమారుడు తన ప్రతిభ ననుసరించి, దానిని వినియోగించుకొనెను.

ఇట్లు కుమారునిపై తన ప్రభావమును నెరపి, మన భాషాభివృద్ధికి పరోక్షముగ తోడ్పడిన రివరెండ్ దేవిడ్ బ్రౌన్, 1762 చివరి భాగమున, 'యార్క్‌షైర్' లోని 'హల్' (Hull in York-shire) నకు సమీపమున పుట్టెను. అతని తల్లి దండ్రులు, సోదరులు కూడ వ్యవసాయము వృత్తిగాగల సంపన్నులు. బాల్యము నుండియు కూడ రివరెండ్ బ్రౌన్; తన సౌజన్యము చేతను, విద్యాసక్తితోను తాత్త్వికదృష్టితోను, తల్లిదండ్రులను, ఇరుగుపొరుగు వారిని ఆకర్షించెను. పదునొకండు సంవత్సరముల ప్రాయమున; అతని నొక క్రైస్తవ మతాధికారి చూచి, ఆ బాలునికి ఏ పనికై శిక్షణ ఇచ్చెదరని తల్లిదండ్రుల నడిగెను. అతనికి వ్యవసాయమన్న అంత ఇష్టము లేదు గనుక; ఏ వర్తకుని యొద్దనో, ఏ వైద్యుని యొద్దనో పని నేర్చుకొనుటకై పెట్టెదమని వారు సమాధానము చెప్పిరి. అందులకా మతాధికారి; బాలుడు తెలివితేటలు గలవాడు గనుక, అతనిని తన కప్పగించినచో ఒకటి రెండు సంవత్సరములు విద్యనేర్పి, తరువాత చర్చి ఉద్యోగియగుటకు తగిన

శిక్షణ నిప్పింతునని చెప్పెను.[2] తల్లిదండ్రులందులకు సంతోషించి, డేవిడ్ బ్రౌనును ఆతని కప్పగించిరి. డేవిడ్ బ్రౌన్ ఆతనితో 'స్కార్‌బరో' (Scarborough) లో నుండి, కొంత విద్యనేర్చుకొని, తరువాత 'హల్'(Hull)లోని 'గ్రామర్ స్కూల్'లో చేరెను. అప్పుడిది రివరెండ్ జోసెఫ్ మిల్నర్ అధ్యక్షతనుండెను. ఇక్కడనుండి, డేవిడ్ బ్రౌన్ కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయమునకు పోయి అచ్చట మేగ్డలీన్ కాలేజిలో చేరెను. అక్కడనుండగా చాలసార్లు జబ్బుచేసినను తేరుకొనుచు వచ్చి తాత్త్వక విషయములను, మతసంబంధములైన విషయములను, గ్రీకు మొదలైన భాషలను నేర్చెను. ఈ విధముగా అన్నియు క్రమముగా నడచుచుండగా, అనుకొనకుండ ఆతనికి భారతదేశములో నొక ఉద్యోగము లభించెను. యుద్ధములలోగాని, పనిచేయుచుగాని చనిపోయిన ఆఫీసర్లయొక్క పిల్లలకు విద్యనేర్పుటకై కలకత్తాలో ఒక విద్యాసంస్థ స్థాపితమై యుండెను. దానికొక సూపరిండెంటు కావలసివచ్చి, డేవిడ్‌బ్రౌన్‌న కది తీసికొనవలసినదిగా ఆహ్వానము వచ్చినది.

ఈ ఆహ్వానము వచ్చిన విధము చాల విచిత్రమైనది. కాలేజీలో నుండగా, డేవిడ్ బ్రౌన్ కొందరు పేదవారికి సాయము చేయుచువచ్చెను. ఆ సందర్భమున తనకు కలిగిన అనుభవముల నాతడు లండనులోని స్నేహితున కొకనికి లేఖా మూలమున తెలియజేసెను. ఆ స్నేహితుడు. ఈస్టిండియా కంపెనీ ఉద్యోగియగు మేజర్ మిచల్ (Major Mitchell) అను వానికి, డేవిడ్ బ్రౌన్‌ను గూర్చి చెప్పెను. అప్పటికి మేజర్ మిచల్‌నకు, ఇండియాలోని విద్యాసంస్థకు ఒక సూపరిండెంటు కావలసియున్నదనియు, అట్టివానిని సంపాదించుటకు సాయపడవలసినదనియు ఒక అభ్యర్ధనము వచ్చినది. మేజర్ మిచల్ మనస్సులో, డేవిడ్ బ్రౌను మెలగెను. వెంటనే ఆతడు లండనునుండి 1785 ఫిబ్రవరిలో, డేవిడ్ బ్రౌనున కొక జాబు వ్రాసెను. ఆ జాబులో తాను డేవిడ్ బ్రౌను యొక్క గుణ గణములను గూర్చి విన్నట్లును, కలకత్తాలోని "విద్యాసంస్థ - శరణాలయము" లో ఇరువదిఐదుగురు బాలురు, ఇరువదిఐదుగురు బాలికలు కలరనియు, దానికొక సూపరెండెంటు కావలసి

2. "I think he is destined to a higher and more important profession; and if you will entrust him with me for a year or two, I will give him the preparatory attention necessary to his passing through a grammar school, which may fit him for college, and lead to his entering the Church". Memoir of the Rev. David Brown (The Asiatic Journal. London, 1819. Vol VIII Page-2.)

యున్నందున, ఆ ఉద్యోగము డేవిడ్ బ్రౌనున కీయవలెనని తాను సిఫార్సు చేయవలె ననుకొను చున్నట్లును, ఏ విషయమును తేల్చుకొని వెంటనే వ్రాయవలెననియు; మేజర్ మిచల్ వ్రాసెను.[3]

ఈ ఉత్తరము వచ్చునప్పటికి, డేవిడ్ బ్రౌన్ జబ్బుచేసి తేరుకొనుచుండెను. ఇండియాలోని ఉద్యోగమునకు పోవుటకు చాల అడ్డంకులు ఆతనికి తోచెను. ఈ ఆహ్వానమును, అంతరాత్మకు బాధ కలుగకుండ మన్నింపకుండుటకు చాల కారణములు కన్పట్టెను. అన్నింటి కంటె ముఖ్యమైనది, ఆతని చిన్న వయస్సు (23 సంవత్సరములు). అంత చిన్న వయస్సులో చర్చిలో మతోద్యోగిగా చేరుట ఆతనికి మొదట నచ్చలేదు. కాని, ఆతని స్నేహితులందరు, ఆతడు ఇండియాలోని ఈ ఉద్యోగమును స్వీకరింపవలె ననియే తలంచిరి.[4]

---

3. ": ......for it is in consequence of the very high opinion I have conceived of your character and capacity, from the favourable mention of both in the course of my conversations with you estimable correspondent, that I have been induced to write you this letter ".

"......but as they propose to have a superintendant of the institution in India, they have authorised a captain of the Bengal army...to look out for a married young gentleman (a clergyman in preference) to proceed to India in one of the ships of the season. As the gentleman embarks for India in ten days, you must make an immediate choice. I have prevailed on him to wait for your answer until Thursday morning... " (From the Private Papers of Rev. David Brown).

4. " When this letter reached me at College, I was just recovering from a long indisposition. There were many objections immediately occured to me; I foresaw them all at a rapid glance, and settled in my mind that I might decline the offer with a good conscience; above all, I was too young for priest's orders...... I acquainted some of my serious friends with the import of the Major's letter......They differed from me in judgement... " (Ibidem).

డేవిడ్ బ్రౌణ, మేజర్ మిచల్‌ను 1785 లో ఫిబ్రవరి 15 వ తేదీని [illegible] కొనెను. ఇండియా పోవుచున్న కెప్టెన్ ఫిట్జ్‌పాట్రిక్ (Captain Fitzpatrick) ను. తరువాత రెండు రోజులకు కలిసికొనెను. "విద్యాసంస్థ-శరణాలయము"న ఏబది మంది బాలబాలికలు కాక, ఐదు వందల మంది ఉన్నట్లును, జీవితము మొదట చెప్పిన దానికంటె తక్కువ అయినట్లును అప్పుడు తెలినది కాని, అప్పటి కప్పుడే ఇండియా వెళ్ళవలెనని నిర్ణయించుకొనిన డేవిడ్ బ్రౌణ, తనను క్రైస్తవ పురోహితునిగ (Priest) చేయుటకు బిషప్ అంగీకరించినచో, తాను ఇండియా వచ్చెదని చెప్పి, సమ్మతిపత్రమున సంతకము చేసెను. ఇప్పుడాతనికి రెండు సమస్యలుండెను. బిషప్ నుండి క్రైస్తవ పురోహితునిగ నుండుటకు ఆజ్ఞాపత్రము సంపాదించుట మొదటిది. ఇండియాలోని ఉద్యోగమునకు వివాహితుడైన మతోద్యోగి కావలెను. గనుక, సాధ్యమైనంత త్వరలో వివాహము చేసికొని భార్యను సంపాదించుట రెండవది. వ్యవధి తక్కువ గనుక, ఈ రెండును మొదట కష్టములుగనే తోచెను:

వెంటనే ఆతడు లండను బిషప్ అయిన డాక్టర్ లౌత్ (Dr. Lowth, Bishop of London) దగ్గరకు పోయి తనను పురోహితునిగ చేయవలసినదని కోరెను. కాని ఆతడంగీకరింపలేదు. ఆతడంతకు పూర్వము పురోహితులనుగా చేసిన కొందరు యువకులు; తాము వాగ్దానముచేసినట్లు విదేశములకు పోక, లండను లోనే తిరుగుచు, వృత్తికే అపకీర్తి తెచ్చుటచే, ఆతడు డేవిడ్‌బ్రౌణను పురోహితునిగ చేయుట కంగీకరింపలేదు.[5]

వెంటనే డేవిడ్ బ్రౌణ, మేజర్‌తో కలిసి లాన్డఫ్ బిషప్ అయిన డాక్టర్ వాట్సన (Dr. Watson, Bishop of Landaff) ను, కలిసికొని జరిగినదంతయు చెప్పెను. వెంట నున్న మేజర్ కూడ, సాయము చేయవలసినదిగా ఆతనిని అర్థించెను. అందులకా బిషప్, కేంటర్‌బరీ ఆర్చ్‌బిషప్ ఒప్పుకొన్నచో, తాను డేవిడ్‌బ్రౌణ పురోహితునిగ చేయుట కంగీకరింతునని చెప్పగా; డేవిడ్‌బ్రౌణ ఆర్చ్‌బిషప్‌ను కలిసి కొనెను. ఆర్చ్‌బిషప్ ఒప్పుకొనెను. ఫిబ్రవరి 27 వ తేదీని (1785) డేవిడ్‌బ్రౌణ

5. "I waited on Dr. Lowth, the bishop of London, asking to be ordained to go abroad : he answered flatly, that he would never ordain another man to go abroad; for that he had ordained several for the colonies, who afterwards remained lounging about the town, a dis-grace to the cloth." (Ibidem)

పురోహితునిగ చేయబడి, రివరెండ్ డేవిడ్‌బ్రౌన్ అయ్యెను. మార్చి 2 వ తేదీని ఆతనిని "క్రైస్తవ విజ్ఞాన ప్రచారక సంఘము" (The Society for promoting Christian Knowledge)న, సభ్యునిగ చేసిరి. తరువాత, ఆ సంఘమువారు ఆతనిని కంపెనీ డైరెక్టర్లకు సిఫార్సు చేసిరి. వారాతని యోగ్యతలను పరీక్షించి, ఇండియా ప్రయాణమునకై మూడు వందల గినీలను, ముందుగానే ఇచ్చిరి. దీనికి డేవిడ్‌బ్రౌన్ ఎప్పుడును కృతజ్ఞుడై యుండెను.

ప్రమాణమునకు అంతయు సిద్ధమైనది. కాని, వివాహమింకను కాలేదు. ఆ అడ్డు తీరలేదు. ప్రయాణమునకు ఓడలో స్థలము దొరకక కొన్ని నెలలు ఇంగ్లండు లోనే ఉండిపోవలసి వచ్చినది. ఈ కాలములో ఆతడు వివాహ ప్రయత్నముచేసి, గృహస్థుడయ్యెను. ఆతని భార్యయొక్క కన్యానామము మిస్. రాబిన్‌సన్ (Miss Robinson). ఆమె నాతడు చాల కాలమునుండి ఎరింగి యుండుటచే, వివాహము సులభముగా నైనది. కొద్ది కాలములో ఇండియా పోవుచున్నామనుకొని వారు 1785 లో మార్చి 4 వ తేదీని వివాహము చేసికొనిరి. కాని, కారణాంతరములచే ప్రయాణము ఆలస్యమైనది. ఆ పరిస్థితులలో డబ్బు లేకపోవుట వలన, రివరెండ్ డేవిడ్ బ్రౌన్ దంపతులు చాల చిక్కులు పడిరి[6]. ఇండియా పోవువరకు జీతము రాదుగదా ! కనుక డబ్బు ఇబ్బందులు కొంత తొలగుటకై "ఛల్సియా చర్చి" లో కొన్నాళ్లు క్యూరేట్ (Curate) గా పనిచేసెను. ఆతని స్నేహితులందరును ఆతని డబ్బు పంపుచు వచ్చిరి. ఆ డబ్బు, అప్పుగా తీసికొనుచున్నానని వారికి చెప్పి, దాని నాతడు స్వీకరించెను. ఇండియా వెళ్ళిన తరువాత ఆ అప్పును తీర్చివేసెను.

రివరెండ్ డేవిడ్ బ్రౌన్ ఎట్టకేలకు ఓడపై స్థలమును సంపాదించి, గర్భవతి యైన భార్యతో ఇంగ్లండు నుండి ఇండియాకు బయలుదేరెను. ఆ రోజులలో ఈ ప్రయాణము ఇంచుమించుగా ఆరు నెలలు తీసికొనెడిది. ప్రయాణ మధ్యమున ఆతని భార్య ప్రసవించి, 1786 లో ఫిబ్రవరి ఒకటవ తేదీని కుమారుని కన్నది. అందరును సంతోషించిరి. రివరెండ్ బ్రౌన్, తన కుమారునకు డేవిడ్ మిచల్ బ్రౌన్ అని పేరు పెట్టెను. ఇట్లు సకుటుంబముగా ప్రయాణము చేసి కలకత్తా

---

6. "I am now to reside in Chelsea, and have very little money and food to provide for my wife and self". (Journal of Rev. David Brown)

చేరి, జూన్ 18వ తేదీని 1786 లో "విద్యాసంస్థ-శరణాలయము" యొక్క యాజమాన్యమును వహించెను. అందరు పిల్లలు తమ రక్షణమున నున్నందులకు, రివరెండ్ బ్రౌన్ దంపతులు సంతోషించిరి. వచ్చిన కొద్ది రోజులకే, రివరెండ్ బ్రౌన్; ఫోర్టు విలియమ్ లోని ఒక బ్రిగేడు (Brigade) నకు ఛాప్లెన్ (Chaplain) గా నియమింపబడెను.

తాను కలకత్తాలో ఉండవలసి యుండుటచే బెంగాలీ నేర్చుకొనుట ప్రథమ కర్తవ్యమని గ్రహించి, రివరెండ్ బ్రౌన్, ఓడ మీదనే ఆ భాషను నేర్చుకొనుట ప్రారంభించెను. భారతీయ భాషలయందు మొదటినుండియు ఆతనికి ఆదర ముండెను. ఆతని కుమారుడైన ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్, తన భాషాభిమానమును తండ్రి నుండియే పైతృకముగ పొందియున్నా డనవచ్చును. ఆనాడు, ఓడ ప్రయాణము ఆరేడు నెలలు పట్టుచుండెను గనుక; రివరెండ్ డేవిడ్ బ్రౌన్ కలకత్తాలో అడుగుపెట్టు నాటికి, వంగభాష బాగుగ నేర్చుకొని యుండెను. కనుకనే ఆతడు వెంటనే తన కార్యకలాపములలో, భాషవలని బెడదలేకుండ నిమగ్నుడు కాగలిగెను.

కాని, ఆతడు కలకత్తాలో అడుగుపెట్టిన సంవత్సరము లోపుననే, పుత్ర వియోగమును పొందవలసిన వాడయ్యెను. బ్రౌను దంపతులకు, ఓడమీద కలిగిన కుమారుడు, చాల చిన్నవయస్సులో చనిపోయెను. (20 ఏప్రిల్ 1787). ఆతనికి పిల్లలనిన మొదటినుండియు చాల ప్రేమ. ఈ ప్రథమ పుత్రుని మృతి - బాలుడు చాల చిన్నవాడైనను - ఆతనిని చాల దుఃఖపెట్టినది. ఆ రోజులలో ఆతడొక మిత్రునకు వ్రాసిన జాబులోని ఈ భాగము, మనకీ విషయమును తెలుపును:

"He began to lisp and walk, then the lovely blossom died-"
కాని, ఆతడెంత వీతరాగుడో, ఆ లేఖలోనే యున్న ఈ క్రింది వాక్యము తెలుపును:
"If a wish could bring back his child, that wish he would not form."
రివరెండ్ డేవిడ్ బ్రౌన్‌నకు, తన మత సత్యములయం దెంత నమ్మకమున్నదో, పుత్రుని మృతిని ఎంతటి ప్రశాంత చిత్తతతో గ్రహించెనో; పుత్రుని గోరీ మీద నున్న "శిలాలేఖనము"వలన మనకు తెలియును.

---

7. Memoir of the Rev. David Brown (The Asiatic Journal. London, 1819. Vol. VIII; Page — 218).

"The Epitaph"

"Bold infidelity, turn pale and die,
under this turf an Infant's ashes lie:
Say, is it lost or saved?
If death's by sin, it sinn'd, because'tis here;
If Heaven's by works, it can't in Heav'n appear?
Ah, reason how depraved!
Revere the Bible's sacred page, the knot's untied,
It died through Adam's sin; it lives, for Jesus died."
David Mitchell Brown.
Born at sea, Feb. 1st. 1786;
Died at the Orphan-house, Bengal, April 20, 1787.

ఈ దుఃఖము నాతడు, మరిచిపోవుటకు ఎక్కువ పనిని మీద వేసికొని దానిలో నిమగ్నుడై యుండుటకు ప్రయత్నించెను. "మిషన్ చర్చ్" (Mission Church) కి సంబంధించిన పనుల నన్నింటిని ఆతడీ సంవత్సరమే (1787) తనపై వేసికొనెను. దీనితో ఆతడు, ప్రతి ఆదివారమును ఒకదాని తరువాత నొకటిగా మూడు చోటులందు (శరణాలయము, ఫోర్టు, విలియమ్, మిషన్ చర్చ్) తన మత సంబంధమైన కార్యములలో ప్రవర్తింపవలసి వచ్చెను.

ఆతడు "మిషన్ చర్చ్" కొరకు పాటుబడుచున్న రోజులలో, తన కృషికి ప్రతిఫలమును - ధనరూపముగ - ఏమియు తీసికొనలేదు. అప్పుడాతడు పూనుకొననిచో, దానిని మూసివేయవలసి వచ్చెడిది ; ఇట్లు ఏడు నెలలు జరిగిన తరువాత, "శరణాలయము" అధికారులకు ఆతని స్వార్థరహిత కృషి అంతగా నచ్చక కాబోలు - శరణాలయము పని గాని, మిషన్ చర్చ్ పని గాని, ఏదో ఒకటి మాత్రమే ఆతడు చేయవలెనని ఒత్తిడిచేసిరి. మిత్రుల సలహా ననుసరించి, తనకు లాభదాయకమైనను ఆతడు, శరణాలయము పనిని మానివేసెను ; ఇది 1788 ఆగస్టులో జరిగినది. ఈ "శరణాలయము" పనిలో ఉన్న దినములలో ఆతడు, స్వదేశస్థుల పిల్లలకై ఒక "ధర్మబడి"ని కూడ స్థాపించి, ఉచితముగా నిర్వహించెను.

శరణాలయము పని మానివేసిన తరువాత, తన ఇంటిలోనే విద్యార్థులకు పాఠములు ఉచితముగా చెప్పుట ప్రారంభించెను. ఈ తరగతులు చాల ప్రచారమునకు వచ్చి, ఆతనికి మంచి పేరు తెచ్చెను. ఈ పనులు గాక, ఆతడు నిర్ణీతములైన దినములలో; జైళ్లు, ఆసుపత్రులు కూడ తన మతమునకు ప్రచార కేంద్రములుగ భావించి, అక్కడకు పోయెడివాడు. ఇట్లు నిర్విరామముగ, తాను సత్యమని నమ్మిన ధర్మముయొక్క ప్రచారమునకు రివరెండ్ డేవిడ్ బ్రౌన్, కృషి చేసి, సమకాలికులలో ఖ్యాతికెక్కెను.

ఈ పనులిట్లుండగనే, 1794 లో ఆతడు "ప్రెసిడెన్సీ ఛాప్లెన్" (Presidency Chaplain) గా నియమింపబడెను. ఈ క్రొత్త పని వచ్చినను ఆతడు తన మిగిలిన పనులను మానక, పూనికతో అన్నింటిని నెరవేర్చు చుండెను. అప్పటి కప్పుడే, రివరెండ్ డేవిడ్ బ్రౌన్, ముగ్గురు "గవర్నర్-జనరల్"(Governor-General)గార్ల వద్ద పనిచేసి నట్లైనది. ఆతడు వీరి మెప్పును పొందుట చేతనే; 1800 లో "ఫోర్టు విలియమ్ కళాశాలను"ను, మార్క్విస్ వెలస్లీ స్థాపించినప్పుడు, రివరెండ్ బ్రౌన్‌ను "ప్రోవోస్ట్"(Provost)గా చేసెను. కళాశాల స్థాపించునాటికున్న, అధికారివర్గమిది[9]:

"Rev. David Brown, Provost.

Rev. Claudius Buchanan, A. B. Vice - Provost.

PROFESSORSHIPS

Arabic Language and Mahomedan Law - Lieutenant John Baillie.

Persian Language and Literature - Lieutenant Colonel William Kirkpatrick, Francis Gladwin, and Neil Benj. Edmonstone, Esq.

Hindustanee Language — John Gilchrist, Esq.

Regulations and Laws, & c — Geo. Hilaro Barlow, Esq.

Greek, Latin and English Classics — Rev. Claudius Buchanan".

8. (i) Lord Teignmouth, (ii) Marquis Cornwallis, (iii) Marquis Wellesley.

9. 'The Good old days of Honorable John Company; Simla, 1882'. By W. H. Carey. (Page - 24.)

వంగరాష్ట్రములో నాడు, ఈ కళాశాల చాల ప్రముఖపాత్ర వహించినది. కంపెనీ ఉద్యోగులైన వారిలో - భారతీయ భాషల విషయమున, నాగరకతా సంస్కృతుల విషయమున; జ్ఞానమున్న వారి సంఖ్య చాల తక్కువ గనుక; అట్టి జ్ఞానమును వారికి కలిగింపవలెనను సదుద్దేశముతో మార్క్వెస్ వెలస్లీ దీనిని స్థాపించెను.[10] ఈ కళాశాలనుబట్టి భారతీయులును కొంతవరకు తమ్ము పరిపాలించుచున్న ఆంగ్లేయులను గూర్చి తెలిసికొనుట జరిగినది.

ఈ కళాశాలలో మొట్టమొదట పాఠములు 1800 లో, నవంబరు 24 న ప్రారంభింపబడినవి. ముందుగా అరబ్బీ, పార్సీ, హిందుస్తానీ, భాషలలో శిక్షణ మొదలయ్యెను. కాలేజీని పురస్కరించుకొని గ్రంథాలయము కూడ అప్పుడే స్థాపించబడినది.

1861 లో జరిగిన పరీక్షలో ఎక్కువగా గుణములను సంపాదించిన వారికి బహుమతులు పంచబడినవి. 1802 లో ఫిబ్రవరి 6 వ తేదీని జరిగిన ఈ సభలో, "వక్తృత్వపు పోటీలు[11]" కూడ జరిగినవి. ఈ కళాశాల ఉన్నంత కాలమును, విద్యార్థులు - ఆచార్యులు కూడ మంచి ఉత్సాహముతో పట్టుదలతో పనిచేసిరి. గొప్ప ప్రతిభావంతులైన ఆచార్యులు[12], తమ కార్యములను సమర్థతతో నిర్వహించెడివారు.

10. "Under no administration of our Indian affairs was so much done for the encouragement of Oriental learning among the servants of the state, or for its general diffusion by the publication of valuable works, as during the rule of that great man. An assemblage of the ablest professors and teachers in every branch of instruction that was to be imparted, gave life and energy to the system". (Ibidem; Page — 23.)

11. నాటి చర్చనీయాంశములు :- "(1) An academical institution in India is advantageous to the Natives and the British nation. (2) The Asiatics are capable of as high a degree of civilization as Europeans; and (3) The Hindustanee language is the most generally useful in India". (Ibidem; Page — 24.)

12. The names of Colebrooke, Gladwin, Harington, Gilchrist, Edmonstone, Baillie, Lockett. Lumsden, Hunter, Buchanan, Carey and Barlow, all of whom in various branches of tuition, discharged the duties of professors, will vouch the excellence of the instruction imparted, and the advantages enjoyed by the students in that establishment...... " (Ibidem; Page — 24.)

దేశభాషలను నేర్చుకొనుటకు విశేషమైన ప్రోత్సాహము విద్యార్థులకు కలిగించుటకై, ప్రభుత్వమువారు 1812 లో, ఫిబ్రవరి 8 వ తేదీని - పట్టుదలతో కళాశాల విడిచిన తరువాత కూడ అరబ్బి, సంస్కృత భాషలలో కృషిచేయుచున్న కంపెనీ సివిలు ఉద్యోగికి, 5,000 రూపాయలను, పారితోషికముగ నిత్తుమని ప్రకటించిరి. కాని, కంపెనీ డైరెక్టర్లు దీనిని త్రోసిపుచ్చి (22-7-1814) గౌరవమైన డిగ్రీని, ఇత్తుమని ప్రకటించిరి (30-5-1815). దీనితో కొందరి ఉత్సాహము సన్నగిల్లినది.

ఈ కళాశాల స్థాపింపబడిననాటి నుండి తన మృతివరకు (1812) రివరెండ్ డేవిడ్ బ్రౌన్, దీనికొరకై అధికారిగ, అనధికారిగ కూడ చాల శ్రమించెను. అతని ఉత్సాహము, పట్టుదల అట్టివి. కంపెనీవారు, ఈ కళాశాలను 1828 లో ఎత్తివేసి; తమ ఉద్యోగులు ఆయా రాష్ట్రములలో మున్షీలవద్ద, ఆయా భాషలు నేర్చుకొనునట్లు ఏర్పాటు చేసిరి. కాని, ఈ కళాశాల ఉన్నంత కాలము, తరువాత కూడ; దీని ప్రభావము కన్పట్టినది[13].

పోర్టు విలియమ్ కళాశాలలో "ప్రొవోస్ట్", అయిన తరువాత పని ఎక్కువగుటచే, తాను "ప్రెసిడెన్సీ" పనిని చేయుట కష్టమని తలంచి, రివరెండ్ బ్రౌన్, దానిని మానుకొనెను. ఇట్లు తనకాలము నంతటిని కళాశాలయొక్క అభివృద్ధికై రివరెండ్ బ్రౌన్ వ్యయించుటకు సిద్ధపడినను; కంపెనీవారు 1806 లో ప్రొవోస్ట్, వైస్ - ప్రొవోస్ట్ పదవులు అనావశ్యములని తలంచి వానిని తీసివేసిరి[14]. నాటి

13. "......notwithstanding it has ceased to exist, yet continues its beneficial influence by the many standard works of eastern literature and education which issued formerly under its patronage from the press, and by the important services rendered by those who had been trained within its walls". (Ibidem ; Page — 24.)

14. " Para, 6—We think the writers may complete their studies in the oriental branches, in one year, at the College at Calcutta, provided they devote their time and attention exclusively to this object. The expense, therefore, of the institution may be reduced within a much more limited scale than at present" " Para, 7— Considered upon these principles, it will be unneccssary to continue the offices of provost and vice-provost ......" (Extract from a Public General Letter from the Hon. the Court of Directors dated 21st. May 1806.)

కంపెనీవారి మనసస్తత్త్వమున కిది మంచి తార్కాణము. స్వార్థరహితముగ కృషి చేయుచున్న రివరెండ్ బ్రౌన్‌న కిది కష్టముగ తోచి, తాను జీతము తీసికొనకుండ పనిచేయుటకు సిద్ధముగా నున్నట్లు; అప్పుడు గవర్నర్ జనరల్‌గను, కళాశాలకు "విజిటర్" (Visitor) గను ఉన్న సర్ జి. హెచ్. బార్లో కొక జాబు వ్రాసెను. ఈ జాబు[15]; రివరెండ్ డేవిడ్ బ్రౌన్ యొక్క ఆశయములను, వాని నాచరణలో పెట్టు సందర్భమున ఆతడు చూపగల ధైర్యసాహసములను, మన ఎదుట పెట్టును. ఇతరులకు సాయము చేయుట అన్న ఆతడెంత వ్యయ ప్రయాసలకును జంకెడి వాడు కాడు. స్వార్థపరత్వము రాజ్యము చేయుచున్న ఆ దినములలో, రివరెండ్ డేవిడ్ బ్రౌన్, స్వార్థరహితత్వమునకు ఉదాహరణ ప్రాయుడు[16].

తాను శ్రమపడి సేకరించిన నూరు ఫోలియో (Folio) వాల్యూములు, ఫోర్ట్ విలియమ్ కళాశాలయొక్క గ్రంథాలయమునకు దానము చేసియు; ఇంకను చాల గ్రంథములు బైబిలు అనువాదకులకు దానము చేసియు, ఆతడిట్టి సత్కార్యములకు నాడు మార్గదర్శకుడయ్యెను. నాడు, వంగరాష్ట్రమునుండి బైబిలు అనువాదములు చేసిన వారి కెందరికో రివరెండ్ డేవిడ్ బ్రౌన్ సేకరించిన గ్రంథములు సాయము చేసెను[17].

---

15. " Hon. Sir :— From conviction that I cannot devote my time and attention more usefully in the service of the Hon. Company, than by promoting the success of their collegiate institution, I am induced to offer the continuance of my superintendence, if my doing so be thought eligible, and to officiate without salary, if that is considered necessary by the government under present circumstances ... " (రివరెండ్ డేవిడ్ బ్రౌన్ లేఖలోని భాగము)

16. " Every species of charitable contribution at Calcutta, where calls are very frequent, received his countenance and large support...... " (Christian Biography-printed for the Religious Tract Society; Religious Grace Society; Instituted 1799; Page — 65.)

17. " Toward the formation of the library of the College of Fort William, he bestowed a rich stock of a hundred volumes, mostly folios, of scarce and valuable works; as also a similar present to the library founded by himself, for the use of the translators of the scriptures. " (Ibidem; Page — 57)

1786 నాటికే కలకత్తా చేరిన రివరెండ్ దేవిడ్ బ్రౌన్; తన తరువాత అచ్చటకు వచ్చిన చర్చి ఉద్యోగులకు, మిషనరీలకు అండయై యుండి, వారికి ఆతిథ్యమిచ్చి ఆదరించెడివాడు. ఈతని కుమారుడైన ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ కూడ, ఈ విషయము నిట్లు సూచించెను. "My father, the Reverend David Brown, was for sometime Provost of the College at Calcutta; where he was the revered friend of Claudius Buchanan, Thomason, Henry Martyn, Daniel Corrie, Carey, Marshman and Ward[18]"

ఇందు పేర్కొనబడిన వారందరును నాడు భారతదేశమున క్రైస్తవ మత ప్రచారమునకై చాల శ్రమపడినవారు[19]. రివరెండ్ దేవిడ్ బ్రౌన్ కూడ ఆ దృష్టి కలవాడే గనుక, వారికి ఆశ్రయమిచ్చినాడు. వీరేగాక, క్రొత్తగా ఇంగ్లండునుండి కలకత్తాకు ఎవరు వచ్చినను, వారు కొంత కాలమైనను రివరెండ్ బ్రౌన్ అతిథులుగ నుండెడివారు. ఇది నాడు - హోటళ్లులేని రోజులు గనుక - కొంత వరకు

---

18. Some Account of the Literary Life of Charles Philip Brown.

19. ఈ ప్రచారకుల సంగ్రహ చరిత్ర ఇది :—

విలియమ్ కెరే (William Carey; 1761–1834). వంగరాష్ట్రమునకు 1794 లో వచ్చెను. శ్రీరామపురం మిషను. బాప్టిస్టు. గొప్ప భాషావేత్త. తెలుగునకు వ్యాకరణము (1814) రచించెను.

క్లాడియస్ బుచనన్ (Cladius Buchanan; 1766 – 1815). వంగరాష్ట్రమునకు 1797లో వచ్చెను. ఫోర్టువిలియమ్ కళాశాలలో వైస్-ప్రొవోస్ట్. మంచి విద్వాంసుడు.

జోషువా మార్ష్మన్ (Joshua Marshman; 1768–1837). శ్రీరామపురమునకు 'వార్డు'తో కలిసి 1799 లో వచ్చెను.

హెన్రీ మార్టిన్ (Henry Martyn; 1781–1812). కలకత్తాకు 1806లో వచ్చెను. మిషనరీ మత ప్రచారకునిగ పేరు పొందెను.

డేనియల్ కొరి (Daniel Corrie; 1777–1837) కలకత్తాకు 1806 లో వచ్చెను. బెంగాల్ ఛాప్లెన్. మదరాసు మొదటి బిషప్పు.

థామస్ ట్రూబోడి థోమాసన్ (Thomas Truebody Thomason) ఇండియాకు 1808 లో వచ్చెను. బెంగాల్ ఛాప్లెన్.

సర్వసామాన్యముగా నున్నను, రివరెండ్ బ్రౌన్ యొక్క అతిథి సత్కారము అనన్య సామాన్యముగా నుండెను. ఈ విషయమును సమకాలికులందరు పేర్కొనిరి.

ఆతని గార్హస్థ్య జీవితము సుఖప్రదమై యుండుటచేతనే, అందరతిథుల నాతడు ఆదరింపగలిగెను. ఈ జీవితమున ఆతనికి ఎగుడుదిగుడులు, ఒడుదొడుకులు లేక కాదు. ఇండియాలో అడుగుపెట్టిన సంవత్సరములోపుగా ఆతని పుత్రుడు చనిపోయెను. మరి ఏడు సంవత్సరములకు ఆతని భార్యయు చనిపోయెను (జూలై 1794). ఈ దుఃఖముతో నాతడు రెండు సంవత్సరములు విధురుడుగా నుండెను. తరువాత మిత్రుల సలహాల ననుసరించి, మిస్. కౌలే అను నామెను ద్వితీయ వివాహముగ చేసికొనెను. ఈ వివాహము, ఆతని జీవితమును సుఖవంతముగ చేసినది. మన కథానాయకుడైన ఛార్లెసు ఫిలిప్పు బ్రౌను, ఈ వివాహ ఫలమే.

ఇక్కడ విచిత్రమైన విషయమేమనగా—ఆతని మొదటి భార్య, మిస్. కౌలేను ఎరిగియుండుట ! ఎరిగియుండుటయే కాదు; తాను చనిపోయినచో తన భర్త మిస్. కౌలేను వివాహమాడ వలెనని కాంక్షించుట! మిస్. కౌలే తండ్రి కెప్టెన్. కౌలే (Captain Cowley) బెంగాలు పథాది దళమునకు చెందిన వాడగుటచే, కలకత్తాలోనే ఉన్న బ్రౌన్ దంపతులు, కౌలేలను కలిసికొనుట జరిగినది. తన అనారోగ్యమును ఎరింగిన మొదటి బ్రౌను సతీమణి, తాను చనిపోయినచో, తన భర్త మిస్. కౌలేను వివాహమాడవలెనని తలంచి ఆ విషయము రెవరెండ్ డేవిడ్ బ్రౌన్‌తో అన్నది కూడ[20] !

రివరెండ్ డేవిడ్ బ్రౌన్, జూలై 19 వ తేదీని (1796) మిస్. కౌలేను వివాహమాడినాడు. వీరి రెండవ కుమారుడే, ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్. ఈతడు గాక బ్రౌను దంపతులకు ఇంకను కుమారులు, కుమార్తెలు కూడ గలరు. కాని తన సంతానమంతటిలోను, తన రెండవ కుమారుడు విశిష్టుడను భావము రివరెండ్ డేవిడ్ బ్రౌన్‌నకు కలదని చెప్పుట కాధారములు, ఆతని లేఖలలో కలవు. *1810లో* వ్రాసిన ఒక లేఖలో – అప్పటికి ఛార్లెస్ ఫిలిప్ బ్రౌనునకు పండ్రెండు సంవత్సరములు మాత్రమే – రివరెండ్ డేవిడ్ బ్రౌన్ తన రెండవ కుమారుని సాహిత్యాభి

20. "How happy would Miss Cowley make you! I wish you none other, should it please God to take me from you." (Memoir of the Rev. David Brown.)

రుచిని గూర్చి వ్రాసెను[21]. తన సంతానమునకు తానే ఆచార్యుడై, వారికి విద్య నేర్పెను. భారతీయ భాషలను నేర్చుకొని తీరవలెనను భావమీతని కుండుటచే, తన సంతానము చేత, ఆ భాషలను చదివించెను[22]. తనకు స్వయముగా వివిధ విషయములపై అభిమానముండుటచే, తన సంతానమునకును అట్టి అభిరుచి కలుగుటకు పాటుబడెను. ఛార్లెస్ ఫిలిప్పు బ్రౌన్, తండ్రి ఆశయముల నెరవేర్చెను.

క్రైస్తవమత ప్రచారము బాగుగా చేయగలుగుటకు, హిందూమతమును గూర్చి సవిస్తరముగ తెలిసికొనుట ఆవశ్యకమనియు, అందులకు సంస్కృతభాషా జ్ఞానము తప్పనిదనియు రివరెండ్ బ్రౌన్ గ్రహించి, ఆ భాషను నేర్చుకొనుట ప్రారంభించెను[23]. ఇదిగాక, భారతీయ భాషలలోనికి బైబిలును అనువాదము చేయుటకు వీలగునట్లు, వివిధ భారతీయ భాషల పదజాలము నొక కోశముగ సిద్ధము చేసెను. ఇందు గ్రీకు, లాటిను భాషలలోని పదజాలమును కలదు. విశేషించి

---

21. "My second boy has read with understanding the Paradise Lost, Dryden's Aeneid, and is now reading Cowper's Homer ...." (Memorial Sketches of the Rev. David Brown — London, 1816. Page — 89.)

22. "It was Mr. Brown's desire to give that bent to his children's minds, and to put them in that track, which would probably lead to their pursuing through life the line he deemed preeminently useful in a Country like Bengal......he intended they should be well grounded in the languages......" (Ibidem; Page — 90.)

23. "It is twelve months since I entered upon the determination of studying Sanscrit.........I, the more willingly enter on this subject, as you are about a necessary and important work, which makes you wish your inquiries had been directed, like those of mine, to collect materials for a thorough display of Hindooism." (Extracts from Rev. David Brown's Correspondence, 1792)

ఇందు, భారతీయ భాషలలోని పదజాలముతో బాటు మిగిలిన కొన్ని ప్రాచ్యభాషల లోని పదజాలమును కలదు[24].

రివరెండ్ డేవిడ్ బ్రౌన్‌నకు భాషలయందేగాక, సామాన్య విజ్ఞానమునందును ఆసక్తి ఎక్కువ. చాల ధనమును వెచ్చించి సాహిత్య గ్రంథములను సంపాదించి, తన ఇంటనే ఒక గ్రంథాలయమును స్థాపించెను[25].

రివరెండ్ డేవిడ్ బ్రౌన్, కలకత్తాకు పదునైదు మైళ్ళ దూరమున సొంత ఇంటిలో నివసించెడివాడు[26]. ఇది గవర్నర్ - జనరల్ యొక్క పార్కునకు ఎదురుగా, హుగ్లీనదికి పశ్చిమతీరమున నుండెను. ఈ ఇంటిపేరు 'ఆల్డీన్'(Aldeen) బాప్టిస్టు (Baptist) మిషనరీలయిన 'కెరే'(Carey) మొదలైనవారు కృషిచేయుచున్న శ్రీరాంపురమున కిది సమీపమున కలదు. ఈ ఇంటిని ఆనుకొని ఉన్న తోటలో, ఒక పాడుపడిన దేవాలయముండగా, దానిని బాగుచేయించి; రివరెండ్ బ్రౌన్ అచ్చట ఒక అతిథి గృహమును నిర్మించెను. క్రైస్తవ మత ప్రచారమునకై వచ్చిన ఆతని మిత్రులు; వారి వారి నిర్ణీత స్థలములకు పోవువరకు ఆతని

---

24. "It was Mr. Brown's opinion, that the Asiatic languages demanded and deserved revival......In the original scripture tongues, as also in some degree in Arabic, Mr. Brown prepared and arranged grammatical helps for his children : and, with a view to facilitate Bible translations, he commenced a polyglot vocabulary of several Eastern langurges, together with Greek and Latin." (Christian Biography ; Page - 56.)

25. "He had a strong turn for general literary and scientific pursuits ; and had looked into most subjects of knowledge." (Ibidem ; Page - 57)

" His love of literature always was the chief source of his personal expense ; for he possessed at no small cost, an extensive collection of valuable books...." (Ibidem ; Page - 57.)

26. ".... induced him some years before to remove his domestic abode to a short distance from Calcutta, on the bank of the river, where he purchased a small property." (Memorial Sketches ; London, 1816. Page-62)

ఆతిథులుగ ఇటనే ఉండెడివారు. రివరెండ్ హెన్రీ మార్టిన్ ఇక్కడ మొట్టమొదటిలో ఐదునెలలుండెను.[27]

ఆతిథ్యము విషయమున గాని, కావలసిన వారికి సాయము చేయుట విషయములోగాని; రివరెండ్ బ్రౌన్ ముందు వెనుకలుగాని, తన సాయమపేక్షించినవారి జాతిమతములుగాని వివక్షించెడి వాడుకాడు. క్రైస్తవమతమునకు సంబంధించిన

---

27. "....the venerable David Brown remained to welcome the young priest (Rev. Henry Martyn), to be a father and a friend to him; to provide him with a home, and to sustain him in all his trials. Mr. Brown resided some fiifteen miles from Calcutta, at a place on the opposite bank of the river, named Aldeen, not far from the settlement of Serampore, where the Baptist missionaries Carey, Marshman, and Ward lived and laboured. In the grounds attached to this Aldeen house was a deserted idol-temple, upon the margin of the river, the picturesque aspect of which, as it stands out a broad mass of purple shadow against the setting sun, has been noted by thousands of Englishmen....... This pagoda had been fitted up as a dwelling - place - one of those convenient guest-houses which, in the old days of Indian hospitality, English residents delighted to have in their gardens for the reception of their friends." (Lives of Indian Officers by Sir J. W. Kaye; London, 1904. Pages - 503, 504.)

వివిధశాఖలకు[28] చెందిన వారికి, పరస్పరము వాగ్వాదములు జరుగుచున్న రోజులలో కూడ, ఆతడు తన "శాఖ" కు చెందనివారి కెందరికో ధనసాహాయ్యమును కూడ చేసిన ఉదారుడు. ఈ వాగ్వాదములలో ప్రత్యక్షముగ పాల్గొనుట కిష్టములేని రివరెండ్ బ్రౌన్ కూడ ఇందులోని కీడ్వబడినాడు. క్రైస్తవమత సిద్ధాంతములను పురస్కరించుకొని బయలుదేరిన ఈ వివాదములోని ఒక పక్షమువారు, రివరెండ్ డేవిడ్ బ్రౌన్, మతోద్యోగములను చేయుట కర్హతలేని వాడని వాదించు వరకు

---

28. క్రైస్తవ మతములోని వివిధశాఖలు (Denominations)

"There are three main branches of Christianity; Roman Catholicism, Protestantism, and Eastern Orthodoxy. Eastern Orthodoxy includes some twenty independent ("autocephalous," each-with-its-own-head) Churches, each of which draws it members mostly from one nation (the Churches of Greece, Russia, Serbia, Rumania, Bulgaria, etc.). They are closely related through a common tradition and liturgy".

"The first major division within Christendom came not between Roman Catholocism and Protestantism, but between the Eastern and Western Catholic Churches in the eleventh century. The separation of Protestants from Western Catholicism came five centuries later".

"In the earlier Christian centuries, a number of groups separated from the main body of Christendom (the Coptic, Syrian, Armenian ond others) and have continued as independent Christian bodies to this day".

(Religions of America : What is a Protestant? by Henry P. Van Dusen; Page – 113.)

ఇంకను-మెథడిస్ట్ (Methodist); లూథరన్(Lutheran) ; క్వేకర్ (Quaker); మూర్మాన్ (Mormon) ; క్రిష్టియన్ సైంటిస్ట్ (Christian Scientist); సెవెన్త్ డే యడ్వెంటిస్ట (Seventh-day Adventist); ప్రెసిబిటేరియన్ (Presbyterian) చర్చి ఆఫ్ ఇంగ్లండ్ (The Church of England) బాప్టిస్ట్ (Baptist) మొదలుగాగల శాఖలు చాల గలవు.

వచ్చినది[29], అతనిని తొలగింప యత్నించిరి. తన ఉద్యోగమును తానే మానుకొని పోయినచో, తాము ఏమియు చేయక ఊరకుందుమని అతని జాబు మూలమున తెలియపర్చిరి. రివరెండ్ బ్రౌన్, విషయమంతటిని లార్డ్ వెలస్లీ(Lord Wellesley) ముందుంచగా ఆతడు సానుభూతిని ప్రకటించుచు, జవాబు పంపించుచు, తన కన్ని విషయములను తెలియు ననియు, అట్టి వానిని ఉపేక్షించుట చాలుననియు సలహా ఇచ్చెను[30].

ఇట్లు, ఇతర శాఖలకు చెందిన క్రైస్తవులు తన్ను బాధించుచున్నను, రివరెండ్ దేవిడ్ బ్రౌన్ గొప్ప ఓర్పుతో అన్నింటిని సహించి, తనకు సత్యమని తోచిన మార్గమును బట్టి పనిచేసికొని పోవుచుండెడివాడు. సోదర మానవుని పైగల కారుణ్యముచే; ఆత డే మతమునకు, జాతికి, శాఖకు చెందినను; తన సాయము కావలసిన వారి కందరికిని, రివరెండ్ బ్రౌన్ సాహాయ్యము చేసెడివాడు. తన

---

29. "But all this increased the bitterness of the majority, and, so worsted in their argumentative strife, they endeavoured to get rid atleast of one of their opponents by denying his (Brown's) clerical authority, and threatening to prosecute him for the performance of ecclesiastical duties to which he had not been ordained. Mr. Brown was only a deacon of the English Church and his enemies affected to believe that he had not received episcopal ordination at all. One of their number, therefore wrote to him demanding a sight of his 'letters of orders', and another told him that 'a process of law was about to be commenced against him, which, in the first instance, would subject him to legal penalties, and ultimately to degradation, and concluded by assuring him that if he would but immediately resign, he was authorized to say that the business would be dropped." (Lives of Indian officers by Sir J. W. Kaye; London, 1904, Pages - 500, 501).

30. "Mr. Brown laid the matter at once before Lord Wellesley, who sent, through his private secretary, a kind and encouraging letter to the faithful minister and commended his determination to treat such threats with contemptuous silence." (Ibidem ; Page - 501)

ఇంటియందు నెలల కొలది అతిథుల నుంచుకొని, వారికి సాయము చేసెడివాడు.[31] డబ్బు కావలసి వచ్చిన వారికి, వడ్డీలేకుండ అప్పులిచ్చి వారిని ఆదుకొనెడివాడు.[32] రోమను కేథలిక్కులను, బాప్టిస్టులను సిద్ధాంత రీత్యా ఆతడు నిరసించినను, వ్యక్తులుగా వారిని ఆదరించి గౌరవించెడివాడు, సాయము చేసెడివాడు. ఇట్లే, జాతిభేదము నెంచక కొందరు తమిళ క్రైస్తవులకును ఆతడు సాయము చేసెను[33].

హిందూమతముపై ఆతనికి గౌరవము లేకున్నను క్రైస్తవ మతప్రచార మాతని ఆశయము. ఆతని పని - జనబాహుళ్యములో నున్న ఆచార వ్యవహారములకును, విజ్ఞుల ఆచరణలో నున్న మతమునకును చాల తారతమ్య మున్నదని

---

31. " ...... although his own family was nine or ten in number, he received, at separate times, from six to ten individuals at once....not as cursory visitors, but for weeks and months together.... " (Memoir of the Rev. David Brown)

32. To other friends, to whom temporary assistance was a benefit ....he lent money free of interest.... " (Ibidem)

33. " He subsisted for some time a Portuguese minister, since dead, for a congregation of that people at the mission church, by paying him a yearly salary ". (Ibid)

" His benevolence was not confined to those of his own tenets. He extended generous aid, to a large amount, to the missionaries of Serampore, for forwarding their public undertakings. Still less did his sympathy owe its intense activity to being circumscribed by the lines of clan or Country, of his exhortations in the cause of universal charity from the pulpit, one conduced to establish a fund for the relief of all the indigent, whether Europeans or natives; and one dispensed benefits to the Tamul Christians. (Ibidem)

గ్రహించి హిందూమత ధర్మములను జాగరూకతతో పరీక్షింపవలెనని, ఆతడు తలంచెను[34]. సులభముగా తేలికచేసి పలుకరాదనెను.

ఇదిగాక; బైబిలును ఆసియా దేశస్థులు అర్థము చేసికొనుట విషయమున, రివరెండ్ డేవిడ్ బ్రౌనుకు కొన్ని నిశ్చితాభిప్రాయము లున్నట్లు, ఆతని వ్రాతల వలన మనకు తెలియును. ఆసియా దేశములోని ఆచారవ్యవహారములు, పాశ్చాత్య దేశములలోని వానియంత వేగముగా మారలేదు గనుక; బైబిలులో చెప్పబడిన కొన్ని విషయములు, వర్ణింపబడిన ఆచారవ్యవహారాదులు, ఆసియా వాసులు సులభముగా అర్థము చేసికొనగలరని ఆతడు తలంచెను[35].

ఆసియా దేశస్థులు మంచివిద్యాంసులనియు, సునిశితమైన బుద్ధికలవారనియు భావించిన డేవిడ్ బ్రౌను; వారు బైబిలును, సామాన్య పాశ్చాత్యదేశస్థుని కంటె బాగుగా, వేగముగా గ్రహింపగలరనియు, ఇందులకు కారణము; బైబిలులోని కథలు, ఉపమానాదులు, ఆసియావాసులకు సన్నిహితములైన వగుటయే యనియు కూడ తలంచెను,[36]

---

34. " The system is extremely complex, and it is therefore very easy to misrepresent it......There is, clearly, a total difference between the religion of the learned and that of the common people....All the educated and instructed that I have had the opportunity of seeing, assent to the unity of God, and they possess all the light of natural Religion.... " (Extracts from Rev. David Brown's correspondence — 1792)

35. " The customs of Asia appear in many respects unchanged, to this day, from what they were in the days of Moses and the Prophets, of Christ and his Apostles. Therefore the European, who diligently searches the Scriptures in Asia, does, with the blessing of God on his devout purpose, study his bible with increased delight and advantages for understanding it, amidst the colloquial peculiarities and familiar practices of those countries ". (Memorial Sketches ; London - 1816 ; Page—85.)

36. " Asiatics are very apt scholars in acquiring an accurate insight into the signification of the Bible....It is highly probable that the allusions and metaphors contained in the sacred volume, will frequently convey a force to a pious Asiatic reader which our translations have never yet adequately imparted to the plain English reader". (Ibidem. Page - 84.)

రివరెండ్ దేవిడ్ బ్రౌన్ ఇంతలో ఆగక – బైబిలునకు విశిష్టమైన వ్యాఖ్యానము, ఒక హిందువుడు పాశ్చాత్యులకు ఇచ్చు దినముకూడ రావచ్చునని వ్రాసెను[37]; ప్రాచ్యదేశస్థుల సంప్రదాయ విజ్ఞానమునకు సన్నిహితములైన భావనాసామగ్రి బైబిలులో నుండుటయే ఇందులకు కారణమని ఆతని ఊహ. బైబిలు కథలలోని భావచిత్రములు కొన్ని పాశ్చాత్యులకు అర్థము కానినాడు, ప్రాచ్యదేశస్థు డొకడు; వానిలో సాజాత్యముగల ఉపమానాదులను చూపి, వానిని చక్కగా వ్యాఖ్యానింపగలడని ఆతని భావము.[38] ఇందుచేతనే రివరెండ్ దేవిడ్ బ్రౌన్, పదేపదే, ఆసియా దేశపు భాషలను పాశ్చాత్యులు నేర్చుకొనుట ఆవశ్యకమని నొక్కి చెప్పెను[39]. తన సంతానమునకు తానవి వచ్చునట్లు చేయ – జీవించినంత కాలము – ప్రయత్నించెను. తండ్రి భాషాతృష్ణను గ్రహించిన మనకు, కొడుకు ఆ దాహమును తీర్చగలుగుట ముదావహము. తానే పుత్రునిగా పుట్టునని గదా ఆర్యోక్తి! తండ్రి ఆశయములు, కుమారునిలో ఫలవంతము లయ్యెను.

రివరెండ్ దేవిడ్ బ్రౌన్, ఇరువది ఐదు సంవత్సరములకంటె కొంచె మెక్కువగనే, కలకత్తాలో ఉండి మతప్రచారము చేయుటయే గాక; ప్రాచ్యభాషా సంస్కృతులను పాశ్చాత్యులకు వ్యాఖ్యానించి చూపుచు వచ్చెను. క్రైస్తవ మిషనరీలకు సర్వశక్తుల నుపయోగించి సాయము చేసెను. కలకత్తాలో 'బైబిలు సొసైటీ'ని స్థాపించెను. ఇట్లు రేయింబవళ్లు పనిచేయుటచే, ఆతనికి శరీర పటుత్వము తగ్గి దేహములో రుగ్మత ప్రవేశించెను. జ్వరము తరచుగా వచ్చుచుండుటచేత, ఆతని బలము తగ్గిపోజొచ్చెను[40].

---

37. "The day may even come when a Hindoo shall give us a more perfect explanation of our Bible than we can give to them". (Ibidem; Page – 84.)

38. "Should, for instance, the imagenary of a parable not be clear, it is highly probable an intelligent Asiatic could quickly illustrate it, by parallel narrations, or descriptions drawn from his own knowledge of the habits of his countrymen"
(Ibidem; Page – 85.)

39. "But continue at your post, and attain some of the languages perfectly; and you will in due time be found of importance there". (Ibidem; Page – 91.)

40. "....he had become subject to severe attacks of fever." (Memoir of Rev. David Brown.)

ఇట్టి పరిస్థితులలో ఆరోగ్యమును కోలుకొనుటకు సముద్రపు గాలి మంచిదని వైద్యులు చెప్పుటచే, ఎట్టకేలకు తన పనిని విడిచి విశ్రాంతి తీసికొన నెంచెను. ఇందులకై ఆతడు, కలకత్తానుండి బంగాళాఖాతము ద్వారా మదరాసు పోవు ఓడ మీద ఎక్కెను. సముద్రపు గాలికి ఆతని ఆరోగ్యము కొంత బాగుపడెను. కాని, ఓడ మదరాసు చేరు లోపలనే, తుఫానులో చిక్కుకొనుటచే, బాగుగా దెబ్బతిని మునిగిపోవు వరకు వచ్చెను. ప్రయాణికులు, నావికులు - ఇంకొక ఓడ వారిచే రక్షింపబడిరి. అసలే, జ్వరముతో బాధపడుచున్న రివరెండ్ దేవిడ్ బ్రౌన్, మరల కలకత్తాకు కొనిపోబడెను. అట, ఈ స్వార్థరహితుడైన వ్యక్తి, జూన్ 14 వ తేదీని, 1812 లో చనిపోయెను[41].

రివరెండ్ దేవిడ్ బ్రౌన్ మృతి, ఆతని మిత్ర బృందమునే గాక, క్రైస్తవ ప్రపంచము నంతటిని దుఃఖసముద్రమున ముంచినది. పాండితీగరిమచేత, సత్ప్రవర్తనముచేత, సౌజన్యముచేత అతడు అందరి మన్ననలను పొందుటయే ఇందులకు కారణము. ఆతని మృతిని గూర్చి "మిషనరీ సొసైటీ ట్రాన్సేక్షన్స" (Missionary Society Transactions)[42] ఇట్లు వ్రాసెను.

"June 23rd, 1812. This day brings us the sad tidings of the death of the Rev. Mr. Brown, of Calcutta. Distressing intelligence! The Church has lost a zealous and valuable Minister, the Bible Society a strenuous and firm supporter, and we, an excellent Counsellor and friend. We may well regret the removal of one, who, with his influence and excellent advice, was even ready to assist us and our departed brethren."

పై వాక్యములు, రివరెండ్ బ్రౌన్ యొక్క వ్యక్తిత్వమును మన కన్నుల ఎదుట

---

41. " Brown's health failing in 1812, he embarked, for the benefit of sea air, in a vessel bound for Madras, which was wreckd on the voyage down the Bay of Bengal. The passengers and crew were rescued by another vessel and taken back to Calcutta, where Brown died on 14 June 1812". (The Dictionary of National Biography - Vol. III; 1921 - 1922.)

42. " No. 26 of the Transactions of the Missionary Society ".

పెట్టుచున్నవి. ఆతనిని అందరును గౌరవించిరి. ఈ గౌరవాభి మానములు, ప్రజలందరు రివరెండ్ బ్రౌన్ కుటుంబముపై చూపిరి. ఆతడు చనిపోవునాటికి, పిల్లలందరు చిన్నవారు. కుటుంబము పెద్దది. డబ్బు తక్కువగా నుండెను. రివరెండ్ బ్రౌన్, తాను నిర్వహించిన ఉద్యోగముల వలన - ఆ రోజులలో ఛాప్లెన్ (Chaplain) నకు సాలుకు 10,000 రూ. జీతము[43] - తగినంత డబ్బు సంపాదించినను, అతిథి సత్కారాదుల వలన, ఆ ధనము చాల వరకు ఖర్చు అయ్యేడిది. కనుక, ఆతని మృతి తరువాత కుటుంబము ఇంగ్లండునకు పోవుటకు తదితరములైన ఖర్చులకు, కొంత ధనము కావలసివచ్చెను. మిత్రులు సాయపడిరి. తరువాత రివరెండ్ బ్రౌన్ యొక్క రచనలు, ఆతని జీవిత చరిత్ర; అచ్చువేసి, చందాదారులకు ఇచ్చినచో ధనలాభము కలుగునని, ఆతని మిత్రుడైన రివరెండ్ ఛార్లెస్ సిమియన్ (Rev. Charles Simeon, M. A., Late Senior Fellow of King's Collge and Minister of Trinity Church, Cambridge) తలంచెను.

ఈ తలంపున కనుగుణముగా, పుస్తకమును సిద్ధము చేయుపని రివరెండ్ సిమియన్‌పై బడినది. ఆతడు, రివరెండ్ బ్రౌన్ యొక్క, మతోపన్యాసముల నుండి కొన్ని ఎన్ని; పుస్తకములో రివరెండ్ బ్రౌన్ యొక్క జీవితచరిత్ర ఆతని భార్యచేతనే వ్రాయించి[44], పుస్తకమునకు పీఠిక తానే వ్రాసి, "మెమోరియల్

---

43. "The salaries of the chaplains were at Fort William and the military stations Rs. 10,000 per annum......" (The Good old days of Honorable John Company by W. H. Carey; Simla, 1882. Page - 123.)

44. "Feeling this, the Editor thought it better, that the widow of Mr. Brown should draw up a Memoir of her departed husband......" (Memorial Sketches of the Rev. David Brown; London - 1816., Preface by Rev. Charles Simeon, King's College, Cambridge Sep. 16, 1816., Page - XI.)

స్కెచెస్" (Memorial Sketches) అను పేర 1816 లో అచ్చువేయించెను[45]. ఈ పుస్తకమునకు సంపాదకుడును ఆతడే. డబ్బును చందాగా ఇచ్చిన వారికి ఒక్కొక్క కాపీ ఇచ్చిరి. ఇట్లు 193 కాపీలు పంచిరి. ఇందు వలన వసూలయిన డబ్బు 19,300 సిక్కా రూపాయీలు. చందాదారుల పేరులు వారిచ్చిన డబ్బు, పుస్తకములో మొట్టమొదట అచ్చువేసిరి. 193 మంది వలన 19,300 సిక్కా రూపాయీలు వచ్చినవన్నచో, రివరెండ్ బ్రౌణ ఎడల సమకాలికులకు ఎంత గౌరవాభిమానములు కలవో తెలియును. "మెమోరియల్ స్కెచెస్" (Memorial Sketches), రివరెండ్ డేవిడ్ బ్రౌణ పేరనే వెలయించిరి. అందొక పుటలో; ఆతని కృషి నంతటిని, జీవితమును ఇట్లు నిరూపించిరి.

These Pages Are
Inscribed,
In Tribute To The Memory of the Reverend
David Brown
Who was ten years the senior Chaplain of the
East India Company, And
Provost of the College of Fort William:
He also held in Trust
The ministry of the Mission Church,
One - And - Twenty Years,
And was Secretary to the British And foreign
Bible Societies at Calcutta;

---

45. పుస్తకముయొక్క ముఖపత్ర మిది—

Memorial Sketches
of the
Rev. David Brown
with a selection of his
Sermons,
Preached at Calcutta.
London
1816

Both which offices he alike Zealously and
Gratuitously discharged,
·And was, in all his pursuits,
The Faithful Minister of Christ
He lived Revered, and died lamented,
O. B. XIV Jun 1812, At. XLIX AN.

ఇంతటి ఫలవంతమైన జీవితము రివరెండ్ డేవిడ్ బ్రౌన్ జీవితము.

ఆతని ఆప్తమిత్రులైన - బుఛనన్, మార్టిన్, థోమాసన్ మొదలైనవారి స్మృతి గ్రంథములలో; రివరెండ్ డేవిడ్ బ్రౌన్ యొక్క జీవితముయొక్క ముఖ్యఘట్టముల పరిగణనము, ప్రశంస కలవు. ఆతని ఆతిథ్యమును రుచిచూచిన ఒక సైనికోద్యోగి, ఆతనిపై కొన్ని పద్యములను రచించెను. ఇవి "మెమోరియల్ స్కెచెస్" లోను, తరువాత "ఏషియాటిక్ జర్నల్" లోను ప్రచురింపబడెను[46]. వీనిలోనుండి చివరి రెండింటిని ఉదాహరించు చున్నాను :

" Farewell ! Whose pleasing manners gave
This land the charms of Britain's Isle;
Whose faith, triumphant O'er the grave,
Beheld its terrors with a smile. "

" May we the lesson taught receive,
Whilst angels greet thee to the sky;
In sacred pleasures here to live,
With Conscience whispring peace." - to die.

Camp, 1812. G. V.

---

46. Elegiac Stanzas To the memory of the late Reverend David Brown (Written in India by a young friend in the military service) - The Asiatic Journal; London. 1819. Vol VIII Page - 32.

ఈ పద్యములు వ్రాసిన సైనికోద్యోగి, చాలసార్లు రివరెండ్ బ్రౌను ఇంటి (Aldeen) లో. ఆతిథ్యమును స్వీకరించి యుండుటను కూడ ఈ "రచన" లో పేర్కొనెను[47].

రివరెండ్ డేవిడ్ బ్రౌను చివరి గడియలు చాల ప్రశాంతముగ గడచినవి. కుటుంబముచే, మిత్రులచే పరివేష్టింపబడి ఆతడు భగవంతుని స్మరించుచు ప్రాణములను విడిచెను. ఆతడు చనిపోవుటకు ముందు, మిత్రులు - ఆతని గోరీయొక్క శిలాలేఖనమును గూర్చి అడుగగా; ఆతడు వినయముతో; "కలకత్తా మిషను చర్చిలో ఇరువదియైదు సంవత్సరములు పేదవారికి పరిశుద్ధ గ్రంథమును ఈతడు బోధించెను," అని చెక్కింపుడని పలికెను[48]. ఈ తుది వాక్యములు యావజ్జీవమును ఆతడు క్రైస్తవ మతము కొరకు చేసిన కృషిని మనకు తెలుపును[49].

రివరెండ్ డేవిడ్ బ్రౌను ఏ ఆశయములను మనస్సులో నుంచుకొని మన దేశమునకు వచ్చెనో, ఆ ఆశయసిద్ధికై తుదివరకు పాటుబడెను. ఆతని దృష్టిలో విజ్ఞాన సముపార్జనము - మత ప్రచారమునకు, ఆతని కుమారుడైన ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ దృష్టిలో విజ్ఞాన సముపార్జనముయొక్క పరమావధి, అదియే. వేరేదియు కాదు. ఆతనికిని క్రైస్తవ మతమందు తండ్రికున్నంతటి అభినివేశమున్నను, ఈ దృష్టిభేదము - కుమారుని భాషాసేవకునిగను, తండ్రిని మతప్రచారకునిగను చేసెను.

47. "I've shelter'd in the happy bow'rs,
Where (strangers to this boist'rous land)
Domestic pleasures Charm'd the hours' (Ibidem)

48. "....he desired it to be recorded, that in the Mission Church of Calcutta, for twenty - five years, he preached the Gospel to the poor." (Memoir of the Rev. David Brown)

49. "With the Society for promoting Christian Knowledge, he nearly began his career of ministerial labor, with the British and Foreign Bible Society, he closed it.

(Memorial Sketches., London - 1816; Page - 60.)

ప్రారంభదశ - ఉద్యోగ జీవితము - విశ్రాంతి

తన జీవితకాల మంతయు భారతీయ భాషల కొరకు - ముఖ్యముగా తెలుగు కొరకు[1] - కృషి చేసిన 'తూర్పిండియా కుంఫిణీ' (The East India Company - English) ఉద్యోగి, చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ (Charles Philip Brown) కలకత్తా నగరములో, డేవిడ్ బ్రౌన్ దంపతులకు, నవంబరు 10 వ తేదీని, 1798 లో పుట్టెను. అతడు పుట్టునప్పటికి, రివరెండ్ డేవిడ్ బ్రౌన్ నాటి పాశ్చాత్య సమాజమున, ఉత్తమ క్రైస్తవునిగ, సత్పురుషునిగ పేరుపొంది యుండెను. అందుచే ఆతనికి సమాజమున గౌరవ స్థానముండెను. తండ్రి, ఇట్టి పరిస్థితులలో నుండగా పుట్టిన బ్రౌను దొర చిన్ననాటి నుండియు, ప్రతిభ వికసించుటకు అనువైన వాతావరణమున మార్పు - భారతదేశమును విడిచి ఇంగ్లండునకు పోవుట వలన బ్రౌనుదొర జీవితములో, కలిగెను. కాని అతడు మరల 1817 లో. కంపెనీ ఉద్యోగిగా భారతదేశమునకు (మదరాసునకు) వచ్చుటతో అతడు "స్వదేశము"నకు తిరిగి వచ్చి నట్లయ్యెను.[1]

---

1. "Distinguished by his attainments in nearly every other language of India, whether vernacular or classical, Mr. Brown particularly attached himself to the study of Telugu. The best years of his official life were passed in those districts where that dialect is current. He was the first who applied himself to a thorough examination of its literature and if others shall [here after be enabled to follow his example, it will only by the light of those aids which he has left for their guidance." (A catalogue Raisonnee of Orient Manuscripts in the Library of the (Late) College, Fort St. George, 1857. Preface-D. F. Carmichael, Secretary ; 23rd. March, 1858.)

ఇంగ్లండులో ఉన్న కాలమందే (1812-1817) బ్రౌను దొరను కంపెనీవారు, మదరాసు సివిల్ సర్వీస్‌లో ఉద్యోగిగా నియమించి, దానికి తగిన చదువును నేర్చుకొనుటకు 'హెయిల్‌బెరీ' (Haileybury) లోని కళాశాలకు పంపిరి. ఆ రోజులలో, గౌరవ కుటుంబములకు చెందిన బాలురను, కంపెనీ వారిట్లే చిన్న వయస్సునందే ఉద్యోగమును నిర్ణయించి, కళాశాలలో శిక్షణ ఇప్పించి, భారతదేశమునకు పంపెడి వారు[2]. అట్లు వచ్చినవారు, మదరాసు కళాశాలలోగాని, కలకత్తా కళాశాలలోగాని చేరి; భారతీయ భాషలను, ఉద్యోగ సంబంధమైన పనులను నేర్చుకొని, తరువాత ముందే నియమింపబడినట్లుగా ఆయాశాఖలలో ఉద్యోగులుగా చేరెడివారు. ఇట్లుద్యోగములకు వచ్చిన వారిలో, చాల మంది సిఫార్సులచే వచ్చిన అనర్హు లున్నను, వంశపారంపర్యముగ కంపెనీ ఉద్యోగములు చేయుచు వచ్చిన కుటుంబములకు చెందిన అర్హులును గలరు[3]. అట్టి వారిలో బ్రౌనుదొర ఒకడని, మనకు తెలియుచున్నది.

---

2. ఈ ఉద్యోగములకై, ఆ రోజులలో - ఆశ్రయింపులు, బంధుత్వములు, లంచములు మొదలు గాగల వన్నియు సాధనములే. ఈ విషయమును గూర్చి Lives of Indian Officers అను పుస్తకములో Sir J. W. Kaye, ఇట్లు వ్రాసెను. "From all the high places at home - from the Kings Court, from the Council - chamber of the King's Ministers, from the Houses of Parliament, from the lobbies of the India House - solicitations on behalf of all sorts of people kept streaming into Calcutta. (Lord Cornwallis, Page - 97.)

   ఇండియాలో గవర్నర్ - జనరల్‌గా ఉన్న లార్డ్ కారన్ వాలీస్ తన మిత్రుడైన లార్డ్ సిడ్నీ (Lord Sydney) కి వ్రాసిన లేఖలోని ఈ క్రింది భాగము; కంపెనీ ఉద్యోగములకై సిఫార్సులు "ఇంగ్లండు రాణి నుండి దిగువ ఉద్యోగుల వరకు", పంపుట కలదని తెలుపుచున్నది.

   "Lord Ailesbury (Queen's Chamberlain) has greatly distressed me by sending out a Mr. Ritso, recommended by the Queen ......" (Page - 98.)

   ఆ వచ్చెడి వారెంతటి అనర్హులో, లేఖలోని ఈ క్రింది భాగము తెలుపును. "I am still persecuted everyday by people coming out with letters to me, who either get into jail or starve in the foreign settlements". Page—98 (Lives of Indian Officers. London, 1904. New Edition.)

3. "......the services of the East India Company were, to a great extent, hereditary services....we only discovered the good of this after we had lost it...." (Ibidem; Preface.)

ఇంగ్లండులోని కళాశాలలో బ్రౌనుదొర పదునాల్గవ ఏట చేరి, కొంతకాలము మిగిలిన పాఠ్యవిషయములతోబాటు 'హిందూస్థానీ' ని కూడ చదివెను. పుస్తకము లన్నియు జాగరూకతతో సంపాదించినను, అక్కడ అతడు నేర్చుకొన్నది ఎక్కువ లేదు. ఇట్లు రెండు సంవత్సరములు గడిపిన తరువాత, నాటి యువక సమాజములో చేరి కాలమును కులాసాగా వెళ్ళబుచ్చ మొదలిడెను. కాని, తరువాత కొంత కాలమునకు తన తప్పు తెలిసికొని, లాటిన్ కవులను చదువ మొదలిడి, అందు మంచి పాండిత్యమును సంపాదించెను. అప్పటి కింకను తెలుగు భాష పేరైనను, అతడు వినలేదట[4].

బ్రౌను దొర, ఇండియాలో ఉండగనే అతని తండ్రియైన రివరెండ్ డేవిడ్ బ్రౌన్, అతనికి విద్యా విషయకమైన మంచి శిక్షణము నిచ్చెను. పదునాల్గవ ఏట పితృవియోగము సంభవించు నాటికే బ్రౌను దొర చాల భాషలలో ప్రావీణ్యమును పొందెను. తండ్రి ప్రోత్సాహమున, శిక్షణమున బ్రౌను దొర చిన్న వయస్సు నందే - హీబ్రూ, సిరియక్, అరబ్బీ, ఫార్సీ, గ్రీకు, లాటిను, హిందూస్థానీ మొదలైన భాషలలో కొంత కృషి చేసెను[5]. భాషా విషయకములైన ఈ పునాదులపై, అతని భవిష్యత్కృషి అంతయు నిలిచినదని మన మనవచ్చును. ఈ భాషల యందేగాక, ఇంగ్లీషు భాషా సాహిత్యము లందును, రివరెండ్, బ్రౌన్ తన కుమారునకు మంచి అభిరుచిని కల్పించెను. బ్రౌను దొర, తన తల్లి దండ్రులకు

---

4. "In two years I left College and entered into very cheerful society ; but considering that if I gained any scholarship it must be my own efforts, I then began a course of Latin reading, going steadily through Virgil, Horace, Juvenal, Lucretius, Ovid, Plantus and some other volumes......I never had even heard of Telugu'. (Some Account of the Literary Life of C.P.Brown. London, 1866.)

5. "He wished to give us a learned education : we were taught the elements (and little more) of Hebrew and Syriac, Arabic and Persian, Greek and Latin. We read through the Bagho Bahar, (a romance written in Hindustani) and had a good knowledge of the language : which indeed was spoken by the people around us. My father had given me a taste for English reading in my childhood". (Ibidem)

రెండవ కుమారుడు. ఈతని సోదరు లిద్దరు. ఈతడు నియమింపబడినప్పుడే, వంగదేశములో సివిల్ సర్వీస్ నందు నియమింపబడిరి. భాషా దృష్టి ననుసరించి చూచినచో వారు సామాన్యులు. తమతమ ఉద్యోగ ధర్మములను, వారును సమర్థతతో నిర్వహించినట్లు, సమకాలికాధారముల వలన మనకు తెలియుచున్నను, అంతకంటె వారెక్కువగా సాధించిన దేమియు లేనట్లున్నది. బ్రౌను దొర యొక్క ప్రత్యేక ప్రతిభను, బాల్యముననే తండ్రి గుర్తించినట్లు నిదర్శనములు కలవు. మిగిలిన కుమారులను గూర్చి ఏమియు తెలుపని, రివరెండ్, బ్రౌన్, తన రెండవ కుమారుని గూర్చి 1810 లో, ఒక లేఖలో తన మిత్రున కొకనికి ఇట్లు వ్రాసెను.

"My second boy has read with understanding the Paradise Lost, Dryden's Aeneid, and is now reading Cowper's Homer. Milton delighted him. Dryden he thought dull, but Cowper is better.[6]"

ఈ జాబు తండ్రి వ్రాయునప్పటికి, బ్రౌనుదొర వయస్సు పండ్రెండు సంవత్సరములు! పూవు పుట్టగనే పరిమళము !

1811 నాటికి, బ్రౌనుదొర సర్‌వాల్టర్‌స్కాట్ రచనలను చదివి ఆనందించు చుండెను. మూర్, బైరన్ కవులు కూడ అతని దృష్టిని ఆకర్షించిరి. కాని, పదునారు సంవత్సరముల వయస్సు వచ్చువరకు, షేక్స్పియరు మాత్రము అతని కంట పడలేదు[7].

ఇట్లు తండ్రి ప్రోత్సాహమున, శిక్షణమున వివిధ భాషల, సాహిత్యముల విషయమున సహృదయతయు, అభిరుచియు బ్రౌను దొరకు చిన్ననాటనే కలిగెను. ఇదిగాక, అతని తండ్రి చిన్నతనము నుండియు, అతనిని తప్పొప్పుల పట్టికలు తయారుచేయుట యందు, కవుల రచనలలో గ్రంథపాతము లున్నచోటులందు

---

6. Memorial Sketches of the Rev. David Brown. London, 1816. (Page – 89.)

7. "In the next year (1811)..I rejoiced in Walter Scott's "Lay" and "Marmion", then newly published. Moore and Byron were equally favouites when I read their works..I was sixteen before I was acquainted with Prospero, Titamia, and Othello." (Some Account of the Literary Life of C. P. Brown)

వాటిని పూరణ చేయుటయందు నియమించి, మంచి పరిశోధకునకు కావలసిన ఓర్పు, నేర్పరితనము అలవర్చెను[8]. అతని భవిష్య జీవితము తెలిసిన మనకు, రివరెండ్ బ్రౌన్ తన కుమారున కిచ్చిన శిక్షణముయొక్క విలువ ఇంతింతన రానిదని తెలియును. బ్రౌనుదొర భారతభాషా సాహిత్యములకు ముఖ్యముగా, తెలుగునకు - చేసిన సేవకు పరోక్షముగా అతని తండ్రి రివరెండ్ దేవిడ్ బ్రౌన్, కారకుడు; ప్రేరకుడు; "మెమోరియల్ స్కెచెస్" (Memorial Sketches) లోని ఈ క్రింది వాక్యములు, రివరెండ్ బ్రౌన్ - భారత భాషల విషయమున తన కుమారులు ఎట్లు వ్యవహరింపవలెనని యూహించెనో తెలుపును-

"It was Mr. Brown's desire to give that bent to his children's minds, and to put them in that track, which would probably lead to their pursuing through life the line he deemed pre-eminently useful in a country like Bengal .... he intended they should be well grounded in the languages[9]".

ఇట్టి దృష్టితో అతడు తన కుమారుల కిచ్చిన శిక్షణము, అతని రెండవ కుమారుని విషయమున ఫలించి, మనకు ఆంధ్రభాషాభిమాని బ్రౌనుదొర లభించెను;

కలకత్తాలో పుట్టిన బ్రౌను దొరకు చిన్ననాటి నుండియు - బెంగాలీ, హిందుస్థానీ భాషలు సుపరిచితములు. తండ్రి శిక్షణమున, హీబ్రూ మొదలైన భాషలను; ఇంగ్లండులో లాటిన్ మొదలైన భాషలను నేర్చుకొని, యువక సహజమైన ఉత్సాహమునకు తోడు, పాండిత్యమును తనకు తోడు కాగా, 1817 లో ఏప్రిల్ 15 వ తేదీని ఇంగ్లండునుండి బయలుదేరి, ఆగష్టు 4 వ తేదీని మదరాసు రేవులో తన పందొమ్మిదవ ఏట, కాలు పెట్టెను. అప్పటి కింకను, అతనికి "తెలుగు" అను భాష ఉన్నదని కూడ తెలియదను విషయమును మరల ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకొందము.

---

8. "From childhood I was taught to correct errata, and fill up deficient passages in books. The driest enquiries had the greatest charms for me." (Ibidem).

9. Memorial Sketches. London, 1816. (Page - 90)

1817 లో ఇంగ్లండు నుండి ఇండియాకు రాకపోకలను సాగించిన "ఓడల కాల సూచిక"[10] లను పరిశీలింపగా, బ్రౌనుదొర ప్రయాణమునకు సంబంధించిన ఈ వివరములు లభించినవి. అందుండి, బ్రౌను దొరకు సంబంధించినంత వరకు (అతని పేరు, ఓడపేరు, మిగిలిన కొందరు ప్రయాణికుల పేరులు మొదలైనవి) ఇట నిచ్చుచున్నాను.

"Shipping Intelligence - Madras" "1817 - Aug. 3. — Arrived the Companys ships Carnatic, Capt. J. Blanchard, and William Pitt, Capt. Graham, the two last Indiamen of the season destined to Madras. They sailed from the downs on the 15th of April, touched at Madeira on the 26th. They spoke the ship Dorah from Bengal, in lat. 37 South and longitude 20 East. She had part of the 66th regt. on board destined for St. Helena. The following are lists of their passengers".

"Per Carnatic for Bengal - Mrs. A. Mackenzie" etc. "—For Madras—Mrs. M. Greenway, Miss E. and H. Harlewood, T. Greenway, Esq. T. W. Carrington. Esq. Capt. S. Green, Mr. P. Grant, *Mr. C. P. Brown*, Mr. F. Skitten, Asst. Surg. Mr. J. Hoare, Mr. C. A. Thursby" "—For Bombay—Mr. T. Farrel."

బ్రౌను దొర ప్రయాణము చేసిన ఓడ, అగష్టు 3వ తేదీని మద్రాసు రేవును చేరినది. అగష్టు 4 వ తేదీని ఓడ దిగి, ఐదు సంవత్సరముల తరువాత, బ్రౌను దొర మరల భారత భూభాగముపై అడుగుపెట్టెను. 1812 వ సంవత్సరమున, బాలునిగా భారతదేశమును విడిచి స్వదేశమునకు పోయిన బ్రౌనుదొర; 1817 లో యువకునిగ అధికారపు హోదాతో స్వదేశమునుండి భారతదేశమున కాతడు తిరిగి వచ్చెను. నాటి పరిస్థితుల ననుసరించి, సివిలు ఉద్యోగములకు నియమితులైనవారు, మద్రాసు చేరిన వెంటనే "మద్రాసు కాలేజి"లో చేరి; ప్రాదేశిక భాషల నభ్యసించుటయు, తమ తమ ఉద్యోగములకు కావలసిన పనులను నేర్చుకొనుటయు చేయవలసి

---

10. The Asiatic Journal, London, 1818 (Feb) Page - 200. (సులభముగా గుర్తించుటకు, బ్రౌను దొర పేరు క్రింద గీత గీసితిని).

యుండెను. ఈ 'శిక్షణ' ముగిసిన తరువాత, కాలేజి బోర్డువారు వీరిని పరీక్షించి; పరీక్షలో వీరి తరగతిని, తరగతిలో శ్రేణిని నిర్ణయించెడివారు. వీటి ననుసరించి, ఏ ప్రాంతమున ఏ ఉద్యోగమునకు వీరు తగుదురని తోచిన, ఆ విధముగా చేసెడి వారు.

ఆగస్టు 4 వ తేదీని ఓడ దిగిన బ్రౌనుదొర, ఆగస్టు 13 వ తేదీని ఈ కాలేజీలో చేరెను. ఇక్కడ మొట్టమొదటిసారి, "తెలుగు" పేరు వినుట, చదువుట ప్రారంభించుట, జరిగినది. బ్రౌనుదొరకు తెలుగు అక్షరములను, మద్రాసు కాలేజిలో 1817 లో నేర్పినది-వెలగపూడి కోదండరామ పంతులు[11]. ఈతనియందు బ్రౌను దొర అభిమానము కలవాడై, తరువాత పోలీసు శాఖలో "హెడ్ అమీన్" గా నియమింపజేసెను. ఈ పని తరువాత చాలరోజులకుగాని జరుగలేదు. కోదండరామ పంతులు, బ్రౌనుదొరకు తెలుగు అక్షరములను నేర్పుచున్నప్పుడు, దొర తెలుగులో అంత పండితుడై, భాషాసేవ చేయునని తలంచి యుండడు ; బ్రౌనుదొరకు ముందు ఆతని తరువాత, ఎందరికి "పంతులు" తెలుగు అక్షరములు నేర్పియుండడు ; బ్రౌనుదొర, కాలేజి పరీక్షకు వెళ్ళినప్పుడు (9-13 డిసెంబరు, 1818) ఆతనితో కలిసి, ఇరువదిమంది దొరలు తెలుగు పరీక్షకు హాజరయిరి. ఇందులో ఎందరి పేరులు మనకు తెలియును ?

ఇట్లు పరీక్షకు వెళ్ళిన వారిలో, తెలుగులో బ్రౌను దొరకు "సెకండుక్లాస్" మాత్రమే వచ్చినది. "ఫస్టుక్లాస్"ను అతనికంటె తెలుగులో ఎక్కువ మార్కులు వచ్చిన వారును, కూడ కలరు ; కాని, తెలుగులో పాండిత్యము సంపాదించి, దాని కొరకు జీవితాంతము కృషి చేసిన వ్యక్తి మాత్రము బ్రౌను దొర ఒక్కడే ;

నాడు బ్రౌనుదొరను మొట్టమొదట పరీక్షించిన బోర్డులో, సుప్రసిద్ధులైన— ఎఫ్. డబ్లియు. ఎల్లిస్ (F. W. Ellis), ఎ. డి. కాంబెల్ (A. D. Campbell) దొర లున్నారు. అప్పుడు మద్రాసునకు గవర్నరుగా, హ్యూగ్ ఎలియట్ (Hugh

---

11. "This Bramin (Velagpudi Codanda Rama Pantulu) taught me the Telugu alphabet whem I entered the Madras College in 1817 : but it was long before I could provide for him in a police situation." (English Translation of the Telugu Reader by C. P. Brown. Madras, 1865. Second Edition; Page - 55.)

Elliot) దొర కలడు. ఈ పరీక్షలో, విద్యార్థుల యోగ్యతలను వారి భాషాపాండిత్యము ననుసరించియు, సామూహికముగ వివిధ విషయములలో వారు ప్రదర్శించిన ప్రతిభ ననుసరించియు, "క్లాసు" లను నిర్ణయించెడివారు. ఈ రెండవ నిర్ణయము ననుసరించి, బ్రౌను దొరకు "థర్డ్ క్లాస్" (Thrid Cllass) వచ్చినది ; కాని, ఆ పరీక్ష మిగిలిన సంవత్సరములలో జరిగిన పరీక్షల కంటె సంతృప్తికరముగ నున్నదని, బోర్డు వా రిట్లు వ్రాసిరి.

"Since the establishment of the college, we have never been more gratified than on the present occasion, by the result of a general examination. For whether considered as regards the high standard of proficiency attained, the rapid progress of the students, the attention generally shewn to study, or the laudable determination evinced to avoid pecuniary embarrass - ment, the result of our inquiries has proved of the most satisfactory nature"[12]

ఆ రోజులలో క్రొత్తగా వచ్చిన జూనియర్ సివిల్ ఉద్యోగులు సాధారణముగా అప్పులలో మునిగియుండుటచే కాబోలు, ఆ విషయమునను, ఈ "బాచ్" (Batch) ఉద్యోగులు యోగ్యులని, బోర్డువారు వారి నభినందించుచు వ్రాసిరి: గవర్నరునకు పంపిన ఈ రిపోర్టు (20 డిసెంబరు, 1818) లో, ప్రతి విద్యార్థి యొక్క యోగ్యతలను కూలంకషముగ చర్చించి; బోర్డువారు ఆతనికి ఎక్కువ జీతము ఈయవచ్చునా ? బహుమాన మీయవచ్చునా ? మెడల్ ఈయవచ్చునా ? మొదలైన వాటి విషయములో నిర్ణయములు చేసిరి.

నాడు కాలేజిలో, సాధారణముగా-తెలుగు, తమిళము, హిందుస్తానీ, ఫార్సీ, మరాఠీ, సంస్కృత భాషలలో పరీక్షలు జరుగుచుండెడివి. సాధారణముగా, విద్యార్థులైన జూనియర్ సివిల్ ఉద్యోగులు రెండు, మూడు భాషలను నేర్చుకొనెడి వారు. బ్రౌనుదొరతో బాటు, తెలుగు పరీక్షకు వెళ్ళిన వారిలో - పి. గ్రాంట్,

---

12. "Report of the Second General Examination for the year 1818, of the Junior Civil Servants attached to the College at Fort St. George - Dec. 20, 1818."

(The Asiatic Journal. London, July - Dec. 1819. Page - 166.)

మారిస్, మెక్లీన్, స్టోన్ హౌస్, హార్లే మొదలైనవారు కలరు. వీరిలో కొందరు, బ్రౌను దొరకంటె ముందునుండి మన దేశములోనున్న వారున్నారు. ఈ విద్యార్థులలో; పి. గ్రాంట్[13], మారిస్[14] దొరలను బోర్డువారు విశేషముగ శ్లాఘించిరి. సి. పి. బ్రౌన్, దేవిసన్, క్లార్క్, గ్రహాం అనువారు కూడ, తెలుగు బాగుగనే చదివిరనియు; వీరికి నెలకు డెబ్బది ఐదు పెగోడాలు జీతములో పెంచవలెననియు, బోర్డు వారు సిఫార్సు చేసిరి[15]. ఈ విధముగా, బ్రౌను దొర మన దేశమునకు వచ్చిన తరువాత, పదునారు నెలలలో, తెలుగులో చక్కని కృషి చేసి, బోర్డు వారిచే మెప్పు పొందినాడు. కాని, ఆతని కప్పటి కింకను తెలుగులో తోడివారిని మించగల శక్తి వచ్చినట్లు లేదు.

ఇట్లు, కొంత కాలము తెలుగు చదివిన తరువాత, బ్రౌను దొర ఉన్నతాధికారుల ఆదేశము ననుసరించి, మరాఠీ చదువవలసిన వాడయ్యెను[16]. నాడు తెలుగు నేర్చుకొనుటకు తగిన పుస్తకములు లేవు. అసంపూర్ణమైన వ్యాకరణ గ్రంథము, నిరుపయోగములైన రెండు అభ్యాస పుస్తకములు, ఆతనికి లభించినవి. పాశ్చాత్యులకు పనికివచ్చు వ్యాకరణముగాని, నిఘంటువుగాని లేదు. పాఠములు చెప్పెడి వారికి, ఇంగ్లీషు మాటాడుట వచ్చినను, వ్యాకరణ సంబంధమైన పరిజ్ఞానము

---

13. "..the knowledge .. that .. Mr. P. Grant has attained of Teloogoo, is superior to what has ever been acquired at the institution.." (Ibidem, Page - 166)

14. "We had very lately occasion to bring under the notice of government the great, and umprecedentedly rapid progress of Mr. Morris in the acquirement of the Telogoo language.." (Ibidem, Page - 167)

.15 "Mr. Brown, Mr. Davison, M. Clarke, and Mr. Graham passed such examinations in Teloogoo as evinced that each had been applying to study with assiduity and success. During the periods that they have respectively studied, their progress has been very satisfactory; and we therefore recommend that the increased allowance of pagodas 75 per mensem be granted to each of them." (Ibidem, Page - 168.)

16. "After I had acquired a little Telugu, I was desired to read Maratta." (Some Account of the Literary Life of C.P. Brown.)

తక్కువ యట[17]। ఈ పరిస్థితులలో సామాన్యమైనవాడే ఐనచో బ్రౌను దొర, తెలుగు భాషకు ఒక నమస్కారముచేసి, సమకాలికులైన కొందరు తెల్లవారివలెనే, సంపాదించిన జ్ఞానముతోనే సంతృప్తిపడి, ధనార్జన చేయుచు కాలము గడిపి యుండెడివాడు. కాని, బ్రౌను దొర సామాన్య వ్యక్తికాదు. ఆరంభించిన కార్యమును పరిసమాప్తి పొందింపకుండ విడుచు స్వభావము కా దతనిది. కార్యదీక్ష, మేధాశక్తి, రెండును కూడ గొప్పవే. తాను శ్రమపడి తెలుగు నేర్చుకొని, తన తరువాత ఆ భాష నేర్చుకొనగోరు వారికి, తన పుస్తకముల రూపమున, మార్గము సుగమము చేసి, ఘంటాపథమును నిర్మించెను. భారతదేశములోని భాషలలో తెలుగు కష్టమైనదను 'అపోహ' తొలగించెను[18]. ఇందులకు కారణము, ఆతడు రచించిన పుస్తకములే. ఈ కృషి అంతయు తరువాత జరిగినది. ఇప్పుడు మనము పరిశీలించుచున్న ప్రారంభదశలో, ఆతనికి అన్నియు చిక్కులే. ఒక్కొక్కప్పుడు; ఈ దేశమును, భాషలను, ఉద్యోగమును - అన్నింటిని - విడిచి స్వదేశమునకు పోవలెనను వాంఛ కూడ ఆతనికి కలుగుచుండెడిది[19].

ఇట్టి పరిస్థితులలో, మన దేశములో ఆతని ప్రారంభదశలో, సర్ థామస్ మన్రో (Sir Thomas Munro; 1761-1827) మద్రాసునకు గవర్నరుగా వచ్చెను. (1820-1827) మన దేశమున, అధికారమును నిర్వహించిన కంపెనీ ఉద్యోగులలో, పాలితులైన ప్రజలయొక్క యోగక్షేమములను విచారించిన ఉన్నతోద్యోగులలో మన్రో దొర ప్రముఖుడని పేరు. ఈతడు 1780 లో 'మిలిటరీ కేడెట్' (Military Cadet) గా, మద్రాసునకు వచ్చి చాలకాలము సమర్థతతో కంపెనీ సేవచేసి, 1820 లో మద్రాసునకు గవర్నరై; తాను విశేషముగా ప్రజాభ్యుదయమునకు, కంపెనీ లాభమునకు కృషిచేసిన రాయలసీమ యందు పత్తికొండలో 1827 లో

---

17. "I was directed to learn Telugu : supplied with an insufficient grammar, two worthless native books of exercises, and no dictionary. our tutors were Brahmans, who spoke English but had few notions of grammar. " (Ibidem)

18. "I think Telugu will no longer be considered the most difficult language in India." (Ibidem)

19. "So little at that time did I love them, that my wish was to fly to Oxford and pass my life in classical reading." (Ibidem.)

చనిపోయెను. ఆనాటి ప్రజలు, ఉద్యోగులు ఆతనిని గాఢముగా ప్రేమించిరి. ఇట్లు సర్వులచేత గౌరవింపబడిన 'మన్రో' ఎదుట; బ్రౌను దొర యొక్క సివిల్ సర్వీస్ పరీక్షలలోని చివరి పరీక్ష జరిగెను. ఆ సందర్భమున, సివిల్ సర్వీస్ ఉద్యోగుల నుద్దేశించి ఉపన్యసించుచు, మన్రో దొర; వారు దేశ భాషలలో ప్రావీణ్యము సంపాదింపవలెననియు, ప్రజల ఆచారవ్యవహారములను సానుభూతితో

---

౨౦. సర్ థామస్ మన్రో, చనిపోయినప్పుడు మద్రాసు గవర్నమెంటువారు ప్రకటించిన "గెజెట్"(Government Gazette Extraordinary)లో నుండి కొంత భాగము నుండి కొంత భాగము నిచ్చుచున్నాను.

"The eminent person whose life has been thus sudden by snatched away, was on the eve of returning to his native country, honoured with signal marks of esteem and approbation from his sovereign, from the East India Company, which he had served for more than forty - seven years from every authority with which he had occasion to co - operate, from the public at large, and from private friends. From the earliest period of his service, he was remarkable among other men. His sound and vigorous understanding, his transcendent talents, his indefatigable application, his varied stores of knowledge, his attainments as an Oriental scholar, his intimate acquaintance with the habits and feelings of the Native soldiers, and inhabitants generally; his patience, temper, facility of access, and kindness of manner, would have ensured him distinction in any line of employment. These qualities were admirably adapted to the duties which he had to perform in organizing the resources, and establishing the tranquillity of those provinces where his latest breath has been drawn, and were he had long been known by the appellation of Father of the people......"

(Government Gazette Extraordinary. Madras, Monday, July 9, 1827.)

పరిశీలించి పరిపాలింపవలె ననియును, హెచ్చరించెను[21]. ఈ హెచ్చరిక, బ్రౌను దొర హృదయముపై గాఢమైన ప్రభావమును నెరపెను. దీనిని గూర్చి బ్రౌను దొరయే యిట్లు వ్రాసెను.

One occurrence produced a good effect: In 1820 Sir Thomas Munro arrived as Governor of Madras, and my final examinations (in which my grade was low) took place in his presence. He addressed us indulgently, but pointed out the neccesity ef acquiring the languages used in the Country[22]."

బ్రౌను దొర తండ్రియైన రివరెండ్ డేవిడ్ బ్రౌన్ కూడ దేశభాషలను ఇంగ్లీషువారు నేర్చుకొనవలెనని ఎప్పుడును చెప్పుటయే గాక, తన కుమారులకు భాషావిషయకమైన చక్కని శిక్షణకూడ ఇచ్చెను. ఈ ప్రభావమును బ్రౌనుదొరపై

---

21. సర్ థామస్ మన్రో. గవర్నరయిన వెంటనే చేసిన పనులలో ముఖ్యమైనది, జూనియర్ సివిల్ ఉద్యోగులను, దేశభాషలు నేర్చుకొనవలసినదని చేసిన హెచ్చరిక. దానిలోనుండి కొంత భాగమును చూపుచున్నాను.

"The advantage of knowing the country languages is not merely that it will enable you to carry on the public business with greater facility, but that by rendering you more intimately acquainted with the people, it will dispose you to think more favourably of them, to relinquish some of those prejudices which we are all at first too apt to entertain against them......".

"In every situation it is best to think well of the people placed under our authority....It is a strong argument in favour of the general good qualities of the natives, that those who have lived longest amongst them, have usually thought the most highly of them......".

(The Life of Sir Thomas Munro by the Rev. G. R. Gleig. London, 1830. Page — 12.)

22. Some Account of the Literary Life of C. P. Brown.)

పడినది.[23] ఇట్లు, బ్రౌనుదొర తన ఉద్యోగము యొక్కయు జీవితము యొక్కయు 1820 లో మన్రో ఎదుట అతని పరీక్ష జరుగునాటికి, బ్రౌనుదొర వయస్సు 22 సంవత్సరములు-ప్రారంభదశలో మంచి ప్రభావములకు లోనయ్యెను. సహజముగా సహృదయుడైన ఆతనిపై ఇవి చక్కగా పనిచేసినవి. ఈ ఇద్దరి ప్రభావమును, బ్రౌనుదొరయొక్క ప్రతికార్యమునను జీవితాంతము వరకు, పనిచేసినట్లు మనము చూపవచ్చును. సత్ప్రభావము వలన లభించిన ఆదర్శము ననుసరించుటలోనే, బ్రౌను దొరయొక్క శీలసంపత్తి, హృదయదార్ఢ్యములు వ్యక్తము లగుచున్నవి.

ఆ రోజులలో ఎందరు తెలుగు చదివిన పాశ్చాత్యోద్యోగులు లేరు ; కాని, ఎవరును బ్రౌనుదొర వలె ఆ భాషాసేవకు పూనుకొనలేదు.[24] జూనియర్ సివిల్ ఉద్యోగుల నుద్దేశించి, సర్ థామస్ మన్రో చెప్పిన మాటలలో "దేశభాషలను నేర్చుకొనవలెను" అనునది బ్రౌనుదొరకు బాగుగ నచ్చి, తరువాతి ఆతని భాషా సేవకు పునాదిపడెను. పరీక్ష అయిన వెంటనే, ఆతనికి కడపలో ఉద్యోగము చేయ వలసివచ్చెను. అచ్చట హన్బరీ (Hunbury) అను నాతని క్రింద బ్రౌనుదొర పని చేయుచు, తెలుగు బాగుగా మాటలాడుట నేర్చుకొనజొచ్చెను. హన్బరీ తెలుగు చక్కగా, స్వేచ్ఛగా మాటలాడ గలిగియుండుట వలనను, కార్యావశ్యకతను బట్టియు, సహజ కుతూహలముచేతను, బ్రౌను దొర తెలుగు చక్కగా నేర్చుకొని, రెండు సంవత్సరములలో హన్బరీని మించెను[25]. ఇంతేకాక, తెలుగుభాష

---

23. రివరెండ్ డేవిడ్ బ్రౌన్, ఒక మిత్రునకు జాబు వ్రాయుచు, దేశభాషలను నేర్చుకొన వలసినదని ఇట్లు హెచ్చరించెను :

"But continue at your post, and attain some of the languages perfectly ; and you will in due time be found of importance there......

(Memorial Sketches. Londòn, 1816. Page — 91.)

24. ,'Several of my compeers gained prizes in the College: but none of these ever attained in late years a riper skill in the languages." (Some Account of the Literary Life of C. P. Brown.)

25. "...Impelled by zeal as well as necessity, in two years..." (Ibidem).

నభ్యసించుటలో ఎల్లవారి సాయమును తాను పొందినట్లు బ్రౌనుదొర వ్రాసెను. కోర్టులోని వాది ప్రతివాదులు, నేరస్థులు, సేవకులు—అందరుకూడ తనకు ఆయా కాలమున గురువులైరి అని వ్రాసి తన ఔదార్యమును ప్రకటించెను[26].

తన రోజులలో తెలుగు దేశముయొక్క హద్దులను గూర్చియు, జనసంఖ్యను గూర్చియు భాషకును, దేశమునకునుగల వివిధ నామములను గూర్చియు బ్రౌనుదొర పరిశీలించి వ్రాసెను. ఆ వాక్యములు మనకు చరిత్ర దృష్టితో చూచినచో అతిముఖ్యములు గనుక పూర్తిగా ఉదాహరించుచున్నాను.

"The Telugu of Tenugu nation (which foreigners call Telinga) fills a country larger than Spain, to the North and West of Madras Town. In some English books it is called Telingana or Golconda. (See Marshman's History of India, chapter IV, Page 114) It is contained in circles which we may describe on the map around Kadapa, Rajamandri, and Kondapalli; the radius extending to Madras; also in one round Visakhapatnam, reaching to Ganjam, towards Puri (Poory) in Kattack, often called Jagannath. In the Rev. Wm. Campbell's British India, 1858, the nation is rated at nine (others say fourteen) millions of Hindoos. The Musalmans dwelling among them are rated at about two millions. The earliest literature, eight hundred years old, varies little from the Modern Telugu. The Telugu Grammar and Prosody have always been considered peculiarly intricate"[27]

ఇంత విశాలమైనది, నాటి ఆంధ్రదేశము. బ్రౌనుదొర, పట్టణ నామములను బట్టి చేసిన విభజనను పరీక్షించునపుడు నేటి జిల్లా విభజనను మనము మనస్సునందుంచుకొనరాదు.

26. "Books alone will not teach the living language I used the everyday dialect in the police office. There cannot be a better school. Whenever I had a conversation with a plaintiff, witness or prisoner, with a learned native judge, or an ignorant menial, every one became my teacher for the time." (Ibidem)

27. (Ibidem)

ఈ విధముగా తెనుగు దేశమును పూర్ణముగ మనోముకురమందు ప్రతిబింబించుకొన్నాడు బ్రౌను దొర. నవంబరు 10 వ తేదీ 1823 లో బ్రౌనుదొరకు పాతిక సంవత్సరములు నిండెను. ఇంతవరకు బ్రౌనుదొర, తెలుగులో బాగుగా మాటలాడ గలిగియున్నను, దానిని ప్రత్యేక దృష్టితో చదువలేదట! చెప్పుకొన తగిన తెలుగు పుస్తకము దగ్గిర లేదట[28]!

ఆ రోజులలోని చాల మంది కంపెనీ ఉద్యోగులవలెనే బ్రౌను దొరయు, ప్రభుత్వము యొక్క వివిధ శాఖలలో పనిచేసెను. పరీక్షలో ఉత్తీర్ణులైన వారిని, సర్ థామస్ మన్రో వివిధ ప్రాంతములకు ఉద్యోగులనుగా పంపెను. ఆ పంపుటలో ఆంధ్రభాష అదృష్టము వలన - నాటి పరిస్థితులనుబట్టి చూచినచో, ఇది అతిశయోక్తి కాదు-బ్రౌను దొరను, మన్రో కడపలో ఉద్యోగమునకై పంపెను. ఇది కేవలము యాదృచ్ఛికముగా జరిగినది[29]. నాడు బ్రౌనుదొర ఉద్యోగిగా ఇంకొక ప్రాంతమునకు పంపబడినచో, ఆ ప్రాంతీయ భాషలో ఆతడు కృషిచేసెడి వాడనవచ్చును! 1820లో కడపలో ఉద్యోగమును ప్రారంభించిన బ్రౌను దొర, 1822 లో మచిలీపట్టణమున అసిస్టెంటు జడ్జిగా నియమింపబడెను. ఆ రోజులలో మచిలీపట్టణమునకు - రేవు పట్టణమగుట వలన - మద్రాసు తరువాతి స్థానము, రాజకీయముగా నుండెను. అందుచేతనే బ్రౌనుదొర మచిలీపట్టణమును గూర్చి వ్రాయుచు; "తెలుగుదేశమునకు రాజధాని[30]" అని చెప్పెను. ఈ పట్టణము చాల సంవత్సరములు ఆతని సాహిత్య వ్యాసంగమునకు కేంద్రమయినది. కాని, 1824 వచ్చు వరకు - అనగా తెలుగు చదువు ప్రారంభించినది మొదలు, ఏడు సంవత్సరము లగు వరకు - ఆతడు, తెలుగులోని సాహిత్యమును నియమబద్ధముగా చదువుట ప్రారంభింపలేదు[31].

---

28. "I did not possess a single Telugu volume." (Ibidem)

29. "He (Sir Thomas Munro) then appointed us to various districts, and my lot fell in Cuddapa....." (Ibidem)

30. "Masulipatam, the capital of the Telugu Country....."(Ibid)
"......... in 1824 when I already talked Telugu easily.

31. I was induced to commence a regular study of some Telugu poems." (Ibidem)

పాశ్చాత్యులలో కొందరాతనిని తెలుగు చదువు విషయమునకూడ నిరుత్సాహ పరచిరి. వీరిలో ముఖ్యుడైనవాడు, మత్తాయి (Mathew) సువార్తను "హీబ్రూ" భాషలో అచ్చువేసినవాడు. మంచి పండితుడు. ఈతని పేరు "జేరెట్" (Jarrett). ఈతడు బ్రౌను దొరతో, ఉత్సాహమంతయు మొట్టమొదటనే ఉండుననియు, తెనుగునకు సంబంధించిన యత్నము లన్నియు మానుట[32] మంచిదనియు, చెప్పె నట ! ఇట్టి "పిరికి మందులు" బ్రౌనుదొర వజ్రసంకల్పమును కదలింపలేకపోయి నవి గనుకనే, తెలుగు భాషకు, తెలుగువారికి మహోపకారము జరిగెను. ఈ సంద ర్భముననే బ్రౌనుదొర, చిన్ననాడు తన్నందరును "చపలచిత్తుడు వీడ"ని నిందించెడి వారనియు, కొమ్మనున్న ఆకు చలించినను—కొమ్మపట్టు విడునంత కాలము— నష్టమేమనియు వ్రాసెను.[33]

"జేరెట్" (Jarrett) మాత్రమేకాక, విలియమ్ బ్రౌను (William Brown) అను నాతడు కూడ బ్రౌనుదొరను తెలుగు చదువు విషయమందు నిరుత్సాహపరచి నట్లు తెలియుచున్నది. విలియమ్ బ్రౌన్ అనునాతడు (1817 - 1818 లో) కొంత తెలుగు పదజాలమును ఒక గ్రంథముగ అచ్చొత్తించెను. అసమగ్రమయిన తెలుగు వ్యాకరణ మొకటికూడ సిద్ధము చేసినాడట ! ఈతడు తెలుగు భాషను జెంటూ (Gentoo) అని పిలిచెడివాడట ! ఈతడు తెలుగు భాషకు సాహిత్యము లేదనియు, దానిని చదువుట వృథ అనియు బ్రౌనుదొరతో గట్టిగా చెప్పినాడట ! ఈ మాటలను స్థిరసంకల్పము గల బ్రౌనుదొర పట్టించుకొనక, తాను నిర్ణయించుకొనిన మార్గమును బట్టి, కృతకృత్యుడయ్యెను.

ప్రారంభ దినములలో బ్రౌనుదొరకు అన్నియు చిక్కులే. ఒకమూల ఉద్యోగ సంబంధమైన పనులు. ఇంకొకవైపు, సాటి పాశ్చాత్యుల నిరుత్సాహ వాక్య ములు, మూడవవైపు, దేశీయులైన పండితులయొక్క ఛాందసము. తనకు మార్గ దర్శకులైన పండితుల భాషాభేషజము వలన, అనేక పర్యాయములు తన కృషి భగ్నమగునంత వరకు వచ్చెనని బ్రౌనుదొర వ్రాసెను, వారు మారుమూలనున్నవి,

---

32. "....In 1826 Mr. Jarrett counselled me to desist from my Telugu projects, predicting that my ardour and enthusiasm would soon cease." (Ibidem)

33. "In my younger days I was blamed for fickleness; but a leaf may flutter without losing its hold on the branch." (Ibidem)

అతికఠినమైనవి, అయిన విద్యావిషయములను మాత్రమే ఆదరింతురనియు, మూడు సారులు తన కృషి విరమించుకొన నెంచునంత వరకు వచ్చెననియు బ్రౌనుదొర వ్రాసెను.[34]

క్రొత్త భాష నేర్చుకొనుట కష్టము. నిఘంటువు, వ్యాకరణము, ప్రారంభకులకు పనికివచ్చు పుస్తకములు దొరకని భాషను నేర్చుకొనుట ఇంకను కష్టము. ఈ కష్టములు స్వదేశస్థునకే తప్పవు. ఇంక విదేశస్థుని మాట చెప్పవలెనా ? భారత దేశ భాషలకై తమ జీవితాంతము కృషిచేసిన విదేశస్థు లీ బాధలన్నియు పడిరి. వారిని జ్ఞప్తికి తెచ్చుకొని, బ్రౌనుదొర పట్టు విడవక తెలుగులో కృషి చేసెను[35]. కార్యమును సాధించెను. తాను పడిన పాటులను జ్ఞప్తియందుంచుకొని, తనతరువాత తెలుగు నేర్చుకొన గోరు వారికి ఈ కష్టము లేకుండుటకై, తన జీవితమంతయు కృషిచేసి, విద్యార్థులకు తగిన గ్రంథములను, వరుసగా రచించి ప్రకటించెను. ఇట్టివి లేకపోవుటవలననే, నాటి గురువులు బ్రౌనుదొరను, అన్ని పుస్తకములను - నిఘంటువులు, వ్యాకరణము, పదజాలములు మొదలైన వాటిని-'వల్లె' వేయుడని హెచ్చరించిరట ! ఒక పండితు డాతనిని "భట్టీయము"ను "బట్టీ" పట్టుడని సలహా చెప్పెనట ! చాల సంవత్సరము లాతడు, ఇంగ్లీషు ఏ మాత్రమును రాని పండితుల యొద్దనే చదివెను. ఆ రోజులలో, భాషను నేర్చుకొనుటకై తాను పడినపాట్లను

---

34. "At first I was nearly ship-wrecked more than once, because of the pedantry of my learned instructors. They consider the most abstruse branches of learning primarily disirable ; and on three occasions I desisted, being daunted by the phantoms these wiseacres conjured up." (Ibidem)

35. "To commence learning a language without the help of a Dictionary or Grammar requires some determination of purpose ; however, he is but a poor workman who cannot work with without tools. Beschi, Gilchrist, Carey, and Hands did the same thing with Tamil, Hindustani, Bengali and Kannadi." (Ibidem)

గూర్చి తరువాత వ్రాయుచు, తనపట్టుదలకు బ్రౌనుదొర ఆశ్చర్యమునువెలిబుచ్చెను[36].
"క్రియాసిద్ధిస్సత్త్వే భవతి మహతాం నోపకరణే".

తెలుగు భాషా సాహిత్యములను బ్రౌనుదొర చాల మంది పండితుల దగ్గిర చదివెను. తన రచనలలో ప్రసంగము వచ్చినప్పుడు ఆయా పండితులను పేర్కొనెను కూడ[37]. అట్టి పండితులలో వఠ్యం అద్వైత బ్రహ్మశాస్త్రి[38] కలడు. నాటి సదర్ అదాలత్ (కోర్టు) లో ఈతడు పండితుడు. కొన్నినాళ్లు 'నేటీవు జడ్జీ' పని చేసినాడు. బ్రౌనుదొర ఈ పండితుని గురువుగా, మిత్రునిగా, తన భాషా సేవకు సహాయునిగ గ్రహించి గౌరవించెడివాడు. నాటి గుంటూరు జిల్లాకు చెందిన రేపల్లె డివిజనులోని కారుమూరు ఈ పండితుని స్వగ్రామము. తరువాత నితడు ఉద్యోగ ధర్మము ననుసరించి, గుంటూరు మద్రాసు మొదలైన నగరములకు గూడ వెళ్ళెను.

కడపలో ఉద్యోగిగా వెళ్ళియున్న మొదటి రోజులలో బ్రౌనుదొర తెలుగులో కంటె, గ్రీకు, హీబ్రూ, పార్సీ భాషలలో ఎక్కువ కృషి చేసినాడు. అప్పటి కింకను పార్సీ భాషకు అధికారికమైన ప్రాముఖ్యముండుటచేత దానియందును, ప్రాచీనమైన భాషలయందు అభిమానముండుటచే, గ్రీకు హీబ్రూ భాషలయందును, అతడు కృషిచేయ జొచ్చెను. వ్రాయసగాని ద్వారమున తెలుగులో వ్యవహారమంతయు నడపుచున్నను, దానినంత జాగరూకతతో పఠింపలేదు[39]. ఇట్లే మచిలీపట్ట

---

36. "I read for some years, employing such pandits as came in my way; none knew a word of English. Looking back on these studies after a lapse of forty years, I see reason to wonder at my perseverance." (Ibidem)

37. "I read some of the Telugu poetry with him and in the course of amusing conversations, he related to me the tales here preserved." (తాతాచార్యుల కథలు (Popular Telugu Tales) యొక్క పీఠికలో (18-1-1855) తాతాచార్యులను గూర్చి బ్రౌనుదొర వ్రాసినది)

38. "This learned man was one of my chief instructors in Telugu" (వఠ్యం అద్వైత బ్రహ్మశాస్త్రిని గూర్చి బ్రౌనుదొర, 'English Translation of Telugu Reader' (Page-63; Foot Note) లో, వ్రాసినది.

39. "In my leisure hours while in Kadapa, I read Greek, Hebrew, and Persian, I did not study Telugu, though I daily corresponded in it by means of an amanuensis on matters of business." (Some Account of the Literary Life of C. P. Brown.)

ణమునమున్న ప్రారంభ దినములలో, వంగలిపి భాష బాల్యమున కొంత తెలిసి యున్నను నేర్చుకొనియు, తరువాత కొంత కాలమునకు అక్కడనే దేవనాగరి లిపి నేర్చుకొనియు; బ్రౌనుదొర తన భాషా పరిజ్ఞానమునకు మెరుగులు దిద్దుకొనెను[40]. ఈ కృషి అంతయు ఆతనికి ముందు ముందు మిక్కిలి ఉపయోగించి, ఆతనిచే గొప్పదైన భాషాసేవ చేయించెను. ఈ సేవ, ఆతని ఉద్యోగ జీవితముతోబాటు పెరుగుచువచ్చి, ఆతని ఉద్యోగ విరమణము తరువాతను సాగినది.

ఆ రోజులలో పనిపాటలు లేకుండ విశ్రాంతి ననువిభంచుచు, తమకు ఆహ్లాదకరమగు పనులను మాత్రమే చేయుచు కాలము గడిపెడి, పాశ్చాత్యులు మన దేశమున లేరనవచ్చును[41]. ఇక్కడకు వచ్చిన వారిలో ఏ కొద్ది మందియో తప్ప మిగిలిన వారందరును, తొందరగా సులభముగా డబ్బుచేసికొని స్వదేశమునకు పోవలెనను కోరిక గలవారే! కాని, కంపెనీ ఉద్యోగులలో సాహిత్యాభిలాషులు, సంస్కృతి కలవారు, కొందరు లేకపోలేదు. వారు, తమ ఉద్యోగ సంబంధములైన పనులైన తరువాత, మిగిలిన కాలములో సాంస్కృతిక వ్యాసంగములతో కాలము గడిపెడివారు. వీరికి అధికార వర్గమునుండి ఎక్కువ ప్రోత్సాహము కాని, తోడి పాశ్చాత్యులనుండి విశేష గౌరవము కాని; ఈ వ్యాసంగముల వలన లభించెడిది కాదు. ఇట్టి పరిస్థితులలో, మన భాషలను నేర్చుకొని అందు గొప్ప కృషి చేసిన

---

40. "I obtained a Grammar of the Bengali language, and at Masulipatam I learnt that character.. ..... I also met with Wilkins's Sanskrit Grammar, in which I learned the Devanagari alphabet." (Ibidem)

41. "A mere man of letters, retired from the world and allotting his whole time to philosophical or literary pursuits, is a character unknown among European residents in India. Here every individual is a man of business ; in the civil or military state he is constantly occupied in the affairs of Government, in the administration of justice, in some department of revenue, or commerce, or in one of the liberal professions ; very few hours in the day or night can be reserved for study." (Introduction to the 'Asiatic Researches' by Sir William Jones.) **'ఏషియాటిక్ సొసైటీ'. 15 జనవరి 1784 వ ఏర్పడెను దాని మొదటి అధ్యక్షుడు, సర్ విలియమ్ జోన్స్.**

బ్రౌనుదొర వంటివారు, ఎంతశ్రమపడి యుందురో మనము సులభముగా నూహింప గలము.

భారతదేశములో పుట్టిన పాశ్చాత్యుల పిల్లలు కూడ, దేశభాషలను పరిసరముల ననుసరించి, మాటాడ గలిగినను; తల్లిదండ్రులు చాల వరకు, ఆ పిల్లలు ఆయా భాషలు నేర్చుకొనకుండుటకై ప్రయత్నించుటయు కలదు[42]; ఇందులకు అపవాదముగ రివరెండ్ దేవిడ్ బ్రౌన్ వంటి వారును కలరు. మొత్తముమీద, దేశభాషలను ఆదరాభిమానములతో నేర్చుకొనెడి వారి సంఖ్య చాల తక్కువ. ఈ పరిస్థితుల నన్నింటిని గ్రహించిచో బ్రౌనుదొరవంటి వారి కృషియొక్క వైశిష్ట్యము వ్యక్తమగును.

1824 నుండి, తెలుగు కావ్యములను చదువ మొదలిడిన బ్రౌనుదొర, చాల తక్కువ కాలములోనే వాటి యందు మంచి జ్ఞానమును సంపాదించెను. 1829 లో వేమన పద్యములను ఆంగ్లానువాదముతో అచ్చువేయునాటికి, బ్రౌనుదొర పండ్రెండు సంవత్సరముల నుండి తెలుగుతో సంబంధము (1817_1829) కలిగి యుండెను. దీని తరువాత మరి ఐదు సంవత్సరములకు (1834) మొట్టమొదటిసారి అతడు సెలవు తీసికొని, ఇంగ్లండునకు బయలుదేరెను. అప్పటి కాతడు పదునేడు సంవత్సరముల నుండి మన దేశమున నుండెను. ఈ కాలములో నతడు - కడప, మచిలీపట్టణము, రాజమహేంద్రవరము, తిరుచునాపల్లి, మద్రాసు, గుంటూరు, చిత్తూరు మొదలైన పట్టణములలో; రెవెన్యూ, జ్యూడిషియల్, పోలీసు, కస్టమ్సు శాఖలలో పనిచేసెను. ఇట్లు, బహు కార్యవ్యగ్రుడైనను బ్రౌనుదొర ప్రతిదినమును (ఆదివారము తప్ప) కొంత కాలము భాషా సాహిత్యముల వ్యాసంగమునకు కేటాయించి; ఇంచుమించుగా తన విశ్రాంతి కాలము నంతటిని, వాటికై వినియోగించెను. హిందువులకు సాయపడుటయే తన ప్రధాన దృష్టి యనియు; ఉదయము ఐదు మొదలు పదివరకు, వారమునకు ఆరు రోజులు తాను భాషాసేవకై వినియో

42. "Baby is very well and very intelligent. Every now and then she learns to pronounce some new word, which she thinks is very clever, but I intend, as much as possible, to prevent her learning the native languages......" (Letters from Madras, 1839. Quoted from *'The Sahibs'*, *London*, 1948. Page - 205.)

గించుటకు విశ్రాంతి కాలమనియు ఆతడు వ్రాసెను[43]. ఇంత పట్టుదలతో భాషా కృషి చేయకపోయినచో బ్రౌనుదొర[43], తన భాషాసేవ నంతటి సమర్థతతో చేయ లేక పోయెడివాడు.

ఆ రోజులలో కంపెనీ ఉద్యోగులు చాల మంది, ప్రాతఃకాల మంతయు, గుఱ్ఱపు స్వారి మొదలైన విలాసములతో గడిపి; పది గంటలకు ఆఫీసులకుపోయి రెండు గంటల వరకు అచ్చట పనిచేసి, తరువాత భోజనము చేసి మరల విలాసములతో కాలము గడిపెడి వారని తెలియుచున్నది. కొందరి విషయమందు, ఈ దినచర్యలో మార్పు ఉన్నను, ఉదయము ఐదు మొదలు పది వరకు భాషా వ్యాసంగము చేసినవారి సంఖ్య మాత్రము చాల తక్కువ. ఈ అల్పసంఖ్యాకుల వర్గమునకు చెందినవాడు బ్రౌనుదొర. సివిల్, మిలిటరీ ఉద్యోగుల దినచర్యలో కొంత భేదమున్నను, మొత్తముమీద అందరి దినచర్య యందును సాహిత్య వ్యాసంగము మాత్రము లేదు[44]. ఇతరులు గుఱ్ఱపు స్వారి చేయుచున్నప్పుడు; కుక్కలతో అడవి

43. "To benefit the Hindus was always my primary object. My leisure for these pursuits was chiefly between five and ten in the morning, six days every week." (Some Account of the Literary Life of C. P. Brown.)

44. ధనవంతులైన పాశ్చాత్య వణిజులు దినచర్య ఇంకను విలాసముగ, భోగపూరితముగ నుండెడిది. కంపెనీ ఉద్యోగులలో ఉన్నతశ్రేణికిచెందిన వారందరు, ఇంచుమించుగా, ఈ జాతికి చెందినవారే. పదునెనిమిదవ శతాబ్ది, తుది రెండు దశాబ్దులలో వారెట్లు జీవించుచుండెడి వారో, తెలుపు ఈ క్రింది వాక్యములు ఈ సందర్భమున పఠనార్హములు.

"I am now to fulfil my promise, to give you a particular account of the day, as it is commonly spent by an Englishman in Bengal."

"About the hour of seven in the morning, his doorkeeper opens the gate, and the viranda is free to his circars, peons, chubdars.........writers and solicitors. The head-bearer and jemmadar enter the hall and his bedroom at eight o'clock. A lady quits his side, and is conducted by a private stair case, either to her own apartment or out of the yard. The moment the master throws his legs of out of bed, the whole posse in waiting rush into his room........In about

పందుల వేటలో నున్నప్పుడు; బ్రౌనుదొర భాషాకృషి చేయుచుండె నన్నమాట। మన భాషా సాహిత్యములకు సేవచేసిన పాశ్చాత్యోద్యోగులందరు, ఇట్లు తమ విశ్రాంతి కాలమును భాషాసేవకై వినియోగించినవారే। మిగిలిన కాలమును, ఉద్యోగ ధర్మము ననుసరించి గడిపెడివారు. అనగా, ఎంతయో పట్టుదల, భాషాభిమానము లేనిచో, నాడు ఈ వ్యాసంగములకు తీరుబడియే లేదన్నమాట। కాని, భాషా సేవకు తన విశ్రాంతి కాలమును అంకితము చేయ కృతనిశ్చయుడైన బ్రౌనుదొర, తీరుబడి లేకపోవుట అనగా, కృషియందు కుతూహలము లేకుండుట, అను నిర్ణయము చేసెను[45]. ఇది చాల మందికి కష్టమైన నిర్ణయమే కాని, పనిచేసి చూపిన బ్రౌనుదొర, ఇట్లనుటకు తగినవాడు.

ఇట్లు, మనదేశములో నున్నప్పుడేకాక, పదునేడు సంవత్సరముల తరువాత స్వదేశమునకు పోయినప్పుడు, అక్కడ కూడ; భాషాసాహిత్యముల వ్యాసంగము

---

half an hour after undoing and taking off his drawers, a clean shirt, breeches, stockings, and slippers are put upon his body ......without any greater exertion on his own part, than if he was a statue The barber enters, shaves him, cuts his nails, and cleans his ears... ..The superior then walks in state to his breakfasting parlour in his waist coat; is seated; the consumah makes and pours out his tea, and presents him with a plate of bread or toast. The hair-dresser comes behind and begins his operation, while the houccabadar softly slips the upper end of the snake or tube of the houcca into his hand. While the hair dresser is doing his duty, the gentleman is eating, sipping and smoking by turns. By and by his banian (Clerk) presents himself with humble salaams .. These ceremonies are continued till perhaps ten o'clock......... With no greater exertions than these, do the Company's servants amass the most splendid fortunes." (Travels in Europe, Asia and Africa — 1779 by Mackintosh, as quoted in The Sahibs, London. 1941. Page – 113.). అందరు ఇట్లు లేకున్నను, నాటి పరిస్థితుల కిది చక్కని ఉదాహరణము. మంచి వర్ణన.

45. "Want of leisure, so often lamented in India, usually denotes want of inclination I have always had leisure" (Some Account of the Literary Life of C. P. Brown.)

విడువలేదు. తెలుగు భాషను మరువలేదు. విశ్రాంతి లభించి నప్పుడెల్ల, భాషాకృషి చేయుచునే యుండెను. స్నేహితుల యొద్దకు రాకపోకలు, విలాస యాత్రలు మొదలగునవి ఎన్నియున్నను, కొంత విరామ కాలము బ్రౌనుదొరకు చిక్కుచుండెను. దాని నాతడు తన నిఘంటువు, వ్యాకరణము చక్కదిద్దుటకే వినియోగించెడివాడు[46]. ఇంత లక్ష్యశుద్ధి కలిగియుండియు, విరామ మెరుగని కృషి తన జీవితాంతము వరకు చేయుచునే యుండియు, తాను చేసిన కృషి చాల తక్కువ అని చెప్పుకొన గలిగిన వినయము కలవాడు బ్రౌనుదొర.

బ్రౌనుదొర లండనులో నున్నప్పుడు లిఖిత ప్రతులను సరిదిద్దుటయందు, "ఇండియాహౌసు గ్రంథాలయము"లోని దాక్షిణాత్యలిపులలోగల లిఖితగ్రంథములను మన దేశమునకు చేర్చుట యందు, మెచ్చుకొన దగిన కృషి చేసెను. ఇట్టివిగాక, ఆతని సాహిత్యాభిరుచిని, రసికతను తెలియజేయు సంఘటన ఒకదానిని ఇట మనము పేర్కొనవచ్చును. ఇది. ఆతడు కేవలము శాబ్దికుడు కాదనియు, కావ్యామృత రసాస్వాదన చేయజాలిన రసికుడగు సహృదయుడనియు, మనకు తెలియజేయును. ఆతడు ఇంగ్లండులో ఉండగా, షేక్స్పియరు మహాకవి వ్రాసిన, 'ది టెంపెస్ట్' (The Tempest) అను నాటకమును, డ్రైడన్ (Dryden) కవిచేసిన మార్పులతో ప్రదర్శితమైన దానిని, చూచుట తటస్థించెను. ఆ మార్పులు రసిక హృదయుడగు బ్రౌనుదొరకు నచ్చక; వాటిని తీసివేసి, నాటకమును యథాతథముగ ప్రదర్శించుట మంచిదని, నాటకమున ముఖ్య పాత్రయగు "మెక్రెడీ" (Macready) కి, ఆతడు జాబువ్రాసెను. దానికి సమాధానముగా ఆ నటుడు, బ్రౌనుదొర అభిప్రాయాను సారము తాను చేయలేనందులకు చింతించుచు, అందులకు కారణము నాటి ప్రజల దృక్పథమే నని వ్రాసెను. కాని, రెండు సంవత్సరముల తరువాత ఆ నటుడు "డ్రైడన్" పద్ధతిని త్యజించగానే, అందరును అతనిని ప్రశంసించిరట ; అప్పుడు బ్రౌనుదొర, తన సలహా ఎట్టకేలకు ఆచరణలో పెట్టబడినది గదా యని సంతో

46. "But visits, jaunts, sight seeing, and tours, still left me daily leisure which I occupied in completing a transcript of my Dictionary and in writing a Telugu Grammar" (Ibidem). బ్రౌనుదొర 17-12-1834 లో కోరంగిరేవులో ఓడ ఎక్కి ఇంగ్లండు పోయి, జనవరి 1838 లో తిరిగివచ్చెను.

షించి, తన్నభినందించుకొనెను[47]. తన సలహాను అంగీకరించినట్లు ఆ నటుడు ప్రకటింపకున్నను, రసభంగకరమగు ఆచారము పోయినది గదా యని బ్రౌనుదొర సంతోషించెను.

ఇంగ్లండులో సెలవు ముగించుకొని, మరల ఉద్యోగములోచేరుటకు జనవరి 1838 లో మన దేశమునకు రాగానే, బ్రౌను దొరకు కంపెనీవారు, "ఫార్సీ అనువాదకు"నిగ (Persian Translator) నియమించిరి. అతడు మొదటి నుండియు - ముఖ్యముగా కడప, మచిలీపట్టణములలో - చదువుచు వచ్చిన "ఫార్సీ" భాషకు మంచి వినియోగము కలిగెను. ఈ ఉద్యోగములో ఆతడుండి, అనువాదరూపమున చేసిన రచనలు చాల కలవు.

ఈ కాలముననే, బ్రౌనుదొర కాలేజి బోర్డులో నొక గౌరవ సభ్యునిగ నియమితుడయ్యెను. ఈ కాలేజి బోర్డును గూర్చి యథార్థకథనము వ్రాయుటలో బ్రౌను దొర జంకలేదు. తెల్లవారి లోపముల నెత్తి చూపుటకు సంకోచింపలేదు. నాటి బోర్డు అధికారులకు పనితొందర లేదట! పనిలేకపోయినను గౌరవమునకు లోటు లేదట! బ్రౌనుదొర, ఆ కాలమును - పని ఎగవేయువారికి, స్వర్ణయుగమనెను[48]. ఈ సందర్భమున, బ్రౌనుదొర "బెన్థామ్" (Jeremy Bentham) వ్రాసిన ఈ క్రింది వాక్యము నుదాహరించి, బోర్డుల బండారమును బయట పెట్టెను. "Beware of Boards; Screens are made of boards" నిజమే. బోర్డులు ఒక్కొక్కప్పుడు అడ్డుగోడలే! తెరలే! తానున్న బోర్డులోని సభ్యులు, దానిని విడిచి స్వదేశమునకు పోవు వరకు బ్రౌనుదొర, ఆ బోర్డును సంస్కరింపలేక పోయెను.

పరీక్షలలో విద్యార్థులను బ్రౌనుదొర పరీక్షించెడి పద్ధతి, చాల కఠినమైనదని కొందరు, చాల పేలవముగ నున్నదని కొందరు, ఆతనిని గేలి చేసిరట! ఇట్లు తన

---

47. "I therefore flattered myself that he had taken any advice." (Ibidem)

48. "In that College it was the Golden Age; no work, no worry; all praises and prizes" (Ibidem)

పద్ధతిని గూర్చి, పరస్పరము విరుద్ధములైన భావములు వ్యక్తము చేయబడుటవలన తన మార్గము సరిగానున్నట్లు తానూహించితినని బ్రౌనుదొర హాస్యముగపలికెను[49].

---

49. "Some thought my style in Telguu teaching (as also in the Dictionary and Grammar) too high; others blamed it as too low; so probably it was right." (Ibidem)

నాటి (కంపెనీ ఉద్యోగుల) పరీక్షలలోని ప్రశ్నపత్రములనుండి "తెలుగునుండి ఇంగ్లీషులోనికి అనువాదము" చేయుటకై ఈయబడిన 'కథ' ను, ఉదాహరణగా చూపుచున్నాను.

"ఒక వూరిలో వొక గురువుండెను. అతని వద్ద నలుగురు శిష్యులు వుండిరి. వారిలో వొకడు ఆ గురువుకు అన్నము వండిపెట్టును. ఒకడు అతని బట్టలు వుతికి, ఆరవేసి, అతనికి కట్టుకొనేటందుకు యిచ్చును. ఒకడు దేవుని పూజకు పువ్వులు తెచ్చి యిచ్చును. ఒకడు అతని కాళ్లు చేతులు వొత్తును. ఒకనాడు ఆ గురువుయొక్క అంగవస్త్రము కాస్త చినిగినందున, అతడు శిష్యులను పిలిచి, దీనికి యేమి చేయవలెనని అడిగెను. సూది యిస్తే కుట్టుతామని చెప్పిరి. సూది యెక్కడ వున్నదని గురువు నడిగెను. మాకు నలుగురుకిన్ని శెలవు యిస్తే, మేము సంతకుపోయి సూది తెస్తామనిరి. అంతట ఆ గురువు బహుదినాలుగా పెట్టుకొనివున్న అర్ధరూపాయి వాండ్ల చేతికి యిచ్చెను. వాండ్లు అర్ధరూపాయి తీసుకొని సంతకుపోయి, సూది నిమిత్తము అంగడంగడి తిరుగుతూ వుండగా, వొక మోసగాడు వాండ్లను తన యింటికి పిలుచుకొనిపోయి, వొక సూది యిచ్చి, ఆ అర్ధరూపాయి తీసుకొనెను. అంతట నలుగురున్ను వొకచోట కూర్చుండి, మన వురుగు యీ సూదిని తేవడానికి, మనలను పంపించాడు. వొకడు తీసుకొనిపోతే గురువు కోపగించుకొనునని, అక్కడ పడివున్న వొక తాటిచెట్టులో ఆ సూదిని దోపి, ఆ చెట్టును నలుగురున్ను యెత్తుకొని దోవలో బహు ఆయాసపడి గురువు వద్దికి వచ్చి, యిదిగో సూది తెచ్చినామని, తాటిచెట్టును గురువు ముందర వుంచగా, దగ్గెర వున్న వాండ్లందరున్ను నవ్వసాగిరి. ఆ చెట్టులో దోపివున్న సూదిని వెతకగా, అది అగపడలేదు. గనుక, బుద్ధిహీనులైన వారు అల్ప కార్యమునకు మహాప్రయత్నము చేసి, ఆ కార్యములు చెడగొట్టుతారు." (తెలుగు రీడరు, పుటలు - 17, 18.)

తన English Translation of the Telugu Reader లో పై కథ ఆంగ్లానువాదము క్రింద, బ్రౌనుదొర ఇట్లు వ్రాసెను. "I print some of these old papers for the satisfaction of those who fancy the papers I prefer are of a lower degree of merit." (Page - 10.)

పరీక్షకు హాజరు కానున్న విద్యార్థులను, తమ తమ సందేహములను తీర్చు కొనుటకు, తన ఇంటికి బ్రౌనుదొర రానిచ్చి వారికి సాయము చేసెడివాడు. తెలుగు భాషను వారు సరిగా నేర్చుకొన వలెనను కుతూహలమే దీనికి కారణము. సివిల్, మిలిటరీ, వైద్య విద్యార్థులను తన ఇంటికి "అల్పాహారము"నకు పిలిచి, వారి వారి సంశయములను తీర్చుకుండెడివాడు. ఈ సందర్భమున, బ్రౌనుదొర శ్రద్ధగల విద్యార్థులందరు తన్ను మిత్రునిగా పరిగణించి రనెను. సోమరిపోతుల, అడ్డు సవాళ్ళను తాను లెక్కచేయలేదని కూడ, ఈ సందర్భముననే పలికెను[50].

ఆ రోజులలో తెల్లవారితోబాటు, తెలుగువారైన పండితులు బోర్డు మీటింగులలో, పరీక్షల సయమున, కూర్చుండుట లేదు. దీనికి, జాత్యహంకారము కూడ కొంత కారణము కావచ్చును. బ్రౌనుదొర, చాల ప్రయత్నించి మిక్కిలి కష్టము మీద, తెలుగు పండితులు కూడ - కంపెనీ ఉద్యోగులకు తెలుగు పరీక్ష జరుగు సందర్భమున - తనతోబాటు బోర్డులో కూర్చుండుటకు వీలైనను అనుమతిని సంపాదించెను[51]. ఇది గొప్ప విప్లవాత్మకమైన కృత్యము. నేటికిని, తెల్లవారైన పాశ్చాత్యులు విజాతీయులను తమతో సమానముగా చూడని ప్రాంతములు ప్రపంచములో నుండగా; పందొమ్మిదవ శతాబ్దిలో మన దేశమును పాలించుచున్న తెల్ల ప్రభుత్వముయొక్క ప్రతినిధి ఒకడు, పాలితులైన వారినుండి కొందరిని తనతో బాటు సమానముగా బోర్డులో కూర్చుండుటకు ఆంగీకరించి, ప్రయత్నించి, కృతకృత్యుడైనాడన్నచో; బ్రౌనుదొరయొక్క వైశిష్ట్యము స్వయం వ్యక్తము గదా !

1820-1827 వరకు మద్రాసునకు గవర్నరుగా నున్న సర్ థామస్ మన్రో వంటి రాజకీయముగ దూరదృష్టి కలవారియొక్క విశాల హృదయుల, ప్రభావము

---

50. "I disregarded idle cavils, and every diligent student found in me a true friend" (Some Account of the Literary Life of C. P. Brown.)

51. "I prevailed on the Board to permit' the native tutors to sit by while I examined." (Ibidem)

బ్రౌనుదొరపై పడుటయే, ఇందులకు కారణము కావచ్చును. సహజముగ అతడు సహృదయుడు, సౌజన్యము కలవాడు. పైని, ఈ ప్రభావమును పడినది[52].

1846 లో పోస్ట్ మాస్టర్ జనరల్ పదవి కాళీకాగా అదియును, అంతకు పూర్వము ప్రభుత్వమునకు తెలుగు ట్రాన్స్‌లేటర్‌గా ఉన్న మారిస్‌దొర తన ఉద్యోగమునకు రాజీనామా ఇయ్యగా అదియును, ప్రభుత్వమువారు బ్రౌనుదొర కిచ్చిరి. అంతకు పూర్వమే అతడు పార్సీట్రాన్స్‌లేటర్ పనిలో నుండెను. ఈ పనుల వలన ఆతనికి రోజునకు పది "గినీ" లు, ఆదాయము వచ్చుచుండెనట[53]; ఇంచు మించుగా, ఈ సమయముననే ఆతడు - కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ (Council of Education) న, మెంబరుగా; మదరాసు బ్యాంకు డైరెక్టరులలో, గవర్నమెంటు డైరెక్టరుగా; మదరాసు కాలేజి లిఖిత పుస్తకముల గ్రంథాలయము నకు క్యూరేటరుగా, కాలేజి బోర్డులో సీనియరు మెంబరుగా; పనిచేయుచుండెను. ఇవిగాక, బ్రౌనుదొర చాల సంవత్సరములు, ఆర్. కోల్ (R. Cole) దొరతో కలసి, మద్రాసు లిటెరరీ జర్నల్ (The Journal of Literature and Science, Madras) నకు సంయుక్త సంపాదకునిగ పనిచేసెను.

బ్రౌనుదొర ఆత్మతృప్తి కొరకుగాక, ప్రభుత్వోద్యోగిగా భారతీయ భాషలలో చేసిన కృషి చాల కలదు. తెలుగు, పార్సీ, హిందుస్థానీ భాషలనుండి ఇంగ్లీషు లోనికిని, ఇంగ్లీషులోనుండి ఈ భాషలోనికిని వందల కొలది పుటలు అనువాదము చేసెను. ఈ పనిని అతడు ఉద్యోగ కృత్యముగ తీసికొనుట చేతను, ఆతని పర్య

52. సర్ థామస్ మన్రో, నాటి ప్రభుత్వవిధానమును విమర్శించుచు ఇట్లనెను.

"The main evil of our system is the degraded state in which we hold the Natives.........we exclude them from every situation of trust and emolument......Men who, under a Native government, might have held the first dignities of the state, who, but for us, might have been governors of provinces are regarded as little better than menial servants; are often not better paid, and scarcely permitted to sit in our presence........." (The Life of Sir Thomas Munro, London, 1830. Page - 258.)

53. "......gave me an income of ten Guineas a day." (Some Account of the Literary life of C. P. Brown.)

వేక్షణమున ఆ పనులను చాల వరకు ఇతరులు చేయు[illegible] ... పను[illegible] ఆతనికి వేతనము లభించుట చేతను; వాటి నాతడు విశేషముగ గణింపలేదు[54]. తాను సొంత డబ్బు వెచ్చించి, స్వయముగా శ్రమపడి నిర్వహించిన కృత్యములను గూర్చియే ఆతడు గర్వము వహించెడివాడు.

ఇట్లు సర్వతోముఖమగు ప్రతిభతో సాహిత్య సేవయు, దక్షతతో ఉద్యోగమును నిర్వహించుచున్న బ్రౌనుదొరకు; దేహధర్మము ననుసరించి 1853 లో పక్షవాతము వచ్చెను. వెంటనే, ఆరోగ్యమును తిరిగి పొందుటకై డాక్టర్లు ఆతనిని ఉదక మండలము పంపిరి. నీలి కొండలు, ప్రశాంత వాతావరణము, ఆరోగ్యమగు పరిసరములు; ఆతనిని త్వరలోనే పూర్ణారోగ్యము పొందునట్లు చేసెను. ఉదక మండలములో ఆతడొక క్రైస్తవ కుటుంబమున అతిథిగా నుండెను. వారి దైవ భక్తి, వినయము, పాపభీతి ఆతనిని మిక్కిలి ఆకర్షించినవి. అక్కడ ఉన్నంత కాలమును విశ్రాంతిగా ఆనందముతో గడిపెను. ఆతని ఆరోగ్యము చక్కబడెను. వైద్యులాతనిని, భాషా వ్యాసంగమును మాని పూర్తిగా విశ్రాంతి తీసికొనుడనియు, లేనిచో ఆరోగ్యమంతయు చెడిపోవుననియు సలహా ఇచ్చిరి.

ఈ పరిస్థితులలో కొందరు మిత్రులాతనిని, తన జీవిత చరిత్రను గూర్చి వ్రాయుడనగా, వారి కోరిక ననుసరించి, మన దేశమును విడిచిపోవు ముందు, తన సాహిత్య వ్యాసంగమును గూర్చి బ్రౌనుదొర లఘువుగా వ్రాసెను[55]. (Some Account of the Literary Life of C. P. Brown). కాని, ఇది ఆతడు చనిపోవు వరకు బహిరంగపరుప బడలేదు. కొంతవరకు ఇది వ్రాసిన తరువాత, తాను మరల చూడవలెననుకున్న ప్రాంతములను చూచుటకై ఆతడు పోయెను. ఈ యాత్రలో బ్రౌనుదొర బెంగుళూరు, శ్రీరంగపట్టణము, మైసూరు మొదలైన నగరములను చూచి వచ్చెను. ఈ ప్రయాణము వలన, ఆతని ఆరోగ్యము మరల క్షీణింప జొచ్చెను. ముఖ్యముగా, నిద్రపట్టుట మానిన

---

54. " I was paid for those duties, and the task was chiefly performed by learned men in my employ." (Ibidem)

55. "On the eve of leaving India, their late learned colleague was induced by his friends to compile some details of his own literary life........" (D. F. Carmichael in the preface to A Catalogue Raisonnee of Oriental Manuscripts, Madras, 1858.)

దాతనికి. ఆతని ఆరోగ్యము యొక్క స్థితిని గూర్చి విన్న ఆతని సోదరీమణులా తనిని ఇంగ్లండునకు తిరిగి వచ్చివేయ వలసినదిగా తొందరచేయ మొదలుపెట్టిరి. ఆతని వైద్యులుకూడ, ఆరోగ్యము పూర్తిగా భగ్నము కాకపూర్వమే, ఇంగ్లండునకు తిరిగిపోవుట మంచిదని హెచ్చరించిరి. వీటి నన్నింటిని బట్టి, బ్రౌనుదొర స్వదేశమునకు పోవలెనని నిర్ణయించుకొని, ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చెను. ఏప్రిల్ 1855 లో ఆతడు మనదేశమును విడిచి పోవునాటికి; మనదేశములో మరల పదునేడు సంవత్సరములు (మొదటి సెలవు నుండి (1834 - 1838) తిరిగి వచ్చిన తరువాత) బ్రౌనుదొర ఉండెనన్నమాట। మొత్తము, మద్రాసు సివిల్ సర్వీసులో ముప్పది ఎనిమిది సంవత్సరము లుండెను. (1817 - 1855).

బహుముఖ ప్రజ్ఞగల బ్రౌనుదొర కొంత కవిత్వమును గూడ ఇంగ్లీషులో వ్రాసెను. షేక్స్పియర్, కౌపర్, బర్న్స్, బైరన్ మొదలైన వారి రచనలు చదువుట వలన కలిగిన ఉత్సాహములో పద్యములు వ్రాసెను. కాని, వీటిలో చాలవర కన్నియు కాలగతిని చెందినవట[56]। అప్పుడప్పుడాతడు తెలుగు పద్యములను ఆంగ్లీకరించుటయు గలదు. గజేంద్రమోక్షములోని "లావొక్కింతయు లేదు" మొదలైన వాటి కాతడనువాదము చేసెను.

బ్రౌనుదొర తన గ్రంథములను ప్రచురించుటకు, పరిశోధనలు చేయుటకు, తన ధనమును వినియోగించుటయే గాక, ఉత్తమమైన కృషిచేసి, ఆ కృషి ఫలితములను ధనాభావముచే ప్రచురించుకొనలేని వారికి, ధనమిచ్చి వాటిని ప్రచురింపజేసెడివాడు. రివరెండు డాక్టరు బెర్నహార్డ్ ష్మిడ్ (Rev. Dr. Bernhard Schmid) క్రైస్తవ మత సంబంధములైన రచనలు కొన్ని తమిళములో చేయగా, వాటి ముద్రణమునకగు (ఒక్కొక్క పుస్తకము 3,000 ప్రతులు) వ్యయమును, బ్రౌనుదొర భరించెను. తెలుగువారికే కాక పాశ్చాత్యులకును ఇట్టి గుప్తదానముల నెన్నింటినో చేసెను.

---

56. "A perusal of Shakespere and Milton, Cowper and Burns, Scott, Byron and Moore, led me to compose verse, and the propensity lasted for many years: but nearly all I wrote perished." (Some Account of the Literary Life of C· P. Brown.)

మనదేశమునుండి స్వదేశమునకు పోయిన రెండు సంవత్సరములలో బ్రౌనుదొర ఆరోగ్యము చక్కబడెను. దృష్టిమాంద్యము కూడ కలుగలేదు. ఉష్ణదేశమైన భారతదేశములో ఉద్యోగముచేసి, స్వదేశమునకు తిరిగివెళ్ళిన ఇంగ్లీషువారు తమ ఆరోగ్యములు చెడుటకు, భారతదేశ శీతోష్ణస్థితి కారణమని చెప్పుట ఆచారము. కాని, బ్రౌనుదొరను చూచిన వారందరు, ఆతడు భారతదేశము యొక్క వాతావరణమునకు లోనుకాక, ఆరోగ్యముగా నుండెనని చెప్పిరట! బ్రౌనుదొర జీవితము నియమ బద్ధమైనదని వారెరుగరు కాబోలు!

ఇంగ్లండు విశ్రాంతికై పోయినను, బ్రౌనుదొర పనిలేకుండ కూర్చుండ లేదు. ఆతని కృషిని గూర్చి[57] తెలిసిన వారతనిని కూర్చుండనీయరు. ఇంగ్లండు చేరిన వెంటనే, ఆతనిని లండను విశ్వవిద్యాలయ కళాశాలలో తెలుగునకు ఆచార్యునిగ నియమించిరి. ఇది, ఇంచుమించుగా జీతములేని గౌరవోద్యోగము. తరువాత కొంతకాల మాతడు, రాయల్ ఏషియాటిక్ సొసైటీ కౌన్సిల్ సభ్యుడు[58]. ఆరోగ్యము బాగుగా ఉన్నంతకాలము, బ్రౌనుదొర లండనులో కూడ చాల ఉత్సాహముతో పని చేసినాడు.

తరువాత, సివిల్ సర్వీస్‌నకు 'పోటీ పరీక్ష' లు వచ్చినప్పుడు, బ్రౌను దొర తెలుగునకు పరీక్షాధికారి అయ్యెను. కాని 1869 వరకు, ఈ పని కాతడు పూనుకొనలేదు. ఈ పరీక్షలో ఉపయోగింప బడిన పుస్తకము లన్నియు ఆతడు ప్రచురించినవే[59]! ఆతనికి సహాయునిగ ఒక ట్యూటరు కూడ తెలుగున కుండెను. ఈతడును మన దేశములోనే పుట్టిన వాడగుటచే - విశేషించి తెలుగుదేశమున - మన భాషలను బాగుగా ఎరింగినవాడు[60].

---

57. ఆతని కృషిని గూర్చి, ఆయా శీర్షికల క్రింద పూర్తిగా చర్చించుట జరిగినది.
58. సుప్రసిద్ధ దేశభక్తుడైన 'దాదాభాయ్ నౌరోజీ' కూడ ఆ సమయమువనే రాయల్ ఏషియాటిక్ సొసైటీలో మెంబరు. 'నౌరోజీ' లండనులో చిరునామా : 32, Great St. Helen's, E. C.
59. "When the competitive examinations for the Civil service commenced I was asked to examine in Telugu : but I did not undertake this until 1869. The books used are my own publications alone." (Some Account of the Literary life of C P. Brown.)

ఆతడు స్వదేశమునకు పోయిన తరువాత, అచ్చువేసిన పుస్తకములలో 1) కర్ణాటిక్ క్రోనాలజీ (Carnatic Chronology London, 1863.) యును, 2) సంస్కృతము యొక్క ఛందస్సు, సంఖ్యల సంకేతములు (Sanskrit Prosody and Numerical Symbols explained, London, 1869) అనునదియు, ముఖ్యమైనవి. తెలుగు వ్యాకరణమును మూడవ ముద్రణమునకు 1868 లోనే సిద్ధము చేసినాడు. అటులనే, బైబిలును (The Holy Bible) కూడ పూర్ణముగా అనువాదము చేసి యుంచినాడు. మిగిలిన గ్రంథములను — ముఖ్యముగా నిఘంటువులను — అవశ్యకతను బట్టి పెంచుచు వచ్చెను. ఇట్లు, వివిధ రంగములలో కృషిని చేయుచునే, తన దగ్గరకు విద్యాభిలాషతో వచ్చిన వారికి సాయము చేయుచునే, కాలము గడిపెడివాడు.

ఆతని సోదరుని పుత్రిక 'మిరియమ్' సంస్కృతము చదువ నభిలషింపగా (16 ఏండ్ల బాలిక), ఆమెకు దేవనాగరిలిపి నేర్పి, ఆమెను ప్రోత్సహించెను. ఇట్లు రెండు సంవత్సరములు చదివిన తరువాత, ఆమెను బెంగాలి నేర్చుకొనుమని చెప్పి, అందును ఆమెకు మంచి శిక్షణము ఇచ్చెను. ఇట్లాతని కుటుంబములో చిన్నవారికిని భాషల యందభిమాన మాతడు కల్పించెను.

బ్రౌనుదొర, హిందువుల స్థితిగతులను గూర్చి ఒక ఉపన్యాసమును సిద్ధముచేసి, దానిని వివిధ పట్టణములలో ఇచ్చుచు వచ్చి, ఇంగ్లీషు వారికి భారతీయులను గూర్చి పరిచయము చేసెను.

'రాయల్ ఏషియాటిక్ సొసైటీ' తో చిరకాలము సంబంధమున్న బ్రౌనుదొర ఆ సంఘము యొక్క మ్యూజియమ్‌నకు, గ్రంథాలయమునకు చిత్ర విచిత్రములైన వస్తువులను, పుస్తక ప్రతులను బహూకరించుట కలదు. ఈ బహూకరణలకు, సంఘము తీర్మానము మూలమున, తన కృతజ్ఞతను తెలుపుకొనుటయు

60. "I was invited to become Professor of Telugu in the London University, and this I accepted......"

"........My friend the present tutor, born in India, is fully competent to the duty. All the work indeed rested with him........"

(Some Account of the Literary Life of C. P. Brown.)

కలదు. తెలుగు వారిలో, కావలి వేంకట బొర్రయ్య సోదరుడైన కావలి వేంకట లక్ష్మయ్య కూడ, రాయల్ ఏషియాటిక్ సొసైటీకి, బ్రౌనుదొర బహూకరణము చేసినప్పుడే, కొన్ని విగ్రహములను బహూకరించెను[61]. ఈతడు బ్రౌనుదొరను ఎరుగుననుట కవకాశమున్నది.

ఒక పనికి తగిన పాండిత్యము తనకు లేదని తోచినప్పుడుగాని, తలపెట్టిన పనిని విజయవంతముగా కొనసాగించుట కుదరదని తోచినప్పుడుగాని; బ్రౌనుదొర ఆ పనిని చేయుట కంగీకరించెడివాడు కాడు. బ్రౌనుదొర సేకరించిన లిఖిత ప్రతులకు; ఇంగ్లీషులో వర్ణనాత్మకమైన వివరణ ప్రతి పుస్తకమునకు వ్రాయవలసినదిగా గ్రంథములను స్వీకరించిన ప్రభుత్వము కోరగా; తానట్లు వ్రాసినను, అందరికి అర్థమగునట్లు వ్రాయుట - ప్రాచ్య భాషలను గూర్చి తెలియని వారికి - పొసగదని; ఆతడా పనిని నిరాకరించెను[62]. ఇట్లే, "యోగశాస్త్రము" నకు వివరణ వ్రాయుచున్నప్పుడును, ఆతనికి తోచి దానిని కూడ పూర్తి చేయలేదు, సంస్కృత పండితుడైన "విల్సన్" దొర కోరిక ప్రకారము, "యోగశాస్త్రము" నకు వివరణము వ్రాయవలెనని సంకల్పించి పండితుల సాయమును పొందగా; వారిలో వారికి అర్థ వివరణము కుదరనందున, దానిని కూడ మానుకొనెను[63].

61, "From C. P. Brown, Esq., M.R.A.S."

"A painting of a Telugu Lady of Rank ; and one representing Ganesa dancing; the latter copied from a bas-relief of the same size at Cotipilly, on the Godavary."

"From Cavelly V. Lutchmiah, C. M. R. A. S."

"Two Baudha Images, in copper, found in the earth in the Chitooor District. Five small Gilt Images of Deities from Rangoon."

"Thanks were ordered to be returned to the respective donors" (The Journal of the Royal Asiatic Society, October 1836 - London.)

62. "I could scarcly wri3e such an English account as a total stranger would comprehend, and declined the task."

(Some Account of the Literary Life of C. P. Brown.)

63. "No two books agreed, and no two readers gave the same interpretation."

బ్రౌనుదొరకు అభిమానమైన విషయము, "యూరపుయొక్క చరిత్ర." ఈ విషయముపై, ఇంగ్లీషు ఫ్రెంచి భాషలలో గల పుస్తకముల నాతడు చాల సేకరించెను. ఆతనికి తత్వశాస్త్రమన్నను, శాస్త్రీయ ప్రయోగము లన్నను, అభిమానము హెచ్చు. ఈ సంబంధమైన గ్రంథముల నెన్నింటినో ఆతడు సేకరించెను. లండనులోని ఆతని జీవితము, కేవలము పనినుండి "రిటైరు" అయిన ఉద్యోగి జీవితము కాదు. తన ఆరోగ్యము బాగున్నంత వరకు, ఆతడు భాషా సాహిత్యముల సేవచేయుచునే యుండెను. వైజ్ఞానిక విషయములను గ్రహించుచునే యుండెను. లండనులోని ఆతని ఇల్లు (22, Kildare Gardens; Westbourne grove, W.), ప్రాచ్యభాషా విద్వాంసులకు కూడలిగా నుండెడిది, భారతీయ భాషలను గూర్చి - ముఖ్యముగా తెలుగును గూర్చి - తెలిసికొన గోరిన వారందరును, ఆతనిని దర్శించెడివారు.

పరిశోధకులకు అలంకార ప్రాయములైన రెండు ముఖ్య లక్షణములు - వ్రాసిన దానిని సోపపత్తికముగ నిరూపించుట, ఆవశ్యకత లేనిదే వ్రాసినది అచ్చువేయకుండుట - ఆతనికి సహజములైన గుణములు[64]. ఈ లక్షణముల వలననే, ఆతని కృషి వైశిష్ట్యమును పొందినది.

ఇంచుమించుగా నలుబది సంవత్సరములు భారత దేశములో నివసించి, ఇంగ్లండునకు వెళ్ళినను, వాతావరణ మందలి మార్పు ఆతని నంతగా బాధింపలేదట : ఇంగ్లండులోని శీతకాలము తన్నంతగా బాధింపలేదనియు, తీరుబడి ఉండి తాను లండనులో నున్నప్పుడెల్ల, తెలుగులో కృషిచేయుచునే యున్నట్లును; ఆతడు తెలిపెను[65]. ఇంత ఆరోగ్యవంతుడైనను, దేహధర్మము ననుసరించి, ఆతనికి డెబ్బది ఏండ్ల ప్రాయమున మరల నొకసారి పక్షవాతము వచ్చినది. కాని, బ్రౌనుదొర మరల తేరుకొనెను. మరల సాహిత్యవ్యాసంగమును కొనసాగించెను. రెండవసారి (1868) పక్షవాతము వచ్చిన తరువాత, తేరుకొని ఆతడింకను పదునారు సంవత్సరములు జీవించి, 1884 లో కీర్తిశేషుడయ్యెను.

---

64. "I always avowed my writings, nor did I ever print unless there seemed a necessity." (Ibidem)

65. "The severity of the winters has never incommoded me. I resumed Telugu reading; merely carrying on the work when I happened to be in London and at leisure." (Ibidem)

బ్రౌనుదొర మృతికి ప్రపంచములోని ప్రాచ్య భాషాభిమానులందరు చింతించిరి. రాయల్ ఏషియాటిక్ సొసైటీ తన అరువది రెండవ వార్షిక సమావేశమున, బ్రౌనుదొర మృతికి సంతాపము తెలిపినది. ఆ సభకు సర్ విలియమ్ మ్యూర్ (Sir William Muir, K. C. S. I., D. C. L., LL. D.,) అధ్యక్షుడు. 1885, మే 18 వ తేదీని, జరిగిన ఈ సమావేశములో, 'సొసైటీ' యొక్క సంతాపము తెలుపబడినది[66]. తరువాత, సొసైటీయొక్క వార్షిక నివేదికలో, బ్రౌనుదొరయొక్క కృషి ప్రశంసింపబడినది[67]. ఆతడు చేసిన ఉద్యోగములు, పేర్కొనబడినవి.

మన మందరము కృతజ్ఞులమై ఉండవలసినంత సేవ, తెలుగు భాషా సాహిత్యములకు బ్రౌనుదొర చేసినాడు. ఈ సేవ కాతడు వాంఛించిన ప్రతిఫలము కాని, లభించిన ప్రతిఫలము కాని, ఏమియు కనబడదు. ఈనిష్కామకర్మాచరణమే, ఆతనిలోని విశేషము. ఇంత గొప్ప కృషిచేసిన ఆతడు; తానింకను చేయవలసిన దెంతయో ఉండగా చేయలేక పోయినానే, అని విచారించినాడు: చేయగలిగిన దానితో చేసిన దానిని పోల్చి నప్పుడు, ఎంత బాధ కలుగునో, ఆతడూహించెను[68]. తన్నుగూర్చి తాను తెలిపిన లఘువ్యాసములో; ఆతడు తనకు వినయము లేదనియు, వ్రాసిన దానిలోనుండి కొన్ని భాగములు తీసివేయవలెననియు వ్రాసి, తన వినయమును తెలిపెను[69].

మొత్తము జీవితము నంతటిని సింహావలోకనము చేసి చూడగా, ఆతడు సాధించిన దంతయు స్వయంకృషి వలననే అని మనకు తెలియగలదు. అనగా,

---

66. "They have to announce with regret the loss by death or other causes, of their Resident members" (Journal of the Royal Asiatic Society, Annual Report, London, May, 1885.)
67. "Mr. Brown was evidently a man who liked to do his work thoroughly." (Ibidem)
68. "Dr. Samuel Johnson has observed that it is a most mortifying thing for any man to consider what he has done, compared to what he might have done." (Some Account of the Literary Life of C. P. Brown.)
69. "Looking over the statements here made, long written, and never yet impugued, I confess I find too little humility." (Ibidem)

ఇతరుల సాయమును పొందలేదని కాదు. చేసిన పనికి వెంటనే మెప్పు చరిత్ర." లాభము కాని, ఉద్యోగము పెరుగుట కాని, లేనప్పుడు ఇంత గొప్ప కార్యమును చాల తలపెట్టి, అందు దిగ్విజయమును పొందుటయే ఆతని స్వయం కృషి ! ఈ భాగ్య, ఆతనికిని ఉన్నట్లున్నది[70]. తన్ను గూర్చి ఇంకను వివరములు కావలెనన్నవారికి సమాధానముగా – "ఇక చాలు, చెప్పవలసిన దంతయు చెప్పితిని. యోగ్యులైన వారిని గురించి మనకెంత తక్కువ తెలియును," అని వ్రాసెను[71].

యుగసంధ్యలో ఆంధ్రదేశమునకు ఉద్యోగిగా వచ్చి, తెలుగు భాషను మాతృభాషకన్న విశేషముగ ప్రేమించి, ఆ భాషకు, సాహిత్యమునకు మరువరాని సేవ[72] చేసిన మృతజీవి బ్రౌనుదొర. ఆతడు మన దేశమును విడిచి వెళ్ళి పోయిన నూరు సంవత్సరముల తరువాత కూడ, ఆతనిని మనము కీర్తించుట లేదా?

---

70. 'జేమ్సు ఫెర్గుసన్' జీవితచరిత్రలో, 'కార్లైల్' ను గూర్చి చెప్పబడిన ఈ క్రింది వాక్యములను బ్రౌనుదొర తన కన్వయించుకొనినాడు.

"He was what is generally called self-taught, but I think he might with propriety have been termed God Almighty's scholar." (Ibidem)

71. "I have said quite enough. How little we know of men more deserving! Quique sui memores alios fecere merendo!"

72. "The student of Telugu must ever feel specially grateful to Mr. C. P. Brown, by whose efforts so much has been done to bring the language into its present position, and to render it accessible to Europeans." (A. H. Arden in the Preface to the first edition of his Telugu Grammar, Masulipatam, March, 1873.)

గ్రంథ సేకరణ — సంస్కరణ — ముద్రణ

బ్రౌనుదొర చేసిన కృషులలో ఉత్తమోత్తమమయినది, ఆతని పేరును ఆంధ్ర సాహిత్య చరిత్రయందు శాశ్వతముచేసినది, ఆతడు తెలుగు కావ్యములకు చేసినసేవ. ఆనా డతడు మేరుధీరుడై నిలిచి, ఆంధ్ర కావ్యముల నుద్ధరింప బూన కుండినచో, మహా కావ్యములని ప్రఖ్యాతి పొందిన చాల తెలుగు కావ్యములు మనకు లేకపోయెడివే. విస్మృతమై కొన్ని, అజ్ఞాతముగ కొన్ని, బహుళ ప్రచారములేక కొన్ని, ఆంధ్ర కావ్యములు క్రుగ్గుచుండగా, బ్రౌనుదొర ఆ "పుడమి కానుపు పద్మినులకు ఇనకరముద్ర చూపి వెలయించెను." ఇందులకు ఆతని అధికార ముద్ర చాలవరకు తోడ్పడెను. ఆ కాలమందు, ఏ తెలుగువాడును అంతటి ఘన కార్యము – అధికారముద్ర ఉండదుగనుక – చేయలేకపోయెడివాడు. నా డది పాల కులైన ఇంగ్లీషు వారికే సాధ్యము. ఇది గుర్తించియే బ్రౌనుదొర తన పలుకుబడిని వినియోగించి, తెలుగు కావ్యముల సేకరణమునకు, సంస్కరణమునకు, ముద్రణ మునకు పూనుకొనెను. సాహిత్య స్థాపకులకు, ఉద్ధారకులకు మనమిచ్చు గౌరవము నకు బ్రౌనుదొర పూర్ణముగ నర్హుడు.

వివిధ పాఠములను పరిశీలించి, వ్యాఖ్యానములతో తెలుగు కావ్యములను పెద్ద ఎత్తున ప్రకటించుటకు పూనుకొనిన మొట్టమొదటివాడు బ్రౌనుదొర యనుటలో విప్రతిపత్తి లేదు. పండితులను, వ్రాయసగాండ్రను, లిఖిత ప్రతులను సేకరించు వారిని, సొంత డబ్బుతో పోషించి; వివిధ ప్రాంతములనుండి వ్రాత ప్రతులను తెప్పించి, వాని పాఠములలో గల పరస్పర వైరుధ్యములను తొలగించి, పద్య సంఖ్యలను, ఆశ్వాస విభజనలను నిర్ణయించి, శుద్ధమైన లిఖితప్రతులను నాడు బ్రౌనుదొర సిద్ధము చేయకుండినచో, నేడు మనకు ప్రాచీనాంధ్ర సాహిత్యములో చాల భాగము నామమాత్రావశిష్టముగ నుండెడిది. రాజరాజనరేంద్రుడు, శ్రీకృష్ణ దేవరాయలు, రఘునాథనాయకుడు మొదలైన వారు కావ్య సృష్టి విషయమున

పోషకులు కాగా, బ్రౌనుదొర యుగసంధ్యలో నిలిచి, కావ్యరక్షణమున బాధ్యత వహించినాడు. ఇది సామాన్యమైనది కాదు. ఈ విషయమును మనము జ్ఞప్తియం దుంచుకొనినచో, బ్రౌను దొరకు మనమెంత ఋణపడి యున్నామో తెలియును. ఆతడు పరిష్కరింపించి ముద్రించిన గ్రంథములే - మనుచరిత్రాదులు - మనకు లేకుండినచో, మన సాహిత్య మెక్కడ ? ఈ మహాకార్యమున, ఆతనికి సమస్త విధముల తోడ్పడినవారు, ఆతని పండితులు. కావ్యముల లిఖిత ప్రతులను సేకరించి తెచ్చినవారు, ఆతని యుద్యోగులు. శుద్ధప్రతులను సిద్ధము చేసినవారు, ఆతని వ్రాయ సగాండ్రు[1]. కాని, వీరి నందరిని కూడగట్టుకొని వచ్చి పనిచేయించిన ప్రతిభ బ్రౌను దొరది. నాడీ ప్రతిభ పైవారి నందరిని నడపకున్నచో - పై వారందరు ఎప్పుడును ఉన్నవారే - ఈ సాహిత్య యజ్ఞమున, అవభృత స్నానముండెడిది కాదు.

ఈ సాహిత్య యజ్ఞమునకు ఆధ్వర్యము వహించిన బ్రౌనుదొర సొంతడబ్బు వెచ్చించి - పండితులను, వ్రాయసగాండ్రను, గ్రామములందు తిరిగి లిఖిత గ్రంథ ములను సంపాదించు వారిని, పోషించెడివాడు. నాడు కొంచెము తెలుగు వ్రాయ గలిగినవాడు, పండితుడనిపించుకొను చున్నవాడు - అందరు - తమకేదైన వ్రాతపని ఇప్పింపుడని బ్రౌనుదొరకు వ్రాసికొన్నవారే ! ఉదాహరణకై ఒండు రెండు లేఖల నుండి భాగములను చూపుచున్నాను.

"మహారాజ రాజశ్రీ సీ. పీ. బ్రౌనుదొరవారి సముఖానకు, రాజువారి శీమ చిరతని తాలూకాలో చేరిన మావండూరు అగ్రహారములో వుండే ముడుంబి శేషా చార్యులు అనేక సలాములు చేసి వ్రాసుకొన్న విన్నపము యేమంటే:......మీరు కాకితములలో తెలుగుప్రతులు వ్రాయిస్తూ, ఆమూలకముగా బహుమందికి జీవనము నడిపిస్తున్నారని అనేకులవల్ల తెలిసినది. యీ కాకితములో వ్రాసివుండే అక్షరములు నేను స్వతహాగా వ్రాశినవి. యీ అక్షరములు తాము కటాక్షించి చూచి, నేను నిండారిక్తుణ్ని గనక, నాకు జీవనము నడిపించే భారము తమదే గాని, యితరము నాకు యెవరులేరు". (తెలుగు రీడరు పుట — 65)

---

1. "........Indeed there were always from ten to twenty........ in my pay ; employed in transcribing native authors, in preparing correct editions, in framing indexes and commentaries." (Some Account of the Literary life of C. P. Brown.)

బ్రౌనుదొర చేత వ్రాయసగానిగా నియమితుడైన యాతడు వ్రాసిన లేఖలోని భాగ మీ క్రింద నీయబడు చున్నది.

"ఆజ్ఞాధారకుడైన గుండవరపు కృష్ణయ్య సలాములు చేసి వ్రాసుకొన్న అర్జీ విన్నపం...... 1826 సంవత్సరములో నేను వఠ్యం కృష్ణశాస్త్రుల వద్ద వుండి, తమయొక్క గ్రంథములు వ్రాస్తూవుండవలసినదని తాము కడపనుంచి నా పేర మా గ్రామానకు ఆజ్ఞ వ్రాయించినారు ......" (20-11-1833 లేఖ వ్రాసిన తేది.)

(తెలుగు రీడరు; పుట-183)

ఇట్లు చదువుకొన్న వారిని వ్రాయసగాండ్రగా నియమించి, వారిచేత గ్రంథములకు ప్రతులు వ్రాయించి, పరిష్కరణకు వాటిని సిద్ధపరిచెడివాడు.

తప్పులు లేకుండ, పాఠభేదముల నన్నింటిని గుర్తించి, శోధించి లిఖిత ప్రతిని - ముద్రణమునకు తగిన దానినిగా - సిద్ధముచేయు పద్ధతిలో బ్రౌనుదొర, పాశ్చాత్య విధానము నవలంబించెను. తన కాలమునాటి పండితులు చదువు చెప్పెడి పద్ధతిని, గ్రంథములను పరిశీలించు పద్ధతిని గూర్చి, బ్రౌనుదొర వ్రాసినది మనము గుర్తింపవలెను. నాటి పండితులు చెప్పెడి దానినే, పూర్తిగా నమ్మి చదివినచో, భాషరానివాని కుపయోగించునది అందు చాల తక్కువనియు, ఛందోబద్ధమైన పదజాలములను (నిఘంటువులను) కంఠస్థము చేయుడని వారు ప్రోత్సహింతు రనియు, అందువలన విశేషమగు నుపయోగములేనట్లు తోచినందున, తాను పాశ్చాత్య విధానమునే అవలంబించినట్లును, బ్రౌనుదొర వ్రాసెను[2]. ఈ వాక్యములు చాలవర కతను తెలుగు నేర్చుకొనగోరు, నేర్చుకొనుచున్న, పాశ్చాత్యులను మనస్సు నందుంచుకొని వ్రాసినాడను విషయము మనము జ్ఞప్తి యందుంచుకొనవలెను. కాని, ఈ విమర్శ చాలవరకు సత్యమైనదని అందరును అంగీకరింపవలసినదే గదా!

ఈ విధముగ పాశ్చాత్య విమర్శన పద్ధతులకు మన దేశములో బ్రౌనుదొర పునాదులు వేసెను. ఈ విధానమును, ఆతడు తాను తెలుగు 'నేర్చుకొనుటలో

2. "........Were we to submit entirely to their guidance we should learn little that is profitable. They exhort us to learn by rote long vocabularies framed in metre; but I rejected these, preferring the European method of study." (Ibidem)

ఉపయోగించుటయేగాక, తాను ముద్రించిన గ్రంథముల సంస్కరణ విషయమున, వ్యాఖ్యల రచనయందు, లిఖితప్రతులను - వివిధ పాఠభేదములు గుర్తించుచు - సిద్ధము చేయుటయందును; అవలంబించెను.

వ్యాఖ్యాతలను గురించి వ్రాయుచు, వారికి తమ పాండిత్యమును ప్రకర్షించు కొనుట యందిచ్ఛ ఎక్కువ అనియు, 'మూలమును పాఠకులకు అర్థమగునట్లు చేయుటకై వ్యాఖ్యానము పుట్టినది' అను భావము తక్కువ అనియు వ్రాసెను. ఆ నాటికున్న వ్యాఖ్యానములలో చాలవరకు, వ్యాఖ్యాతలు తమ పాండిత్య ప్రకర్షకై వ్రాసినవేగాని, ప్రారంభకున కుపయోగించునవి కావనియు బ్రౌనుదొర ఊహ[3]. ఈ సందర్భమున, 'రామస్తవ రాజము'[4] అను గ్రంథమును సంస్కరించునప్పుడు, తనకు కలిగిన అనుభవమును బ్రౌనుదొర వ్రాసెను. ఆ పుస్తకములోని ఒక భాగము, బ్రౌనుదొరకును వ్యాఖ్యానము చేయుచున్న పండితునకును కూడ 'కొరుకు పడనికొయ్య' కాగా దానిని విడువవలసినదని, పండితునకు బ్రౌనుదొర సలహా ఇచ్చెనట; కాని పండితుడగు ఆ వ్యాఖ్యాత అట్లు విడువక, కొన్ని దినములు పోయిన పిదప, దానికొక వింత అర్థము, అతిప్రయత్న పూర్వకముగ చెప్పెనట; అప్పుడు బ్రౌనుదొర, ఆ అర్థమునకును గ్రంథస్థ విషయమునకును సంబంధము లేదని నిరూపింపగా, ఆ వ్యాఖ్యాత, "ఆ సంబంధములేని సంగతి పాఠకులు గ్రహించుటకే దీని నిట్లుంచెదను[5]" అని పలికెనట!

ఇట్లు వ్రాసినను బ్రౌనుదొరకు మన పండితుల పాండిత్యమందు గౌరవము లేకపోలేదు. తనకు సహజమైన వినయముతో, తెలుగు పండితులు పాండిత్యమున తనకంటె అన్ని విధముల అధికులని వ్రాసెను. ఈ సత్యనిష్ఠయే అతనిని మనము గౌరవించునట్లు చేయునది. పండితుల ఆర్థిక స్థితికి వగచుచు, వారు దారిద్ర్యమున

---

3. "They were written more to glorify the acumen of the critic and less to aid the learner." (Ibidem)

4. "రామస్తవరాజం a poem in three books; by మల్లనార్య teaching mysticism........" (Ibidem)

5. " ....I read it and observed that it was ingenious, but readers would complain that it had nothing to do with the text. He laughed and said, I shall leave them to find it out ......" (Ibidem)

మువిగి యున్నారనియు, సామాన్య సేవకున కిచ్చు జీతమునకే వారు సంతోషింతురనియు వ్రాసెను[6]. ఈ సందర్భమున బ్రౌనుదొర, రావిపాటి గురుమూర్తిశాస్త్రి (1770-1836) పాండిత్యమును గూర్చి వ్రాసిన ఈ క్రింది వాక్యములను పరిశీలించినచో, ఆతడెంతటి పండిత పక్షపాతయో తెలియగలదు.

"That distinguished scholar, the late Head Telugu Examiner of the College, Gurumurthy Sastry, who died about three years ago fully concurred in the opinions given in the present essay. I mention his name because, his talents, learning and good sense always entitled his judgement and respect".[7]

ఈ విధముగా పండితులను గౌరవించుచు, లోపములను ఎత్తిచూపుచు, అనన్య సామాన్యమైన కార్యదీక్షతో కృషిచేసి తెలుగు భాషా సాహిత్యములకు బ్రౌనుదొర మహోపకారము చేసెను. నాడు మన భాషా సాహిత్యములు, నాగరకతా సంస్కృతులు, మిక్కిలి హీనస్థితిలో నుండెను. అది సంధి యుగము. రాజుల, రారాజుల పోషణములేక భాషా సాహిత్యములు వన్నెదరిగి యుండెను. వాణిజ్యమునకై వచ్చినవారు పాలకులైరి. తెలుగు జాతి, భారతదేశములోని మిగిలిన వారందరివలెనే, స్తబ్ధత వహించి యుండెను. ప్రాతదినములను జ్ఞప్తికి తెచ్చుకొని, ఉత్సాహము సంపాదించి, కృషిచేయుటకు చాలిన సత్తువయు లోపించి యుండెను. అట్టి స్థితిలో ఆంధ్రసాహిత్య దీపము మినుకు మినుకు మనుచు కునుకు చుండెను.[8] దీనిని చూచిన వెంటనే బ్రౌనుదొర తన కర్తవ్యమును గుర్తెరింగి,

---

6. "I discovered some excellent scholars, poets, grammarians and critics, half of whose learning I never attained, living in poverty, mere mendicants; and they were glad to be thus employed on wages as moderate as those we pay to our menial servants" (Ibidem)

7. Essay on the language and literature of the Telugus, by C. P. Brown. Madras, Journal of Literature and Science, July - Oct : 1839; Pages - 43-59; 366-367.)

8. "When I began these tasks, Telugu literature was dying out, the flame was just glimmering in the socket." (Some Account of the Literary life of C. P. Brown.)

దాని నుద్ధరింపబూనెను. ఇటుల ఆరిపోవుచున్న ఆంధ్రసాహిత్య దీపమును స్నేహసిక్తముచేసి ప్రజ్వలింప చేసినాడు బ్రౌనుదొర. ఆ చిరుత దివ్వె పూర్వపు టౌన్నత్యమును స్మరణకు దెచ్చుకొని, అఖండ జ్యోతియై వెలుగ జొచ్చెను. 1813 లో స్థాపింపబడిన మదరాసు కళాశాల, ఆ చిరుత దివ్వెకు కొంత అండయై నిలిచినను, బ్రౌనుదొర 'స్నేహము' లభించువరకు దానికి 'కంపము' వదలలేదు. నాటి కళాశాలా పండితులు, బ్రౌనుదొరతో తమ కష్టములను గూర్చి చెప్పికొనుచు, అధికారులు తమ్ము, ఎందులకు కొరగాని 'పింఛనీదారులు'గ పరిగణించుచున్నారని వాపోయిరట[9] ! ఈ నిరుపయోగులైన 'పింఛనీదారు'లచే, ఆతడు మహోత్కృష్ట మయిన కృషి చేయించినాడు. ఈ 'పింఛనీదారు'లలో, రావిపాటి గురుమూర్తిశాస్త్రి వంటి పండితు లెందరో మహానుభావు లున్నారు !

తాను కృషిని ప్రారంభించుటకు పూర్వము తెలుగు కావ్యములస్థితి, ముద్రణము రాక పూర్వమున్న గ్రీకు, లాటిను కావ్యముల స్థితిని పోలియున్నదని బ్రౌనుదొర వ్రాసెను.[10] సమర్థులగు పండితుల సాయముతో, ఆతడు చేసిన నిరంతరకృషి ఫలితముగ, ముఖ్యమైన తెలుగు కావ్యము లన్నియు, పూర్తిగ తప్పులులేకుండ సిద్ధమయ్యెను.

శుద్ధప్రతులను సిద్ధము చేయుటకు ముందు, లిఖిత ప్రతులను దేశము యొక్క నాలుగు మూలల నుండి తెప్పించవలసి వచ్చెను. ఇందులకు బ్రౌనుదొర తన పలుకుబడిని, మర్యాదను, ఔదార్యమును – సమయానుకూలముగ – ఉపయోగించెను. హిందువులు లిఖిత ప్రతులను ఎరువు ఇచ్చు విషయమున చాల సంశయము కలవారనియు, పుస్తకము అమ్ముట అనిన సహింపరనియు, మంచి మాటలతో వారిని లోబరుచ్చుకొని, ఎరువు తెచ్చిన పుస్తకమును వేళ తప్పకుండ తిరిగి

---

9. "........the pandits expressed to me their grief, that the ruling powers regarded them as useless pensioners." (Ibidem)

10. "The ancient Telugu classics were in a deplorable state; like that of Greek and Latin authors before the invention of printing." (Ibidem)

11. " ......a revision made in my house grounded on a *collation of manuscripts, has successfully reproduced the* leading Telugu poems in a pure and complete state." *(Ibidem)*

ఇచ్చివేసినచో, వారు నిస్సంకోచముగ సాయము చేయుదురనియు, 'ధనము' ఈ విషయమున వారి యొద్ద చాలవరకు పనిచేయదనియు; బ్రౌనుదొర వ్రాసెను[12].

ఈ లిఖిత ప్రతుల సేకరణకై, బ్రౌనుదొర దూరగ్రామముల కెన్నియో జాబులు వ్రాసెను[13]. ఎక్కడ లిఖిత ప్రతియున్నను, దానిని సంపాదించుటకై ఎన్నియో ప్రయత్నములు చేసెడివాడు. తెలుగు దేశమునకు దక్షిణ సరిహద్దునగల తమిళదేశము నుండియు, ఉత్తర సరిహద్దున నున్న ఉత్కళదేశము నుండియు కూడ, లిఖిత ప్రతులను తెప్పించుటకై కృషిచేసినాడన్నచో, ఆతని ప్రయత్నముల 'విస్తీర్ణత' తెలియగలదు. "వొడయారుపాళయము"నకు చెందిన ఒక పండితుని యొద్ద ఒక పుస్తకమున్నదని వినిన బ్రౌనుదొర, దానికై ప్రయత్నము చేసిన సందర్భమున; ఆ పండితుడు వ్రాసిన లేఖలోని ఈ భాగము, బ్రౌనుదొర యొక్క కృషిని, మనకు కనుల ఎదుట పెట్టును.

"ఆన 1830, సంవత్సరములో దొరగారు యిక్కడ తిరిచినాపల్లిలో వుండగా, మా అన్నగారున్ను నేనున్ను తమ వద్దికి వచ్చి వున్నప్పుడు, శింగరాచార్యులుంగారి ద్వారా, మావుభయులకున్ను దొరవారి దర్శనము తటస్థమయి, నాలుగు నెలల పరియంతం సముఖమందు కనిపెట్టుకొని వుండగా, వొక పుస్తకము కావలెనని తమరు సెలవు యిచ్చినందు మీదట, మా నివాస స్థళమయిన వొడయారుపాళయము నకు వెళ్ళి, ఆ పుస్తకము తీసుకొని, యేలినవారి తావుకు వచ్చేటట్టు సెలవు పుచ్చుకొని, మా నివాస స్థళమునకు రాగానే, నా వొంట్లో నిమ్మళము లేక వున్నందుచేత, నేను మళ్ళీ రావడముకు అనుకూలించక, రామినాయడి ద్వారా ఆ పుస్తకమును దొరవారికి పంపించినాను. అది తమకు చేరినదని, శింగరాచార్యులగుండా,

---

12. Hindus are jealous of lending manuscripts, and are shocked at the idea of selling them ; but when they find us punctual in restoring volumes lent, they will freely aid us." (Ibidem)

13. "I had to write letters in Telugu to distant villages sending my requests for manuscripts through local magistrates......I found that by courtesy and gentleness, I easily obtained every volume, however sacred or secret. Herein, money has no power." (Ibidem)

వుత్తరము పంపించడములో, నన్ను సముఖమునకు బయలుదేరి రమ్మన్నట్టు వ్రాశివుండెను".[14]

బ్రౌనుదొర యొక్క కృషి, ముఖ్యముగా తెలుగునకు సంబంధించినదైనను, ఏ భాషలో లిఖితప్రతి యున్నను సంపాదింపవలెనను కుతూహలము కూడ ఆతనికి కలదు. అందుచేతనే, ఆతడు సేకరించిన లిఖిత ప్రతులలో - సంస్కృతము, తెలుగు, కన్నడము, తమిళము, ఒరియా, ఉర్దూ, మహారాష్ట్రము మొదలైన భాషలకు సంబంధించినవి; ఉన్నవి. సంస్కృతములోనున్న ఒక పుస్తక ప్రతికై ఆతడెంత ప్రయత్నము చేసెనో, ఆతని పండిత మిత్రుడైన వఠ్యం అద్వైత బ్రహ్మశాస్త్రి, ఆ గ్రంథ విషయమై వ్రాసిన లేఖలోని ఈ క్రింది భాగము రుజువు చేయగలదు.

"చల్లా సుబ్బన్న తీసుక వచ్చిన వోఢ్రాక్షరములతో వున్న కావ్యముపేరు, సంస్కృత రాఘవ పాండవీయము. యీ గ్రంథము మనదేశములో లేదు. పూర్వమందు నేనే వోఢ్రదేశమునుంచి తెప్పించినాను. యీ అక్షరములు యీ దేశములో యెవరికీ తెలియనందున, యిది తెలుగుచేసి పంపించగలందులకై, శ్రీకాకుళానకు అయిదు సంవత్సరముల కిందట పంపించి వుంటిని. యిప్పుడు బందరులో వోఢ్రం బాగా వచ్చిన వొక మనిషి వున్నాడు. గనుక, అతనిచేత తెనుగు అక్షరములతో వ్రాయించడమునకై, యిప్పుడు తిరిగి ఆ పుస్తకము తెప్పించినాను. మరి అంతా తెనుగు చేయించి, తమ సముఖములోకి పంపించుకొంటాను. యిదిగాక, యీ రాఘవ పాండవీయము నిమిత్తమయ్యిన్ని, దీని వ్యాఖ్యానం నిమిత్తమయ్యిన్ని జగన్నాథ సమీప దేశవర్తియైన పీతాంబరదేవుగారు అనే జమీదారు పేర, ఆయన తాలూకు వకీలు యీ గ్రామములో వుండగా, ఆయనచేత వుత్తరం వ్రాయించినాను. అందులకు ఆ గ్రంథములు వ్రాయిస్తూ వున్నాననిన్ని, కొద్ది దినములలో పంపిస్తాననిన్ని ఆ జమీదారు, ఆ వకీలు పేర తిరిగీ వుత్తరం వ్రాసినారు. గనుక, కొద్ది దినములలోనే ఆ పుస్తకములున్ను వస్తవి. అవి రాగానే, అవిన్ని తమ సముఖములోకి పంపిస్తాను ...... మరికొన్ని తర్క పుస్తకములు గౌడాక్షరములతో వున్నవనిన్ని, అవి తెనుగున వ్రాయించవలసినదనిన్ని, తమరు వ్రాయించినారు.

---

14. *The Telugu Reader by C. P. Brown; 2nd Edition; 1867. Pages—34, 35.*

ఆ గౌడలిపి వచ్చిన బ్రాహ్మణుడు ప్రస్తుతమందు యిక్కడ లేడు. గుంటూరు తాలూకాలో వున్నాడు. అతణ్ని పిలిపించి, ఆ సంగతి తమ పేర విన్నపము వ్రాసుకొంటాను. గనుక, అప్పుడు ఆ పుస్తకములు పంపించవచ్చును[15].

ఈ విధముగా నాడు బ్రౌనుదొర, లిఖిత ప్రతుల సేకరణకై తన ధనమును, కాలమును మిక్కిలి వెచ్చించెను. తన ఉద్యోగమునకు సంబంధించిన పనులను సక్రమముగ నిర్వర్తించుచు తెలుగు భాషా సాహిత్యముల సేవ నింత సమగ్రముగా చేసెనన్నచో, అతని కార్యదీక్షయు, భాషాభిమానమును స్వయం వ్యక్తములు గదా! అతడెన్ని పనులలో మునిగియున్నను, పుస్తకముల విషయము మాత్ర మెన్నడును ఉపేక్షచేసి ఎరుగడు. తన "నవుకరులు" పుస్తకముల విషయమై ఉదాసీనముగ నుండకుండుటకై పదేపదే వారికి, వాటిని గూర్చియు, నాటి భద్రతను గూర్చియు, వ్రాసెడివాడు. తన బట్లరు, సూదాబత్తుల ఆదినారాయుడు, పుస్తకముల యందంత శ్రద్ధ వహించుట లేదని విని, అతనిని హెచ్చరించుచు బ్రౌనుదొర జాబు వ్రాసెను. దానికి జవాబుగా, బట్లరు వ్రాసిన జాబులోని ఈ క్రింది భాగము, బ్రౌనుదొరకు పుస్తకముల యందెంతటి అభిమానముండెడిదో, తెలియజేయును.

"నేను పుస్తకములను గురించి యెంత జాగ్రతగా చూచుకొంటున్నానో, ఆ సంగతి యిక్కడినుంచి తమ సముఖములోకి వచ్చిన పండితులు జూలూరు అప్పయ్య పంతులు మొదలైన వారి వల్ల విచారిస్తే, తమ చిత్తానకు విశదమవుతున్నది"[16] "కోర్టు రికార్డులు" కంటె, ఎక్కువ భద్రముగా లిఖిత ప్రతులను; బ్రౌనుదొర సంరక్షించినట్లు తోచును!

అతని సేవకులుగాని, ఉద్యోగులుగాని, పండితులుగాని, ఎవరాతనికి జాబులు వ్రాసినను, అందు పుస్తకముల ప్రస్తావన తప్పక ఉండును. కల్నల్ కాలిన్ మెకంజీ (1753-1821) పండితుల తరువాత, బ్రౌనుదొర పండితులే విశేషముగా దేశాటనముచేసి గ్రంథములను సేకరించినవారు, బ్రౌనుదొర పండితులకు, తెలుగు భాషా సాహిత్యములు ప్రధానములైనవి గనుక బ్రౌనుదొర ఆదేశము ననుసరించి - మెకంజీ పండితుల కంటె వీరు అధికముగా భాషాసేవ చేయగలిగిరి. వారు -

---

15. Ibidem; Pages—193, 194.

16. Ibidem, Page—96.

మెకంజీ దృష్టి ననుసరించి - ఐతిహాసిక సామగ్రిని ఎక్కువగా సంగ్రహింప గలిగిరి.

దూర గ్రామములనుండి వివిధములైన పాఠాంతరములుగల లిఖిత ప్రతులు వచ్చి చేరిన వెంటనే, బ్రౌనుదొర తన పండితులతో కలిసి, ముద్రణమునకు పనికి వచ్చు శుద్ధ ప్రతిని సిద్ధము చేయుటకు పూనుకొనెడివాడు. ఇట, బ్రౌనుదొర అవలంబించిన పద్ధతి గ్రీకు, లాటిను సాహిత్య గ్రంథముల విషయమున పాశ్చాత్య విద్వాంసులవలంబించినది[17]. అతనికంటె ముందే, "మదరాసు కాలేజి బోర్డు" వారు కొన్ని పుస్తకములను అచ్చొత్తించుటకు ప్రయత్నించినను, అది జయము పొందలేదు. బోర్డు అధికారులకు, పాశ్చాత్య విద్వాంసుల పరిశోధన పద్ధతులు తెలియక పోవుటయే, అ అపజయమునకు ముఖ్య కారణము. పరస్పరము విరోధముగనున్న సాక్ష్యమును బట్టి జడ్జి "డిక్రీ" ని తయారు చేయునటుల; ఇటలీ, జర్మనీ దేశములోని విద్వాంసులు, లోపభూయిష్ఠమైన గ్రీకు పుస్తకములనుండి సరియైన పాఠములను సంపాదించెడి వారనియు ఈ పద్ధతి కాలేజి బోర్డు వారికి తెలియదనియు బ్రౌనుదొర వ్రాసెను[18].

బ్రౌనుదొరకు చిన్ననాటి నుండియు పాండిత్య సంపాదనమున దృష్టియు, వివిధ భాషల యందును సాహిత్యముల యందును రక్తియు కలదు గనుకనే, తాను తల పెట్టిన సాహిత్య పునరుద్ధరణ కార్యమున దిగ్విజయమును పొందెను. అతని తండ్రియైన రివరెండ్ డేవిడ్ బ్రౌన్, ఆతనికి బాల్యమున భాషల విషయమున నిచ్చిన శిక్షణ వ్యర్థము కాలేదు; నాడు, భారత దేశమున సులభముగా డబ్బు సంపాదించుకొని, స్వదేశమునకు పోవచ్చునని యెంచి వచ్చిన చాలమంది ఇంగ్లీషు వారివలె, బ్రౌన్‌దొర సంస్కార శూన్యుడై యున్నచో, దురభిమానియై యున్నచో;

---

17. "......but having read of the processess used by Lambinus, Erasmus, Heinsius, Casaubon, Kennicott and other restorers of learning, I followed their example so as to elicit an authentic text." (Some Account of the Literary life of C. P. Brown.)

18. "The members were not aware of the methods whereby the learned in Italy and Germany had elicited a pure Greek text out of defective manuscripts; just a judge frames a decree out of conflicting evidence." (Ibidem)

ఆతని వలన "పరిపాలన" తప్ప ఇంకేదియు జరిగెడిది కాదు. ఒకవేళ ఉద్యోగ ధర్మము ననుసరించి తెలుగు నేర్చుకొన్నను, నాడు తెలుగు నేర్చుకొన్న చాలమంది పాశ్చాత్యులవలె, మాటలాడ గలిగియుండుటతో తృప్తిపడి నిత్యవ్యవహారమును జరుపుకొని, కాలము వెళ్ళబుచ్చి యుండెడివాడు. కాని, బ్రౌనుదొర అట్టివాడుకాడు, ప్రపంచములో ప్రతి దేశమున, ప్రతి కాలమున, కార్యదీక్షతో నిష్కామకర్మాచరణము చేయజాలిన అల్ప సంఖ్యాకులుందురు. వారిని దేశము, కాలము, జాతి, మతము, భాష మొదలైన పరిధులు అడ్డగింపలేవు. ఆ శాఖకు చెందినవాడు బ్రౌనుదొర. ఇట్టి వారి[19] వలననే, వివిధ జాతులు - మానవత్వమును మరిచిపోక-పరస్పరము అర్థము చేసికొనుట కొంత వరకైన జరుగుచున్నది. లేనిచో మానవ సంస్కృతి స్రవంతి, ఏనాడో ఇంకిపోయెడిది! ఇట్టి మానవత్వము కలవాడు కనుకనే, పాలకునిగా వచ్చిన పరదేశి బ్రౌనుదొర, స్వదేశస్థుల కంటె తెలుగు నధికముగా ప్రేమించి, తెలుగు భాషా సాహిత్యముల అభివృద్ధికి తోడ్పడెను.

ఒక కావ్యముయొక్క పరస్పరము పొందికలేని, వివిధ లిఖిత ప్రతులనుండి, శుద్ధ ప్రతిని సిద్ధము చేయుటకై బ్రౌనుదొర చేసిన కృషి ఆతని నోటనే వినుట మంచిది గదా!

"I first had a copy made from any manuscript of tolerable accuracy, the alternate pages being left blank, and the verses duly numbered; then the volume was bound. I collected twelve or fifteen other manuscripts (few of them complete) lent me by various natives. A clerk sat with the newly written copy ready; and before him were two, each having charge of five or six manuscripts, the oldest I could

---

19. బ్రౌనుదొర ఉద్యోగము చేయుచున్న మొదటి సంవత్సరములలో, మద్రాసునకు గవర్నరుగానున్న సర్ థామస్ మన్రో, ఇట్టివాడే, అతడు తన సోదరికి 12-12-1819 నాడు జాబు వ్రాయుచు దానిలో ఇట్లనెను.

"My attachment to both countries is so nearly equal, that a very little turns the scale. I like the Indian climate and country much better than our own......" (The Life of Sir Thomas Munro by the Rev. G. R. Gleig; London—1830; Page—8.) బ్రౌనుదొరపై ఈతని ప్రభావము కలదా?

discover. Three professors sat by, masters of Grammar and Prosody, both Sanscrit and Telugu; but the others knew only their mother-tongue. Each assistant in turn read a stanza, which thus was recited ten or twelve times; the scribe recorded every deviation, the pandits formed their judgements on each line, and then one of them taking the blotted copy, selected the pure text, and dictated it to a reader."[20]

ఈ వాక్యములు చదివిన ప్రతి సాహిత్య పిపాసువునకును, కంటి ఎదుట ఆ గంభీర దృశ్యము గోచరమగును. బ్రౌనుదొర యందు గౌరవాభిమానములు కల్గును. ఏ తెలుగు రాజు ఆస్థానమో జ్ఞప్తికి వచ్చును. వెంటనే బ్రౌనుదొర పాశ్చాత్యుడన్న విషయము స్మరణకు వచ్చి, ఆశ్చర్య చకితుడగును. ఏ జనవాంతర సహృదయము వలన బ్రౌనుదొర ఈ సేవకు గడంగెను, అని భావ సమాధిలో పడును.

ఆంధ్ర భాషా సాహిత్యముల యందు విశేషాభిమానమున్న వ్యక్తి కూడ, తెలుగువాడైనచో - అధికార బలముండదు గనుక - ఆనాడు, బ్రౌనుదొర చేసిన సేవ చేయలేదేమో, అనిపించును. బ్రౌనుదొర వెచ్చించిన ధనము మాట చెప్పనే అక్కరలేదు గదా! దొరకినన్ని వ్రాత ప్రతులు! పాఠభేదములను పరిశీలించి, పాఠనిర్ణయము చేయుటకు ముగ్గురు మహా విద్వాంసులు! వివిధ ప్రతులనుండి పాఠములను చదివి వినిపించుటకు ఇద్దరు! వ్రాయుటకు ఒకడు! ఈ పరిషత్తునకు అధ్యక్షుడు బ్రౌనుదొర. ఈ కృషికి, ఈ పాశ్చాత్యు డాశించిన ఫలము - తనకు మాతృభాష కాని, తన పాలితుల భాషయైన తెలుగు యొక్క అభివృద్ధి! ఇంతకన్న నిష్కామకర్మాచరణమున్నదా? సహృదయత ఉన్నదా? భాషాభిమానమున్నదా? ఆతడు వ్రాసిన పుస్తకములుగాని, అచ్చొత్తించిన కావ్యములుగాని, ఆతనిని ధనికునిగా చేయలేదు. కొన్నింటి వలన ఆతడు వెచ్చించిన ధనమును నష్టమయ్యెను. తరువాతి ప్రచురణ కర్తలకు ఆతని ప్రచురణముల వలన లాభము వచ్చెను. కాని, ఆతడాశించినది సాహిత్య ప్రచారము. ఆ ఆశయసిద్ధి కలిగినది[21].

---

20. Some Account of the Literary life of C. P. Brown.

21. "My books may prove valuable to some publishers, but I was never a penny the richer for any of them, and by some I lost the sum I expended; but I looked for this result and was satisfied." (Ibidem)

వ్యాఖ్యానములతో, శుద్ధముగ బ్రౌనుదొర అచ్చొత్తించిన రెండు ఉద్గ్రంథములను గూర్చి మాత్రము కొంత విపులముగ వ్రాయుదును. ఇంచుమించుగా ఆతడన్ని ప్రముఖ పుస్తకములకును వ్యాఖ్యానములు సిద్ధము చేయించినాడనవచ్చును. వీటిలో కొన్నింటిని మొట్టమొదటి సారిగా, ఆతడే అచ్చువేయించెను. ఆంధ్రుల కతిప్రియమైన మనుచరిత్ర, వసుచరిత్రలను, ఆతడే మొట్టమొదట వ్యాఖ్యానములతో అచ్చువేయించినాడన్నచో, ఆతనికి మనమెంత ఋణపడియున్నామో తెలియును. ఈ రెండు ఉద్గ్రంథములలో మొదటిదైన మనుచరిత్ర 1851 లో మొదటి సారిగా అచ్చయినది. దీనికి, జూలూరి అప్పయ్య పండితుడు వ్యాఖ్యానము వ్రాసెను. అచ్చయిన పుస్తకము యొక్క ముఖపత్ర మిట్లున్నది—

Swarochisha

Manu - Charitra

A Celebrated Poem in the Telugu Language

Written about the year A. D. 1550,

By

Allasani Peddanna

With a Commentary written in Telugu,

at the Desire of Charles Philip Brown

By

Zuluri Appayya

Published by

Bhuvanagiri Chinn Rangaya Setti

Madras

1851

ఇంక, "శ్రీవక్షోజకురంగానాభ మెదపైఁ జెన్నొంద" అను మొదటి పద్యమునకు తాత్పర్య మిట్లు సాగినది.

"అనగా విష్ణుమూర్తి వక్షస్థలమందు లక్ష్మీస్తన కస్తూరి అంటితే నల్లని దేహకాంతి గల భూదేవిని గూడా లక్ష్మీదేవి సరసను నిల్పినాడా యేమి అనేటట్టుగా సనందనాదులకు తోచబడెనని తాత్పర్యము."

ఇది జూలూరి అప్పయ్య పండితుని భాష. వ్యావహారి కాంధ్రము. ఆశ్వాసములను —'' మొదటి ఆశ్వాసం: రెండో ఆశ్వాసం; మూడో ఆశ్వాసం; నాలుగో ఆశ్వాసం, అయిదో ఆశ్వాసం; ఆరో ఆశ్వాసం"—అని పిలిచినారు. Canto అను పదమును కూడ వాడినారు.

ఇంక ప్రతి ఆశ్వాసము చివరను—"ఈ టీకచెప్పినది జూలూరు అప్పయ్య శాస్త్రి, మచిలీ బందరు జిల్లా జడ్జీగారైన చార్లీసు ఫిలిపు బ్రౌణుదొరగారు యిందున గురించి జీతము యిచ్చి యీ పని 1832 సంవత్సరములో జరిగించినారు—" అని కలదు. 1832 నాటికే టీకతో సిద్ధమైన ఈ గ్రంథము, 1851 నాటికి అచ్చయినది.

ఆరవ ఆశ్వాసము చివరను మాత్రము ఇట్లున్నది - "ఖరనామ సంవత్సర మార్గశిర బ 11 గురువారం ఆన 1831 సంవత్సరం డిశంబరు నెల 29 తేదీ వరకు మహారాజశ్రీ చార్లీసు ఫిలిపు బ్రౌన్‌దొరగారి సెలవు ప్రకారం జూలూరి అప్పయ్య యీ స్వారోచిష మనుసంభవమునకు అనగా మనుచరిత్రకు టీక చెయ్యడమైనది."

ఇప్పుడు ప్రచారములో నున్న మనుచరిత్ర ప్రతులలో, తృతీయాశ్వాసము లోని 123 వ పద్యము ("మనసు కక్కుఱితి మెల్లన లేచి చేతులగాంతుని జబ్బుగా గౌగిలించు") బ్రౌనుదొర పుస్తకములో లేదు. ఈ విషయమై, బ్రౌనుదొర ప్రతిలో ఇట్లున్నది. "మూడవ ఆశ్వాసములో ...... గర్భిణీ లక్షణము చెప్పేటప్పుడు కొన్ని ప్రతులలో యీ పద్యము చెప్పియున్నది. (ఇక్కడ "మనసు కక్కుఱితి" అను పద్యము పూర్తిగా నీయబడినది.) దొరవారి పుస్తకములో లేదు. దీని పై పద్యము అంత వియచ్చరుడు"అని. గ్రంథము చివర, 1851 లో సంవత్సరము - మహారాజశ్రీ-సి. పి. బ్రౌన్‌దొరవారి అనుమతి ప్రకారము భువనగిరి చినరంగయ్య శెట్టిగారు స్వముద్రాక్షరశాల యందు అచ్చువేయించినారు" అని ఉన్నది.

వసుచరిత్ర మాత్రము మనుచరిత్ర కంటె ముందే అచ్చొత్తించబడినది. దాని ముఖపత్ర మిట్లున్నది.

వసు చరిత్ర

సప్రతిపద టీక

చార్లిసు ఫిలిప్ బ్రౌన్‌దొరవారి అనుమతిని

జూలూరి అప్పయ్య పంతుల వారిచేత వ్రాయబడ్డది.

The

Vasu Charitra

A Celebrated poem in the Telugu Language

Written by Bhattu Murti

About A. D. 1450

With a Commentary written in the same Language

By Zuluri Appaya

Madras

Printed by R. W. Thorpe,

At the Christian Knowledge Society's Press.

1844

ఈ గ్రంథమునకు, బ్రౌనుదొర ఆంగ్లమున వ్రాసిన పీఠికఉండుట విశేషము. దాని నాతడు నోటీస్ (Notice) అని పిలిచినాడు.

Notice

The Vasu Charitra, written by Bhattu Murti (about[22] the year A. D. 1450.) is esteemed the most perfect poem in the Telugu Language. Three commentaries have been framed to explain it, and of these the third, (in familiar Telugu) written at my desire by a learned bramin in my employ, (in the year 1833) is now printed. The former annotators have chiefly criticised the peculiarities of rhetoric, rhyme, or

22. మను చరిత్ర, వసుచరిత్రల కాల నిర్ణయమున బ్రౌనుదొర పొరపడినట్లున్నది. నాటి కింకను, ఐతిహాసిక సామగ్రి సమగ్రముగా లభింపకుండుటయే యిందులకు కారణము. 'వసు చరిత్ర' రచించిన కవి 'భట్టుమూర్తి' అనియే పేర్కొనబడినాడు.

othography; but the present notes have a very different object being intended to explain the text, word by word, in the clearest manner, so as to do away the necessity of oral instruction. Similar commentaries have been prepared, explaining the Manu Charitra, the Vijaya Vilasam, the Tara Sasanca Vijayam, the Cavi Carna Rasayanam, the Saranga Dhara Charitra, the Dasavatara Charitra and several other Telugu poems of celebrity.

Madras, Feb. 1844. C. P. Brown.

గ్రంథాంతమున ఇట్లున్నది-

"ఆన ౧౮౩౪ సంవత్సరం యేప్రల్ నెల ౯ ది. చార్లిస్ ఫిలిప్ బ్రౌను దొరగారి ఉత్తర్వు చొప్పున వసుచరిత్ర ఆరు ఆశ్వాసములకున్ను జూలూరి అప్పయ్య పండితులు యీ ప్రతిపద టీక వ్రాయడమైనది". మూడు ఆశ్వాసముల చివరి వరకు "౧౮౩౫" అని కలదు. అనగా టీకా రచన, 'ఏకబిగి'ని కాక అప్పుడప్పుడు జరిగినట్లున్నది.

పోతరాజు వ్రాసిన భాగవతమును గూడ చక్కగ పరిష్కరింపించి, 1827 లో బ్రౌనుదొర సిద్ధము చేయించెను. అది క్వార్టోసయిజులో 1770 కీలక నామ సంవత్సరములో, అనగా క్రీ॥ శ॥ 1848 లో అచ్చయినది. దీని కయిన వ్యయమును బ్రౌను దొరయే భరించెనట ![23]

పింగళి సూరనార్యుని కళాపూర్ణోదయమునకు గూడ బ్రౌనుదొర వ్యాఖ్యానము వ్రాయించి, దానికి ప్రచారమును దెచ్చెను. అది ఎనిమిది ఆశ్వాసముల గ్రంథమనియు, దానిని ముద్రించుట అవశ్యకమనియు వ్రాసెను.[24]

---

23 "A corrected edition was prepared at my expense in the year 1827. The Telugu Bhagavat was printed in Quarto at Madras" in the year Kilaca 1770 "that is, A.D. 1848." (Telugu-English Dictionaty; C. P. Brown, 1852; Page — VIII.)

24. "A Telugu commentary was written, at my desire, explaining it. The work is well worthy of publication." (Ibidem; Page — X)

బ్రౌనుదొర, పంచతంత్రమును జాగరూకతతో పరిష్కరింపించి, శుద్ధప్రతిని 1827 లో సిద్ధము చేయించెను. దీనిని సిద్ధము చేయుటకు ఆరు లిఖిత ప్రతులను పరిశీలింపవలసి వచ్చెనట। ఈ ప్రతి సిద్ధమయిన తరువాత, ముగ్గురు పండితులచే దానికి ప్రతిపద టీక వ్రాయించి, గ్రంథాంతమున 'మాటల పట్టిక' నిప్పించెనట।[25] పంచతంత్రము, ప్రపంచములోని నీతి కథలకు మూలభూతమైనదని పరిశోధకుల భావము. అట్టి గ్రంథము, పాశ్చాత్యులు చదివి బాగుగా అర్థము చేసికొనుటకు వీలగునని, బ్రౌనుదొర ఇట్టి శ్రమ తీసికొనెను.

ఆంధ్రులకు అతి ప్రియమైనదియు, తెలుగువారి సామాజిక జీవితమును చిత్రించునదియు నగు "పల్నాటి వీర చరిత్ర" ద్విపద, బ్రౌనుదొర మిక్కిలి ఆదరాభిమానములతో పండితులచే పరిష్కరింపించి, శుద్ధప్రతిని సిద్ధము చేయించెను. ఈ గ్రంథమును కొందరు గణింపకున్నను, భాష నేర్చుకొనుచున్న వారి కిది పనికి వచ్చునని బ్రౌనుదొర వ్రాసెను[26].

తారా శశాంక విజయము, విజయ విలాసము, వైజయంతీ విలాసము మొదలగు పుస్తకము లన్నియు కూడ బ్రౌనుదొర ప్రోత్సాహము వలన పరిష్కరింపబడినవి. వీనికి వ్యాఖ్యానములు కూడ రచింపబడినవి. వైజయంతీ విలాసము వ్యాఖ్యానముతో 1849 లో అచ్చయినది. రాఘవుడు వ్రాసిన "నల - ద్విపద" 1841 లో మద్రాసులో ముద్రింపబడినది. ఇంకను ఎన్నియో కావ్యములు ముద్రింప బడినవి. ముద్రింపబడిన వానికంటె ఎక్కువ సంఖ్యలో, కావ్యములు పరిష్కృత ములై అచ్చునకు సిద్ధము చేయబడినవి.

ఈ విధముగా ఉత్తమ కావ్యముల ఎన్నింటికో టీకలు వ్రాయించి, వాటిని అచ్చువేయించి ఆంధ్ర కావ్యములు "చెదలపాలు" కాకుండ బ్రౌనుదొర రక్షించెను.

---

25. "The work was carefully edited, under my directions (in the year 1827) and the text is corrected from six manuscripts. I employed three learned men to frame a commentary, explaining each word: and a verbal index has also been prepared." (Ibidem; Page—XI)

26. "The volume is despised by the learned but is of value to the student......An edition of this has been prepared." (Ibidem; Page—XI)

అచ్చుకాని వాటిని మంచి కాగితములపై వ్రాయించి భద్రపరిపించెను. ఏ శబ్దార్థము కాని, పద్యార్థము కాని సులభముగా కుదురనిచో, ఆ విషయమున పండితుల నడుమ జరిగిన వాద ప్రతివాదములను వ్రాయించి, ఉత్తమ కావ్యములకు వ్యాఖ్యలు రచించుటయందు మార్గము చూపించెను[27]. ఈ కృషి ఫలితముగా, ఇరువది సంవత్సరములలో ముఖ్యమైన తెలుగు కావ్యముల కన్నింటికి వ్యాఖ్యలు బయలుదేరెను[28]. అనగా ఇరువది సంవత్సరముల కాలము, తన డబ్బుతో పండితులను, వ్రాయసగాండ్రను, లిఖిత ప్రతులను సేకరించు వారిని, పోషించెనన్నమాట ; ఇందు ముద్రణమునకైన ధనమును గూర్చి వ్రాయలేదు ;

పండితులచే వ్యాఖ్యానములు వ్రాయించి, తరువాత వాటిని అచ్చువేయించి తెలుగు కావ్యములకు సేవ చేసిన బ్రౌనుదొర, తాను స్వయముగ అనువాదమును వ్యాఖ్యానమును రచించి ప్రకటించిన పుస్తకము, "వేమన పద్యములు"(The Verses of Vemana). ఇది 1829 లో అచ్చయినది. తెలుగులోనుండి ఇంగ్లీషులోనికి అనువదింపబడిన పుస్తకములలో ఇదియే విస్తృతమైన ప్రథమ గ్రంథము. ఈ ఆంగ్లానువాదము, ఒక్కసారిగా ఆంధ్రుల ప్రతిభను, అంతర్జాతీయస్థాయికి తీసికొని పోయినది. ఈ మహోపకారము కూడ బ్రౌనుదొర వలననే జరిగినది.

వేమన యొక్క పేరు బ్రౌనుదొరకు మొట్టమొదటి సారిగా, 'అబే జే, ఏ. డుబాయ్' (Abbe J. A. Dubois) వ్రాసినట్టి 'హిందువుల ఆచార వ్యవహారములు'

---

27. "When any doubt arose about the meaning of a word or verse I directed that the result of the consultations should be at once recorded in Telugu ; thus opening the way to the preparation of a verbal commentary." (Some Account of the Literary life of C. P. Brown.)

28. "......in twenty years, notes were appended to all the leading Telugu poems." (Ibidem)

(Hindu Manners, Customs and Ceremonies)అను పుస్తకమువలన తెలిసెను[29]. ఇందు వేమన పేరు ఒకటి రెండు స్థానములలో పేర్కొనబడినది. పాపమును గూర్చి "హిందువులు ఏమి తలంతురో చెప్పు సందర్భమున"అబేదుబాయ్" వేమన మాటలను ఉదాహరించుచు ఇట్లు వ్రాసెను. ('Hindu Manners etc')

---

29. అబే జే. ఏ. దుబాయ్ (1765-1848) వరాను దేశస్థుడు. క్రైస్తవ మతములోని 'రోమన్ కేథలిక్' శాఖకు చెందినవాడు- మిషనరీ. ఇతడు 1792లో భారత దేశమునకు వచ్చి 1823 వరకు మద్రాసు ప్రెసిడెన్సీలో కాలము గడిపెను. తమిళము బాగుగా తెలిసినవాడు. ప్రజలతో కలిసిమెలిసి తిరిగి, వారి ఆచార వ్యవహారములను - తన దృక్కోణమునుండి పరిశీలించి, "హిందువుల ఆచార వ్యవహారములు" అను పుస్తకమును ఫ్రెంచి భాషలో వ్రాసెను. తరువాత నిది ఇంగ్లీషులోనికి అనువదింపబడి, 1816లో మొట్టమొదటిసారి అచ్చయినది. ఫ్రెంచి మూలమును 2,000 పూలవరహాలకు ఇంగ్లీషు కంపెనీవారు కొని, ఇంగ్లీషులోనికి అనువదింపజేసి అచ్చు వేయించిరి. రాజకీయముగ, ఈపుస్తకము కంపెనీ ఉద్యోగులకు పనికివచ్చునని లార్డ్ విలియమ్ బెంటింక్ తలచి దీనిని ఆదరించెను. ("I am of opinion that in a politcial point of view, the information which the work of the Abbe Dubois has to impart might be of the greatest benefit in aiding the servants of the Government .. . "—History of Dubois MSS. 'Hindu Manners etc; 1906; Page—XV.) విదేశస్థుని వ్రాతలలో సాధారణముగా కన్పట్టు "దోషములు" ఇందును కలవు. ("I soon found enough to satisfy me that it would be unfair to proceed further in this pursuit without first affording the author an opportunity of revising his work, being convinced that the increased experience of the Abbe Dubois and his further acquaintance with the customs and habits of the Hindus would enable him to correct many parts of the MS......"—A. D. Campbell: History of Dubois MSS., Hindu Manners etc; 1906; Page—XV.) కాంబెల్‌దొర, పుస్తకము యొక్క లిఖిత ప్రతిని మద్రాసులో 1815లో చూచినప్పుడు పైనిర్ణయమునకు వచ్చెను; తరువాత నిది కొంత సంస్కరింపబడి ముద్రింపబడినది. క్రొత్త అనువాదము (H. K. Beauchamp చేసినది) 1897లో బయలుదేరినది. తృతీయ ముద్రణము 1906లో జరిగినది. ఇందు మార్పులంతగా లేవు. ఈ ముద్రణ ప్రతియే, నేటివరకు మరలమరల ముద్రింపబడుచు (1953 - Oxford Press) వచ్చుచున్నది. సుమారు 150 సంవత్సరముల క్రిందట మొట్టమొదటిసారి ప్రకటింపబడిన పుస్తకము, ఈ విషయముపై ('Hindu Manners, Customs and Ceremonies') నేటికిని చాలమంది పాశ్చాత్యులచే, శిరోధార్యముగ పరిగణింపబడుచున్నది;

"One Hindu poet, Vemana, expresses himself thus on the subject :— 'It is water which causes mud, and it is water which removes it. It is your will that makes you commit sin, and it is by your will alone that you can be purified.' (Page – 194.) తరువాత, వేమన రచనలను ఇట్లు పొగడెను." One of the most famous is Vemana, whose poems, originally written in Telugu, have since been translated into several other languages……His writings, from which I have seen several extracts, appear to me to be most interesting, and are distinguished by much discernment and independence". (Page — 275)

పై వాక్యములవలన వేమనపేరు బ్రౌనుదొర మొట్టమొదట తెలిసికొని, ఆతని పద్యములను చదువనెంచి 1824 లో వాటిని సంపాదించెను. తెలుగు వారిలో బహుళముగా ప్రచారమున నున్నవి; తేటతెనుగు మాటలతో ఉండి, భాష అంతగా రాని విదేశీయులకు పనికివచ్చునవి, ఏమైన పద్యము లున్నవా అని పరీక్షించుచున్న బ్రౌనుదొరకు 'వేమన పద్యములు' పేదకు పెన్నిధివలె లభించెను. విశ్రాంతి దొరికి నప్పుడెల్ల వాటిని అనువాదము చేయుచు వచ్చి, కొంతకాలమునకు తాను నిర్ణయించుకొనిన పద్యసంఖ్యను, బ్రౌనుదొర ఇంగ్లీషులోనికి పరివర్తనము చేసెను. ఏ పనిని తలపెట్టినను, పరిపూర్ణముగ చేయు స్వభావముగల బ్రౌనుదొర, తన అధికారమును వినియోగించి, ఆంధ్రదేశములోని వివిధ ప్రాంతములనుండి, వేమన పద్యములుగల లిఖిత ప్రతులను తెప్పించి, వాటిలోగల పాఠభేదముల నన్నింటిని పరిశీలించి, పాఠనిర్ణయముచేసి, అచ్చునకు చక్కని ప్రతినొక దానిని సిద్ధము చేసెను.[30]

ఈ విధముగ తెప్పించిన లిఖిత ప్రతులనుబట్టి చూచిన 2,500 గల పద్య సంఖ్య, జాగరూకతతో ముందు వెనుకలు పోల్చిచూడగా 2,000 పద్యములకు దిగెనట ; కాని, ఆ పద్యములు విషయము ననుసరించిగాని, ఇతరమైన ఏ నియమము ననుసరించిగాని, విభజింపబడి లేవు. అప్పుడు బ్రౌనుదొర వాటిని,

30. "After collecting such copies as were to be found at Masulipatam where I was then stationed, I gradually procured others from Vizagapatam, Nellore, Guntur, Cuddapah and Madras." (The verses of Vemana; 1829; Preface.)

విషయమునుబట్టి ఐదు భాగములుగ విభజించి, కూర్చెను[31]. ఇందు - మత, నీతి, అధిక్షేప, మర్మ విషయకములైన నాలుగు భాగములు, ముఖ్యమైనవి. వీటిలో దేనియందును చేరనివి. ఐదవ భాగమగు 'కలగూరగంప'లో చేర్చబడినవి. వీటిలో చివరి రెండు భాగములను (మర్మ విషయకములు, కలగూరగంప.) విడిచి, మిగిలిన వాటిని బ్రౌనుదొర అంగీకరించెను. ఇంగ్లీషులోని 'మిల్టన్' మహా కవి యొక్క 'పారడైజ్ లాస్ట్' మొదలగు కావ్యములు విభాగింపబడినట్లు; వేమన పద్యములను, మొదటి పుస్తకము (Book One), రెండవ పుస్తకము (Book Two) అని బ్రౌనుదొర విభజించెను. ప్రథమ భాగమనియు తెలుగులో కలదు. తరువాత వావిళ్లవారు అచ్చువేసిన పుస్తకములో - రెండవ ఆశ్వాసము, అనియు కలదు. బ్రౌనుదొర 1829 ముద్రణమున 'భాగము' అని వాడబడినది. ఈ క్రింద, ఆ ముద్రణము యొక్క ముఖపత్రము, మొదటి పుట ఈయబడుచున్నవి. నాటి తెలుగు లిపి, స్ఫుటముగా బాగుగనే యుండెను.

[ముఖపత్రము] వేమన పద్యములు

The Verses

of

VEMANA,

Moral, Religious And Satirical,

Translated

By Charles Philip Brown,

of The Madras Civil Service,

Madras :

Printed At The College Press.

1829

---

31. "I at length formed the whole into five tolerably consistent divisions — religious, moral, satirical, mystic.

[మొదటిపుట] వేమన పద్యములు

ప్రథమ భాగము

వేమన' నగయోగి వెలసె లోకములోన ;
పూజలి'డుడు, పుణ్య - పురుషులార ;
పూజలి'డిన యంత, భుక్తిముక్తుల ని'చ్చు
విశ్వదాభిరామ వినరవేమ.

పలుకుమ'న్న నే'ల పలుకక యున్నావు ;
పలుకుమ'య్య ; నాతో ప్రబలముగను ;
పలుకుమ'య్య ; నీదు పలుకు నేనె'రిగెద. ౨.

The Verses of Vemana

Translation

Book I

1. The yogi named Vemana hath shone forth in the world ; Bow to him ye men of virtue ! while ye reverence him he will bestow on you sustenance and perfection, Listen O Vema, dear to the Lord of all !

2. When I cry "Speak, O God," Why speakest thou not ? O speak to me, and powerfully ! Speak O father, surely I shall recognise thy voice !

ఈ విధముగా ముఖపత్రము, మొదటిపుట గలవు. బ్రౌనుదొర ఆంగ్లీకరించిన మూడు భాగములలోను మొత్తము 693 పద్యములుగలవు.

విభజనమిట్లున్నది : Book I - ౨౦౦ (52 Pages)
Hook II - ౨౧౪ (53-99)
Book III - ౨౭౯ (100-159)
మొత్తము - ౬౯౩ పద్యములు.

గ్రంథాంతమున ; మాటల పట్టిక, మొదట పాదముల సూచికకలవు. (Glossarial Index, Index of first lines).

ఈ ఒక్క గ్రంథమునకు ఆతడు చేసిన సేవయే చాలును, అతనికి మన భాషయందున్న అభిమానమునకు నిదర్శనముగ చూపుటకు. ఇదంతయు, ఆత డుద్యోగములో చేరిన మొదటి దశలోనే జరిగినదన్న, ఆతని అభినివేశ మెంత గాఢమైనదో తెలియును. ఈ పద్యములను ఏర్చి కూర్చునపుడు, "అసభ్యతలేని పద్యములనే చాలవరకు చేర్చితిని" అని ఆతడు వ్రాసెను. ఈ పద్యములతో కలిసి పోయిన - సుమతి, భాస్కర, తిరుమలేశ మకుటములు గల పద్యములను శుద్ధ ప్రతిని సిద్ధముచేయు నప్పుడు బ్రౌనుదొర పరిహరించెను.

వేమన పద్యములవంటి వాటిని గూర్చి వ్రాయుచు, ఇంగ్లీషులో కూడ అతి ప్రాచీన కవులిట్లు వ్రాసిరనియు - మాలికలు, శతకములు (Garlands Centuries) అట్టివానిని సంగ్రహ పరుచునప్పుడు ప్రత్యేకముగ నూరు, నూరు పద్యములుగ విభజించుట అనావశ్యకమనియు, విషయమునుబట్టి విభజించుట లాటిన్, గ్రీకు మొదలయిన భాషలలో కలదనియు పీఠికలో బ్రౌనుదొర వ్రాసెను. ఈ పద్ధతిని పరిశీలించినచో ఈత దవలంబించిన విధానముయొక్క ఔచిత్యము వ్యక్తమగును. విషయమునుబట్టి విభజించు పద్ధతి మనకును క్రొత్తగాదు. సంస్కృతములోని భర్తృహరి శతకము మొదలగునవి ఇట్లున్నవే.

పీఠికలో, బ్రౌనుదొర వేమనకాలమును గూర్చియు, కులమును గూర్చియు చర్చించెను. ఈ చర్చను పరీక్షించినచో (ఫలితములతో సర్వదా మనము ఏకీభవించ లేకున్నను) బ్రౌనుదొరకు గల చరిత్రజ్ఞానము, నిష్పక్షపాతబుద్ధి విదితమగును. వేమన జన్మస్థానమును గూర్చి వ్రాయుచు బ్రౌనుదొర, వేమన తన పద్యములలో ఉపయోగించిన మాండలికమును బట్టి, ఆతడు తెలంగాణములోని దక్షిణ-పశ్చిమ ప్రాంతము వాడని తోచుచున్నదని వ్రాసెను.[32] ఈ వ్రాత మనకు రెండు విషయ ములను వ్యక్తముచేయును. విదేశస్థుడగు బ్రౌనుదొర, కవి ఉపయోగించిన మాండ లికములను బట్టి స్థలనిర్ణయముచేయ సంకల్పించెనన్న, అతడు మన భాషకుగల వివిధ మాండలికములను ఎంచ చక్కగా పరిశీలించెనో తెలిసికొన్న ఆశ్చర్యము కలుగును. వాడుకభాషలోని ప్రయోగముల నుపయోగించిన కవియొక్క రచనను

32. "Yet his dialect in a few passages renders it probable that Vemana was a native of the south-western parts of Telingana......" (Preface)

బట్టి, అతని ప్రాంతమును నిర్ణయింపబూనుట అను విమర్శన పద్ధతి ఏర్పడుట రెండవది.

వేమనకు కవులలోగల స్థానమును గూర్చి వ్రాయుచు, బ్రౌనుదొర అతనిని గ్రీకు భాషలోని "లూసియన్"తో పోల్చెను. "లూసియన్" వలెనే వేమనయును జనాదరణమును చూరగొన్న కవి. భాషాభ్యాసమునకు, గడంగువానికి మిక్కిలి ఉపయోగించువాడు. కవితలో అంత ఉదాత్తతగాని, గాంభీర్యము గాని ఉండవు, అని బ్రౌనుదొర ఊహ. ఈ అభిప్రాయముతో ఏకీభవింపనివా రుండవచ్చును.[33] గాని, బ్రౌనుదొర నిష్కాపట్యమును శంకించువా రుండరు.

వేమన పద్యములలోని "విశ్వదాభిరామ వినురవేమ", అను మకుటమును గూర్చి కూడ చర్చించి, అది అంత ఉపయోగకారి కాదనియు, అది లేకున్నను పద్యముయొక్క భావమునకు హానిరాదనియు వ్రాసెను. ఈ ఆంగ్లానువాదము 1829 లో ప్రచురింపబడెను.[34] ప్రచురింపబడినదానిలో, లోపములు లేకపో లేవనియు అది ప్రాథమికమైన కృషియనియు తరువాత దానిలో చాల మార్పులు తాను తెచ్చినట్లును బ్రౌనుదొర వ్రాసెను.[35]

బ్రౌనుదొర "వేమన"ను పాశ్చాత్యుల కందరకు అందజేయుటవలన, వేమన కీర్తితోబాటు తెలుగువారి కీర్తికూడ వ్యాపించెందెను. ఆంధ్రేతరులలో వేమననుగురించి వ్రాయువారికి బ్రౌనుదొరయే ఆధారము.[36]

---

33. "This author is in Telugu what Lucian is in Greek - a familiar writer, useful to a beginner, though neither poetical nor classical." (Preface)

34. "The import of the chorus is obscure, but the sense of each verse is complete without it." (Preface)

35. "It was a juvenile effort, and I have since remodelled several pages." (Preface)

36. ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు చెందిన డాక్టరు ఈశ్వర్‌నాథ్ టోపాగారు మొదట ఉర్దూభాషలోను, తరువాత ఆంగ్లభాషలోను 'వేమన'పై పుస్తకమును వ్రాసిరి. ఆంగ్ల గ్రంథమునకు ఆచార్య రాయప్రోలు సుబ్బారావుగారు పీఠిక వ్రాసిరి. ఈ గ్రంథ రచనకు 'బ్రౌనుదొర అనువాదము' తోడ్పడినదని గ్రంథకర్త వ్రాసెను.

ఆంగ్లములోనికి వేమనపద్యములను పరివర్తన చేయునపుడు బ్రౌనుదొర, మూలములోని భావమంతయు వచ్చినదా లేదా యని పరిశీలించెనే గాని, మూలము లోని భాషకు సమీపముగా తన ఆంగ్లభాష వచ్చినదా లేదా అని అంతగా పరీక్షింప లేదు. ఈ అనువాద సంప్రదాయము, మనకు భారతకవులనుండియు పరిచిత మైనదియే. కేవలము ఆంగ్లానువాదమే కాక, కొన్నికొన్ని చోటుల విపులమైన శబ్దచర్చ చేయుచు పద్యములకు వ్యాఖ్యానమువంటిది కూడ వ్రాసెను. ఈ వ్యాఖ్య విదేశస్థులకు ముఖ్యముగా, మూలములోని కొన్ని కష్టములయిన పదములను, భావములను, హిందూమత సంబంధములైన విశేషములను, అర్థముచేసికొనుటకు పనికివచ్చును. కొన్ని కొన్ని తావులందు, తెలుగు పద్యములతో పోలికలు గల భావములుగల ఆంగ్లపద్య భాగములను బ్రౌనుదొర చూపెను.[37] ప్రసంగవశ మున, తెలుగు పద్యముల భావములను పోలిన భావములుగల సంస్కృత శ్లోకము లను ఉదాహరించెను.[38] బ్రౌనుదొరయొక్క "వేమన పద్యములు", ఆంగ్లాను వాదమును, వ్యాఖ్యను పరిశీలించినవారికి; అతని బహుముఖ పాండితి స్వయం వ్యక్తమగును.

---

37. 'బ్రహ్మమన్నిటందు పరిపూర్ణమైయుండు' అను పద్యపాదమును, "God dwells in all things in his complete fulness" అని అనువాదముచేసి, ఆంగ్ల కవి యైన 'పోప్' (Pope) రచననుండి సజాతీయమైన భావముగల, పద్యభాగమును బ్రౌనుదొర ఇట్లు చూపెను—

"Lives in all life, extends through all extent,
Spreads undivided, animates unspent." (Pope)

"The whole of this passage, in Pope's 'Essays on Man', conveys the precise ideas entertained regarding the deity, or ruling spirit, by those who hold the Vedantic creed."

(C. P. Brown)

38. 'ప్రస్తుతంపువేళ పద్యంబు చదివిన
తప్పుఁ గలిగియున్న నొప్పియుండు'

"This verse appears to be translated from the following, by Pandita Rayalu." (C. P. Brown)

"అవసర పఠితావాణీ
గుణగణ రహితాపి వహతి పరిమోదం." (Page—131)

కొన్ని కొన్ని శబ్దములకు అర్థవివరణ చేయునపుడు, బ్రౌనుదొర తన పాండిత్యమును వినియోగించి, క్రొత్త క్రొత్త అర్థములను చెప్పుటయు కలదు. "మరుని కళల మించి మనముఁ బారు"అను పాదమునగల "కళ"కు, ఇంగ్లీషులో వివిధార్థము లిచ్చి ("degree, grade, shade, tint") తరువాత వ్యాఖ్యలో, "కళ" శబ్దము తెలుగు వ్యాకరణములో కూడ వచ్చుననియు; ఇది చంద్రుని"కళ"ల ననుసరించి, ("తెలుగులో బదునారు విధములైన శబ్దములకు కళలని పేరు గలదు గనుక") వచ్చియుండుననియు వ్రాసెను [39].

"ముప్పిరి గొనునయ్యె మొనసిన మోహంబు" అను పద్యపాదమున గల "ముప్పిరి"శబ్దముయొక్క వ్యుత్పత్త్యర్థమును చెప్పుచు; అది తరుచుగా భావప్రకోపమునకు ఉపయోగించబడుననియు, "పురి" ("త్రాటి పురి") శబ్దము, "మూడు" శబ్దములో అతిశయార్థమున వాడబడినదనియు, బ్రౌనుదొర వ్రాసినాడు [40].

ఇటులనే, "కూడు విడిచి శతకోటి పడగలెత్తు" అను పద్యపాదమునకు ఆంగ్లానువాదముచేసి ("The misers who starve themselves, and place a dragon's crest as a guard over the treasures"), "కోటి పడగలెత్తు" అను దానికి వ్యాఖ్యానము వ్రాయుచు, నిధులను సర్పములు రక్షించునను నమ్మకము లాటిన్ కవుల రచనల యందును కన్పట్టు చున్నదని ఉదాహరించినాడు బ్రౌనుదొర

---

39. "In Telugu grammar, the term cala is applied to "Sixteen classes of words, the last of which is very dubious." The reason for using this title is given in none of the grammars, but I imagine it is borrowed from the calas or phases (so to call them) of the moon......In my opinion, the calas in the grammar are all easily reducible to four or five classes instead of sixteen." (Page—61.)

40. "Muppiri; perhaps from ముప్పురి. (from పురి a thread or or strand in a cord.) ond mu for mudu, three : It is commonly applied in the poets to strong passions :

So — నొప్పించి పెద్దకోపము

ముప్పిరిగొన, నాగపాశముల బంధించెన్ (Vishnu Purana VIII;189)

(Page-754)

ఇంతటితో తృప్తిపొందక, జక్కన కవి యొక్క విక్రమార్కుని చరిత్రమండి ప్రయోగము చూపినాడు [41] ;

"అనిమిషులకునైనఁ దెలియదంత్యము వేమ" అను పద్యపాదమునకు ఆంగ్లానువాదమిచ్చి ("the gods themselves know not what shall hereafter happen"), "అనిమిష" శబ్దమును గూర్చి వ్రాయుచు, దేవతలకు రెప్పపాటు లేదనియు, సామాన్యముగా వారు విగ్రహముల రూపమున ప్రదర్శింప బడుదురు గనుక, రెప్పపాటు లేకపోవుట సహజముగా వర్ణింపబడుననియు [42] బ్రౌనుదొర తెలిపెను ; ఇది అతని ఊహ ;

వేమన పద్యములకు వ్యాఖ్యానము వ్రాయునప్పుడు బ్రౌనుదొర, ఛందస్సునకు సంబంధించిన వాక్యములను తెల్పుచు వచ్చెను. "ఓటి కుండనీరు పోసిన విధాన" అను పద్యపాదమును గూర్చి వ్రాయుచు, దీనిలో పద్యగమనము బాగుగాలేదనియు, "చిన్నఘటము నీరు చన్న చందమున", అని యున్నచో బాగుండియుండుననియు వ్రాసెను [43] ; కవి అటులనే వ్రాసినాడేమో, అనెను. అటులనే, పాదపూరణము కొరకు వ్యర్థములైన మాటలు కవులు వాడుట కలదనియు, వేమనలోను - యిల,

---

41. "The idea that hidden treasures were guarded by dragons occurs in several Latin authors; in particular Phoedrus. (Book IV, fable 19). It is also alluded to in the Vicramarca Charitra, a Telugu poem, written by Zaccan, in eight books; this is a work of considerable merit and particulary useful to a beginner in the language."

    "అపరిమిత ధనంబులను వ్రాలు పడగలు
    గట్టు వైశ్యజనము పట్టణమున" (I; 77.) [Page — 122]

42. "Animisha ; a god literally, one whole eyelids do not move : The gods are represented by statues or pictures; the eyelids of which are ofcourse fixed ; and this name I imagine to originate in that circumstance." (Page — 130.)

43. "The Rhyme in this line is evidently wrong. Possibly the author wrote చిన్న ఘటము నీరు చన్న చందమున." (Page — 18)

ధాత్రిన్, మహిలో, భూమి, మరి, వినరా, జూదర మొదలైన మాటలు, కలవని యును బ్రౌనుదొర వ్రాసెను [44].

తన మాతృభాష యందును, ఇతర పాశ్చాత్య భాషల యందును మంచి పండితుడైన బ్రౌనుదొర, తెలుగు పద్యములకు అనువాదమును మంచి నేర్పుతో చేసెను. ఆతని అనువాదము శబ్దానువాదము అనుటకంటె, భావానువాదము అనుట లెస్స. అట్లని, మూలములోని ముఖ్యమైన మాటలకు శబ్దానువాదము లేదనికాదు. దీనిని నిరూపించుటకై కొన్ని ఉదాహరణలను చూపుచున్నాను.

ఆత్మశుద్ధిలేని యాచార మదిమేల ?
భాండశుద్ధిలేని పాకమేల ?
చిత్తశుద్ధిలేని శివపూజ లేలరా ? వి॥

అనువాదము—

"Observances void of purity of heart! to what end are they? to what end is the preparation of food without cleansing the vessel? Void of purity of mind, to what end is the worship of God?

పెట్టిపొయ్యలేని వట్టి నరులు భూమి
పుట్టనేమి ? వారు గిట్ట నేమి ?
పుట్టలోన చెదలు పుట్టవా గిట్టవా ? వి॥

అనువాదము—

"Profitless are those men, who will bestow neither meat nor drink; What though they be born in the world? What though they die? are not the white ants of the hillock also born? and do they not die also?"

ఈ పద్యమందలి మొదటి పాదము యొక్క అనువాదమును, బ్రౌనుదొర ఆంగ్ల సంప్రదాయానుసారము చేసినాడనుట గ్రహింపవలసిన విషయము.

---

44. తనరుచున్న రెంటి స్థలమేల తెలియరు." "The word తనరు is here only a పాదపూర్ణక, being inserted merely to fill the metre (Page - 33) "The words ఇల, ధాత్రిన్, మహిలో, or భూమి are often used in this author to fill up the metre. So also the words మరి, వినరా, జూదర, etc." (Page — 15)

మాయను చెరసాల, మనసను గొలుసౌను:
భేదమనెడు బొంద బెరసియుండు;
ఇట్టి బద్ధజీవి కెన్నడు మోక్షంబు ? వి॥

ఈ పద్యమును చాల సొగసుగా, ఆంగ్ల సంప్రదాయానుసార మిట్లు అనువదించెను.

"We are imprisoned in delusion; our inclinations are as chains; empty distinctions are the shackles attached to us: When shall be the deliverance from this life of bondage?

ఇక, వేమన పద్యపాదములలో బహుళ ప్రచారమున నున్న వాటిలో కొన్నింటికి బ్రౌనుదొర చేసిన అనువాదములను చూపుచున్నాను.

బ్రతుకుటెల్ల తమకు బ్రహ్మకల్పంబులా ?
("Shall our life be to us as the eternity of God?")

కంచు మోగినట్లు కనకంబు మోగునా ?
("Consider, Will gold ring like bell metal?")

కులములో నొకండు గుణవంతు డుండెనా ?
("If there in a tribe one of excellence")

ఓగు నోగు మెచ్చు
("The vile countenances (or applauds) the vile")

పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా ?
("The swine delights in mud, will it take pleasure in rose water?")

బైట కుక్కచేత భంగపడును
స్థాన బలిమిగాని, తన బల్మి కాదయా
("But out of the stream it is discomfited even by a dog. It's might then is local, not individual."

పరిగె యేరినట్లు
("......gather mere gleanings")

కొలకులింకెనేని కొంగలందుండునా
("If the pond is dry, will cranes remain in it?")

ఈ విధముగా చూపుచు పోవచ్చును. ఈ అనువాదములలో కొన్నిచోట్ల మూలములోని సొగసు వచ్చినట్లు తోచదు. కొన్నిచోట్ల అనువాదము చక్కగా కుదిరినట్లుండును. ఈ వ్యత్యాసమునకు ముఖ్య కారణము - ఆంగ్లాంధ్రభాషల నిర్మాణమునకు గల భేదము. రెండవ కారణము, ప్రాక్పశ్చిమముల భావనాపద్ధతులలో గల తేడా. ఈ రెండింటిని మనస్సులో నుంచుకొని, ఈ అనువాదమును పరిశీలించి నప్పుడు బ్రౌనుదొర సాధించిన విజయమును చక్కగా గుర్తింపగలము.

వేమన తనను గురించి "వెర్రి వేమన" అని చెప్పికొనుటను గూర్చి బ్రౌనుదొర వ్రాయుచు; పాశ్చాత్య దేశములందును, సమాజముయొక్క సంస్కరణకు పూనుకొని, సమాజముచే "వెర్రివారు"అని వెక్కరింపబడిన కవులు, తమ్ము ఆ విధముగా సంబోధించుకొనుట కలదనియు, ఇట్టివారు గ్రీకు, లాటిన్ భాషలలోను కలరనియు, చెప్పెను[45]. బహుళముగా వ్యాపించియున్న దురాచారములను వ్రేలుపెట్టి చూపించు ప్రాజ్ఞులు, లోకులకు వెర్రివారు కదా !

ఇట్లు బ్రౌనుదొర, 'వేమన పద్యములు' పుస్తకమును చక్కని అనువాదముతో విపులమైన వ్యాఖ్యానముతో 1829 లో ప్రకటించి, తాను తన పండితులచే చేయించు చున్న కృషికి మార్గదర్శకుడయ్యెను. తెలుగు కావ్యములకు, అతని పండితులు వ్రాసిన వ్యాఖ్యానములు ఈ మార్గమునే త్రొక్కి, సాహిత్య పఠనమునకు జనసామాన్యమునకు అదను కల్పించినవి. అతని పర్యవేక్షణమున తెలుగు కావ్యములు పాఠక లోకము ఎదుట "సిద్ధము''గ నిలిచినవి !

ఈ విధముగ సిద్ధమయిన తెలుగు కావ్యములను చూచి నాటి తెలుగువారు మిక్కిలి ఆనందించిరట ! తెలుగు సాహిత్యము శాశ్వతముగ నుండునని సంతోషించిరట ! వ్యాఖ్యానములను అత్యుత్సాహముతో ఆదరించిరట ![46]

---

45. "Vemana has in many passages called himself a madman...... ......Thus also Lucian and Rabelais assumed the garb of fools and men while the arguments conveyed in their writings were undermining the polytheissical systems of their times. Erasmus too, in his book entitled Laus ttultitiae, has adopted this method with a like object." (Page — 63.)

46. "The New Commentaries thus framed have been greeted with much applause. as illustrating and perpetuating Telugu literature." (Ibidem)

ఈ సందర్భముననే తనకు వచ్చినవన్నియు విజయములే కావనియు, చికాకు కలిగించిన అపజయములెన్నియో వచ్చినవనియు ("Vexatious failures") బ్రౌనుదొర వ్రాసెను. ఈ సత్య కథనమందే, ఆతని ఘనతకలదు. అతడు ఈ కార్యమును చేబట్టుటకు పూర్వము మన దేశములో పండితులు లేకపోలేదు. జమీందారులు, ధనవంతులు లేకపోలేదు. కాని, నాటి రాజకీయ సామాజిక పరిస్థితుల ననుసరించి ; వారెవ్వరును ఇట్టి వివిధశక్తులను, ప్రజ్ఞలను సంఘటితపరిచి, వాటిని ఏకోన్ముఖముగ సమీకరింప లేకపోయిరి. బహుశః ఇది ఆనాడు పాలకులైన ఆంగ్లేయులకే సాధ్యమైయుండెను. బ్రౌనుదొర ఇది గుర్తించి నట్లున్నది :

గ్రంథములను సేకరించి, వానిని పరిష్కరించి శుద్ధప్రతులను సిద్ధముచేయు విషయమునందే గాక, వాని ముద్రణమునను బ్రౌనుదొర తన ప్రభావమునుచూపి, ఎన్నియో మార్పులను తెచ్చెను. ఆతనికి ముందే తెలుగులో ముద్రణమున్నను, దానిని ఆంధ్రమున విశేష ప్రచారమునకుదెచ్చి, పూర్ణముగ నుపయోగించుకొనినవాడు బ్రౌనుదొర. 1832 లో ఆతడు మచిలీపట్టణములో ఒక తెలుగు ముద్రణాలయమును స్థాపింప యత్నించినను, అది సఫలముకాలేదు. ఆతడు పనికై నియమించిన ఇంగ్లీషువాని అయోగ్యత, బ్రౌనుదొరను ఆశ్చర్యచకితునిచేసెను.[47]

ముద్రణమును ప్రచారమునకు తెచ్చుటయే గాక, తెలుగు అక్షరముల ఆకారమున, అచ్చులో కొన్ని మార్పుల నాతడు చేసెను. కొన్ని ధ్వనులకు క్రొత్త గురుతులను కల్పించెను. ఇవన్నియు ముద్రణమునకై చేయు "అక్షరములకూర్పు" వేగముగా సాగుటకొరకు చేసిన మార్పులు. ఈ మార్పులలో ముఖ్యమైనది రేఫమునకు సంబంధించినది. ఆ రోజులలో "రావడి"కి చిహ్నముగా నుపయోగింప బడుచున్న "అచ్చుగుర్తు", అక్షరములు కూర్చునప్పుడు సరిగా కూర్చుటకు వీలియ్యని విధముగా (క్ర) నుండెనట. దీనిని తీసివేసి క్రొత్తగుర్తులను (క్ర లేక

47. "........baffled by the dishonesty of the Englishman, I employed." (Ibidem)

క్రి) బ్రౌనుదొర కల్పించెను.[48] ఈ గుర్తును శాసనములలో కనవచ్చు. "రావడి" గుర్తు ననుసరించి బ్రౌనుదొర వ్రాసి, చిహ్నమును పోతపోయించెనట ! ఈ మార్పువలన తెలుగు నిప్పుడు ఇంగ్లీషుభాష యంత వేగముగను అచ్చున కూర్చవచ్చుననియు, తాను కల్పించిన చిహ్నమునకు "బ్రౌన్ రకారము" అను పేరు వచ్చినదనియు అతడు వ్రాసెను.[49]

అచ్చులో — "ప"ను "వ"గను ; "స"ను "న"గను పొరపడుట కవకాశ మున్నదని ; "ప, స"ల తెలుగు చిహ్నముల స్థానమున, కన్నడ "ಪ ಸ"ల చిహ్నములను ; బ్రౌనుదొర కూర్పించెను.[50]

అర్ధానుస్వార శకటరేఫల విషయమునను, బ్రౌనుదొర స్వాతంత్ర్యమును

---

48. "In those days Telugu printing was tedious because the (crara) letter 'R' was shaped as a cup containing another letter (క్ర). To remedy this I invented two substitutes, one resembling a rectangle like '⌞', the other like the numeral 'I'. The compositors found that this contrivance removed the difficulty." (క్ర తేక క్రి) (Ibidem)

49. "This improvement was copied from the shape seen in some ancient inscriptions. It has removed the difficulty, and Telugu can now be printed as rapidly as English. The type "⌞" is now called బ్రౌ రకారము."

(Telugu-English Dictionary by C. P. Brown; 1852, Page - XV.)

50. "As the letter ప (Pa) may easily be mistaken for వ (Va) and as స (Sa) resembles న (Na), I have substituted the Karnataca types ಪ (Pa) and ಸ (Sa)."

"This improvement removes doubts in many places."

(Ibidem)

వహించి, తనకాలమున పండితులలో గూడ వీటివిషయమై ఏక వాక్యతలేదనియు, ప్రాచీన శాసనములలోనే చాలచోట్ల ఇవి లేవనియు, వ్రాసెను.[51]

ఈ సందర్భముననే వ్రాయుచు, ఈ రెండు చిహ్నములను గూర్చి (అర్ధాను స్వార శకటరేఫలు) బ్రౌనుదొర కొంత చర్చచేసెను. క్రీ. శ. 1500 ప్రాంతమున కొందరు పండితులు, వీటిని పునరుద్ధరింపవలెనని ప్రయత్నము చేసిరనియు, కాని అవి వాడుకలో భ్రష్టములగుటచే, ఆ పండితుల కృషి ఫలవంతము కాలేదనియు; కాని తన కాలమున కొందరు పండితులు, వార్తాపత్రికలవారు వీటిని శ్రమపడి ప్రయోగించు చున్నారనియు, అందువలన ఉపయోగము తక్కువ అనియు — అతని చర్చయొక్క సారాంశము [52].

---

51. "Two letters found in the ancient Telugu alphabet are now obsolute: one is [ఁ] అర్ధబిందువు the ardha binduvu or semi-circle; also called అర్ధానుస్వారము, the 'half N'. In some words, as అతడు. తమ్ముడు (atadu, tammudu) the [ఁ] semi-circle being inserted అతఁడు, తమ్ముఁడు (atandu, tammundu) is the spelling used in older ages. This was sounded as the n in the French words facan, son, ton, sans. But this letter, or nasal accent has for atleast four hundred years been disused. Occasionally the circle is used, as అతండు, తమ్ముండు; or else a mere dot as అత.డు, తమ్ము.డు. But the semi-cirle [ఁ] has long since disappeared in writing; though the nasal sound is still used in speaking."

"The other obsolete letter is ఱ R, called బండిరేఫ or శకటరేఫ "The car or chariot." The words వెరవు, మరచి, ఎరుగు, గుర్రము, కర్ర and a few others were written వెఱవు, మఱచి, ఎఱుగు, గుఱ్ఱము, కఱ్ఱ, veravu, marachi, erugu, gurramu, carra. This character is still used in Cannadi: but we cannot often find it even in ancient Telugu manuscripts or inscriptions upon marble."
(Ibidem; Pages XV, XVI)

52. "Some grammarians who wrote about the year A. D. 1500 attempted to bring these two characters again into use; and in modern days some natives are again striving to revive these obsolete forms: which are absurdly used in Telugu news-papers; and some teachers carefully instruct their pupils in these idle elegancies." (Ibidem; Page - XVI)

ఆ రోజులలో, ఈరెండింటిని బ్రౌనుదొర ఉపేక్షించుటచే, కొందరు పండితు లాతనిని విమర్శించినట్లున్నది. ఆ విమర్శనలకు సమాధానముగా - తనకు మార్గ దర్శకులు, ఉత్తమ పండితులునైనవారు; తన సహజము, జాతీయమునైన మార్గ మును హర్షించిరనియు, ఆ రెండు చిహ్నములను ఉద్ధరింప బూనుట ఫలప్రదము కాదనియు; బ్రౌనుదొర వ్రాసెను [53]. భాషా విషయకమైన ఈ సూక్ష్మపరిశీలనము బ్రౌనుదొరకు తెలుగు భాషపై గల ప్రభుత్వమునకు, వ్యావహారిక భాషపై ఆతనికి గల విశ్వాసమునకు తార్కాణముగా గ్రహింప వచ్చును.

అర్ధానుస్వార శకటరేఫలను గూర్చి నేటికిని చర్చలు పండిత లోకమున సాగుచునే యున్నవి. కాని, ఇచ్చట మనము గుర్తింప వలసిన విషయము — ఆ రెండింటికి బ్రౌనుదొర నాటికే (19 వ శతాబ్ది పూర్వార్ధము)పదచ్యుతి కలిగినదని. బ్రౌనుదొర వాటిని ఆదరింపలేదు. ఆతనికి మార్గదర్శకులైన పండిత ప్రకాండులు, వాటి నంతగా పాటించినట్లు లేదు. నాటి పండితులకు, నేటి పండితులకు వ్యావహారిక భాష విషయమున చాల అభిప్రాయ భేదమున్నట్లు కన్పట్టుచునే యున్నది. 19 వ శతాబ్దిలోని పండితులు చాలమంది, వ్యాఖ్యానాదులలో వాడుకభాష నుపయోగించు టకు, నేటివారివలె జంకలేదు. నాటి పండితులు బ్రౌనుదొరకు వ్రాసిన జాబులు, కావ్యములకు వ్రాసిన వ్యాఖ్యానములు మొదలైనవి పరిశీలించినచో ఈ విషయము సువిదితమగును. ఇట్టి పండితుల సాయము బలిమిని, బ్రౌనుదొర వాడుకభాషకు కూడ నిఘంటువులలో స్థానమిచ్చెను !

బ్రౌనుదొర తెలుగు కావ్యములకు చేసిన సేవవలన, చాలమంది తెలుగు ముద్రాపకులు బయలుదేరి, గ్రంథ ముద్రణమునకు పెద్దపెట్టున పూనుకొనుట జరిగినది. ముద్రణ కళకూడ అభివృద్ధికి వచ్చినది. 1860, 1870 నాటికి పేజీలకు అంకెలు, విరామ చిహ్నములు, పద విభాగములు, ప్రకరణ విభజనలు మొదలైన

53. "But the nation having for five centuries laid aside these antiquated characters, the attempt to revive them will be if no avail. There refinements are disregarded by sound scholars among brahmans; who have been my guides. And I mention these matters because some pretenders to learning have disapproved the national method, which I follow." (Ibidem; Page—XVI)

వన్నియు [54] — ఇవన్నియు మొట్టమొదట అచ్చయిన పుస్తకములలో కూడ కొంత వరకు గలవు — పూర్తిగా అచ్చుపుస్తకములలోనికి వచ్చి, తెలుగు పుస్తకముల ప్రచురణమున నవ్యశక మారంభమైనది. నాటి పండితులలో కొందరు, సామాన్యముగా ప్రజలును — తమ జాతీయ కవుల రచనలను, చదివి ఆనందించినను-పుస్తకములను అచ్చువేయుట అనిన; ఆ గ్రంథములను ఆ కవులు అపవిత్రము చేయుటగా భావించెడి వారన్నచో [55]; "ముద్రణ కళ' మన సాహిత్య సంస్కృతులలో ఎంత విప్లవముతెచ్చెనో ఊహించుటకు విశేషముగా శ్రమపడ నక్కరలేదు. క్రమక్రమముగా ఛాందస భావములు పోయి. "ముద్రణకళ" దేశమున పాదుకొని ప్రజల చైతన్యమున గ్రంథ పఠనము వలన — మార్పు వచ్చెను.

సమాజమున, సాహిత్యమున "ముద్రణము" తీసికొనిరాగలిగిన విప్లవమును ప్రజలు, ప్రచురణ కర్తలు గుర్తించిన వెంటనే, ముద్రణాలయముల సంఖ్య, ముద్రిత గ్రంథముల సంఖ్య, విశేషముగ పెరిగిపోయినది. ఎన్నియో తెలుగు గ్రంథములు, తెలుగు లిపిలో ఎన్నియో సంస్కృత గ్రంథములు [56], "అసూర్యం పశ్య"లై ఉన్నవి, సూర్యాలోకమును పొందెను. ఈ అభివృద్ధికి, బ్రౌనుదొర విరామ మెరుగక చేసిన కృషి, దోహదము చేసినది. ఈ అభివృద్ధిని చూచి, బ్రౌనుదొర మిక్కిలి సంతోషించెను. తాను తలపెట్టి ప్రారంభించిన కార్యము; నిర్విఘ్నముగ, ప్రజల ఆదరణాభివృద్ధితో దిన దిన ప్రవర్ధమాన మగుటనుచూచి.

---

54. "Numerals of pages, running titles, printer's stops, divisions of chapters, and (in a slight degree) spaces between words; all these and other innovations are coming more into vogue; as I perceive in the Telugu volumes printed in 1860, and 1870." (Some Account of the Literary Life of C. P. Brown.)

55. "The Hindus read their national poems with delight; yet the printing of their authors was regarded as a profanation."

(Ibidem)

56. "These (Telugu poems) have been printed; and to these are added many sanscrit volumes in the Telugu character."

(Ibidem)

ఆనందించినాడు. తాను చూపిన మార్గమును సోత్సాహముగ ప్రజలు అనుసరించుటను చూచి, తృప్తిపడినాడు [57].

ఇరువది సంవత్సరముల కంటె పైగా, బ్రౌనుదొర "చెవి నిల్లు కట్టుకొని పోరిన" ఫలితముగా; తెలుగుదేశములో, పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్థము వచ్చు నాటికి, గ్రంథ ముద్రణము "బాలారిష్ట దోషము" లను దాటి, స్థిరపడినది. ఇది స్థిరపడనిచో తెలుగు సాహిత్యమునకు భవిష్యమే లేదనియు, పుస్తక ప్రచురణ కర్తలు వ్యాపార దృష్టితో గ్రంథ ముద్రణమును స్వీకరించినకాని, సాహిత్య వికాసము కలుగదనియు, బ్రౌనుదొర వ్రాసెను. తెలుగులో ముద్రణము బాగుగా స్థిరపడుటకుముందే; బెంగాలీలోను, అంతకు ముందే తమిళమున, ముద్రణము స్థిరపడినదనియు వ్రాసెను [58].

తెలుగు సాహిత్యాభివృద్ధికి ఇంత దోహదము చేసిన బ్రౌనుదొర కూడ, తాను విదేశస్థుడననియు, తానెంత చేసినను పూర్తిగా ఒక భాషయొక్క సాహిత్యమును ఉద్ధరించుట సులభసాధ్యము కాదనియు[59] వ్రాసి, తన వినయమును ప్రకటించెను. పాశ్చాత్యుడైన బ్రౌనుదొర ఇంత కృషిచేసి మార్గము చూపిన తరువాత, ముద్రణము లాభదాయకమైనదని నాటి ప్రచురణ కర్తలు గుర్తించిరట [60] ।

ఈ గుర్తింపు కలిగినవెంటనే, దేశములో ముద్రాలయములు చకచక స్థాపింపబడినవి. గ్రంథ ముద్రణము అధికమైనది. బ్రౌనుదొర తన తెలుగు -

---

57. "I have done what I could to awaken the Telugus to the advantages of printing and after more than twenty years of exhortation, they are following my leading". (Ibidem)

58. "I now see my advice is followed, and in 1865 [the Telugu printing trade is as fairly established as the Bengali was eighty years before, and the Tamil earlier still."

"I knew that this literature would never flourish until the book-sellers took it up as a profitable business." (Ibidem)

59. "To revive the literature of a language was an arduous task for one man, and he a foreigner." (Ibidem)

60. "The Hindoos have at last discovered that printing is lucrative." (Ibidem)

ఇంగ్లీషు నిఘంటువు కూర్చునాటికి (1852) భారతీయులే అధిపతులుగానున్న ఎన్నో ముద్రాలయములు, పాశ్చాత్యులు నడుపుచున్న ముద్రాలయములు, వార్తాపత్రికలు బయలుదేరినవి [61].

తెలుగులో ముద్రణాభివృద్ధి కింత దోహదముచేసిన, తెలుగు కావ్యముల కింత సేవచేసిన, బ్రౌనుదొర మనకు చిరస్మరణీయుడనుట అనావశ్యకమైనమాట ! అతని సేవను ఎవరు విస్మరింపగలరు !

ఈ సందర్భముననే పేర్కొనదగినది, అతని లిఖిత ప్రతుల సేకరణము. బ్రౌనుదొర మనదేశములోనున్న కాలమందు, తెలుగును విశేషముగ అభిమానించి అందు కృషిచేసినను ; అతడు మిగిలిన భారతీయభాషలను కూడ ఆదరించినాడు [62]. ఆయా భాషలకు సంబంధించిన లిఖిత ప్రతులు లభించినప్పుడు, వాటిని కూడ భద్రపరిచినాడు. అట్లు తాను సేకరించిన లిఖిత ప్రతులను, 1845 జనవరిలో "మదరాసు సాహిత్య సంఘము" (Madras Literary Society) నకు ఇచ్చివేసెను. వీటితోబాటు, "ఇండియా హౌస్ లైబ్రరీ"లో నున్న లిఖిత ప్రతులును, బ్రౌనుదొర యొక్క పలుకుబడివలన ; మదరాసు కాలేజి లైబ్రరీకి చేరినవి. ఈ సమయమున, వాటి చరిత్రను కొంత తెలిసికొనవలసియున్నది.

1834 లో బ్రౌనుదొర — 17 సంవత్సరములు మనదేశములో నున్న తరువాత — మొట్టమొదటిసారిగా, మూడు సంవత్సరముల సెలవుమీద స్వదేశమునకు పోయెను. అక్కడ కూడ విశ్రాంతి అనునది లేకుండ, అతడు తెలుగుభాష కొరకు, అహోరాత్రము శ్రమించెను. లిఖిత ప్రతులను సరిదిద్దుటయందు, గ్రంథా

61. "At present many volumes continually issue from Telugu pressess managed by Hindoos alone. There are at least eight such pressess, at work, besides those which are under the management of Englishmen. Native newspapers, both Telugu and Tamil exist......" (Telugu-English Dictionary by C. P. Brown ; 1852. Page—VI).

62. "Distinguished by his attainments in nearly every other language of India, whether vernacular or classical, Mr. Brown particularly attached himself to the study of Telugu." (A Catalogue Raisonnee of Oriental Manuscripts in the Library of the (Late) College, Fort Saint George ; by the Rev. William Taylor (Vol. I) Madras, 1857-యొక్క Preface లో D. F. Carmichael, Secretary 23-3-1858 నాడు వ్రాసినది.)

లయములలో వెదకి మూలబడిన పుస్తకములను పైకితీయుటయందును, అతడు సంపాదించిన కీర్తి ఆతనికంటె ముందే ఇంగ్లండునకుపోయి, ఆతనికి ఆదేశమునను పనికల్పించెను. బ్రిటిషు మ్యూజియములోను, బోడ్లియన్ గ్రంథాలయము (Bodleian Library) లోను గల ప్రాచీన లాటిన్ కవుల కావ్యముల లిఖిత ప్రతులను తైపారువేసి చూచి సరిదిద్దుటయందు, ఆతని సాయ మపేక్షింపబడెను [63], దీనినిబట్టి చూచినచో, బ్రౌనుదొరకు పాశ్చాత్య భాషలపై కూడ నెట్టి ప్రభుత్వము కలదో తెలియును. అతడు కేవలము ఒకభాష మాత్రమే తెలిసిన పండితుడుకాడు :

లండనులో ఉండగనే బ్రౌనుదొర 1837లో, "ఇండియా హౌస్ లైబ్రరీ"లో కట్టలు కట్టలుగా పడియున్న లిఖిత ప్రతులను చూచుట తటస్థించినది. వాటిలో చాల భాగము - తెలుగు, కన్నడము, తమిళ లిపులలో నుండుటచే, ఎవరును - ఆ భాషలు తెలిసిన విద్వాంసులు లండనులో లేకుండుటచే — వాటిజోలికిపోలేదు. అవి బ్రౌనుదొర కొరకు నిరీక్షించుచున్నట్లు పడిఉన్నవి: వాటిలో చాలభాగము, డాక్టర్. లెయిడన్ (Dr. Leyden) సేకరించినవట : అతడు చనిపోయిన (28-8-1811) తరువాత, వాటిని "తూర్పిండియా కంపెనీ"వారు కొని, భద్రపరిచిరి. బ్రౌనుదొర వాటిని పరిశీలించి, కేటలాగులు తయారుచేసి ; కంపెనీవారికి - వాటిని మదరాసు పంపినచో ఎక్కువగా నుపయోగముండునని, సలహా ఇచ్చి ; "మదరాసు సాహిత్య సంఘము" (Madras Literary Society) వారిచే వాటిని అడిగించి, "ఇండియా హౌస్ లైబ్రరీ" లోని - దాక్షిణాత్య లిపులలోగల లిఖిత ప్రతులను మద్రాసునకు చేర్పించెను [64] (సెప్టెంబరు 1844) ఈ విధముగా, 1837 లో తాను లండనులో

63. ......to assist in collating antique manuscripts of some Latin poets, in the British Museum and Bodleian Libraries."
(Some Account of the Literary Life of C· P. Brown.)

64. "This collection was discovered in the India House Library by Mr. Charles Philip Brown, of the Madras Civil Service, in 1837. The Manuscripts composing it are mainly in the Telugu, Tamil and Canarese characters, and had lain in the library many years unexamined and unnoticed from the want of scholars in England learned in the languages current in Southern India. Mr. Brown formed catalogues and at his suggestion, the whole store was transferred in 1844, on the application of the Madras Literary Society, to the custody of that body. In forwarding it to Madras, the Honourable Court mentioned that the collection was chiefly made by

మండగా ప్రారంభించిన పనిని — లిఖిత ప్రతులకు సంబంధించినది — పూర్తిచేసి నాడు బ్రౌనుదొర. 1844 లో లండనునుండి వచ్చిన లిఖిత ప్రతులు, 1845 లో బ్రౌనుదొర "మదరాసు సాహిత్య సంఘము"న కిచ్చిన లిఖిత ప్రతులు కలిసి, "కాలేజి లైబ్రరీ"కి చేరి ; మదరాసులోని "ప్రాచ్య లిఖిత పుస్తక భాండాగారము" నకు పునాదిపడినది. ఈ పునాది వేసినవాడు బ్రౌనుదొర.

"ఇండియా హౌసు లైబ్రరీ" నుండి మదరాసునకు పంపబడిన (1844) లిఖిత ప్రతుల సంఖ్య 2,106. భాషానుసారముగ వీటినిట్లు విభజింపవచ్చును. ఇవి, వివిధ భారత లిపులలో గలవు.

భాష	లిపి	సంఖ్య
సంస్కృతము	తెలుగు	272
,,	కన్నడ	446
,,	గ్రంథ	373
,,	దేవనాగరి	165
,,	మళయాళ	41
,,	ఒరియా	7

సంస్కృతభాషలోనున్న పై గ్రంథముల సంఖ్య — 1,304

సంస్కృతేతర భాషలలోగల లిఖిత గ్రంథముల సంఖ్య, ఈ క్రింద నీయబడు చున్నది. ఇందు "బర్మా" భాషలోని గ్రంథము లుండుట విశేషము.

భాష	లిపి	సంఖ్య
తెలుగు	తెలుగు	108
కన్నడము	కన్నడ	528
తమిళము	తమిళ	56
మలయాళము	మలయాళ	11
ఒరియా	ఒరియా	9
బర్మా	బర్మా	90

వివిధభాషలలో గల పై గ్రంథముల సంఖ్య — 802

ఈ లిఖిత గ్రంథములలో చాలభాగము, డా. లెయిడన్ సేకరించినవి.

Dr. Leyden, whose Manuscripts the Company had purchased at his death." (D. F. Carmichael in the Preface to 'A Catalogue Raisonnee of Oriental Manuscripts; Madras, 1857; Page—XVIII.)

బ్రౌనుదొర సేకరించి, "మదరాసు సాహిత్యసంఘము" నకు ఇచ్చిన (1845 జనవరి) లిఖిత గ్రంథముల సంఖ్య 2,440. భాషానుసారముగ వీటి నిట్లు విభజింపవచ్చును. ఇందుకూడ, కొన్ని బర్మా భాషలోని గ్రంథములు కలవు. ఇతడు సేకరించిన గ్రంథములను వివిధలిపులలోనే యున్నవి. సంస్కృత గ్రంథములు వివిధములైన ప్రాదేశిక లిపులందును, ప్రాదేశిక భాషలలోని గ్రంథములు, ఆయా లిపులలోను గలవు.

భాష	లిపి	సంఖ్య
సంస్కృతము	తెలుగు	1,273
,,	దేవనాగరి	16
,,	మలయాళ	5
,,	వంగ	5

సంస్కృతభాషలోనున్న పై గ్రంథముల సంఖ్య — 1,299

మిగిలిన భాషలలోని గ్రంథముల విభజన మిట్లున్నది.

భాష	లిపి	సంఖ్య
తెలుగు	తెలుగు	1,116
కన్నడము	కన్నడ	18
మలయాళము	మలయాళ	3
బర్మా	బర్మా	4

వివిధభాషలలోని పై గ్రంథముల సంఖ్య — 1,141

పై 'పట్టిక'లను బట్టి, బ్రౌనుదొర సేకరించి ఇచ్చిన లిఖిత గ్రంథముల సంఖ్యయే అధికమని తెలియుచున్నది. లండను నుండి మదరాసునకు లిఖితప్రతులు పంపబడుటకును బ్రౌను దొరయే కారణభూతుడని గ్రహించినప్పుడు, ఆతడు లిఖిత ప్రతుల విషయమున కావించిన కృషి యొక్క వైశిష్ట్యము, స్వయంవ్యక్తమగును. ఇట్లు లిఖిత గ్రంథములు సేకరింపబడి, మదరాసు కాలేజి లైబ్రరీకి - మదరాసు సాహిత్య సంఘము నుండి—తుట్టతుదకు చేర్చబడినవి. బ్రౌనుదొర, మనదేశమును విడిచి స్వదేశమునకు పోవువరకు, లిఖిత గ్రంథములను సేకరించుచు, పైవాటి సంఖ్యను పెంచుచునే వచ్చెనట.[65]

65. "To this donation Mr. Brown was continually making additions up to the date of his departure for England, in 1855." (Ibidem)

ఇవిగాక; మెకంజీ దొర సేకరించిన లిఖిత ప్రతులును, ఆతని పండితులు వ్రాసి తెచ్చిన ప్రాంతీయ గాథలును; శిధిలము లగుట చూచి, బ్రౌనుదొర వాటి నన్నింటిని 'ఇంగ్లీషు కాగితము'పై 'మసి సిరా'తో వ్రాయించి సంపుటములుగ చేయించి, భద్రపరిచెను. ఇవియే 'స్థానిక చరిత్రలు' అనుపేర, తరువాతి పరిశోధకు లకు పనికి వచ్చినవి. నాడీ పని బ్రౌనుదొర చేయింపకున్నచో, ఈ 'రికార్డులు' అన్నియు పనికిరాకుండ పోయి యుండెడివి.

పైని పేర్కొనబడిన విధములుగా, బ్రౌనుదొర గ్రంథసేకరణమున,సంస్కరణ మున ముద్రణమున కృషిచేసి; ఆంధ్రసాహిత్యేతిహాసములకు సాటిలేని సేవచేసినాడు. తాను లిఖిత గ్రంథముల సేకరణమున కావించిన కృషిని గూర్చి బ్రౌనుదొర; 1863 లో లండను నుండి ప్రచురింపబడిన 'కర్ణాటిక్ క్రోనాలజీ' (Carnatic Chronolo§y) అను పుస్తకము యొక్క పీఠికలో విపులముగా నిట్లు వ్రాసెను. తా నచ్చువేసిన తెలుగు కావ్యములను గూర్చి అందరికిని తెలియును గనుక, వాటిని గూర్చి ఇందు వ్రాయలేదు.

"Being in London in the year 1837, I found a pile of manuscripts in Sanscrit and other languages, chiefly written on palm leaves, in the East India House Library; where they lay useless. I arranged these, and wrote a catalogue. In consequence of a notice which I printed on the subject the whole hoard was in 1844 transmitted to Madras, where I arranged the volumes in the College Library, and also presented my own. Library collected in several years past, of similar manuscripts in Sanscrit, Telugu, Cannadi, Tamil, and other languages; adding all the volumes (formerly placed in the Literary Society's shelves) which had been accumulated by Mackenzie. I then caused catalogues to be framed by learned natives; each catalogue is written in the language to which it belongs. A Calalogue Raisonnee of the entire collection is being prepared; the first volume, in 678 pages, was printed at Madras in 1857."

"The historical records ɔollected by Mackenzie are chiefly written on flimsy country paper, which the worms

are rapidly destroying; but the country ink, being made with lampblack, never fades. A few volumes are written on English paper, but unluckily, with English ink; this fades rapidly, and the writing in many places is nearly illegible. I therefore caused copies to be made on English paper with country ink. These copies, including many additional papers which I had myself discovered, now fill forty-eight volumes in small quarts, of "Local Records." In the margins I have generally marked the years in the Salivahana and the Christian reckoning." [66]

ఇట్టి మహోత్కృష్టమైన సేవ, తెలుగు కావ్యములకు - అచ్చుకాని గ్రంథములకు - చేసినాడు గనుకనే, ముద్రళ కళను ప్రోత్సహించినాడు గనుకనే, కునుకుచున్న ఆంధ్రసాహిత్య దీపమును ప్రజ్వలింపజేసినాడు గనుకనే, బ్రౌనుదొర మిత్రుడైన వర్యం అద్వైత బ్రహ్మశాస్త్రి బ్రహ్మానందభరితుడై, ఆతని కిట్లు తన ఆనందమును తెలుపుకొన్నాడు.

"సరస్వతికి ప్రస్తుతమందు తమరు వొకరే నివాసస్థానముగా కనపడుతున్నారు. గనుక, యెక్కడ యేయే విద్యలు దాచబడి వున్నవో, అవి అన్ని తమంతట తామే తమ సన్నిధికి వస్తూవున్నవి. యీలాగు రావడమువల్ల, ఆ యా విద్యలు అభివృద్ధి అవుతూవున్నవి. యీ కాలములో యీ విద్యలను తమవలె అభివృద్ధి చేయించేవారు నేను యెరిగి వున్నంత మట్టుకు యెవరూ కనపడలేదు. యిందున గురించి తమరు పుచ్చుకొన్న ప్రయాసవల్ల తేలిన పరిష్కార గ్రంథములు ఆ కల్పాంతమున్ను తమ యొక్క కీర్తిని విస్తరింపచేస్తూ వుంటవి[67]". బ్రౌనుదొర విషయమున ఈ 'పొగడ్త' స్వభావోక్తి గదా!

66. Carnatic Chronology by C. P. Brown; Preface; Page—VI London, 1863.

67. The Telugu Reader by C. P. Brown; 2nd Edition; 1867. Pages—193, 194.

వ్యాకరణ రచన

తెలుగు నేర్చుకొనగోరు పాశ్చాత్యుల కొరకు బ్రౌనుదొర నిఘంటువులను నిర్మించెను. వ్యాకరణము రచించెను. వాచకములను వ్రాసెను. ఇంకను లఘు గ్రంథ ముల నెన్నింటినో వ్రాసెను. వీనిలో నిఘంటు నిర్మాణమునకును, వ్యాకరణరచన కును, ఆతడే మొట్టమొదటివాడు కాకపోయినను; ఆతని గ్రంథములు ప్రజలలో పొందిన వ్యాప్తిని తక్కిన గ్రంథములు పొందకుండుటచే, 'పాశ్చాత్యులు వ్రాసిన గ్రంథములు' అన్న వెంటనే, బ్రౌను దొరయే మనకు జ్ఞాపకము వచ్చును. ఆతని గ్రంథములనియే మన మూహింతుము. ఈతని గ్రంథముల వ్యాప్తికి రెండుముఖ్యము లైన కారణములు గలవు. ఈతని రచనలన్నియు—తెలుగు ఎడల అభిమానము, తెలుగు వారితో సానుభూతిగల రచనలగుట మొదటికారణము. తెలుగుభాషలో కృషి చేసిన పాశ్చాత్యులందరిలో ఈతడే పాండిత్యమున మిన్నయగుట రెండవకారణము. ఈతని కృషి గమ్యస్థానము లేనిదికాదు. ఆతని కనుల ఎదుట చేరవలసిన గమ్య స్థానము అనుక్షణము కన్నట్టుచునే యుండెను. కనుకనే, అతడు జయము పొందెను.

బ్రౌనుదొర తెలుగు నేర్చుకొనునాటికి, పండిత జనాంగీకారమును పొందిన పద్ధతి — నిఘంటువులను, వ్యాకరణమును — 'వల్లె' వేయుపద్ధతి. ఇది తెలుగు మాతృభాషగా గలవారికి పనికివచ్చునేమోగాని, తెలుగురాని పాశ్చాత్యులకు పనికి వచ్చునదికాదు. వారి దృక్పథము, బోధనాపద్ధతి, ధ్యేయము — అన్నియు మన వానికంటె భిన్నములు. కనుక, పాశ్చాత్యులెవరు భారతీయ భాషలను నేర్చుకొన మొదలిడినను, ముందాభాషలను పఠించుచునే, వారి పద్ధతి ననుసరించి ఆయా భాషలకు ప్రాథమికములైన వ్యాకరణములను వ్రాసికొనిపోవుచు వచ్చెడివారు. జీవద్భాషల విషయమున, ఈ మార్గమునే ముఖ్యముగా వారనుసరించుచు వచ్చిరి. అట్లువారు రచించిన వ్యాకరణాదులను తరువాత దేశీయ పండితుల ఎదుటపెట్టి; వారి సవరింపులనుగాని, మన్ననలనుగాని పొందెడివారు. బ్రౌను దొరకూడ

ఈ పద్ధతినే అవలంబించెను. ఏయే స్థలములందు దేశీయపండితుల పద్ధతులు తనకు నచ్చలేదో, ఆయా స్థలములందు తన పద్ధతుల వైశిష్ట్యమును స్థాపించు కొనెడివాడు. వారి పద్ధతులు సోపపత్తికములైన పట్టులందు, వాని ననుసరించెడివాడు. వారికి తన కృతజ్ఞతలను తెలిపెడివాడు.

నాడు, తెలుగు పాఠములను పాశ్చాత్యులకు చెప్పు పండితులను గూర్చి వ్రాయుచు; అనావశ్యకములైన పదజాలములను మొట్టమొదటనే కంఠస్థము చేయుదని కోరుదురనియు, దానివలన ఉపయోగము తక్కువ అనియు, కవుల కావ్యములను చదివి అందువచ్చిన మాటలను గ్రహించినచో చాలినంత పదజాలము వచ్చుననియు, వారిని విమర్శించుచు; "మనము ధాన్యమడుగగా, గడ్డిని కూడ దానితో బాటు తినుట కంగీకరించినచో, దాని నిచ్చుట కియ్యకొందురు" అని తీవ్రముగా వ్రాసెను[1].

తెలుగురాని, తెలుగు నేర్చుకొనుచున్న పాశ్చాత్యులను మనస్సులో నుంచుకొని వ్రాయుటచే; బ్రౌనుదొర ఇంత కఠినముగ, నిష్కర్షగ వ్రాయవలసి వచ్చెను. కాని, మన పండితులయందు గౌరవము లేకకాదు. తెలుగు నేర్చుకొను పాశ్చాత్యులకు, తెలుగు పండితులపై తన మాటలవలన గౌరవము కలుగదేమో అను భయముతో, వెంటనే — ఆ పండితులు మంచి ఉపాధ్యాయులనియు, వినయ విధేయతలు, ఓర్పుకలవారనియు, చక్కని నైపుణ్యము కలవారనియు, ఏడు సంవత్సరములు వారితో కలిసి చదివినప్పుడుగాని తనకు వారి పాండిత్య వైభవము గోచరము కాలేదనియు వ్రాసి; తన సత్యతత్పరతను, సహృదయతను చూపెను[2].

---

1. "We ask for grain : they give it us on the condition that we will, with it, submit to eat the straw.........They counsel us to learn, as they do, long vocabularies by rote, whereas by reading the poets we can easily acquire an ample stock of all the words that are in use."

(A Grammar of the Telugu Language., Preface, Page V., 1840, 1857, 1863.)

2. "But the Brahmans are excellent Instructors; patient, humble, and admirably skilful. Until I had studied the poems with them for seven years, I did not perceive how perfect they are in learning." (Ibidem — Preface, Page IV.)

బ్రౌనుదొర నిఘంటువుల తరువాత, మిక్కిలి వ్యాప్తికి వచ్చినది ఆతని తెలుగు వ్యాకరణము. ఇది 1840లో మొదటిసారి అచ్చయినది. రెండవ ముద్రణము 1857లో జరిగినది. ఈ రెండు ముద్రణములకు నడుమగల కాలములో, విద్యార్థుల సలహాల ననుసరించి, బ్రౌనుదొర గ్రంథమున మార్పుల నెన్నింటినోచేసి, రెండవ సారి ముద్రించెను[3].

అనేకులు అనేకవిధములుగ ఆతనికి వ్యాకరణరచన విషయమున సలహాల నిచ్చిరట: అన్నింటిని చెవియొగ్గివిని, తనకు సత్యమై తోచినట్లు తానుచేసెను. భాషలోనున్న రూపములను కూడ కొన్నింటిని మార్చి, నవ్యరూపములను సృష్టింపు డని కూడ కొందరు కోరిరట: కాని, ఆ ఉత్తమ పరిశోధకుడు, వ్యాకరణ రచన నెరింగినవాడు; ఆ వాక్యములను పెడచెవినిపెట్టి; భాషను మార్చుటకు కవులకేగాని తనకు అర్హత లేదనియు, ఆ కవులు చేసిన మార్పులను ఒకప్పుడు ప్రచారమునకు రాకపోవచ్చుననియు, ఉన్నది ఉన్నట్లు, కన్నది కన్నట్లు, విన్నది విన్నట్లు; నిష్కర్షగ, నిశితముగ చెప్పుటయే తనపనియనియు, తన అభిప్రాయమును బల పర్చు ప్రయోగము నెత్తిచూపుటతో తన కార్యము ముగియుననియు; వ్రాసెను[4]. బ్రౌనుదొర ఇంత చిత్తశుద్ధిగల పరిశోధకుడు. వ్యాకరణరచన అనగా, ఉన్నవానికి గతి కల్పించుట, అని గుర్తెరింగిన విచక్షణుడు. కనుకనే, వ్యావహారి కాంధ్రమును ఆతని పర్యవేక్షణమున వచ్చినది.

---

3. "Many years have passed since the first edition of the Grammar was printed. In that period I have re-composed nearly every page; particularly attending to the remarks made by students." (Ibidem—Preface, Page V.)

4. "Some have urged me to simplify the grammar by rectifying irregularities. But innovations can only be made by poets; and even such as they make do not always become current. My province was merely to observe, record, arrange, and explain facts, and to produce quotations in proof of my statements." (Ibidem, Preface, Page V.)

బ్రౌనుదొర 'తెలుగు వ్యాకరణము' యొక్క ముఖపత్రము ఇట్లున్నది.

A Grammar
of the
Telugu Language
By
Charles Philip Brown
of The Madras Civil Service.
Madras :
Printed by R. W. Thorpe,
At The Vepery Mission Press,
of the Society for promoting
Christian Knowledge.
1840

ఇది 'తెలుగు వ్యాకరణము' యొక్క మొదట ముద్రణమునకు సంబంధించినది. రెండవ ముద్రణము (1857) జరుగునాటికి, బ్రౌనుదొర మనదేశమును విడిచి (1855) స్వదేశమునకు వెడలిపోయెను.

ఆ రోజులలో పండితులు, తెలుగు బాగుగా మాటలాడుట రాకపూర్వమే, పాశ్చాత్యులను — ఆంధ్రభాషా భూషణము, అమరము, అప్పకవీయము, నన్నయ భట్టీయము మొదలగునవి చదువుడని చెప్పుచుండెడి వారట! బ్రౌనుదొర మాత్రము, తెలుగు బాగుగా మాటలాడగలుగు వరకు, వీనిని చదువకుండ తప్పించుకొనెను[5].

తెలుగు నేర్చుకొనగోర పాశ్చాత్యులు ఇన్ని శ్రమలు పడవలసి యుండుటచే వారికి ఉత్సాహము తగ్గుచుండెడిది. ఇది చూచి బ్రౌనుదొర, తెలుగు వ్యాకరణ

---

5. "Telugu assistants counsel us to read.........the Sanscrit vocabulary by Amara, the versified set of Telugu synonyms called Andhra - Bhasha - Bhushanam, or the treatises on grammar written by Nannaiia Bhatta and Appa Cavi. Happily for me I never read one of these books until I had already (about the age of twenty-seven) acquired a command of the spoken Telugu." (Ibidem-Preface, Page III)

రచనకు పూనుకొనెను. ఈతడు వ్యాకరణము రచించి ప్రచురించుటకు (1840) ముందే, పాశ్చాత్యులు వ్రాసి ముద్రించిన వ్యాకరణములు రెండు, మూడు కలవు. అందు ముఖ్యమైనవి ఈ రెండును—

(1) కాంబెల్ దొర "తెలుగు వ్యాకరణము" (A Grammar of the Teloogoo Language By A. D. Campbell, of the Honorable East India Company's Civil Service on the Madras Establishment; 1816, 1820.)

(2) విలియమ్ బ్రౌన్ "జెంటు భాషా వ్యాకరణము" (A Grammar, of the Gentoo Language By William Brown, M. C. S. 1817)

కాంబెల్ దొర వ్రాసిన వ్యాకరణము, ప్రచురింపబడిన క్రొత్తలో కొంత ప్రచారమునకు వచ్చినను; బ్రౌనుదొర వ్యాకరణము ప్రచురింపబడిన తరువాత, దాని వ్యాప్తి తగ్గుచువచ్చెను. ఇందులకు ముఖ్యకారణము గ్రంథముల తారతమ్యమే. దేశీయ పండితుల మెప్పును మనస్సులో పెట్టుకొని కాంబెల్ దొర వ్యాకరణమును వ్రాసినట్లుగా బ్రౌనుదొర అభిప్రాయపడెను. తాను మాత్రమట్లుగాక, తెలుగు నేర్చుకొనగోరు పాశ్చాత్యులను మనస్సులో నుంచుకొని, దేశీయ పండితులు మెచ్చుకొను కఠిన విషయములను, గ్రంథ ప్రారంభమునగాక, వెనుకకు నెట్టి, ఆరంభమున సులభ విషయముల నుంచెను[6].

కాంబెల్ దొర, తన వ్యాకరణములో గ్రాంథిక భాషకును, వ్యావహారిక భాషకును సమమైన ప్రధాన్యమిచ్చి వ్రాసితినన్నను, అతని వ్యాకరణములో గ్రాంథిక భాషకే ప్రాధాన్యము కొంత హెచ్చుగా నున్నట్లు కన్పట్టును. తన వ్యాకరణము కావ్యములు చదువు వారికిని, వ్యావహారిక భాషను మాత్రమే నేర్చుకొన నెంచు వారికిని కూడ ఉపయోగపడునట్లు తాను రచించినట్లు చెప్పుకొనెను. ఈతడు తన

6. "Native tutors urge us first to learn the very subjects which I have placed at the end of the work. The native method is followed by Mr. A. D. Campbell in his "Teloogoo Grammar", an accurate, though very imperfect work, too intricate to aid the beginner." (Ibidem — Preface, Page IV)

వ్యాకరణమును దేశీయ పండితుల సలహాల ననుసరించి వ్రాసెను.[7] ఈతనికి సలహాలిచ్చి, సాయము చేసిన వారిలో ముఖ్యులు — శ్రీ ఉదయగిరి వేంకట నారాయణయ్యగారు, శ్రీ వేదము పట్టాభిరామశాస్త్రిగారు, అనువారు. వీరిని గూర్చి వీరి సాయమును గూర్చియు కాంబెల్‌దొర తన వ్యాకరణము యొక్క పీఠికలో వ్రాసెను[8].

ఈ వ్యాకరణము బ్రౌనుదొర వ్యాకరణము వచ్చిన తరువాత మూలబడెను. ఇందువలన కాంబెల్‌దొరకు ఈర్ష్యకలిగి, మొట్టమొదట బ్రౌనుదొర వ్యాకరణమును విరసించెనట! కాని, సహృదయుడైన బ్రౌనుదొర ఇది గ్రహించి, చక్కగా బైండు చేయబడిన తన వ్యాకరణ ప్రతి నొక్క దానిని, మర్యాద ఉట్టిపడుచున్న జాబుతో కలిపి, కాంబెల్‌దొరకు పంపి, ఆతని ఈర్ష్యను పోగొట్టెను. కాలక్రమమున

7. "An attentive examination of the two may possibly lead to a very different conclusion: at all events, as this work is intended as much to enable the student to understand the rules which regulate the classical compositions of the Natives, as to teach him to speak or write the common Teloogoo, I have deemed it my duty to follow the Native Grammarians by tracing the language to its original sources in the superior dialect—at the same time, I have not neglected its more useful branches in the inferior dialect, which, as being vulgar, Native authors have considered beneath the notice of the learned." (A Grammar of the Teloogoo Language by A. D. Campbell, 1816; Introduction, Page—XVII.)

8. "In examining the principles inculcated by the best native grammarians, I was assisted by my Teloogoo instructor Woodiagherry Vencatanarrain Ayah, a young bramin of superior intelligence and remarkable acquirements, who, by his own merits alone, subsequently rose to the situation of Head English master at the College of Fort St. George, and lately to the more honorable office of Interpreter to the Supreme Court of Judicature at the Presidency. He generally sat by me while I wrote the notes from which this Grammar has been compiled, and I may therefore be said to have availed myself of his aid and advice throughout the work."

బ్రౌనుదొర వ్యాకరణము వ్యాప్తిని పొంది, కాంబెల్ వ్యాకరణము మూలపడినది[9]. కాని, 1816 లోను, 1820 లోను రెండుసార్లు ముద్రింపబడిన "కాంబెల్ వ్యాకరణము" మొట్టమొదట మంచి ప్రచారమునే పొందినది. ఇది మూడవసారి 1849 లో అచ్చుగుటయే ఇందులకు తార్కాణము. దీనిని ప్రభుత్వమువారు కొని, "కాలేజీ ప్రెస్సు"లో అచ్చువేయించిరి[10]. నాటి గవర్నర్ జనరల్ (Earl of Moira, K.G.) నకు ఈ పుస్తకము అంకిత మీయబడినది.

కాంబెల్‌దొర వ్యాకరణమునకు ఇంచుమించుగ సమకాలికమైన ఇంకొక తెలుగు వ్యాకరణము విలియమ్ బ్రౌన్ (William Brown) అను నాతడు వ్రాసినది. ఇతనికిని బ్రౌనుదొరకును ఏ విధమైన సంబంధమును లేదు. ఇతడు గాక ఇంకను కొందరు "మిలిటరీ" ఉద్యోగులు, ఈ పేరుగల వారుండిరి. వారికిని బ్రౌనుదొర

"I have only further to add that on all intricate points of grammar I have invariably consulted the learned Pundit Putabhi Rama Sastry, Head Sanscrit and Teloogoo master at the College, and where I found the native grammarians at variance, have been regulated chiefly by his opinions, in attempting to reconcile their differences, or in selecting that authority to which the preference has been given." (Ibidem, Introduction - Page XXV.)

9. "My Telugu grammar appeared in the end of 1840, and at once became popular. In my grammar I had given Mr. Campbell due praise, and wishing to appeal his jealousy, I sent him a splendidly bound copy, with a respectful letter: thereupon he countenanced my book, which soon superseded his own." ('Some Account of the Literary Life of C.P.Brown')

10. "The manuscript, thus prepared, was submitted to the Government of Fort St. George, whose approbation it having been so fortunate as to obtain, the copyright was purchased on the public account, and the Right Honorable the Governor in Council was pleased to direct that the work should be printed at the College Press, whence it now issues to the Public." (A Grammar of the Teloogoo Language by A. D. Campbell., Advertisement.)

కును కూడ ఏ చుట్టరికమును లేదు[11]. విలియమ్ బ్రౌన్ వ్యాకరణము పేరు "జెంటూ భాషా వ్యాకరణము." ఇది 1817 లో అచ్చయినది (A Grammar of the Gentoo language.) విలియమ్ బ్రౌన్‌ను, సి. పి. బ్రౌన్‌దొర ఎరుగును. ఆ వ్యాకరణమును ఎరుగును. కాని దాని మీద ఆతని కంత గౌరవము లేదు[12]. తెలుగు భాషకు సాహిత్య మేమియు లేదని, విలియమ్ బ్రౌన్ సంభాషణలో బ్రౌన్‌దొరకు చెప్పెనట[13]! "జెంటూ భాషా వ్యాకరణము" విషయమై అంతకు పూర్వము ఎనిమిది సంవత్సరముల క్రిందటనే ప్రకటన జరిగినను, అది కారణాంతరములచే 1817 వరకు అచ్చుకాలేదు. అంత మాత్రముచే, ఈ వ్యాకరణముయొక్క ప్రాముఖ్యముగాని, ఆవశ్యకతగాని కొరవడలేదని దీని పీఠికలో నున్నది[14]. ఇదిగాక, ఈ ఆలస్యము గ్రంథమును పునః పరిశీలించుటకు సదవకాశమును కల్పించినదని విలియమ్ బ్రౌన్ ఊహ[15]. "ఆంధ్ర దీపిక"ను వ్రాసిన మామిడి వెంకయ్య ఈ

---

11. "At this period there were in Madras other officers of the same name: none were connected with me, one was William Brown, who died in 1837" (Some Account of the Literary life of C P. Brown.)

12. "......he printed a poor vocabulary and a poorer Grammar." (Ibidem)

13. "I recollect that he assured me the language (which he calls Gentoo) possessed no literature." (Ibidem)

నామసామ్యమునుబట్టి, కొందరు తెలుగు పండితులు; విలియమ్ బ్రౌన్, చార్లెస్ ఫిలిప్ బ్రౌన్, ఒకరే అని పొరబడుట కలదు. అట్లు వ్రాసిరి కూడ!

14. "It is true, that nearly eight years have gone by since it was first ushered in to that notice, which was expected to have made it long since familiar to the student. But, althouh fortuitous circumstances have intervened to prevent this desirable event, there is no reason to suppose that the offer of it at this day is either out of place, or unimportant to the object it holds in view"

(A Grammar of the Gentoo Language - preface; page 1.)

15. "....the incidents ....which have retarded the publication of of this work, for so many years as have elapsed since the first introduction of the manuscript to official inspection, have afforded a desirable leisure for considering and revising the whole......", (Ibidem; page—XVII).

వ్యాకరణ రచనలో, విలియమ్ బ్రౌన్‌నకు సాయపడెనట[16]. దీని రచన మచిలీపట్టణములో జరిగినది, ఇది అచ్చగుటకు కొన్ని నెలల ముందు మామిడి వెంకయ్య చనిపోయెను. ఈతడే కాక, గుండుమళ్ళ పురుషోత్తము అను నాతడును, ఈ వ్యాకరణ రచనమున సాయపడెను[17].

విలియమ్ బ్రౌన్ తన వ్యాకరణమునకు "జెంటూ భాషా వ్యాకరణము"అని పేరు పెట్టుటకు కారణము, ఆ రోజులలో తెలుగునకు పాశ్చాత్యులలో "జెంటు" (Gentoo) అను పేరుండుటయే[18] ఆ రోజులలో తెలుగునకు, తెలుగువారికి తెలుగు దేశమునకు "జెంటూ" అని పాశ్చాత్యులు వాడుచుండి రనుటకు నిదర్శనము లనేకములు గలవు. విలియమ్ బ్రౌన్ మాత్రమే కాక, కాంబెల్‌కూడ తన తెలుగు వ్యాకరణము యొక్క ముఖపత్రమున "జెంటు" అను శబ్దమును తెలుగునకు పర్యాయ పదముగ వాడెను [19].

---

16. "There lived till within these few months past, a Banian in in the Town of Masulipatam, where the present work was originally constructed, whose name was Maamedy Venkiah..... The assistance of this man in the compilation of both grammar and vocabulary, has been of the greatest advantage."
(Ibidem ; page—XIII)

17. "A Bramin by name Goondmulla Poorshottum, now no more, who was Government pleader of the Provincial Court at Masulipatam, also afforded very able aid."
(Ibidem; page — XIII)

18. A Grammar of the Gentoo Language—William Brown. 1817. ఈ వ్యాకరణము మదరాసు గవర్నరు అయిన 'హ్యూగ్ ఎలియట్' (Hugh Elliot) నకు 28-3-1817 నాడు అంకితమీయబడినది.

19. A Grammar of the Telugoo Language, commonly termed the Gentoo, peculiar to the Hindoos inhabiting the North Eastern Provinces of the Indian Peninsula — A. D. Campbell 1816. ఇది 1816, 1820, 1849 సంవత్సరములలో ముద్రణములను పొందినది. ఇది నాటి గవర్నరు జెనరల్ అయిన 'ఎరల్ మ్వోరా' (Earl of Moira, K. G.) కు అంకిత మీయబడినది.

"జెంటు" అను మాట "జెంటియో" (Gentio) అను పోర్చుగీసు మాట యొక్క భ్రష్టరూపము. దీని అర్థము "క్రైస్త వేతరుడు." కాని, పోర్చుగీసువారు క్రైస్త వేతరులైన హిందువులకే, ఈ పదమును వాడెడివారు. ముస్లిములకు "మూరు" (Moor) శబ్దమును వాడెడివారు. ఈరెండు శబ్దములును, పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్థమున, వాడుకలోనుండి, క్రమక్రమముగా, పోయినవి. కాని, "జెంటు" అను శబ్దము ఆంగ్లభాషలో; తెలుగు ప్రజలకు, తెలుగు భాషకు 'అడప తడప', పర్యాయ పదముగ వాడుకలో కనబడుచున్నది[20].

విలియమ్ బ్రౌన్‌నకు "తెనుగు"అను మాట తెలిసియున్నను తన వ్యాకరణమునకు "జెంటు" భాషావ్యాకరణమని పేరుపెట్టుటను బట్టి చూడగా, అతని కాపదమే నచ్చినట్లు తోచుచున్నది. అంతేకాక, "జెంటు" అను పదమునకు బదులుగా "తెనుగు" అను శబ్దమును వాడినవారి నతడు విమర్శించినాడు[21] ;

మొట్టమొదట పోర్చుగీసువారిచే "జెంటియో" పదము ఏదేశమునకు చెందిన వానికైనను, క్రైస్తవేతరుడు (Heathen) అయినచో ఉపయోగింపబడినది[22].

---

20. "I mean to amuse myself with learning Gentoo, and have brought a Moonshee with me. Gentoo is the language of this part of the Country (Godavary delta), and one of the prettiest of all the dialects" Letters from Madras during the years 1836—1839. By a Lady — 1843. ఈ వాక్యములు 1837 లో వ్రాసిన ఒక జాబులోనివి; (Page—281; A Glossary of Anglo-Indian Colloquial words and Phrases)

21. "And this leads us to notice the pertinacity of some writers who fix upon the word Tenoogoo, or Telinga as a more appropriate term than Gentoo. The word Gentoo is condemned as beneath the notice of the learned." (A Grammar of the Gentoo language; Preface — Page - XVII)

22. "A very famous Corsair who was called Hinimilaw, a Chinese by nation, and who from a Gentio as he was, had a little time since turned Moor . . . . . " (The Voyages and Adventures of Fernand Mender Pints; A Portugal; done into English by H. C. Gent, London. 1653; Folio. దీని మాతృక, 1614 పోర్చుగీసు భాషలో, లిస్బన్ నగరమున ప్రచురింపబడెను. (A Glossary of Anglo-Indian colloquial words and phrases; London 1886; Page — 280.)

కాలక్రమమున, ఈ పదము హిందువులకు పర్యాయపదముగ పాశ్చాత్యులలో రూఢమైనది. "జెంటైల్" అను పదము మొట్టమొదట ఇంకొక అర్థము (జ్యూ కానివాడు) నందు వాడబడినను, కాలక్రమమున "జెంటియో" అర్థమే దానికిని సంక్రమించినది. పోర్చుగీసువారి వ్రాతలలోనిది విశేషముగ కన్పట్టును. వారి తరువాత భారతదేశమునకు వాణిజ్యమునకై వచ్చిన పాశ్చాత్యులందరును, నాడు విదేశస్థులలో బహుళ ప్రచారమున నున్న "జెంటు" శబ్దమును హిందువులకు పర్యాయపదముగ వాడిరి. ఈ మాట పదునారవ శతాబ్దియొక్క ఉత్తరార్ధము నుండి ఉపయోగింపబడు చుండినట్లు, విదేశ యాత్రికుల వ్రాతలనుండి ఉదాహరణలు చాల గ్రహింపవచ్చును. పోర్చుగీసు యాత్రికులలో ముఖ్యులైన వారందరు, హిందువులను వర్ణించి చెప్పునప్పుడు ఈ పదమునే వాడిరి. సిమో బొటెల్హో (Simao Botelho)[23], గార్షియ (Garcia)[24], కాస్టనీడ (Castaneda)[25] మొదలగు వారి గ్రంథములలో ఈ పదములు విశేషముగ కన్పట్టుచున్నవి.

17, 18 శతాబ్దులలో "జెంటు" (Gentoo) అను పదము ఇంగ్లీషు భాషలో విశేష ప్రచారమునకు వచ్చినది. తక్కిన పాశ్చాత్యులవలెనే ఇంగ్లీషువారును మొట్ట మొదట ఈ పదమును, హిందువులకు పర్యాయపదముగ వాడుచు వచ్చిరి. కాని,

---

23. "......for there are some of them who often try to make Christians by force, and worry the Gentoos (Jentios) to such a degree that it drives the population away." (Simao Botelho-1548; Ibidem. Page—280.)

24. "......this ambergris is not so highly valued among the Moors, but it is very highly prized among the Gentiles." (Garcia-1563; Ibidem. Page—280.)

25. "A Gentile....whose name was Canaca." (Castaneda-1582; Ibidem. Page—210.)

26. లండనులో అచ్చయిన ఒక పుస్తకము పేరు. 'A Code of Gentoo Laws or Ordinations of the Pundits. From a Persian Translation, made from the original written in the Sanskrit Language; London, Printed in the year 1776. By Nathaniel Brassey Halhed. (Ibidem; Page—281.)

కాలక్రమమున ఇది తెలుగువారికిని, తెలుగు భాషకును పర్యాయపదముగ వాడుకలోనికి వచ్చెను [27].

ఈ విధముగా "జెంటు" అను పదము రెండు విధములైన అర్థములలో వాడుకలో నుండెను. "హిందువు" అను అర్థమున ఈ పదమునకు ప్రయోగము కాలక్రమమున తగ్గిపోయినను; తెలుగువారు, తెలుగుభాష, అను అర్థమున ప్రయోగము మాత్రము పందొమ్మిదవ శతాబ్దిలో కూడ ఇంగ్లీషుభాషలో నుండెను. ఎందుల కీ విధముగా, ఈ శబ్దము తెలుగువారి విషయమున రూఢికెక్కినదో నిర్ణయింప వలసియున్నది.

పోర్చుగీసువారు భారతదేశమునకు వచ్చినప్పుడు, విజయనగర సామ్రాజ్యము ఉచ్చస్థితిలో నుండెను. నా డించుమించుగా, దక్షిణదేశమంతయు వారి ఏలుబడిలో నుండెను. ఇది తెలుగు సామ్రాజ్యము గనుక, ఉన్నతోద్యోగులలో చాలమంది తెలుగువారు. వీరందరు, ఇంచుమించుగా, హిందువులు, హిందువులకు సామాన్యముగా ఆ నాడు వాడబడుచుండిన "జెంటు" లేక "జెంటైల్" లేక "జెంటియో" శబ్దము తెలుగువారికి పర్యాయపదముగ వాడబడి రూఢమైనది [28].

---

27. "The Heathens who inhabit the kingdom of Golconda...... are called Jentives." Jehan Van Twist—1648 (Ibidem; Page—281.)

"Their Language they call generally Gentio....the peculiar name of their speech is Telinga"—by John Fryer, M. D. (A New Account of East India and Persia, in letters from 1672-1681; London—1698) Ibidem; (Page—281.)

బ్రౌనుదొర తన 'జిల్లా నిఘంటువు' (The Zillah Dictionary, 1852) లో ఇట్లు వ్రాసెను. "In the year 1682 the inhabitants of Madras are, in a proclamation, described as English, Portuguese, Gentoo and Malabar." (Page—30)

28. "For the terms Gentio and Gentoo were applied in two senses:

(a) To the Hindus generally,

(b) To the Telugu speaking Hindus of the Peninsula specially, and to their language."

ఆ రోజులలో ఎక్కువ విమర్శలేకుండ, పాశ్చాత్యులచే వాడబడుచుండిన ఇంకొక పదము "మలబార్" అనునది. ఈ శబ్దమును, ఎప్పుడో ఒకప్పుడు, వివిధభాషలు మాటలాడు పాశ్చాత్యులందరును, తప్పుగనే ప్రయోగించిరనుట సత్య దూరము కాదు. దక్షిణదేశభాషల కన్నింటికి ఈ శబ్దము ఎప్పుడో ఒకప్పుడు వాడబడియేయుండెను. ముఖ్యముగా, తమిళమును "మలబార్" అని వ్యవహరించుట ప్రసిద్ధముగా నుండెను [29]. మొట్టమొదట ఈ రెండు భాషలకును గల భేదమును పాశ్చాత్యులు — ముఖ్యముగా పోర్చుగీసువారు — గుర్తింపలేకున్నను, కాలక్రమమున ఈ భేదము గుర్తింపబడినను, తమిళమును "మలబార్" అను పేరుతో వ్యవహరించుట లేకపోలేదు. ఈ పొరపాటు వచ్చుటకు కారణము; పడమటి కోస్తా భాషకును కోరమండల్ కోస్తా భాషకును పోలిక యుండుటయే. పోర్చుగీసువారు ఈ పోలికలనే గ్రహింపగలిగిరి కాని, ఆ భాషల భేదమును గుర్తింపలేకపోయిరి [30].

"The reason why the term became thus specifically applied to the Telugu people is probably because, when the Portuguese arrived, the Telugu Monarchy of Vijayanagara dominated over great part of the Peninsula. The officials were chiefly of Telugu race, and thus the people of this race, as the most important section of Hindus, were par excellence the Gentiles, and their language the Gentile language"—(A Glossary of Anglo-Indian Colloquial words and Phrases—H. Yule and A. C. Burnell—London 1886; page—280.)

29. "Two distinct languages are necessarily required; one is the Damulian, commonly called Malabarick (Propagation of the Gospel in the East, Part III; page—33; 3rd Edition. 1718. As quoted in A Glossary of Anglo-Indian Colloquial words and phrases By H. Yule and A. C. Burnell. London, 1896. page—413)

30. "The Portuguese....sailing from Malabar on voyages of exploration....made their acquaintance with various places on the Eastern or Coromandel coast....and finding the language spoken by the fishing and sea-faring classes on the Eastern coast similar to that spoken on the Western, they came to the conclusion that it was identical with it, and called it in consequence by the same name viz. Malabar...."

(A Comparative Grammar of the Dravidian Languages by Bishop Caldwell, 2nd Edition; Pages 10-12; 1875.)

"మలబార్" అను పదమును క్వాచిత్కముగ తెలుగునకు కూడ వాడుట కలదు [31]. కాని ఇది అపవాదముగానే గ్రహింపవలెను. మద్రాసులోని తెలుగులో తమిళభాషా పదములు విశేషముగ నుండుటచే కాబోలు, దానిని "దక్షిణ జెంటు" లేక "తెలింగి తముళ" అని "విలియమ్ బ్రౌన్" ప్రయోగించి, దానిని నిరసించి, తెలుగు నేర్చుకొనువారు పరిహరింపవలెనని వ్రాసెను. ఇంతేకాక దీనిని, నాడు భారతదేశములో వాడుకలోనున్న భ్రష్టమైన పోర్చుగీసుతో పోల్చినాడు [32]. ఈతని దృష్టిలో ; కృష్ణానదికి ఉత్తరమున గాని మంచి "జెంటు" మాటలాడుటలేదనియు, కృష్ణానదికి దక్షిణము నందంతట "మలబార్" పదజాలము కలిసిన భాషయే యనియు, కన్పట్టుచున్నది. "జెంటు" నేర్చుకొనునప్పుడు "మున్షీ"ని ఏ ప్రాంతము నుండి తీసికొనవలయు ననునది చెప్పుచు ఈ వాక్యములు వ్రాసెను [33].

కాని, విలియమ్ బ్రౌనునకు సమకాలికుడగు కాంబెల్, తన తెలుగు వ్యాకరణముయొక్క ముఖపత్రమున "జెంటు" శబ్దమును వాడినను, తెలుగు నిట్లు

---

31. "The language spoken at Madras is the Talinga, here called Malabars." (Journal of a Residence in India By Maria Graham; 1812. Edinburgh - Page - 128. As quoted in A glossary of Anglo-Indian Colloquial words and phrases; page-413)

32. "The Language these people now speak is a perfect jargon; which in Europe, the people of Portugal would scarcely comprehend . . . . . In the same manner, or somewhat similar, may the Gentoo spoken at Madras and in the South of the Peninsula be considered; and it would be perfectly justifiable to designate it by the appellation of Southern Gentoo ; or the Telinga Tamula of Madras."

(A Grammar of the Gentoo language — By William Brown; 1817; preface - page - IX)

33. ". . . . . let him be assisted in his studies by a Tutor from the Northern side of the Kistnah so that the barbarous incrustations of a Malabar diction may be avoided , ... (Ibidem - page - VIII.)

పిలుచుటకు పాశ్చాత్యులకు తగదనియే పీఠికలో వ్రాసెను [34]. బ్రౌనుదొర తరువాత 1873 లో తెలుగు వ్యాకరణమును రచించిన ఎ. హెచ్. ఆర్డెన్ కూడ ఇటులనే వ్రాసెను [35]. బ్రౌనుదొర తన తెలుగు వ్యాకరణములో దీనికి ప్రాముఖ్యమే ఈయలేదు. "జెంటు" అను పదమును, తెలుగునకు పర్యాయపదముగ వాడుటను అపహసించి, పోర్చుగీసువారు ప్రవేశపెట్టిన ఈ పేరు పరిహరించుట ఉత్తమమని వ్రాసెను [36]. ఈ వాక్యమును వ్రాయునప్పుడు బ్రౌనుదొర మనస్సులో ఈ ఇరువురును (కాంబెల్, విలియమ్ బ్రౌన్) కలరేమో !

ఈ రెండు వ్యాకరములే గాక, బ్రౌనుదొర వ్యాకరణమునకు ముందు, మరి రెండు వ్యాకరణము లున్నటుల ; కాంబెల్, విలియమ్ బ్రౌనుల వాక్యములు తెలుపుచున్నవి. ఈ రెండు వ్యాకరణములలో, వీరిరువురును పేర్కొని విమర్శించినది "డాక్టరు కరేయొక్క వ్యాకరణము" డాక్టరు విలియమ్ కరే, (Dr. William Carey, D. D. 1761 – 1834) వంగదేశమునకు 1794 లో వచ్చెను. క్రైస్తవమత వ్యాప్తికై కృషిచేసినవారిలో ప్రముఖుడు. ఈతడు అనేకములైన భారతీయ భాషలకు వ్యాకరణములను నిర్మించెను [37]. ఈతడా కాల

---

34. "The language of which a Grammar is now offered to the public is commonly, but improperly, termed by Europeans the Gentoo.;'

(A Grammar of the Teloogoo Language by A.D. Campbell, 1816. Introduction; page - 1)

35. "The language now under consideration is called Telugu or Tenugu. The Sanscrit name is Andhra. It has also sometimes, though improperly, been called by Europeans–Gentoo."

(A Progressive Grammar of the Telugu Language By A. H. Arden 1873. Chapter I; page - 1.)

36. "It is high time to abolish the absurd name Gentoo which was introduced by the Portuguese, and is ignorantly used by some persons for the name Telugu.

(A Grammar of the Telugu Language by C. P. Brown; 2nd Edition, 1857; Book First; page - 13.)

37. మహారాష్ట్ర (1805) : సంస్కృతము (1806) ; వంగాలి (1812) : తెలుగు (1814).

ములో ప్రాచ్యభాషాకోవిదునిగ పేరు పొందెను. ఈతని సంస్కృత వ్యాకరణము ప్రసిద్ధికెక్కినది. ఈతడు 1814 లో "తెలింగ వ్యాకరణము"ను (Telinga Grammar) ప్రకటించెను. ఈతడు తెలుగు సంస్కృత భాషాజన్యమన్నట్లు వ్రాయగా, కాంబెల్లును[38] విలియమ్ బ్రౌనును ఆతనిని విమర్శించిరి[38–39].

---

38. "It has been very generally asserted, and indeed believed, that the Teloogoo has its origin in the language of the Vedams, and many of the most eminent Oriental scholars have given their authority in support of this opinion ..... on this, and on several other material points connected with the structure of the Teloogoo I regret that my sentiments should be entirely at variance with those of so celebrated an Orientalist as Dr. Carey, one of the learned professors in the college of Fort William, to whom the public are indebted for a very copious Grammar of the Sanscrit language, and for a a series of works on the elements of the spoken dialects of India."

(A Grammar of the Teloogoo Language By A. D. Campbell. 1816, 1820, 1849. Introduction; page - XV.)

39. "And this leads to the mention of a Grammar of the Gentoo Language more recently published in Bengal, by an English Missionary of considerable repute in the Philological world, whose name has already been quoted as the framer of a Shanscrit Grammar (Dr. William Carey, D. D.) . , . when the compiler of that small tract on another occasion asserts, that the Shanscrit "is the immediate parent of the Maharatta, the Orissa, the Telenga, the Caranatic, the Gujurat, and the Malabar and Tamul Languages; and that the knowledge of the Shanscrit places all those in our power, as it will generally furnish four words out of five of them all;" We cannot help smiling at the gross mistakes exhibited in a grammar of the Gentoo, compiled as it has been by one who is so professedly competent in the Shanscrit Language"

(A Grammar of the Gentoo Language-By William Brown 1817. Preface; page XII—XIII.)

ఈ వ్యాకరణమునే గాక, విలియమ్ బ్రౌన్ ఇంకొక వ్యాకరణమును గూడ తన 'జెంటు భాషా వ్యాకరణము' నందు పేర్కొనెను. అది ఒక ఫ్రెంచి దేశస్థుడు వ్రాసినది. దానిని విశేషప్రయత్నము మీద, గుంటూరులో నున్న ఒక మిషనరీ ద్వారా విలియమ్ బ్రౌన్ తెప్పించి చూచెనట ; అది అతనికి నచ్చలేదు. దానియందు అనావశ్యకములగు విషయములు చాల గలవనియు, విషయ విభాగమునందును, విషయము నందును, రచనాపద్ధతి యందును, దోషములు చాల గలవనియు; తన వ్యాకరణమును తొందరగా ప్రకటించి, "జెంటు" భాషావిషయమై, ఆ ఫ్రెంచి దేశస్థుని వ్యాకరణములో గల దోషములను, తొలగింపవలెనను కోరికను అధికము చేయుటకు మాత్రమే, ఆ వ్యాకరణమును చూచుట ఉపయోగపడెననియు, విలియమ్ బ్రౌన్ వ్రాసెను. ఈ వ్యాకరణ మంత ప్రచారమునకు వచ్చినట్లులేదు.

తన వ్యాకరణమునకు (1840) ముందే ప్రచురింపబడిన ఈ వ్యాకరణముల నన్నింటిని బ్రౌనుదొర చూచినాడని చెప్పవచ్చును. కాంబెల్, విలియమ్ బ్రౌనుల వ్యాకరణములు చూచినాడనుటకు ప్రత్యక్ష నిదర్శనములను పరిశీలించితిమిగదా ; కాని, వీటి యందు అతనికి అంత ఆదరము గాని, గౌరవ భావముగాని ఉన్నట్లు లేదు. ఇవన్నియు రచయితల భాషా భేషజమును చూపుటకు పనికివచ్చునవి గాని, విద్యార్థులు తెలుగు నేర్చుకొనుటకు ఎక్కువగా సాయపడునవి కావని; బ్రౌనుదొర అభిప్రాయపడినా డనవచ్చును. "కాంబెల్ వ్యాకరణము"పై బ్రౌనుదొర వెలి బుచ్చిన అభిప్రాయమే, పై ఊహకు ఆధారముగా గ్రహింపవచ్చును.

---

40. "A reference in the first instance was made to a Gentoo Grammar, published a series of years ago by a Frenchman, of which an imperfect copy was procured from a Missionary then residing at Guntoor—But, though ample in the materials it was found to be superfluously minute and perplexing in the detail; and so extremely incorrect in doctrine as well as matter, that little other use was derived from it, except that of prompting the formation of the present Grammar with the greater alacrity; if for no other reason than that of rescuing the proper Gentoo from the perversion and mis-constructions, with which this French production so amply teemed" (Ibidem. page—XII).

హిందూవైయాకరణులు వ్యావహారిక భాష నుపేక్షింతురనియు, ఈ విషయమున చైనాదేశపు పండితులు వీరికి పోలిక వత్తురనియు అతడు వ్రాసెను.[41] వ్యావహారిక భాషకుగల ప్రాముఖ్యమును గూర్చి చెప్పుట యందు బ్రౌనుదొరకు విసుగులేదు.

సంస్కృతమునకు తెలుగునకుగల సంబంధమును గూర్చి బ్రౌనుదొర చక్కగా చెప్పెను. మొట్టమొదటి ఆంగ్ల వ్యాకరణములు, లాటిన్ పద్ధతిపై రచింపబడినట్లే, తెలుగు వ్యాకరణములు కూడ సంస్కృత వ్యాకరణపద్ధతులపై రచింపబడినవనియు, దేశీయ విద్వాంసులు "సంస్కృతము తెలుగునకు తల్లి" అన్నప్పుడు, దీనిని జన్యజనక సంబంధముగ గ్రహింపక, సంస్కృతపదజాలముపై తెలుగు ఎంత ఆధారపడియున్నదో తెలియజేయు భావముగా గ్రహింపవలెననియు, సంస్కృత పదము ఉపయోగించకుండ తెలుగు మనము మాటాడ లేకపోవుట ఇందులకు నిదర్శన మనియును వ్రాసెను.[42]

బ్రౌనుదొర తన తెలుగు వ్యాకరణములో, విద్యార్థిని భ్రమింపజేయు పాండిత్యప్రకర్షకై, పాటుపడలేదు. సంప్రదాయసిద్ధములు గదా యని కఠినమైన, నిరుపయోగమైన మార్గములను అనుసరింప లేదు. అటులని వ్యాకరణమును

---

41. "Hindu Grammarians, like those of China, neglect the colloquial dialect, which they suppose is already known to the student, and teach only the poetical peculiarities. They are willing to aid our studies, either in Telugu poetry or in Sanscrit: they are reluctant to teach us the language of common business."

(A Grammar of the Telugu Language By C. P. Brown. 2nd Edition 1857. preface page—II).

42. "Our earliest English grammars were arranged on the Latin system; and the oldest grammatical treatises on Telugu were constructed on the Sanscrit plan, though the two languages are radically different. The native grammarians of the present day are fond of the expression that "Sanscrit is the mother"; but this does not allude to its origin; it merely denotes dependance, because we cannot speak Telugu without using Sanscrit words." (Ibidem; page—VI).

పేలవముగ చేయలేదు. అంతకు పూర్వము సర్వత్ర వ్యాపించియున్న "భాషా భేషజము"ను మాత్రము తొలగించెను.[43]

ఇంక, అతని వ్యాకరణ రచనాపద్ధతిని కొంత పరిశీలింపవలసి యున్నది. ఈ వ్యాకరణము పండ్రెండు భాగములుగ విభజింపబడినది. ఇందులో 'మొదటి పది భాగములలో వ్యాకరణభాగ మంతయు పూర్తియగును. పదునొకండవ భాగము ఛందస్సునకు సంబంధించినది. పండ్రెండవ భాగము 'ద్రుతప్రకృతికములు, కళలు' మొదలగువానికి సంబంధించినది. ఈ భాగములకు వెనుక అనుబంధముగ "లెక్కలకు సంబంధించిన మానములు" మొదలగునవి ఈయబడినవి. "ద్రుత ప్రకృతికములు, కళలు" మొదలగునవి గ్రంథముయొక్క చివరి భాగమందుంచుటకు ముఖ్య కారణముగా ఈ క్రింది వాక్యములను — పాశ్చాత్యులకు పాఠముచెప్పు "తెలుగు మున్షీ"ల ఉపయోగార్థము—బ్రౌనుదొర తన వ్యాకరణములో వ్రాసెను. ఉపాధ్యాయులు, ప్రారంభకులైన విద్యార్థులకు అనావశ్యకములగు విషయములను, వర్ణసమామ్నాయము తరువాతనే మొదలుపెట్టిన, వారిచే ఈ క్రింది వాక్యములను, విద్యార్థులు చదివింపవలెననియు, వ్రాసెను.[44]

"ఇంగిలీషువారు ఆంధ్రము చదవ నారంభించేటప్పుడు కేవలం సంస్కార దూరులై వున్నారు గనుక శబ్దపరిచ్ఛేదం, క్రియాపరిచ్ఛేదం, మాత్రము తొలుత నేర్చుకోవలసినదే గాని కళ——ద్రుతం—సంధి—సరళాదేశం—తద్భవం—తత్సమం—దేశ్యం — యిత్యాది ప్రమేయములను గురించి ప్రస్తుతం తలపెట్ట పనేలేదు—యీ హేతువువల్లనే యీ ప్రమేయములు యీ వ్యాకరణములో ఆదిభాగములో వ్రాయక అంత్యభాగములో వ్రాయడమైనది. పైగా ఆరంభములో పద్యాలు చదవడము అన్నివిధాలా నిష్ఫలము గనక తొలుత అజీ౯లు—జాబులు—వాజ్యాలములు — గాక మరి యేదిన్ని చదవ నగత్యము లేదు."

---

43. "Hitherto every path was over grown with gay weeds of pedantry which I have cleared away." (Ibidem; page—VI).
44. "The ordinary teachers are apt to speak to student on some learned subjects which are ill suited to beginners. The tutor should on such occasions be desired to read the following caution." (Ibidem. Book First; page—32.)

ఈ ఇంగ్లీషు వాక్యముల క్రింద పైని ఉదహరింపబడిన తెలుగు వాక్యములు గలవు.

బ్రౌనుదొర అనేక పాశ్చాత్యభాషలలో పండితుడు గనుక, వీలున్నప్పుడెల్ల తెలుగు భాషను, తెలుగు పలుకుబడిని ఆయా భాషలతో పోల్చి వ్రాయుచు వచ్చెను. ముఖ్యముగా తెలుగును "ఇటాలియన్" భాషతో చాలసార్లు పోల్చెను. ఈ పోలిక కేవలము భాషయొక్క మాధుర్యము విషయముననే గాక, పదముల కూర్పు విషయమునను కలదని నిరూపించెను.[46]

క్రియయొక్క పురుషలను గూర్చి చెప్పుచు; సాధారణముగా ఇంగ్లీషువారు చెప్పెడి — ఫస్ట్‌పర్సన్ అనగా ప్రథమ పురుష, అని అనుకొను దోషమునుగూర్చి వ్రాసెను[47]. ఈ దోషము, ఇంగ్లీషు చదువుకొన్న మనవారిలోకూడ తరుచుగ కన్పట్టు చుండునుగదా! ఇది స్వల్పవిషయమని వ్రాయుట మానలేదు.

ఈ వ్యాకరణములో 'నామవాచకము' లను గూర్చి చెప్పు భాగమును చదువుట, 'నవల' లోని భాగమును చదువుటవలె నుండును. మన ఇంటిపేరులు, మొదలగువాటిని గూర్చిన విషయ మెంతయో గలదు. అన్నింటికంటె ముఖ్య మైనది — పాశ్చాత్య నామములకును, భారతీయనామములకును గల పోలికలు, తేడాలు మొదలగువాటిని చర్చించు భాగము. మనలో క్షత్రియస్త్రీలు మొదలగువారు, 'అమ్మ' అని పేరున కుంచుకొనుటకు బదులుగా 'అయ్య' అని పేరు చివర ఉంచు కొనుట తెలిసినవిషయమేగదా! దీనిని గురించి వ్రాయుచు బ్రౌనుదొర స్కాట్లండు దేశములో గొప్పయింటి స్త్రీలకు 'సర్' (Sir) అని వాడుట కలదని ఉదాహరణ చూపెను.[48]

---

46. "The Telugus are a people quite as highly civilized as any in Europe: occasionally their modes of speech resemble those of Italy. Thus instead of 'Sir you told me to do so' the phrase is ఇది చేయుమని దొరగారు శెలవు యిచ్చినారు." (Ibidem; page—165.)

47. "When we converse with a native who knows Sanscrit but not English we must remember that I, we, are called ఉత్తమపురుష; Thou, you, are called మధ్యమ పురుష; and He, she, it, they, are called ప్రథమ పురుష the first person." (Ibidem; page—83.)

48. "But Telugu ladies of rank use the masculine affix; and sign their names as సీతయ్య or రంగయ్య; instead of సీతమ్మ or రంగమ్మ."
"Thus Mariamur pro rege nostro Maria Theresa. The Highland Scotch use the word 'Sir' respectfully to ladies."
(Ibidem. page—212.)

ఈ వ్యాకరణములో పదునొకండవ భాగము ఛందస్సునుగూర్చి చెప్పునదని ముందు వ్రాసితిని. ఈ భాగముకూడ, బ్రౌనుదొరయొక్క పాండిత్యమునకు నికషో పలము. ఇందు తెలుగు ఛందస్సునకు కావలసిన సమస్త విషయములు ఆంగ్ల భాషలో ఉదాహరణములతో గూడ ఈయబడినవి. అటులని మారుమూల సూత్ర ములుకూడ ఇందున్నవని తలంపరాదు. అట్లిచ్చుట బ్రౌనుదొరయొక్క సిద్ధాంతము నకే భిన్నముగదా! మొట్టమొదట ఛందశ్శాస్త్రము నేర్చుకొనుటకు బ్రౌనుదొర సుముఖుడు కాడట! కాని, దానివలన ఇతరులకు అర్థమగునట్లు సరియైన తావులలో ఆపి చదువగలుగుట వచ్చునని విని, దానిని నేర్చుకొనెనట[49].

పద్యములు చదువుటయందు కూడ తెలుగువారికిని, ఇటలీ దేశస్థులకును పోలిక కలదట! బిగ్గరగా, నొక్కి చదువుటయందు ఈ యిరువురకు పోలిక కలదట[50]! ఇన్ని పోలికలుండుటచేతనే గాబోలు తెలుగునకు తూర్పు దేశములలోని ఇటలీభాష లేక 'భారత దేశములోని ఇటలీభాష'[51] అని పేరువచ్చినది.

ఈ భాగములో లాటిన్, గ్రీక్ భాషల ఛందస్సులతో, తెలుగు ఛందస్సు లను పోల్చి చూపుచు తన పాండిత్యమును ప్రదర్శించినాడు. లాటిన్, గ్రీక్ భాషలతో సంబంధముగల ఏ పాశ్చాత్యుడైనను, దీనివలన తెలుగు ఛందస్సును సులభముగ నేర్చుకొనగలడు. మనకు దీనివలన పాశ్చాత్య ఛందస్సుల తత్త్వము కొంత బోధపడును. ఈ విధముగా నిది. 'ఏకక్రియాద్వ్యర్థికరీ'.

---

49. "I acknowledge that I was reluctant to study the art, and was persuaded to do so only because I was shewn its utility in understanding the proper stops; and in reading so as to be intelligible to others." (Ibidem. page—293.)

50. "It is the Custom to read verse in a loud tone with strong intonation: and regardless of the subject: for everything is read alike. This is also the custom in Italy."
(Ibidem. page—295.)

51. "Telugu has been called the Italian of India."
(Ibidem. preface; page—V.)

విసర్గగణములను జ్ఞాపకముంచుకొనుటకై, అతని ప్రతిగణమునకు ఎదుట ఒక సంస్కృత శబ్దమును, ఒక లాటిన్ పదమును ఉంచి ఒక పట్టిక సిద్ధము చేసెను. ఆ పట్టికను — కుతూహలమువలన — యథాతథముగ నిచ్చుచున్నాను[52]

Sanscrit Name and Marks	Memorial words		Latin Marks	and Name
M ∪ ∪ ∪	మంత్రాణాం	Maecenas	— — —	Molossus.
Y I ∪ ∪	యతిస్తే	Ymetto	∪ — —	Bacchic.
R ∪ I ∪	రక్షయా	Reddidi	— ∪ —	Cretic.
S I I ∪	స్వ ర స్వాం	Similes	∪ ∪ —	Anapoest
T ∪ ∪ I	తంపశ్య	Tentare	— — ∪	Antibacchic.
J I ∪ I	జ జా ప	Juvabit	∪ — ∪	Amphibrach
B ∪ I I	భ క్త ప	Bucula	— ∪ ∪	Dactyl.
N I I I	న ను హి	Nivea	∪ ∪ ∪	Tribrach.

ఇందు గణములోని మొదటి అక్షరము వచ్చునట్లును, గణలక్షణము సరిపోవునట్లుగను; సంస్కృతము లాటిన్ భాషలలో నుండి మాటలు లక్ష్యములుగ కూర్పబడినవి.

ఉత్పలమాల, చంపకమాల, శార్దూలవిక్రీడితము, మత్తేభవిక్రీడితములకు లక్షణములను లక్ష్యములను చూపెను. కందపద్యమునకు లక్ష్యలక్షణ సమన్వయము చేసి చూపి, అది సంస్కృతములోని 'ఆర్య' భేదములలో నొకటి[53] యనియు, మధురమైనదనియు వ్రాసి, 'ఆర్య' కు లక్ష్యముగా, 'ఆంధ్రశబ్ద చింతామణి' లోని, "స్వస్థాన వేషభాషాభి మతాస్సంతో రసప్రలుబ్ధధియః" అను శ్లోకమును ఇచ్చెను.

---

52. "To facilitate recollection, I have in the following table placed opposite each Ganam a Sanscrit and a Latin word containing the requisite syllables and beginning with the letter that denotes the foot." (Ibidem page—296.)

53. "The Canda verse is a variety of the Sanscrit Arya a very melodious metre constantly used in poems and plays; it is the metre, *employed by Nannaya Bhatta in his* Chintamani......"
(Ibidem. page— 304.)

ఇంతేకాక, హొరేస్ (Horace) అను పాశ్చాత్యకవి రచించిన మధురకావ్యము లలో, 'ఆర్య' యొక్క భేదములలో నొకటి ఉపయోగింపబడినదని లక్ష్యమును చూపెను[54].

యతిప్రాసలను గురించి వ్రాయుచు ఇట్టివి ప్రాచీనాంగ్లకవుల రచనలో కల వనియు, గోథిక్ (Gothic) భాషలలో కనబడుననియు వ్రాసెను. ఇంగ్లీషుకవులు, రచనలకు శబ్దసౌందర్యము వచ్చుటకై ఇవి అచ్చటచ్చట వాడుట కలదనియు వ్రాసి, ఉదాహరణ లిచ్చెను[55]. తెలుగు 'యతి' వంటిది, స్పెయిను భాషలో కలదని కూడ వ్రాసెను.

లయగ్రాహి, లయవిభాతి, రగడ, దండకము, తరువోజ, ఉత్సాహ, అక్కర మొదలగువాని కన్నింటికి లక్ష్యలక్షణములను చూపెను. సామాన్యముగా, తెలుగులో లక్ష్యలక్షణము లిచ్చుటతో తృప్తిపడక, పాశ్చాత్య భాషలలో వీటికి పోలికలుగల ఛందములున్నచో వాటిని కూడ చూపెను. బ్రౌనుదొర యొక్క రచన లోని వైశిష్ట్యమిదియే.

ఇంత శ్రమపడి తన వ్యాకరణమును పాండిత్య స్ఫోరకముగ బ్రౌనుదొర రచించెను. ఈ వ్యాకరణము వచ్చినవెంటనే 'కాంబెల్' మొదలగువారి వ్యాకరణ ములు వెనుకబడిన వనుటలో ఆశ్చర్యమేమియులేదు. ఈ వ్యాకరణముయొక్క మొదటి ముద్రణము 1840 లో జరిగినదని తెలిసికొంటిమి. దీని రెండవ ముద్రణము బ్రౌనుదొర భారతదేశమును విడిచి (1855) పోయిన తరువాత జరిగినది. 1857 లో

---

54. "It will be perceived that the Arya in one of its varieties is the harmonious rhythm used by Horace."
(Ibidem. page—305.)

55. "Such rhymes were used in Saxon and our oldest English poet Spenser says:" (FQ 1. XII. 23.)

"The blazing brightness of her beauty's beam"—

"Such alliteration is used in Icelandic and indeed throughout the Gothic Languages."

"Gray uses it, 'Ruin seize thee ruthless king'; and Byron, 'so darkly deeply, beautifully blue.'' The yati "Asonancia is used in Spanish verse". (Ibidem. pages - 314 -315).

అచ్చయిన దీనికి 'పీఠిక' వ్రాయుచు ఈ ముద్రణము జరుగుచుండగనే, తాను అనారోగ్యమువలన భారతదేశమును వదలిపోవలసి వచ్చెననియు, అందువలన వ్యాకరణముయొక్క చివరిభాగములో కొన్ని పొరపాట్లుండ వచ్చుననియు, కాని అవి విద్యార్థియొక్క 'చదువు' నకు అంతరాయము కలిగించునవి కావనియు వ్రాసెను[56].

తన వ్యాకరణము తరువాత, ముఖ్యముగా తెలుగులో బయలుదేరిన వ్యాకరణములను గూర్చి వ్రాయుచు — ఆ వ్యాకరణములు చిన్నవి, సులభములు అని చెప్పుకొన్నను; విషయ బాహుళ్యమును విడిచి సౌలభ్యమును సంపాదించినవనియు; ఆ పద్ధతి, భూగోళ శాస్త్రజ్ఞుడు, పట్టణములను, నదులను, సరిహద్దులను విడిచిపెట్టి, తన పటమునకు సౌలభ్యము సంపాదించినట్లున్న దనియు — నిశితముగ విమర్శించెను[57].

ఇంత మహత్తరమైన కృషిచేసినాడు గనుకనే, ఆర్డెన్ (A. H. Arden) తన తెలుగు వ్యాకరణము యొక్క పీఠికలో; తెలుగు చదువుకొను ప్రతి విద్యార్థియు బ్రౌనుదొరకు ప్రత్యేకముగ కృతజ్ఞుడై యుండవలెనని వ్రాసి, ఆతనియందు తనకు గల గౌరవభావమును వ్యక్తీకరించెను[58].

56. '"Failing health having obliged me to return to England while this work was in the press, the latter pages contain some errors; but there are none which will impede the progress of the student." (Ibidem. preface ; page - VI.)

57. "In the later years some grammars of the language, chiefly written in Telugu have appeared, professing to be shorter and more simple than mine; but they obtain simplicity by sacrificing knowledge of detail, as a geographer might simplify his maps by omitting towns, rivers and boundaries of countries."

(From 'Some Account of Literary life of C. P. Brown).

58. "The student of Telugu must ever feel specially grateful to Mr. C. P. Brown by whose efforts so much has been done to bring the language into its present position, and to render accessible to Europeans."

(A Progressive Grammar of the Telugu Language By A. H Arden. 1873. preface ; page - III).

నిఘంటు నిర్మాణము

బ్రౌనుదొర రచనలలో ఆంధ్ర పండితలోకమును విశేషముగ ఆకర్షించినవి ఆతని నిఘంటువులు. ఆతనికి నైఘంటికునిగ వచ్చినంత పేరు ఇంక దేనివలనను రాలేదు. ఆతడు వ్రాసిన వాచకములు, వ్యాకరణము ఆంధ్ర పండితలోకమున అంత ప్రశస్తి సంపాదింపలేదు. అవి, ఆంధ్రభాష నభ్యసింపగోరు పాశ్చాత్యులకును, ఆంగ్లము నభ్యసింపగోరు దేశీయులకును ఉపయోగపడుటకై వ్రాసినవే గాని, ఆంధ్ర పండితుల కొరకుగాదు. ఈ గ్రంథములకు నిఘంటువులకు వచ్చినంత పేరు రాకుండుట కిదియే ముఖ్యకారణము.

ఈతని నిఘంటువులు పండిత పామర రంజకములు. అకారాదిగా తెలుగునకు నిఘంటువును కూర్చుటలో ఆతడు మొదటివాడు కాకపోయినను, ఆతని నిఘంటువులు నాటికి నేటికి కూడా వైశిష్ట్యమును కలిగియున్నవే. కొన్ని విషయములలో మార్గదర్శకములే. అవి వ్యావహారిక భాషావాదులకు, గ్రాంథిక భాషావాదులకును గూడ కావలసినవే. బ్రౌనుదొర నిఘంటువులకు ముందే సుప్రసిద్ధముగనున్న నిఘంటువు, 1821 లో "కాంబెల్" (Campbell) దొర ప్రచురించినది. అక్షర క్రమముగ నున్న నిఘంటువులలో ఇది ప్రథమ నిఘంటువని జయంతి రామయ్య పంతులుగారి అభిప్రాయము [1].

బ్రౌనుదొర నిఘంటువులకన్న ముందే యున్న నిఘంటువులలో, జె. సి. మారిస్ (J. C. Morris) దొర కూర్చిన దొకటి. దీనిని కాలేజీ బోర్డువారు 1835 - 1839 సంవత్సరముల నడుమ ప్రచురించిరి. ఇది ఉత్తమశ్రేణికి చెందినదైనను, బ్రౌనుదొర దీని నెందులకో పేర్కొనలేదు. బ్రౌనుదొరకు ముఖ్యముగా సాయపడిన నిఘంటువులు రెండట. మొదటిది "కాంబెల్‌దొర" నిఘంటువు.

---

1. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక—పరీధావి; మార్గశీర్షము.

హెచ్. హెచ్. విల్సన్" (Wilson) దొర ప్రకటించిన సంస్కృత నిఘంటువు. నిఘంటు నిర్మాణవిషయమున రెండవది బాగుగ తోడ్పడినదట.

బ్రౌనుదొర పేర్కొనిన తెలుగు నిఘంటువులలో ముఖ్యమైనది, మచిలీపట్టణమునకు చెందిన మామిడి వెంకయ్య యొక్క ఆంధ్ర దీపిక. ఇది 1816 లో పూర్తిచేయబడినదట. 1848 లో మద్రాసులో ఒక ముద్రణము జరిగినది. తెలుగు కావ్యములలో ఉపయోగింపబడిన పదములు మాత్రమే ఇందు కలవనియు, వ్యావహారిక భాష జోలికి ఇది పోలేదనియు బ్రౌనుదొర వ్రాసెను [2].

ఆంధ్ర భాషార్ణవము, మరియు దానివంటివే పద్యములలో నున్న ఐదు నిఘంటువులను, అకారాదిగా కూర్చి, బ్రౌనుదొర ఉపయోగించుకొనెను. కాని ఈ నిఘంటువులలోని పదజాలమునందు క్రియల కంత ప్రాముఖ్యము లేదనియు, క్రియ లే ఏ భాషకైనను ప్రాణమువంటివనియు బ్రౌనుదొర అభిప్రాయముపడెను [3]. ఇవికాక, ఆంధ్రభాషా భూషణము [4], ఆంధ్రనామ సంగ్రహము [5], కర్కంబాడి

---

2. "The Dipica, ఆంధ్రదీపిక, A Dictionary of Telugu explained in Telugu written by మామిడి వెంకయ్య at Masulipatam. It was completed in the year 1816. A duodecimo edition of this book was printed at Madras in 1848 : but is far from faithful. The Dipica gives a mere selection of the words used in Telugu poetry. The ordinary Telugu of common life is but slightly noticed." (C. P. Brown's Telugu-English Dictionary ; Page VIII ; 1852 Edition.)

3. "The Andhra Bhash Arnavam, a vocabulary of synonymes, in verse. This and five more similar works have been rearranged alphabetically at my desire. All the native vocabularies are deficient in verbs whereas verbs are the most delicate and peculiar parts of the language." (Ibidem ; Page VII)

4. "Andhra Bhasha Bhushanam ఆంధ్రభాషాభూషణము a vocabulary of Synonymes, in verse." (Ibidem : Page VII)

5. "A vocabulary written in verse." (Ibidem ; Page VII)

నిఘంటువు [6], ఒరంగల్లు పదజాలము [7] — ఆతనికి బాగుగ ఉపయోగించినవి. ఈ కర్కంబాడి నిఘంటువు అనేకములగు నిఘంటువుల చేరికవలన ఏర్పడినది. దీనియందు; ఆంధ్రనామ సంగ్రహము, ఆంధ్రనామ శేషము, వేంకటేశ నిఘంటువు, సాంబ నిఘంటువు, విష్ణు ఆంధ్రము [8] మొదలగువానిలో గల పదజాలమంతయు కలదట. దీనిని బ్రౌనుదొరయే సిద్ధముచేయించెను. ఇంక, ఒరంగల్లు పదజాలము (ఒరంగల్లు దేశీయ తెలుగులు) అనునది మామిడి వెంకన్న యొక్క ఆంధ్ర దీపికకు పరిశిష్ట భాగము కావచ్చుననియు, దాని కర్త పేరు తెలియుట లేదు గాని, వెంకన్నయే దానినికూడ చేసియుండవచ్చుననియు బ్రౌనుదొర వ్రాసెను.

ఇవిగాక కన్నడ,[9] తమిళ,[10] వంగ,[11] సంస్కృత[12] భాషల నిఘంటువులను గూడ పరీక్షించి, తనకు పనికివచ్చు నంతవరకు బ్రౌనుదొర వానినిగూడ వినియోగించుకొనెను. వృక్షశాస్త్రము మొదలగు శాస్త్రములకు సంబంధించిన పదముల అర్థములను వ్రాయుటకు, ఆయా శాస్త్రములకు సంబంధించిన ఆంగ్ల, సంస్కృత నిఘంటువులను పరిశీలించెను. ఉదాహరణముగ మనము "క్వాథ శాస్త్రము"[13] అను

---

6. "The కర్కంబాడి నిఘంటు an alphabetical glossary, framed at my desire: it contains all the words found in the ఆంధ్రనామసంగ్రహం, in the ఆంధ్రనామశేషము, in the వెంకటేశ నిఘంటు and in the సాంబ నిఘంటు." (Ibidem; Page X)

7. "The ఒరంగల్లు Orangallu Glossary: this is alphabetically arranged, and is a supplement to Mamidi Vencanna's Andhra Dipica: it is anonymous: and probably is the work of the same author. The only title is దేశీయ తెలుగులు, that is, local words, or dialects. But it explains many expressions used in the leading poems." (Ibidem; Page XI)

8. "Vishnu Andhram. A glossary' included in the Karkambadi Nighant": (Ibidem; Page XIV)

9. "Kannadi English Dictionary by Reeve. (Ibidem; Page X)

10. Rottler's Dictionary, Tamil and English. (Ibidem; Page XII)

11. Haughton's Bengali and English Dictionary (Ibidem. Page IX)

12. శబ్దకల్పద్రుమ by Radha Kanta Deva (వంగలిపి) (Ibidem, Page XII)

13. "The క్వాథశాస్త్రం A Botanical Vocabulary in Sanscrit with Telugu synonymes." (Ibidem, Page XIII)

వృక్షశాస్త్ర సంబంధమైన పదములుగల "పదజాలము"ను గ్రహింపవచ్చును. ఇట్టి శాస్త్రములకు సంబంధించిన పదములు, దేశీయ పండితులలో కూడ కొందరికి తెలియవని బ్రౌనుదొర వ్రాసెను.[14] నిఘంటువు సాధ్యమైనంతవరకు సంపూర్ణముగా నుండవలెనను ఆతని పట్టుదలయే ఈ కృషికి మూలము.

ఈ విధముగ వివిధ భాషల నిఘంటువులనుండి, శాస్త్రములనుండి, అంతకు పూర్వమున్న ఆంధ్రభాషా నిఘంటువులనుండి పదములను కృతజ్ఞతతో గ్రహించుటయేగాక, తాను స్వయముగ మహాపండితుల సాయముతో తెలుగులోని ఉద్గ్రంథములను చదివి, వానిలోని వివిధ పదముల నన్నింటిని ఎత్తి వ్రాసికొని, తన నిఘంటు నిర్మాణమునకు సామగ్రిని కూర్చుకొనెను. ఈ సందర్భమున వ్రాయుచు, విశేషముగ పరిశ్రమ జరుగని భాషకు నిఘంటువును నిర్మించునపుడు, సులభముగ తప్పుదారి త్రొక్కుట జరుగునని వ్రాసెను.[15] ఇట, బ్రౌను దొరకు 1826 లో భారతము చదువుచున్నప్పుడు కల్గిన ఒక అనుభవమును గూర్చి తెల్పుట అప్రస్తుతము కాదు. ఆతనికి భారతము చదువుటయందు తోడ్పడిన విద్వాంసుడు, కష్టమైన పదములకు వ్యవహారికాంధ్రమందుగాని, సంస్కృతములోగాని, హిందీలోగాని అర్థము చెప్పెడివాడట.[16] ఆ పదమునకు ఆ యర్థము బ్రౌనుదొర వ్రాసికొనెడివాడు. ఆ పదమే గ్రంథమందు మరల రాగా, ఆ పండితుడు దానికి సందర్భానుసారముగా అర్థము చెప్పుచు వచ్చెడివాడట. కొంతసేపటికి, ఒకే పదమునకు పరస్పర విరోధముగల అర్థములురాగా, బ్రౌనుదొర ఆతనిని "ఏమిటీ వింత?" అని ప్రశ్నించెనట; అందులకా పండితుడు, "అయ్యా, మీ రిలా నేను చెప్పినదంతా వ్రాసుకొంటూ, చివరికి నన్నిలా నిలదీసి అడుగుతే నేనేమి చేస్తాను. ఒకవేళ మీ రడిగిన మాటకు నాకు అప్పు డర్థం తెలియకపోవచ్చు. లేదా సమానార్థక పదం ఏదీ అప్పటి కప్పుడు తట్టకపోవచ్చు." అన్నాడట; అప్పుడు బ్రౌనుదొర నవ్వి, "మరి, మీ రిలా నన్ను

14. "Some Telugu words which I have copied from the glossaries marked ABA, (ఆంధ్రభాషార్ణవము) or Kark: (కర్కాంబాడి) or Q (శ్వాత శాస్త్రం) are unknown to learned natives." (Ibidem, Page XIII)

15. " He who writes a Dictionary of an unexplored language is often misled."

16 " My learned assistant gave the meaning in colloquial Telugu, or Sanscrit or Hindi."

తప్పుదారి తొక్కించడం భావ్యమా" అన్నాడట. కాని, ఈ క్రింది వాక్యము—ఆ పండితుని గురించియే బ్రౌనుదొర అన్నది—ఆతని యొక్క సహృదయతకు తార్కాణము. " The pandit was a sound scholar but not accustomed to construing. "

ఈ కార్యమున తనకు సాయముచేసిన పండితులను గురించి బ్రౌనుదొర "వారికి సంస్కృత వ్యాకరణము పరిచితము. కాని, వారి మాతృభాషకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానము చెప్పుటకు వారి కంత సంసిద్ధతలేదు," అని వ్రాసెను.[17] ఈ దురవస్థకు కారణము, "సంస్కృతంవస్తే, తెలుగు వచ్చినట్టే." అను దురభిప్రాయము పండితులలో, కొందరి యందు ప్రబలి యుండుటయే। ఈ అభిప్రాయము ప్రబలుటకు ముఖ్యకారణము, తెలుగు తత్సమపదబహుళ మగుటకా వచ్చును.

అనేకములగు వ్యయప్రయాసలకోర్చి, బ్రౌనుదొర తన నిఘంటువులను సిద్ధముచేసెను. ఇంగ్లీషు—తెలుగు నిఘంటువునకు సంబంధించిన ప్రణాళిక 1832 లోనే సిద్ధమయినను, అచ్చు వేయుట ప్రారంభించు నప్పటికి, అంతయు మరల వ్రాయవలసి వచ్చెనట[18]. 'షేక్స్పియరు' మొదలైన ఆంగ్ల ఉద్గ్రంథములను క్షుణ్ణముగ అంతకు పూర్వమే చదివి యుండుటచే, తానా పనికి సిద్ధముగనే యుంటి నని ఆతడు వ్రాసెను.[19] తనతోటి పనివారుకూడ, తనకు ఆంగ్ల సాహిత్యము నందున్న పాండిత్యమునకు మెచ్చుకొని, తనకు "బైబులు", "షేక్స్పియరు", "మిల్టను"లు; నోటికి వచ్చినట్లున్నదని పలికెడివారని కూడ బ్రౌనుదొర వ్రాసెను.[20] ఈ ఇంగ్లీషు—తెలుగు నిఘంటువును కూర్పుటలో ఆతని ముఖ్యోద్దేశము, ఆంగ్ల

17. " These instructors were familiar with Sanscrit Grammar, but were less ready to solve questions as to the syntax of their mother-tongue. "

18. " ...Completed the rough sketch of the English - Telugu Dictionary in 1832...This seemed to be ready, yet in printing it I caused the whole to be rewritten... "

19. " I had been prepared by my previous study of Shakespeare and other English Classics. "

20. " My fellow labourers the Brahmans, remarked that I seemed to have the Bible, Shakespeare, and Milton by heart. "

సాహిత్యము మనవారికి అందుబాటులోనికి రావలెననునది.[21] ఇట్టి సదుద్దేశముతో శ్రమించి, ఉద్దేశ సాఫల్యమును పొందెను.

ఈ ఇంగ్లీషు - తెలుగు నిఘంటువు ప్రథమ ముద్రణము, ఫిబ్రవరి 1845 లో ప్రారంభింపబడి మార్చి 1845 లో పూర్తి[22] అయినదట ; దీని ముఖ పత్రము లిట్లున్నవి.[23]

[పుట I]

బ్రౌణ్య ఇంగ్లీషు నిఘంటు

ENGLISH - TELUGU

DICTIONARY

MADRAS

Printed at the Christian Knowledge Society's Press,

Church Street, Vepery.

1853

[పుట II]

WORKS PUBLISHED BY

MR. BROWN.[24]

---

21. " This work may render English literature accessible to all the Hindus who fill the Indian Peninsula." (తెనుగువారికి పర్యాయ పదముగ 'హిందు' పదమును బ్రౌనుదొర చాలచోట్ల వాడెను.)

22. " I began printing it in Feb. 1845 and it was completed and published (one Volume. Royal Octavo, in 1300 pages) in March 1853".

23. బ్రౌనుదొర ప్రచురించిన గ్రంథములను (అవి అన్ని గ్రంథాలయములలోను లభింపవు) చాలమందికి చూచుటకు అవకాశము లేదు గనుక, ముఖపత్రరచనయైనను, ఇట్లున్న దని అనుకొనుటకు వీలుగా, చూపుటయైనది.

24. పై శీర్షిక క్రింద ఒక పుస్తకముల పట్టిక ఈయబడినది. వీనిలో కొన్ని, అతడు ప్రచురించినవి. కొన్ని ప్రచురింపనున్నవి.

[పుట III]

A DICTIONARY,

ENGLISH AND TELUGU

Explaining
The English Idioms And Phrases
In Telugu,
With the Pronunciation of
English Words.
Prepared By
CHARLES PHILIP BROWN,
of The Madras Civil Service,
Telugu Translator To Government,
Senior Member of the College Board, Etc.

MADRAS:
Printed At The Christian Knowledge Society's Press,
Church Street, Vepery.
1852

ఈ నిఘంటువు బ్రౌనుదొర యొక్క తక్కిన నిఘంటువులవలెనే విశేష ప్రఖ్యాతిని ఆర్జించినది. దీని సాయముతో ఎందరో—బ్రౌనుదొర ఆశించినటుల—ఆంగ్లభాష నభ్యసించి ఆ సాహిత్యమును చవిజూచి యుందురు. దీని ఉపయోగము కాని, విశిష్టతకాని నేటికిని తగ్గిపోలేదు. వ్యావహారిక భాష ప్రాబల్యమును పొందిన ఈ దినములలో, వ్యావహారిక భాషాపదములు విశేషముగనున్న బ్రౌను దొర నిఘంటువులు, మన కింకను మిక్కిలి ఉపయోగకారులు, ఉపాదేయములు.

ఈ నిఘంటువు యొక్క ద్వితీయ ముద్రణము 1895 లో జరిగినది. బ్రౌను దొర కీర్తిశేషుడైన (1884) తరువాత పదునొకండవ సంవత్సరమున ముద్రింపబడిన దీనిని, ప్రెసిడెన్సీ కాలేజీలో ఇంగ్లీషునకు అసిస్టెంటు ప్రొఫెసరయిన ఎమ్. వెంకటరత్నం, బి. ఏ; గారు సంస్కరించి, విపులీకరించిరి. దీనియందు "బ్రౌను దొర సాహిత్య జీవితము" (Literary Life) ముద్రింపబడినది. ఈ వ్యాసమును

మిత్రుల ప్రోత్సాహమువలన, తాను ఇండియాను విడిచి (1856 లో) పోవుటకు ముందు, బ్రౌనుదొరయే వ్రాసెనట. కాని, దీనిని ప్రచారమునకై అచ్చువేయలేదు. గనుక, ఈ వ్యాసములోని విషయములు బహిరంగ పరుపక "కాలేజీబోర్డు" వారును జాగరూకత వహించిరి.[25] అతడు చనిపోయిన తరువాత అచ్చువేసిన, ఈ నిఘంటువు ద్వితీయ ముద్రణమున, దీనినికూడ ప్రచురించిరి.

తెలుగు — ఇంగ్లీషు నిఘంటువుకూడ, దాని తోబుట్టునకు ఇంగ్లీషు — తెలుగు నిఘంటువుతో సమానమైన ప్రాముఖ్యముగలదే. దీనిని బ్రౌనుదొర తాను తెలుగు నేర్చుకొనుచున్న దినములలో తనకు సాయమగుటకు సిద్ధము చేసికొనెనట[26]. దీనిని అచ్చువేయవలెనను సూచన 1844 వ సంవత్సర ప్రారంభముననే, వచ్చెనట. ఆ సంవత్సరము మధ్యభాగమున అచ్చుపని ప్రారంభింపబడెను. ఎన్నో మార్పులు, దిద్దుబాట్లుకూడ చేయవలసి వచ్చెనట. నూటికంటె ఎక్కువమంది తెలుగు గ్రంథకర్తలందు ఉదాహరింపబడిరి. ప్రతి ఉదాహరణమును పరిశీలించి, నిర్ణీత స్థానములో ఉంచెనాతడు[27], బ్రౌనుదొర వ్రాయసగాండ్రనుపెట్టి, తన పర్యవేక్షణము క్రింద పనినంత పూర్తిచేసెను. ఉదాహరించిన భాగము లేయే గ్రంథము లందలివియో సరిగా పరీక్షించి, నిఘంటువున నిలిపెను. నిరాధారములగున వేవియు

---

25. "On the eve of leaving India, their late learned colleague was induced by his friends to compile some details of his own literary life. But as this narrative was not Printed for publication, the Board do not deem it proper to make free with its contents"—D. F. Carmichael, Secretary, Board of Examiners' office, March 23rd, 1858. (Preface to a Catalogue Raisonnee of Oriental Manucripts in The Library of The College, 1857; Page XXIII)

26. "The present Dictionary was written to assist myself in learning the Telugu Language." (Telugu - English Dictionary, 1852; Page IV.)

27. "In the begining of 1844 I received a proposal to print my Telugu and English Dictionary. The printing commenced in the middle of the year but I soon found that the work required revision and correction. More than one hundred Telugu authors were quoted, every quotation was to be verified, transcribed and inserted."

నందులేవు. ఇట్టి ఋజుత్వము, నిష్కర్ష లేనిచో పరిశోధకుని పనికి గౌరవముగాని, అతని కృషివలన మిగిలిన పరిశోధకులకు లాభముగాని ఉండదు. అందుచేతనే ఉత్తమ పరిశోధకుడగు బ్రౌనుదొర తన వ్రాతలకు రుజువులను చూపించుచు వచ్చెను[28]. నిఘంటువులో పేజీ ఒక్కంటికి పది మొదలు ఇరువదివరకు తెలుగు కవుల రచనలనుండి యుదాహరణములు కలవనియు, వాని నన్నింటిని తానే స్వయముగ గ్రహించితిననియు, తన యొద్దనున్న పండితులు, వానిని అచ్చునకు సిద్ధము చేసిరనియు ఆతడు వ్రాసెను[29]. దీనిని బట్టియే, ఆతనికి ఆంధ్రభాషలో గల పాండిత్యము, ఆంధ్రసాహిత్యముతో గల పరిచయము స్వయం వ్యక్తమగుచున్నది గదా। ఈ నిఘంటువు ముఖపత్రమునకును, ఇంగ్లీషు — తెలుగు నిఘంటువున కున్న ముఖపత్రమునకును భేదమంతగా లేదు[30].

ఈ రెండు నిఘంటువులును జోడుగా పెరిగినవి. రెండును ఇంచుమించుగ ఒకేసారి అచ్చొత్తింప బడినవి. ఒక నిఘంటువునకై ఎత్తి వ్రాసికొనినవి, కొన్ని ఉదాహరణలు, రెండవదానికిని ఉపయోగించెడివట, ఈ విధముగా రెండింటిని సమకాలీనముగ బ్రౌనుదొర పెంచుచువచ్చెను[31]. వ్రాయసగాండ్రను పెట్టి, కంపోజిటర్లు కూర్చ గలిగినంత వేగముగను తాను వారికి పని చెప్పుచుండెడి వాడట[32].

---

28. "In this, as in my Grammar I have endeavoured to adduce proofs of every statement."

29. "There are from ten to twenty quotations from Telugu authors, in each page. This part of the work was executed by my own pen; my learned and laborious assistants transcribed them for the press, but seldom supplied one from their own reading."

30. A Dictionary, Telugu And English, explaining, The Colloquial Style Used in Business, And the Poetical Dialect, with Explanation in English And in Telugu, 1852. ఇదికాక మిగిలిన భాగమంతయు రెండింటికిని సమానమే.

31. "Some quotations selected for one Dictionary will also fit for the other, and whenever I met with suitable phrases I noted them in each, thus building up both at the same time."

32. "I employed Brahman copyists, and supplied work as fast as the compositors could set it up."

తెలుగు-ఇంగ్లీషు నిఘంటువులో బ్రౌనుదొర చేసిన ముఖ్యమైన మార్పు-హల్లులతో ప్రారంభించు పదములయొక్క స్థానమునకు సంబంధించినది. నేడు మనకున్న అకారాది నిఘంటువులలో.'కచటతప'అను వర్గక్రమమున పదములన్నియు నుండుటయు, ప్రతివర్గమునకు అక్షరక్రమము తప్పకుండుటయు, ప్రతిఅక్షరమునకును గుణితము అచ్చులక్రమమున వచ్చుచుండుటయు, మనకుతెలిసినది. బ్రౌనుదొర నిఘంటువున ఈ క్రమము పాటింపబడలేదు. ఒక వర్గములోని వివిధాక్షరములతో-అనునాసికాక్షరమును విడిచి — ప్రారంభించు పదజాలమునంతయు, అకారాది అచ్చుల క్రమమున ఒకచోటనే ఇచ్చుట; బ్రౌనుదొర చేసిన ముఖ్యమైన మార్పు[33]. ఇట్లు చేయుటవలన, నిఘంటువు నుపయోగించుట సులభమగునని బ్రౌనుదొర ఊహ. 'య ర ల వ' లు వేరువేరుగనే కలవు. మరల 'శ, ష, స' లను కలిపినాడు. ఈ ఏర్పాటువలన — కోత, గోత్రము, ఘోణి — మొదలగు పదములు ఒక దాని తరువాత ఒకటి ఒకే శీర్షిక (కో, ఖో, గో, ఘో) క్రింద వచ్చినవి[34]. అటులనే — జిగి, చిగురు, జిఘాంసుడు — మొదలగు పదములును[35] శాతము, షాడబము, సాతాని మొదలగు పదములును ఇటులనే [37].

ఈ విషయమును పురస్కరించుకొని, బ్రౌనుదొర తన తెలుగు—ఇంగ్లీషు నిఘంటువు 'ఉపోద్ఘాతము'న సుదీర్ఘముగ [illegible] క్రింది అనువాదము. "ముప్పది సంవత్సరముల క్రిందట నేను తెలుగు కావ్యములు చదువుచున్నప్పుడు, [illegible] ప్రారంభించిన పదములు (గోరువంటివి) చాలసారులు రాగా, మా గురువుగారు నన్ను 'ఆంధ్రదీపిక' లో ఆ పదమునకై 'కోరు' క్రింద చూడుమని చెప్పుచుండిరి. 'జ' మొదటి అక్షరముగ (జెలంగు) కల పదములు 'చ' క్రింద కనబడుచుండెడివి.

---

33. కఖగఘ, కాఖాగాఘా, కిఖిగిఘి - మొదలగునవి.
34. Telugu - English Dictionary, 1852 - Page ; 287.
35. Telugu - English Dictionary, 1852 - Page ; 330.
36. Telugu - English Dictionary, 1852 - Page ; 1050.
37. "I have made an improved arrangement of the consecutive initial consonants : uniting such as in Telugu are commutable." (Ibidem, Page IV)
38. తోవ, త్రోవ, దోవ N. S. Way Road, Way or Means. (Ibidem ; Page 465)

'ధ' తో ప్రారంభించు పదములు, వాని చిత్తమువచ్చినట్లు, 'త' తో ప్రారంభించెడివి, దోవ, తోవ[38]. రెండును 'రోడ్డు' నకు పదములే. 'పులి' అనగా పులి గదా! కాని సమాసములతో 'ప' అను అక్షరము 'బ' గా మారి 'బెబ్బులి' అను రూపము వచ్చుచున్నది. 'శ' తో ప్రారంభించు కొన్ని పదములు 'స' తో కూడ వ్రాయవచ్చును గదా. ఈ సంశయమునుండి నన్ను పెద్దలు కూడ విముక్తుని చేయలేదు. నేను వారి నడిగినప్పుడు, "రెండు విధములుగను వ్రాయవచ్చును" అనుచుండిరి. చివరకు, నిఘంటువు రమారమి సగమువరకు పూర్తి అయిన తరువాత, మార్పును అంగీకరించు ప్రథమాక్షరములు గల పదములను కలిపివేసి, మరల నిఘంటువును వ్రాసి, ఈ సంశయమును తొలగించి వేసితిని".

"ఇక్కడ ఒక ఉదాహరణను ఇచ్చెదను. 'దీపిక' లో 'దువాలించు'[39] అను క్రియ ఒకటి కలదు. కొందరు కవులు దీనిని 'త' తో ప్రారంభింపగా, కొందరు 'ధ' తో ప్రారంభించిరి. కనుక, ఈ క్రియ నిఘంటువులో మూడుచోట్ల కనబడవలసి వచ్చును. కాని, ప్రథమాక్షరములను కలుపుటవలన, శ్రమలేకుండ అవి కనబడును. ముందుముందు, వీనిని విడదీసి చూడవలెనని ఎవరైనను అనుకొనినను అది అంత కష్టముకాదు. కాని, అట్లు చేయుటవలన భాషను నేర్చుకొను ప్రారంభకునకు కష్టమగును. తెలుగులో కొంత కృషిచేసినవారి కందరకును, నేను చేసిన మార్పులోని విలువ తెలియగలదు. పూర్వపద్ధతిలో పండితులకే సంశయము కలిగెడిది. ఇప్పుడు మార్గము సుగమమైనది"[40].

ఈ పద్ధతి దేశీయులైన పండితుల ఆదరాభిమానములను అంత చూరగొన్నటులలేదు. బ్రౌనుదొర కాలమునను పండితులందరును ఈ పద్ధతిని ఆదరించినట్లులేదని, ఆతని ఈ క్రింది వాక్యములే తెలియజేయుచున్నవి. "ఈ నిఘంటువు విషయమున నాకు నా పండితుల సమ్మతి ఉన్నది. కాని కొందరు పండితులు (శాస్త్రులు) నా వర్ణక్రమ పద్ధతిని అంగీకరింపలేదు"[41].

---

39. తువాళించుట, ధువాళించుట V. N. To leap, To dance. (Ibidem : Page 462)
40. Ibidem ; Preface ; Page IV.
41. ". . . . In composing this work I have had the approbaticn of many learned assistants. But some (Sastris) scholars have disapproved the spelling here exhibited." (Ibidem ; Page V)

బ్రౌనుదొర తరువాత, నైఘంటికులు ఈ పద్ధతిని అంతగా ఆదరింపలేదు. నిఘంటువులో ఆతడు వ్యావహారిక పదములను — ఉచ్ఛరించెడి రీతిగానే — చేర్చుట, పండితులకు నచ్చినట్లులేదు. తరువాతి నైఘంటికులలో బ్రౌనుదొరను తీవ్రముగ విమర్శించిన వాడు శ్రీ శంకరనారాయణ. ఆతడు తన ఇంగ్లీషు — తెలుగు నిఘంటువులో,[42] "on the contrasts between English and the Indian vernaculars and a common Alphabet for the different languages of India" అను శీర్షిక క్రింద వ్రాయుచు ; బ్రౌనుదొరకు తెలుగు సంధి సూత్రములు బాగుగా తెలియవు అనుట మొదలుకొని, ఆతడు వ్యావహారిక పదములకు తన నిఘంటువులో స్థానమిచ్చి, తెలుగును పాడుచేసినా దన్నంతవరకు ; విమర్శించెను. ఇటుల విమర్శించినను, బ్రౌనుదొర నిఘంటువులను ఉపయోగించుకొను విషయములో శ్రీ శంకరనారాయణ వెనుకాడినట్లులేదు. ఈ తీవ్ర విమర్శకు కారణము, బ్రౌనుదొర వ్యావహారిక భాషకు తన నిఘంటువున అతి ప్రముఖ స్థానమిచ్చుటయే కావచ్చును. శ్రీ శంకరనారాయణకు కోపకారణమైన వ్యావహారిక పదములలో కొన్ని ఈ క్రింద నిచ్చుచున్నాను — అరవయ్యో (Sixtieth) ఆంధ్రుణ్ని, వొప్పుకోవడము, పధ్నాలుగు, అదీ నేను.

ఏది ఎట్లున్నను, తన నిఘంటువు పండిత పామర జనోపయోగము కలదిగా నుండవలెనని ఆత దాశించెను గాని వేరుకాదు. కేవలము ఛాందసులైన పండితుల మెప్పు పొందవలెనని ఆత డెన్నడును కృషిచేయలేదు. అతడు విదేశస్థుడగుట ఇట్టి సందర్భములలో అతనికి ఉపకారకమయ్యెను. దేశీయ పండితులలో కొందరను పట్టి బంధించి బాధించు సంప్రదాయ శృంఖలములు ఆతని నంటలేదు. కనుకనే ఆతడు పామరులను, వారి భాషను ఈసడించలేదు. విశాలదృష్టిగల విజ్ఞాని గనుక పండితుల ప్రతిభను గుర్తించి, వారి నెన్నడును తూలనాడలేదు. ఈ తటస్థదృష్టి

---

42. An English-Telugu Dictionary By P. Sankaranarayana Published by V. Ramaswamy Sastrulu & Sons, 1928. ఈ ముద్రణమునకు డాక్టరు. జి. వి. సీతాపతిగారు సంపాదకులు. సంపాదకులు Preface లో "This edition of Sankaranarayana's English-Telugu Dictionar is the first edition published after the lamented death of th author ....." అని వ్రాసిరి. దీనియందు; శ్రీశంకరనారాయణ మూలగ్రంథమునుండి, పై శీర్షికగల వ్యాసమును తీసి పునర్ముద్రించిరి.

ఆతనికి కలుగుటకును ; దానిని నిలుపుకొౕన గలుగుటకును, ఆతడు విదేశస్థుడగుట మిక్కిలి అక్కరకు వచ్చినది.

వీలున్నచోటులందెల్ల ఆతడు ప్రజలభాషకు ప్రాముఖ్య మిచ్చుచునే యుండెను. నిజమైన విద్వాంసులు, సాహిత్య ప్రియులు, తన ఉద్యమములో బాసటగా తనకు నిల్చిరని ఆతడే వ్రాసెను. సాధారణముగా పద్యకావ్యములలోను, వ్యవహారమునందును ఉపయోగింపబడు పదములుకాక, మారు మూల పదములను వాడుచు, అందులకు గర్వించుచు విఱ్ఱవీగు విద్వాంసుల నాతడు గౌరవింపలేదు.[43] వారివలన నుపయోగములేదని ఆత డెరుంగును.

తన నిఘంటువులు, సాధ్యమైనంతవరకు పూర్ణముగ (జీవద్భాషకు పరిపూర్ణ నిఘంటువు అనునది ఉండదని ఆతనికి తెలియును) నుండుటకు చేయవలసిన కృషినంతను బ్రౌనుదొర చేసెను. కొన్ని కొన్ని పదములకు అర్థవివరణ పండితులచే చేయించియు, వారు దూరస్థులైనచో ఉత్తరములద్వారా సమాధానములు తెప్పించుకొనియు, వారి నిర్ణయములను సంపాదించి తన నిఘంటువునందు కూర్చుకొనెను. ఈ సందర్భమున ఒకటి, రెండు, ఉదాహరణలను పరీక్షింపవచ్చును.

ఆ రోజులలో మదరాసులో సుప్రసిద్ధులగు ఆంధ్రులలో ముఖ్యుడు ఏనుగుల వీరాస్వామయ్య (1780 ప్రాంతమున జననము. 3-10-1836 న, మృతి) ఈతడు చెన్నపట్టణములో, ఇప్పటి హైకోర్టుకు పూర్వమున్న సుప్రీమ్ కోర్టులో తెలుగు, అరవము, ఇంగ్లీషు భాషలలో "దుబాసి". బ్రౌనుదొరకు స్నేహితుడు. ఈతడు 1830 - 1831 సంవత్సరముల నడుమ (18-5-1830 నుండి 3-9-1831 వరకు) కాశీయాత్ర చేసెను. ఆ చరిత్ర చక్కని వ్యావహారిక భాషలో లేఖలరూపమున తన మిత్రుడగు కోమలేశ్వరపురం శ్రీనివాస పిళ్లకు వ్రాసెను. ఇది "కాశీయాత్ర చరిత్ర" అను పేర ఇప్పటికి మూడుసార్లు

43. "Instead of that found in poems and used in ordinary life they (Sastris) wish us to practice a pedantic style: which is admired because conceited and far from clear. Such refinements are disregarded by men of real learning, who are therefore considered vulgar by some who are inferior in sound scholarship." (Preface: Page V—Telugu-English Dictionary 1852.)

ముద్రింపబడినది.[44] ఈ విధముగా గ్రంథకర్తగా కూడ పేరుపొందిన "వీరాస్వామయ్యను, బ్రౌనుదొర తన తెలుగు - ఇంగ్లీషు నిఘంటువులో ఇంద్రాణి, పలవర మొదలగు పదముల అర్థ వివరణమునకు ప్రమాణముగ గ్రహించెను.

"ఇంద్రాణి - Name of the wife of Indra; A sort of bracelet, Orangallu Glossary; 'Dowager' a Bramin widow, Enugula, 28th July 1830"[45]

"పలవర - The name of a certain tree much cultivated in the neighbourhood of the Hyderabad for its fruit. పలవని ఆకులు its leaves, are used to manure land. See description in the Kasi Yatra, date 7th September, 1830.[46]

విక్రమార్కుని కథలు (1819) పంచతంత్రము (1834) తెలుగు వ్యాకరణము (1836) మొదలగు గ్రంథములను వ్రాసిన, "చెన్నపట్టణ పాఠశాలలో ఆంధ్ర భాషకు మొదటి యుపాధ్యాయుఁడైన"[47] రావిపాటి గురుమూర్తిశాస్త్రి (1770 - 1836) బ్రౌనుదొరకు గురుతుల్యుడు. ఆతడు బ్రౌనుదొరకు కొన్ని కఠిన పదముల అర్థ వివరణము చేయుచుండి దూరమున నున్నచో వివరణము జాబుమూలముగ కూడ పంపుచున్నట్లు తెలియజేయు లేఖ నొకదానిని, ఉదాహరణగా ఇచ్చుచున్నాను.

(1827 నవంబరు 22 తేదీని రావిపాటి గురుమూర్తిశాస్త్రి బ్రౌనుదొరకు వ్రాసిన లేఖకు నకలు)[48]

---

44. కాశీయాత్ర చరిత్ర. ప్రథమ ముద్రణము 1838 లో శ్రీనివాసపిళ్ల బాధ్యతను జరిగినది. ద్వితీయ ముద్రణము 1869 లో 'గవర్నమెంటువారి ఉత్తరువు'చే జరిగినది. తృతీయ ముద్రణము 1941 లో జరిగెను. తృతీయ ముద్రణ భారమును శ్రీ దిగవల్లి వేంకట శివరావుగారు వహించిరి.

45. Telugu-English Dictionary; Page 80.

46. Telugu-English Dictionary; Page 564.

47. రావిపాటి గురుమూర్తిశాస్త్రి 'తెలుగు వ్యాకరణము' ప్రథమ ముద్రణము (1836) పీఠికలోని వాక్యము. ఈ వ్యాకరణము A. D. Campbell దొరకు అంకిత మీయబడినది.

48. రావిపాటి గురుమూర్తి శాస్త్రి 'తెలుఁగు వ్యాకరణము' వకు 1951 వ సంవత్సరములో ముద్రణము పీఠికలో ఈ లేఖ ముద్రింపబడినది.

"మహారాజ రాజశ్రీ ఛా. పి బ్రౌనుదొరవారి సముఖానకు – ఆశ్రితుఁడు రావిపాటి గురుమూర్తిశాస్త్రి అనేకములైన సలాములుచేసి వ్రాసుకొన్న విజ్ఞాపన పత్రిక —

తమరు అలవోక – డాబాలు అనే శబ్దములకు అర్థము వ్రాసి పంపించుమని వ్రాయించినారు. అలవోక శబ్దమునకు స్వేచ్ఛ – అనిచ్ఛ – అప్రయత్నము – అశ్రమము – కారణము – అని నానా అర్థములు వున్నవి. ఆయా స్థలములకు తగినట్లుగా చెప్పుకోవలసినది.

డాబాలు అనేది డాబా అనేదానికి బహువచనాంతము. డాబా అనగా వెండితో గాని బంగారుతో గాని చేసిన మొలత్రాడుయొక్క బిళ్ళ. ఉత్తరదేశములో బంగారుతో గాని వెండితోగాని చేసిన మొలత్రాడు నాలుగైదు వరుసలుగా చుట్టి అతికించి బిళ్ళలువేసి మొలను ధరించడము కద్దు. అటువంటి త్రాడు డాబా మొలత్రాడు అని చెప్పబడుచున్నది.

కాలేజీవారు కోరిన 500 రూపాయల పుస్తకముల వైనం నాకు యెంత మాత్రమున్ను తెలియదు. చిత్తగించవలెను. ఇదిగాక తమరు హంసవింశతిలోని కొన్ని పద్యాలకు శబ్దార్థమున్ను తాత్పర్యమున్ను వ్రాసి పంపించుమని వ్రాయించినారు. తోచినమట్టుకు వ్రాసి యిందులో బిడాయించి సముఖానకు పంపించినాను. చిత్తగించవలెను. నేను నడుచుకో గలందులకు ఆజ్ఞాపత్రిక దయచేయించవలెను. ఇదె అనేకములైన విజ్ఞాపనములు.

చెన్నపట్నం రా. గురుమూర్తిశాస్త్రి.
1827 నవంబరు 22 తేది.

ఈ విధముగ లేఖల మూలమున తనకు కావలసిన శబ్దములకు అర్థవివరణము తెప్పించుకొనియు, విద్వాంసులైన తన మిత్రుల గ్రంథములనుండి ప్రయోగములను గ్రహించియు, బ్రౌనుదొర తన నిఘంటువున కొక వైశాల్యమును కల్పించుకొనెను. సమకాలికులకు పండితుల ప్రయోగములను గౌరవించి, వానికి తన నిఘంటువున స్థానమిచ్చి ; సమకాలమువారి రచనలను గౌరవించుటలో దోషములేదను సంప్రదాయము నొకదానిని నెలకొల్పెను.

1855లో తాను మనదేశమునువిడిచి ఇంగ్లండు వెడలిపోయినను. బ్రౌనుదొర ఈ రెండు నిఘంటువులను మరచిపోలేదు. తనకు ఆరోగ్యము సరిగ లేకున్నను,

వయస్సు మళ్ళినను తన కృషిని మానలేదు. వీలుచిక్కినప్పుడెల్ల, వానిని సవరించుచునే యుండెను. క్రొత్త క్రొత్త పదములను చేర్చుచునే యుండెను. జీవద్భాషకు శాశ్వతమైన నిఘంటు వనునది ఉండజాలదనియు, భాషతో బాటు నిఘంటువును, వ్యాకరణమును మార్పులను పొందుచుండ వలెనను పరమసత్యము అతనికి తెలియనిదికాదు. లండనులో తనకు తీరికదొరికినప్పుడెల్ల తననిఘంటువులకును, వ్యాకరణమునకును అతడు చేర్పులు, మార్పులు చేయుచునే యుండెనట. దీనివలన అవి మొదటి కంటె రెట్టింపు పెరిగినవని ఆతడు వ్రాసెను. [49]

బ్రౌనుదొరకు, నిఘంటువులకు క్రొత్త పదములను అందిచ్చుటలో ఒక ఫ్రెంచి — తెలుగు నిఘంటువు, మిక్కిలి ఉపయోగించెనట. దాని నాతడు 1855లో ఇంగ్లండు పోవు వరకు పరిశీలించుటయే జరుగలేదట : 1700 ప్రాంతమున మన దేశమున కృషి చేసిన మిషనరీలు తమిళ — ఫ్రెంచి; తెలుగు — ఫ్రెంచి నిఘంటువులను కూర్చిరట. ఆ నిఘంటువులలో తెలుగు—ఫ్రెంచి నిఘంటువునకు Dictionaire Telongou ou Badaga అని పేరట. దీనిలో వ్యావహారిక భాషాపదములే విశేషముగ కలవని బ్రౌనుదొర వ్రాసెను. ఈ నిఘంటువును సిద్ధపరచిన మిషనరీలు తమ పేరులను ఇయ్యలేదట, దీనినుండి బ్రౌనుదొర వేయివరకు పదబంధములను గ్రహించెనట. [50]

ఇంగ్లీషు — తెలుగు; తెలుగు — ఇంగ్లీషు నిఘంటువులను కూర్చుటలో బ్రౌనుదొర మహా ప్రతిభను చూపుటయే గాక; దూరదృష్టిని, హృదయ వైశాల్యమును గూడ ప్రకటించెను. తన రచనలు, "ముఖ్యముగ తెలుగు నేర్చుకొనువారికి" ఉపయోగపడవలెనను ఉద్దేశముతో వ్రాసినను; వానికి విశేషవ్యాప్తి, తెలుగువారిలో కూడ వచ్చుటకు ముఖ్యకారణము. వాని పాండిత్య ప్రౌఢిమ.

---

49. "I resumed Telugu reading, merely carrying on the work when I happened to be in London and at leisure. I daily made additions in the Dictionaries, and the Grammar, which are now more than doubled."

50. The French Missionaries who laboured about A. D. 1700 wrote a French - Tamil Dictionary and another lexicon Telugu and French...The authors have not given their names : I observe that they were indefatigable in recording Colloquial dialect alone. I never saw this work until I returned to England in 1855. It supplied more than a thousand phrases."

దేశభాషలలో కృషిచేయు విదేశస్థులు, ఆయా భాషల సహజ ప్రకృతులను అర్థము చేసికొని కృషిచేయ వలెనేగాని, ఆ భాషల ప్రకృతులనే మార్చవలెనని కృషిచేయుట వ్యర్థమని కూడ అతడు గ్రహించినాడు. ఏ భాషనైనను మార్చగల్గిన వారు, నూతన పదజాలమును సృష్టింపగలవారు ఆ భాషా భాషీయులైన ప్రజలే గాని అన్యులు కారను చరిత్రసత్యమును బ్రౌనుదొర ఎన్నడును మరువలేదు. తెలుగులో తానెంత కృషిచేసినను, ఎంత పాండిత్యమును సంపాదించినను, ఎన్ని గ్రంథములు రచించినను; ఈ భాష విషయమున "తుదిమాట" తెలుగు ప్రజలదే అను పరమసత్యమును గుర్తించియే బ్రౌనుదొర తన కృషిని చేసెను. తన కృషి ఫలించుటకై, అత డనేకుల సలహాలను స్వీకరించెను. పండితుల భాషను పామరుల భాషను సమానముగనే గౌరవించి ఆదరించెను. అహంకారమును విడిచి ప్రజల యొద్దనుండి వారి అభిప్రాయములను గ్రహించి వానిని మన్నించెను. తన నిఘంటువులలో, తెలుగు ప్రజలకు సులభముగా అర్థముకాని, నూతన పదములను — అనావశ్యకమైనప్పుడు, కేవల పాండిత్య ప్రకర్షకై — సృష్టింపలేదు. తన'ఎల్లలను' తాను గుర్తించి కృషిచేసినాడు గనుకనే బ్రౌనుదొర శిష్టులలో విశిష్టుడు[51].

నిఘంటువులలో ఆంగ్లము నభ్యసింపగోరు తెలుగువారికి వీలగునట్లు, మార్పుల నెన్నింటినో చేసెను. కొన్ని కొన్ని ఇంగ్లీషు పదములకు తెలుగులో అర్థమును వ్రాయుచు; అర్థము బాగుగా అగుటకు. తెలుగువారికి బాగుగా తెలిసెడి, వారి సాహిత్యము నుండియే ఉదాహరణలిచ్చి, నిఘంటువు విశేషముగ నుపయోగ కారి యగునట్లు చేసెను.[52] చేసిన కృషి వలన ఎంత ఎక్కువమంది ఉపయోగ

---

51. "...But I have avoided all fabricated words and meanings: I have never admitted a new Telugu phrase without duly warning the reader. To coin a new phrase is easy: but no foreigner has the power to give it currency. I am not one of those who fancy that we can alter or improve the languages used in India."
(English – Telugu Dictionary – Preface; Page – 5)

52. "Writing particularly to assist Hindus, I have given some minute explanations which Englishmen may deem superfluous. But to the Hindu they are advantageous. Elsewhere (as under the word Humour) I have alluded to such Telugu authors and phrases as seemed useful."
(English - Telugu Dictionary - Preface: Page - 5).

మును పొందుదురు, అని ఆలోచించి బ్రౌనుదొర గ్రంథములను రచించెను గాని, స్వీయపాండిత్య ప్రకటనకై కాదు. ఇంగ్లీషు-తెలుగు నిఘంటువు పీఠికను మనము జాగరూకతతో పరీక్షించిన యెడల, బ్రౌనుదొరకు తెలుగు భాషలో ఎంతటి నిశిత మైన పాండిత్యము కలదో స్వయం వ్యక్తమగును. ఆంగ్లభాషా సంపర్కము వలన తెలుగు భాష మారుచున్న దనియు, ఈ మార్పు సహజమే యనియు; అంతకు పూర్వము ముస్లిము ప్రభుత్వ కాలమున గూడ తెలుగు భాష, పాలకుల భాషను బట్టి మార్పులను జెందినదనియు వ్రాసి తన చరిత్ర దృష్టిని చూపెను. ఈ ఆంగ్ల భాషా సంపర్కము వలన ఎన్నియో పదములు తెలుగులోనికి వచ్చి చేరుచున్న వనియు, పండితులు ఆంగ్లపదములను ఒల్లక, తత్సమ పదములను సృష్టించి వాడు చున్నను, ప్రజలు మాత్రము ఆంగ్లపదములనే ఉపయోగించు చున్నారనియు బ్రౌనుదొర వ్రాసెను.[53]. దీనిని బట్టి, బ్రౌనుదొర నాటికి, వ్యావహారి కాంధ్రమందు ఆంగ్లపదములు బాగుగ స్థిరపడి నట్లెంచవచ్చును.

"ఆంగ్ల భాషాపఠనము హిందువుల మనోవికాసమునకు మార్గము కాగలదు" అని వ్రాసిన బ్రౌనుదొర, తన కృషికి గల చరిత్రలోని స్థానమును పూర్ణముగ గ్రహించినాడనియే చెప్పవలెను. తన కృషి సార్థకమగునుగాని వ్యర్థము కాదని గ్రహింపగలిగిన దూరదృష్టి అతనిది.

బ్రౌనుదొరయొక్క నిఘంటువులను ఎవరెట్లు విమర్శించినను, అతని నిష్కాపట్యమును, సత్యనిష్ఠను శంకించువారుండరు. ఒక యుగసంధిలో అతడు కృషిచేసి, దాని ఫలితముగ ఒక సమన్వయ ప్రధానమైన దృక్పథమును పండిత పామరులలో ప్రచారమునకు తెచ్చెను. తరువాత నైఘంటికులు - అంగీకరించినను, అంగీకరింపకున్నను - బ్రౌనుదొరకు, అతని నిఘంటువులకు ఎంతయో, ఋణపడి

53. "Under the Musulman rule, Telugu, Kannadi and Tamil were filled with Arabic words. At present these are retained and many English expressions are added......I am aware that the Hindus prefer using the English word without any translation. They have lately fabricated a few words from Sanskrit. Thus they speak of a President as Agrasanadhipati, and of a Secretary as Caryadarsi. At present the Telugu used in conversation and business is becoming and more thickly sprinkled with English words." (Ibidem, Preface. Page - 5.)

యున్నారు.[54] కాని మన వారికి ఋణగ్రస్తులగుట తెలిసినట్లు, కృతజ్ఞతను తెలియ జేయుట అంతగా తెలియదుగనుక, తరువాత నైఘంటికులలో అనేకులు బ్రౌనుదొరను "ఉపయోగించుకొని", మాటాడక మిన్నకుండిరి. ఏది ఎట్లైనను, బ్రౌణ్య నిఘంటువుల[55] తరువాత బయలుదేరిన నిఘంటువులలో, బ్రౌణ్యము నుపయోగించుకొననిది[56] లేదని చెప్పిన సత్యదూరము కాదు.

జగత్ప్రసిద్ధములైన ఈ రెండు నిఘంటువుల తరువాత చెప్పుకొనవలసిన నిఘంటువుల నింకను కొన్నింటిని బ్రౌనుదొర కూర్చెను. కృషి విషయమునను, పాండిత్య విషయమునను పైవాని కేమాత్రమును ఇవి తీసిపోవు. వీనిలో 'మిశ్ర భాషా నిఘంటువు' ఒకటి, బ్రౌనుదొర ప్రతిభకు తార్కాణముగ నున్నది. ఇట్టి నిఘంటువు నొక దానిని కూర్చవలెనను భావము కలుగుటలోనే ఆతని వైశిష్ట్య మును, భావమును క్రియగా ప్రవర్తింప జేయుటలోనే ఆతని ప్రతిభా ప్రాగల్భ్య మును కానవచ్చును. దీనిలో తెనుగు, పర్షియను, ఇంగ్లీషు లిపులు మూడును వాడబడినవి ; తెనుగు లిపిలో పదము, దానికి పర్షియను లిపిలో వ్రాత, ఆంగ్ల లిపిలో పర్షియను ఉచ్చారణ, ఇంగ్లీషులో అర్థము—ఇవిగాక తెలుగులో ఆ పదము నకు అర్థవివరణము. "తెలుగు భాషనుండి కాలక్రమమున ఈ అన్యభాషా పదములు తొలగించుటకు వీలుగా, ప్రతి పదమునకును పర్యాయపదముగ తెలుగు

---

54. "శబ్దరత్నాకరమునకు బ్రౌణ్య నిఘంటువే ఆధారము"—కళాప్రపూర్ణ శ్రీ గిడుగు రామమూర్తి పంతులుగారు (శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు - విమర్శనము— 12-7-1938) ఈ వ్యాసము శ్రీవారి స్మారక సంచికయందు (ప్రతిభ, సంపుటి ౪) ప్రకటింపబడినది కూడ. అందు పై వాక్యము 41 వ పేజీలో గలదు.

55. "...was written at the request of the Society for Promoting Christian Knowledge and is printed at their expense" (Telugu-English Dictionary ; Preface – Page V)

56. "ఈ నిఘంటు నిర్మాతలు (సూర్యరాయాంధ్ర నిఘంటువు) బ్రౌణ్య నిఘంటువు ప్రమాణముగా స్వీకరించినారు. అందుకు నేను చాలా సంతోషిస్తున్నాను." శ్రీ గి॥ రామమూర్తి పంతులుగారు (శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు - విమర్శనము— ప్రతిభ, సంపుటి-4—20 వ పేజీ.)

పదమును ఇచ్చితిని"[57] అని వ్రాసిన బ్రౌనుదొర తెలుగు భాషాభిమానమును ఏమని కొనియాడుదుము.

ఈ మిశ్రభాషా నిఘంటువు (A Dictionary of the Mixed Dialects and Foreign words used in Telugu) 1854 లో ముద్రింపబడినది[58] పీఠిక తరువాత, దీనిలో "ఆంధ్రాక్షరము"లను గూర్చిన దీర్ఘ వ్యాస మొకటి కలదు. ఆంధ్రవ్యాకరణమునకు ఇది ప్రథమ వాచకముగ గ్రహింపవచ్చునని బ్రౌనుదొర వ్రాసెను. ఆతడు వ్రాసిన తెలుగు వ్యాకరణము రెండవ ముద్రణమునుండి ఇది కొలది మార్పులతో గ్రహింపబడినదట.[59] ఈ భాగమును చదువుచున్నప్పుడు: బ్రౌనుదొరకు గల తెలుగు భాషా పాండిత్యమే గాక, ఆతని సమన్వయదృష్టి, మన సంఘ సంప్రదాయములను గూర్చి ఆతనికిగల విజ్ఞానము మనలను ఆశ్చర్యచకితులనుగ చేయక మానదు. మన ఆచార వ్యవహారములతో, మంచి చెడ్డలతో ఆతనికిగల సానుభూతి మనల నాతనిని గౌరవించునట్లు చేయును.[60]

ఈ నిఘంటువును కూర్చుటలో ఆతని ముఖ్యోద్దేశము; ముస్లిముల పరిపాలనవలన, తెనుగు భాషలోనికి వచ్చి చేరిన అన్యదేశ్యములను అర్థవివరణముతో చూపుటయే. అరబ్బీ, పారసీక, ఉర్దూ భాషలోని పదములనే గాక, ఇతర భాషల నుండికూడ తెనుగు లోనికి వచ్చి చేరిన పదములను గూడ ఆతడు గ్రహించెను.

---

57. To each word in this vocabulary I have appended a Telugu synonyme. This will did those who wish to get rid of these foreign words." (Dictionary of Mixed Telugu, 1854—Preface; Page IV).

58. "This Dictionary is printed at the expense of the Society for Promoting Christian knowledge." (Ibidem : Preface, Page IV.)

59. "These remarks are reprinted with some amendations, from the second Edition of the Telugu Grammar."
(Ibidem—Page XXVIII)

60. "The native tutors also complain that English pupils touch their mouths with their hand : and then defile books with hands thus dirtied. Hindus hold spittle in abomination. We should respect their prejudices, and treat them kindly."
(Ibidem - Page X - Foot Notes).

బ్రౌనుదొర—న్యాయస్థానములలోను, వాణిజ్య కేంద్రములలోను విరివిగా వాడబడు ఈ "మిశ్రమభాషను"ను; లా-లాటిన్ (Law-Latin) తోను, లా-ఫ్రెంచి (Law-French) తోను పోల్చి; వాక్యనిర్మాణ విషయములోను, కారకమునందును ఈ భాషకును "తెనుగు"నకు పోలిక చాల తక్కువ అని చెప్పుచు—ఈ క్రింది ఉదాహరణను ఇచ్చెను. "ఈ నంబరులో డిఫెండంటు సమ్మను చూచి సైను (or- దస్థత్) చేసి వాయిదా చొప్పున కోర్టులో హాజరు అయి ఆన్సరు యియ్యకపోయి నందున యిందులో యెక్సపార్టి దర్యాప్తు చేయవలెనని ప్లేంటిఫ్ ప్లీడరు మోశను చేసినాడు గనుక ఆ మోశను రికార్టులో దాఖలు (or ఫయిలు) చేసి అందులో దర్ఖాస్తు చేసిన చొప్పున నడిపించేలాగున ప్రొసీడింగుసులో ఆర్డరు యెంటరు చేయడం అయినది."[61]

ఈ నిఘంటువు తన తెలుగు-ఇంగ్లీషు నిఘంటువునకు పరిశిష్ట భాగమువంటి దనియు, సాధారణముగా ప్రజలు వాడుచున్న పదములే గాని, వాడుకలో లేని "అన్యదేశ్యము" లిందు లేవనియు బ్రౌనుదొర, ఈ నిఘంటు పీఠికలో[62] వ్రాసెను. అవసరము లేనప్పుడు మాటలలోగాని, వ్రాతలోగాని ఈ "మిశ్రభాష" నుపయోగించుట మంచిది కాదనియు, సాధ్యమైనంత వరకు దీనిని పరిహరింపవలెననియు[63] వ్రాసిన బ్రౌనుదొర యొక్క అంధ్రభాషాభిమానమును గూర్చి వేరుగా చెప్పవలెనా !

ఈ నిఘంటు నిర్మాణములో ఆతనికి బాగుగా తోడ్పడినవి (i) ఆతడే ఎనిమిది వాల్యూములలో సేకరించియుంచిన జాబులు; (ii) వాల్యూములలోనున్న "స్థానిక చరిత్రలు"[64]. వీని సాయముతోను, తాను కోర్టు వ్యవహారములలోనున్న నప్పుడు సేకరించిన "రికార్డు"లతోను, ఈ నిఘంటువును బ్రౌనుదొర చక్కగ కూర్చెను.

---

61. Ibidem — Preface; Page III (ఇవి మచిలీపట్టణము 'కోర్టు జర్నలు' నుండి సంగ్రహించబడినవి.)

62. ". . . . forms a requisite supplement to a Dictionary of the Telugu language : and it contains only those phrases which are current among the natives." (Ibidem - Preface; Page III)

63. "......But in talking and writing Telugu we ought to avoid this mixed dialect." (Ibidem - Preface : Page IV).

64. Ibidem - Preface; Page IV.

ఈ పెద్ద నిఘంటువులే గాక, తాను వ్రాసిన వాచకాదులందు; చిన్న నిఘంటువులను, "పదజాలముల"ను ఎన్నింటినో బ్రౌనుదొర తెలుగు నేర్చుకొన గోరువారికి వీలుగనుండుటకై ముద్రించెను. తెలుగు భాషలో కృషిచేయ నెంచువారికి ఏ కష్టమును - తనకు మొదట కలిగినట్లు - కలుగకుండుటకై ఎంత వరకు శ్రమింప వచ్చునో అంతవరకును ఈతడు కష్టపడి పనిచేసెను. ఆ పని, ఉత్తమ గ్రంథముల రూపమును పొందినది.

ఇవిగాక, జిల్లాలలో జరుగు కార్యకలాపములకు సంబంధించిన పదజాలము గల, జిల్లా నిఘంటువు (1852) నొక దానిని బ్రౌనుదొర ప్రకటించెను. ఆతడు చేసిన పనులలో ఇది అత్యల్పమైనదైనను, దీనిమీది విమర్శమాత్రము కఠినముగ వచ్చినది. తరువాత ఇది విల్సనుదొరయొక్క "కోర్టు-రెవెన్యూ పదముల కట్టిక" లో 1855 లో విలీనమైనదట.[65]

బ్రౌనుదొర ఆంగ్ల నిఘంటువునకు గూడ ఒక అనుబంధమును కూర్చెను. డాక్టరు జాన్సనుయొక్క నిఘంటువును తీసికొని, అచ్చు కాగితముల నడుమ తెల్ల కాగితములు వేయించి సిద్ధము చేసిన ప్రతిలో, ఎన్నో క్రొత్త ప్రయోగములను - టాడ్, వెబ్స్టర్, క్రైగ్ మొదలగువారు చూపక విడిచిన వానిని - సేకరించి వ్రాసియుంచెనట.[66] దీనినిబట్టి ఆతనికి స్వభాషయైన ఆంగ్లమున ఎంతటి పాండిత్యము కలదో వ్యక్తమగుచున్నది. ఆతడు మన దేశమునకే రాకయుండిన స్వభాషకే సేవచేసి, ఆంగ్లసాహిత్యమున శాశ్వత కీర్తి నార్జించియుండెడివాడు. ఆతని కీర్తికి

---

65. "I added a fourth volume called the Zillah Dictionary giving the English Character all the words that occur in 'Zillah business' in India. I regretted this thing. It was the puniest of my works, and the only volume which was peevishly criticised. It was afterwards Merged in Wilson's Glossary of Judicial and Revenue Terms, 1855...."

66. "At leisure, I also prepared an appendix to the English Dictionary. Taking a quarto copy of Samuel Johnson's work interleaved, I collected a series of quotations, both ancient and modern, which even Todd, Webstor, and Craig had overlooked." (ఈ వ్రాత ప్రతి తనకు లభింపలేదని, 'ఇంగ్లీషు- తెలుగునిఘంటువు' ద్వితీయ ముద్రణమును సంస్కరించిన ఎమ్. వెంకటరత్నంగారు వ్రాసిరి)

ఎక్కడైనను అడ్డములేదు. కాని, ఆతడిచ్చుటకు రాకున్నచో మన భాషాసాహిత్యములకు, ఆతని ప్రతిభతో గూడిన సేవ లభించెడిది కాదు.

ఇంతేకాక "ఫ్లెమింగ్", "టిబిఞ్"లు కూర్చిన ఫ్రెంచి నిఘంటువునకు కూడ నూటికంటె ఎక్కువగ పదములను చేర్చెనట.[67] చిన్ననాటనే ఆతడు నేర్చిన "ఫ్రెంచిభాష", ఆతని కీ విషయమునను, "తెలుగు - ఫ్రెంచి నిఘంటువు" నుపయోగించుకొను విషయమునను, బాగుగా తోడ్పడినది.

ఈ విధముగా బ్రౌనుదొర సర్వతోముఖ ప్రజ్ఞను చూపి, కృషిచేసెను గనుకనే, ఆతడు ధైర్యముగ, "నేను ఒక్కరి కొరకే శ్రమింపలేదు"[68] అని వ్రాయగలిగెను. వ్రాసినది సార్థకమును గూడ.

భారతదేశములోని సమస్త భాషలతోను - ఇంచుమించుగ - పరిచయమున్న బ్రౌనుదొర[69], తెనుగు భాషను తన అభిమాన భాషగ స్వీకరించి కృషిచేయుట మన భాషకు జరిగిన మహోపకారము. ఇట్టిమహాభావుని కృషిలో, కొన్ని లోపములున్నవని అనువారును లేకపోలేదు. దోషములును, లోపములును అందరికిని గలవు గాని, ఇంత కృషి చేసిన ఘనత మాత్రము అందరికిని లేదు. "ఏకోహి దోషోగుణ సన్నిపాతే నిమజ్జతి" *

---

67. "I further made some hundred additions to Fleming's and Tibbin's quarto French Dictionary."

68. "I did not labour for one tribe alone."

69. Distinguished by his attainments in nearly every other language of India, whether vernacular or classical, Mr. Brown particularly attached himself to the study of Telugu"—D. F. Carmichael, Secretary, Board of Examiners' Office, March 23rd, 1858. (Preface to a Catalogue Raisonnee of Oriental Manuscripts in the Library of the College, 1857.)

* [దీనిలో ఉదాహృతములైన ఇంగ్లీషు భాగములు (వేరుగా చెప్పనివి) Some Account of the Literary life of C. P. Brown నుండి.]

ల ఘు ర చ న లు

బ్రౌనుదొర నిఘంటువులు, వ్యాకరణము, తెలుగువారికి సుపరిచితములు. మనవారికంత పరిచితములుకాని లఘురచనల నెన్నింటినో అతడు చేసెను. అవి అతడు మిక్కిలి శ్రమపడి, విషయ సేకరణమునకు చాలధనము వెచ్చించి చేసిన రచనలేకాని, సామాన్యమైనవి కావు. వాని లఘుత్వము, విషయ వివరణమునందే గాని విషయ గుణమునందుకాదు. ఈ రచనలలో చాలభాగము ప్రత్యక్షముగనో, పరోక్షముగనో తెలుగు భాషా సాహిత్యములకు సంబంధించినవే.

బ్రౌనుదొర సివిలు సర్వీసులో చేరిన కొంతకాలమునకు, (1820 ప్రాంతము) తెలుగులో కృషి ప్రారంభించి, క్రమక్రమముగా ప్రవీణత నందు సంపాదించెను. ఈ ప్రారంభ కాలములోనే, ఆతడు మద్రాసుకాలేజీబోర్డు సభ్యులలో ఒకరయిన రిఛర్డ్‌క్లార్క్ కోరికపైని, 'ఆంధ్ర సంస్కృత భాషల ఛందస్సు' లను గూర్చి ఒక పుస్తకమును వ్రాసి, 1827 లో మద్రాసునుండి ప్రచురించెను[1]. దీనియందు సంస్కృతమునకు తాను చేసిన వివరణముతో తృప్తిపడక, బ్రౌనుదొర ప్రత్యేకముగా 'A Familiar Analysis of Sanscrit Prosody' అను వ్యాసమును వ్రాసి (June, 1837) దానిని, తానప్పుడు సెలవుమీద లండనులో నుండుటచే, ఏషియాటిక్ జర్నల్[2] లో (పుటలు - 153; 241) ప్రకటించెను. దీనిని తరువాత లండనులో చిన్న పుస్తకము రూపమున గూడ అచ్చువేయించెను[3]. ఇది అసమ

---

1. The Prosody of the Telugu and Sanskrit Languages explained by C. P. Brown; College Press; Madras–1827.
2. The Asiatic Journal; May–August, 1837; London. (153–166, 241–246.)
3. A Familiar Analysis of Sanscrit Prosody by C. P. Brown; extracted from the Asiatic Journal (Pages–20), J. L. Cox & Sons: London, 1837.

గ్రము, సామాన్యము నయిన రచన ఐనను: ఇది అచ్చయిన వెంటనే కోనింగ్స్ బెర్గ్‌లో నున్న 'గోల్డ్‌స్టక్కర్' (Goldstiicker) అను యువకుని చేతిలోబడి, అతనిని సంస్కృత భాషాధ్యయనమునకు ప్రోత్సహించెనట। ఈ యువకుడు తరువాత సంస్కృతములో గొప్ప విద్వాంసుడై, లండను విశ్వవిద్యాలయమున ఆచార్యునిగ నుండగా, బ్రౌనుదొర ఆతనిని కలిసికొనుటయు, ఆతడు బ్రౌనుదొరతో ఈ విషయమును చెప్పుటయు జరిగెను[4]. ఆతని ప్రోత్సాహముచే, బ్రౌనుదొర ఈ చిన్ని పుస్తకమును పెంచి వ్రాసి, 1869 లో - తాను ఉద్యోగమునుండి రిటైరు అయి, లండనులో నుండగా — అచ్చువేయించెను[5].

ఈ పుస్తకము[6] చిన్నదయినను (56 పుటలు), బ్రౌనుదొర యొక్క బహుముఖ ప్రతిభకు చక్కని నిదర్శనము. విషయ సంగ్రహణమున, వివరణమున ప్రత్యేక మార్గము నవలంబించి, 'ఛందస్సు' ను పాశ్చాత్యులు సులభముగా నర్థము చేసికొనుటకు వీలు కల్పించెను. అడుగడుగున, గ్రీకు లాటిన్ భాషలలో ఈ 'ఛందస్సు' నకు గల పోలికలను చూపుచు; పాశ్చాత్యులైన కోల్‌బ్రూక్ (Colebrooke) మొదలైన ఇతర పండితులతో నేకీభవించని విషయములను తాను నొక్కిచెప్పుచు; ఈ పుస్తకమును విశిష్టమైన దానినిగా చేసెను. భారతీయ పండితుల, వారి ననుసరించిన పాశ్చాత్య విద్వాంసుల—రచనలు, వివరణలు, చాలకష్టములై, భాషా భేషజము నడుమ విషయమును గహనము చేయగా, తానొక క్రొత్తదారిని

---

4. "......the publishing of an imperfect work may be useful; thus my 'Analysis of Sanscrit Prosody', 1837 found its way to Konigsberg, and there fell into the hands of a young literate named Goldstiicker. In 1860 I met him in London where he was a Professor of Sanscrit. He told me this little book encouraged him to undertake the study." (Some Account of the Literary Life of C. P. Brown.)

5. "He persuaded me to re-write the Prosody, and make it more complete. I consented......" (Ibidem)

6. Sanskrit Prosody and Numerical Symbols explained by C. P. Brown; Triibner & Co: London, 1869.

త్రొక్కి, విషయమును సుగమము చేయనెంచితినని బ్రౌనుదొర వ్రాసెను[7]. ఇందీతడు చాలవరకు కృత కృత్యుడయ్యెను.

సంస్కృతములోని ఛందములకు వేరు వేరుగ పేరులుండుటను — త్రిష్టుభ్, జగతీ, అతిధృతి మొదలైనవి — గూర్చి వ్రాయుచు, బ్రౌనుదొర, సగము కష్టము నకు కారణమివి యని వ్రాసెను. అతని దృష్టిలో వీటిని; పదకొండు మాత్రల వృత్తము, పంద్రెండు మాత్రల వృత్తము, పందొమ్మిది మాత్రల వృత్తము — పాద పాదమున — అనుట సులభమని. మన భాషలతో, పేర్లతో పరిచయము లేని పాశ్చాత్యుల విషయమున నిది మంచిదని యాతని యూహ కావచ్చును. 'ఈ వృత్తము జగతీవృత్తము యొక్క జాతికి చెందుననకుండ, పంద్రెండు మాత్రల వృత్తమునకు చెందును' అనరాదా యని అతని ప్రశ్న[8]. దీనితో మన వారందరు ఏకీభవించక పోవచ్చును.

వివిధములైన పాశ్చాత్య భాషలలో పండితుడైన బ్రౌనుదొర ప్రసంగము వచ్చినప్పుడెల్ల, సంస్కృత ఛందములను ఆయా పాశ్చాత్య భాషలలోని ఛందము

---

7. "The system of Sanscrit Prosody is short and easy; but it has been treated in ancient native writers in a mode that has rendered it very obscure. Mr. Colebrooke's Essay on the subject has made it accessible to the English reader; but...... has adhered to the ancient routine......a consecutive explanation is yet wanting, if it were only to draw the line between what is essential and what is mere verbiage."

"I..... perceived that the art may be rendered easy, by adopting a new method, free from the mysterious pedantry which has hitherto darkened every statement. This easier mode I now propose to describe......" (Ibidem)

8. "One of the chief difficulties arises from using a variety of useless names: for instance, instead of saying that a verse contains eleven syllables in the line, or twelve......a peculiar name is given to each number......Accordingly, instead of saying that a species of verse has eleven syllables in the eine, it is said to "belong to the genus Trishtubh." Nor is this all. As there are four lines in the verse, it is stated to contain not eleven but forty-four syllables." (Ibidem)

లతో పోల్చి వ్రాసెను. 'ఇంద్రవజ్ర' వృత్తమును గూర్చి వ్రాయునప్పుడు, అది 'హారెస్' (Horace) కవి వ్రాసిన ఛందమునకు సరిపోవుచున్నదని సోదాహరణ ముగా చూపెను. ఈ సందర్భముననే; ఇంద్రవజ్ర ఉపేంద్రవజ్ర వృత్తములకుగల పోలికలను గూర్చి వ్రాయుచు; ప్రథమాక్షర భేదము తప్ప రెండింటికిని భేదమే లేదనియు, అదిచెప్పక వేరువేరుగ పేరులుంచుటవలన తికమక కలుగుచున్న దనియు, బ్రౌనుదొర వ్రాసెను[9]. మన భాషా సంప్రదాయములతో పరిచయమంతగా లేని పాశ్చాత్యులను, ముఖ్యముగా, మనస్సులో నుంచుకొని ఆతడిట్లు వ్రాసినాడన వచ్చును.

'దండకము' ను గూర్చి వ్రాయుచు నది గమకము గల వచనమనియు, దానిని ఇంగ్లీషులోని 'బ్లాంక్‌వెర్స్' (Blank Verse) తో పోల్చవచ్చుననియు, దానికి — సాధారణముగా — పాదనియమము లేదనియు, బ్రౌనుదొర వ్రాసెను[10].

బ్రౌనుదొర, గణములను గూర్చి వ్రాయునప్పుడు; లాటిన్, గ్రీక్ మాట లను ప్రక్క-ప్రక్క-చూపి; వివిధగణములలోని గురులఘువులను, పాశ్చాత్యులు సులభముగా జ్ఞాపకముంచు కొనుటకు వీలుకల్పించెను. వివిధ వృత్తములకు లక్షణమును చెప్పునప్పుడు, లక్ష్య సమన్వయము కూడ చేసి చూపెను. ఈ లక్ష్య ములు వివిధములైన సంస్కృత గ్రంథములలో నుండి ఎత్తి చూపబడినవి. ఈ కృషి యందాతనికి, నాటి తెలుగు పండితులు సాయము చేసినారనుటలో సంశయములేదు. బ్రౌనుదొర వారికి కృతజ్ఞతను తెలుపుకొని, తన సహృదయతను వెల్లడించినాడు

---

9. "This very common metre (Indra Vajra) is the same as is used by Horace :-

'Trahuntque siccas machinae carinas.' But the intial may be long at pleasure. Instead of mentioning this liberty, native writers called the variety of upendra Vajra (Ibidem)

10. "......what is longer, falls under the denomination of (Dandaca) measured prose, which, like the English blank verse, is unlimited in length; but a love of obscure phrases leads the native teachers to state, that this verse extends from 26 to 999 syllables. In plain English, it has no limit" (Ibidem)

కూడ[11]. ఇట్లని అతడు కేవలము పండితులు చెప్పిన పద్ధతినే అనుసరించుచు వచ్చినాడనుటకు వీలులేదు. ప్రస్తారము వలన సాధింపనగు వృత్తసంఖ్యను గూర్చి వ్రాయుచు, వాటికిని కవులుపయోగించు వృత్తముల సంఖ్యకును చాల భేదమున్న దనియు, ఛందశ్శాస్త్రములో చూపబడిన వృత్తసంఖ్య, సాధింపనగు అవకాశమునే చూపునదిగాని యథార్థముగా వాడుకలోనున్న వాటిసంఖ్య చూపదనియు, వాటి ఉప యోగము తక్కువ అనియు; నిష్కర్షగ బ్రౌనుదొర చెప్పెను[12].

"అర్ధసమ వృత్తము" లను గూర్చి వ్రాయుచు, అట్టివి "హొరెస్", (Horace) "మిల్టన్" (Milton) మొదలైన కవుల రచనలలో కలవనియు; సామాన్యముగా ఇట్టి ఛందస్సు, ఇంగ్లీషు గీతములలో వాడుకలో నున్నదనియు, సోదాహరణముగా బ్రౌనుదొర చూపెను[13]. ఈ గ్రంథము, పాశ్చాత్యులను మనస్సులో

---

11. "I will further confess that, without the aid of these living instructors, I should have found the greatest difficulty in comprehending the meaning of that illustrious light of Sanscrit literature" (Ibidem)

12. "Another conceit......is, that the number of metres is many millions; yet......less than fifty are in use......All the remainder are fabrications of prosodians, which poets reject; and the "millions" are merely the possible sum of a geometrical series of numbers, which has not the smallest connexion with the art." (Ibidem)

13. "Some fixed meters are on one form in the even lines, and another in the uneven; just as in Horace; 1.8.

    Lydia, dic, per omnes
Te deos oro, Sybarin cur properas amando
    Perdere? cur apricum
Oderit Campum, patiens pulveris atque solis?

Here we see that the second part of the verse is precisely similar to the first couplet. So also in English, to borrow an in instance from Milton :

    The oracles are dumb, No voice or secret hum
Runs round the arched roof with words deceiving,
    Appollo from his shrine, Can no more devine,
With hollow shriek the steep of Delphi leaving, &c.

Here the first half is parallel to the second, as is the case in most of our metres used in songs. Such are called "Ardha Sama Vrittani", or half-equal metres". (Ibidem)

పెట్టికొని వ్రాసినదగుటచే, బ్రౌనుదొర పాశ్చాత్య భాషలనుండి పోలికలను ఎత్తి చూపుట జరిగినది. వీటికి సంస్కృతములో రఘువంశాది గ్రంథములనుండి ఉదాహరణలు చూపబడినవి. అట్లు చూపబడిన లక్ష్యములకు బ్రౌనుదొర, ఆంగ్లానువాదము కూడ నిచ్చెను[14].

సంస్కృతములోని "ఆర్య"ను గూర్చి వ్రాయునప్పుడు; దానిని లాటిన్ భాషలోని (a metre named after Asclepiades) వృత్తముతో పోల్చుటయే గాక, తెలుగులోని కందపద్యమునకు దానికిగల పోలికలను కూడ చూపెను. ఈ సందర్భములోని వాక్యములు, ఉదాహరణలు ఈ క్రిందచూపబడినవి.[15]

"But it is common enough in the modern poetry of the Telugu language; as follows :

Tela Tela Vegudu bulugulu
(తెల తెల వేగుడు బులుగులు)

Cala Cala balucanga jagamu cannulu danai
(కల కల బలుకంగ జగము కన్నులు దానై)

Tela Tela vegucu dammula
(తెల తెల వేగుచు దమ్ముల)

Cheli yallana yudaya sikhiri sikharam bekken".
(చెలి అల్లన ఉదయ శిఖరి శిఖరం బెక్కెన్)

---

14. "Here (Pushpitagram) the first and third lines have twelve syllables, while even the lines have thirteen......The seventh book of the Magham opens in this metre. Thus also in the Raghu Vamsam

Salalita cusuma pravala sayyam
Jwalita mahaushadhi dipica sanaatham
Narapati rativahayam babhuva
Cwachi dasameta parichhada striyamam (IX, 70)

(The prince, without his retinue, passed the night in a sequestered spot reposing on a bed of leaves and blossoms, illumined by wild fire alone.) (Ibidem)

15. (Ibidem.)

కందపద్యములో, సరిపాదములలో మూడవగణము, "నల" మగుట కిది ఉదాహరణముగా బ్రౌనుదొర చూపెను. ఈ పద్యమున కాతని ఆంగ్లానువాద మిది.

"The dawn awoke, melodious notes
Burst forth on every spray;
While gently, O'er the brightening hill
Arose the orb of day."

ఈ క్రింది పద్యమును, కందపద్యములో సరిపాదములలో మూడవ గణము "జ" గణమగుట కుదాహరణముగా, బ్రౌనుదొర ఇచ్చెను.

"Zunnulu gala yadavulu mahi
(జొన్నలు గల యడవులు మహి)

Dunnaca vittaca phalincu torapu modavul
దున్నక విత్తక ఫలించు తోరపు మొదవుల్

Cannavasi palu biducunu
(చెన్నవసి పాలు బిదుకును)

Vannega nela nela cu mudu vanalu guriyan."
(వన్నెగ నెల నెల కు మూడు వానలు గురియున్)

దీనికి బ్రౌనుదొర ఆంగ్లాను వాదము నిట్లు చేసెను.

"Within the honey-dropping woods,
Spontaneous harvests rise;
The kine pour forth their milky floods,
And bounteous are the skies."

"The rhyme in this language (Telugu) is very peculiar: the four lines are alike in the second syllable (Prasa); and in the even lines, the initial of the fourth (seventh) foot (Ganam) rhymes to the (fourth) beginning of the line. This variety is called Canda Padyam, and is the favourite metre in all the larger Telugu poems."

"In all varieties of the Arya metre, we should notice tha the amphibrach (Ja ganam) is uniformly excluded from th uneven feet."

ఈరీతిగా బ్రౌనుదొర; సంస్కృతములోని "ఆర్య"ను, తెలుగులోని కందమును, లాటిన్ గ్రీక్ భాషలలో గల - వీటిని బోలిన - ఛందోరూపములను తులనాత్మకముగ పరిశీలించెను. ఇది అతని పాండితికి నికషోపలము.

సంస్కృతముయొక్క ఛందశ్శాస్త్రమును పఠించుటవలన చాల లాభము లున్నవనియు, సంస్కృత గ్రంథముల సంస్కరణమున ఈ జ్ఞానము పనికివచ్చు ననియు, అతడు వ్రాసెను.[16]

అనన్య సామాన్యమును, బహుముఖమును అయిన ప్రజ్ఞకల బ్రౌనుదొర భారతీయ శిల్పశాస్త్ర విషయములను గ్రహించెను. విగ్రహములను చెక్కు శిల్పితో జరిగిన సంభాషణము వలన, బ్రౌనుదొర, హిందువుల "విగ్రహములు" శిల్ప శాస్త్రము ననుసరించి చెక్కబడుననియు, వాటి కొలతలు నిర్ణయమై యున్నవనియు గ్రహించెను. తరువాత నాతడు, ఆ శాస్త్రములో విగ్రహముల కొలతలను గూర్చి చెప్పిన ప్రమాణములను, ఎన్సైక్లోపీడియా బ్రిటానికాలో వర్ణితములైన పాశ్చాత్య దేశములలోని ప్రఖ్యాత విగ్రహముల ప్రమాణములను పోల్చిచూచి; రెండింటికి సమానమైన ప్రమాణములే యుండుటను జూచి, ఆశ్చర్యపడి, తాను గ్రహించిన విషయమును "మెడ్రాస్ గెజట్"లో వ్రాసెను. అది, తరువాత "ఏషియాటిక్ జర్నల్"లో అచ్చయినది.[17]

---

16. "....it furnishes a yet more important aid in those passages wherein it enables us to detect ommissions and spurious insertions. These occur in nearly all sanscrit manuscripts, and often impede the progress of the reader." (Ibidem)

17. "In a late conversation with a Hindu statuary, I was informed that the proportions of the human form, as exhibited in all Indian sculptures, are derived from an ingenious rule laid down in the Silpi Sastra......which is an ancient Sanscrit work. I have compared these proportions with those of some celebrated ancient statues, as given in the Encyclopaedia Britannica, and find the rule surprisingly parallel." దీని తరువాత, ఒక చిత్రము ద్వారమున కొలతల నిష్పత్తులను బ్రౌనుదొర చూపెను. దాని తరువాత నిట్లు వ్రాసెను.

"These proportions correspond very nearly to those of the Apollo Belvedere, the Grecian Shepherdess, the Antinous, and some other standard works of Greek sculpture." (The Asiatic Journal; Nov. 1828, Page-596.)

సాధారణముగా ఈ కొలతలను భారతదేశములో - పొడుగుపాటి గడ్డి పోచతో గాని, అరటి ఆకుతో గాని, కొబ్బరి ఈనె (నార) తో గాని, తీసికొందురనియు ; తనకు ప్రమాణములను గూర్చి చెప్పిన శిల్పి కాగితమును మడచి చూపెననియు, ఆతడు చూపుచుండగా చాల సులభముగా అర్థమైనదనియు, దానిని మాటలలో చెప్పుట కష్టమగు చున్నదనియు, బ్రౌనుదొర ఈ సందర్భమున వ్రాసెను.[18] విగ్రహముల చేతులు మాత్రము హిందూ శిల్పులు - పాశ్చాత్యుల దృష్టి ననుసరించి - చాల దీర్ఘముగ చేయుదురని కూడ ఆతడు వ్రాసెను.[19] మన దృష్టిలో పురుషోత్తముడు ఆజానుబాహువు గదా !

తానే ప్రజలనడుమ జీవించుచుండెనో వారి దైనందిన చర్యలను, వారు ముఖ్యముగా కొను వస్తువులను, నిత్యజీవితములో వాడుకొను వస్తువులను సూక్ష్మముగ పరిశీలించుచు వచ్చిన బ్రౌనుదొర హిందువులకు ముఖ్యముగా కావలసిన పదార్థములను గూర్చి - వాణిజ్యదృష్టి ననుసరించి - ఒక వ్యాసమును వ్రాసి 1830 ఫిబ్రవరినెలలో ఒక మద్రాసు పత్రికలో ప్రచురించెను.[20] దాని ప్రాముఖ్యమును బట్టి, ఆ వ్యాస మొక వంగదేశములోని పత్రికలో కూడ ప్రకటింపబడెను.

---

18. "A curious circumstance connected with these Indian measures is, that they are always made with a straw, a strip of coconut or plantain leaf. The sculptor who explained the secret to me used a piece of paper, the folds in which may all be made in a few moments, though it has proved so difficult to explain them in writing." (Ibidem ; Page-597.)

19. "......but the arms are always (according to European ideas) made disproportionately long." (Ibidem ; Page–597.)

20. "In February 1830, I printed in a Madras newspaper, a statement regarding trade ; showing what goods are most in request among the Hindus. This was copied into the Bengal newspapers ; and twenty years after I saw it in an American edition of Miss Roberts's. "Characteristics of Hindustan," (Note on Chapter 29.)" (Some Account of the Literary Life of C. P. Brown.)

తరువాత నది, మిస్. రాబర్ట్సు యొక్క పుస్తకములో[21] బ్రౌనుదొర చూచి, తన వ్యాసము ప్రజలదృష్టి నాకర్షించినందులకు చాల సంతోషించెను. తన సలహా వృధా కాలేదని ఆనందించెను.

బహుభాషా కోవిదుడును, సంకుచితత్వము ఏకోశమున లేనివాడును అయిన బ్రౌనుదొర, ఉర్దూలో మహాకవిగా పేరుపొందిన "సౌదా" యొక్క రచనలను సంస్కరింపించి, వాటిని అచ్చునకు సిద్ధము చేయించెను. "సౌదా" (1713-1780)కు, ఉర్దూ సాహిత్యములో గొప్ప వ్యంగ్యరచయిత అనిపేరు. ఇట్లు సిద్ధముచేయబడిన, ప్రతిని "ఇండియా హౌస్ లైబ్రరీ" (The India House Library, Westminster)కి బ్రౌనుదొర ఇచ్చెను[22].

బ్రౌనుదొర ఇంత పరిశోధనాత్మకమైన కృషిని చేయుచు కూడ తీరిక చూచుకొని — నాటి విద్యావిధానముమీద, హిందువుల అచార వ్యవహారములమీద, తెలుగు సాహిత్యముమీద, చాల వ్యాసములు రచించి, వాటిని మద్రాసు పత్రిక (Madras Journal of Literature and Science) లోను, రాయల్ ఏషియాటిక్ జర్నల్ (The journal of the Royal Asiatic Society)లోను అచ్చువేసెను. ఇవి తెలుగు సాహిత్యమునకు, ఆంధ్రేతర ప్రాంతములలో మంచిప్రచారమును తెచ్చెను.

వీటిలో తెలుసాహిత్యముమీద వ్రాసిన వ్యాసము సుదీర్ఘమై, విషయ వైపుల్యము కలదై, నాడు (1839) ఆంధ్రేతర ప్రాంతములలో మన సాహిత్యమును గూర్చి ప్రజలకు తెలిపెను[23].

---

21. మిస్ రాబర్ట్సు వ్రాసిన, 'Scenes and Characteristics of Hindostan, with sketches of Anglo-Indian Society' మొట్టమొదట లండనులో, మూడు వాల్యూములలో 1835 లో అచ్చయినది దీనిని గురించి 'The Asiatic Journal' (May, 1835) లో వ్రాయబడినది. అమెరికాలో ప్రచురింపబడిన 'ఎడిషన్', 1850 ప్రాంతమున విడుదలైనది.

22. "At this time I caused a new and complete edition to be prepared of Sauda, the best poet in the Hindustani language. I have presented this manuscript to the India House library, in Westminster." (Ibidem)

23. The Madras Journal of Literature and Science. 'Essay on the language and literature of the Telugus' 1839; July-October: Pages-43-59; 360-367. Vol. X.

తెలుగు భాషలోగల, క్రైస్తవ గ్రంథములను గూర్చి - పింగళి ఎల్లనార్యుని "తోభ్యచరిత్ర", మంగళగిరి ఆనందకవి "వేదాంత రసాయనము"[24]. బ్రౌనుదొర "నోటీసు" ల ద్వారమున ప్రజలకు తెలిపెను. ఇవి నాడు "మదరాసు జర్నల్" (The Madras Journal of literature and Science) లో ప్రచురింపబడినవి[25].

మరాఠీ భాషకూడ తెలిసిన బ్రౌనుదొర — కొన్నాళ్లు తెలుగు చదివిన తరువాత, నాతనిని మొదటిలో "కంపెనీవారు మరాఠీ" చదువ నాదేశించిరి[26]—ఆ భాష నుండి, మరాఠీ బ్రాహ్మణుల శాఖలకు సంబంధించిన వ్యాసము నొక దానిని (Mackenzie Collection—No. 851.) ఆంగ్లీకరించెను.

సంస్కృతములో గల జాతక గ్రంథములందును, జ్యోతిష గ్రంథములందును వచ్చు రాశుల (మేషాది) పేరులను; గ్రీకు భాషలోని (Zodiac) పేరులతో పోల్చుచు నొక వ్యాసమును బ్రౌనుదొర వ్రాసెను. తరువాతనిది, "కర్ణాటిక్ క్రోనాలజీ" (Carnatic Chronology) లో ముద్రింపబడినది.

నాడు విద్వాంసులలో విశేషముగ ప్రచారములేని, తెలుగులో గల వీర శైవుల సాహిత్యముపై బ్రౌనుదొర ఒక మంచి వ్యాసమును రచించి, మొట్ట మొదట మద్రాసులోను (The Madras Journal of Literature and Science, Vol XI P. 145; 1840) తరువాత ఆ విషయమునే రాయల్ ఏషియాటిక్ సొసైటీ జర్నల్ (The Journal of the Royal Asiatic Society, New Series; Volume V; Pp. 141-148; 1871) లోను ప్రచురించెను. ఈ వ్యాసమునందు (Essay on the Creed and Customs of the JanSams) వీరశైవుల (జంగములు) ఆచార

---

24. "The Vedantarasayanam వేదాంత రసాయనం a Telugu poem in four books written by a Roman Catholic Christian named Ananda, son of Mangalagiri Timmaia about A. D. 1700. It is a summary of the life of our Lord, selected from the Gospels : with an introduction. The style of this poem is greatly admired". (Telugu-English Dictionary; Page–XIV.)

25. Madras Journal of Literature and Science, Vol. XII ; 1840 ; Page–5.

26. "After I had a little Telugu I was desired to read Maratta." (Some Account of the Literary Life of C. P. Brown.)

వ్యవహారములను గూర్చియు, వారి సాహిత్యమును గూర్చియు; విమర్శనా పూర్వకముగ చర్చించి, బ్రౌనుదొరవారి వైశిష్ట్యమును చూపెను. ఈ పరిశోధనా వ్యాసమును వ్రాయుటకు బ్రౌనుదొరను హెచ్. హెచ్. విల్సన్‌దొర ప్రోత్సహించెనట[27].

సమస్త విషయములను నిష్పక్షపాత బుద్ధితో, సత్యదృష్టితో చూడగలిగిన బ్రౌనుదొర; శివలింగమును గూర్చి పాశ్చాత్య లోకమున గల దురభిప్రాయములను విమర్శించి, శివారాధకుల మనస్సులలో, లింగవిషయమై ఎట్టి అసభ్య భావమును కానరాదని వ్రాసి, భక్తుల మనోగతాభిప్రాయమును వ్యక్తము చేసెను[28].

బసవేశ్వరుని మాహాత్మ్యమును వర్ణించు బసవపురాణమును; కుదించి, ఆంగ్లములోనికి పరివర్తనమును బ్రౌనుదొర చేసినాడన్నచో, ఆతనికి దానియందెంతటి మక్కువకలదో తెలియును[29]. వారి ఆచార వ్యవహారములకును, మిగిలిన హిందువుల ఆచార వ్యవహారములకు గల పోలికలను తేడాలను గూర్చి వ్రాయుచు, వారికి ముఖ్యమైనవి – గురు, లింగ, జంగములనియు; బసవేశ్వరుడు కర్మకాండను చాలవరకు తగ్గించి, ధర్మమును సుగమము చేసెననియు బ్రౌనుదొర చెప్పెను[30]. ఈ వ్యాసమున బసవేశ్వరుని జీవితచరిత్రను గురించియు, తత్కాల రాజకీయ సాంఘిక పరిస్థితులను గూర్చియు కూడ వ్రాసెను. వీరశైవమునకు సంబంధించిన

---

27. "When I was in England in 1836 the learned H. H. Wilson desired me to as certain and describe the peculiarities of the Jangams...." (The Journal of the Royal Asiatic Society, New Series; 1871; Page–141.)

28. "This symbol is as separate from indecency in the Hindu mind as circumcision is in the Musulman mind." (Ibidem; Page–142.)

29. "The adventures of Basava, and his death in A. D. 1168 (Coeval with that of Thomas-a-Becket) are narrated in the Basava Puran: of which I many years ago printed an abridgment in English." (Ibidem; Page–142.)

30. "Basava....declared that all holiness consisted in three things" Guru, Linga, Jangam...." (Ibidem; Page–143)

రచన లన్నింటిలోను "ప్రభులింగ లీలలు" ఉత్తమ మైనదని ఆతడు భావించెను[31]. వ్యాసము యొక్క తుదను, జంగములను మిగిలిన హిందువులవలెనే[31]. యోగ్యులని వ్రాసి సౌజన్యమును బ్రౌనుదొర ప్రకటించెను[32].

"రాయల్ ఏషియాటిక్ జర్నల్" లోనే, బ్రౌనుదొర "మలబార్, కోర మండల్, క్విలాన్" ('on Malabar, Coromandel, Quilon etc.') అను మాటలమీద ఒక వ్యాసమువ్రాసి, వాటిని వ్యుత్పత్తిని తనకు తోచినట్లు చెప్పెను. "మలబార్" అను మాట "ము-అబ్బర్" (Mu-abbar) అను మాట నుండి ("from beyond" the sea.) వచ్చిన దనియు, అదియే కాలక్రమమున, ట్రావెన్కూర్ (Travancore)లోని స్థానికులైన 'సిరియాక్రైస్తవులు' (Syrian Christians) సిరియాలిపిలో వ్రాయుటలో పొరపాటువలన "మలబార్" గా మారి యుండవచ్చునని యు, ఆతడూహించెను[33].

మద్రాసునకు సమీపమునగల "కురుమణిల్" ("Black sand") అను గ్రామ నామమునుబట్టి, పోర్చుగీసువారు తీరమునకు "కోరమండల్" (Coromandel) అని పేరుపెట్టిరనియు, ఇది వారి ఉచ్చారణవలన వచ్చిన మార్పనియు బ్రౌనుదొర

---

31. "The Prabhu Linga Lila is the most pleasing of these volumes...." (Ibidem ; Page-144.)

32. "....I consider them quite as good as other Hindus : and the English....will find agreeable and profitable reading in the volumes written in verse by the Jangams."

(Ibidem ; Page-146.)

33. "The Arabs and Africans who first visited the West coast of India, came "Mu-abbar" : "from beyond" the sea. In the voyages of Ibn Batuta....the country is called Muabbar, without any surmise that this is Malabar. The Syrian Christians who live in Travancore wrote the word in Syriac characters....and it has occurred to me that in careless writing this may have been altered into....Malabar...."

(Ibidem ; Page-147.)

వ్రాసెను[34]. "కొల్లం" అను మాట పాశ్చాత్యుల ఉచ్చారణలో "క్విలాన్" (Quilon) గా మారినదనియు నాతడు వ్రాసెను.[35].

బ్రౌనుదొరకు "మరాఠీ" కూడ బాగుగ తెలియును. ఆ భాషలో "హైదరాలీ-టిప్పుసుల్తానుల చరిత్ర" గల గ్రంథమొకటి అతనికి లభింపగనే, దానిని విషయ వివరణముతో బాటు ఆంగ్లమున అనువదించి, 1849 లో ముద్రించెను. ఇది చరిత్ర పరిశోధకులకు చాల సాయపడు గ్రంథము. ఇది బ్రిటిషు మ్యూజియమునందు గలదు[36].

"మిరాశీ స్వామ్యము" (ఎల్లిస్, బ్లాక్‌బర్న్, మన్రో దొరలు సేకరించిన గ్రంథ విషయము) నకు సంబంధించిన గ్రంథమును, నూతన సంస్కరణలతో ముద్రణమునకు 1850 లో బ్రౌనుదొర సిద్ధముచేసి, 1852 లో దానిని ముద్రించెను. నాడిది మంచి ప్రచారమున నుండెను[37].

బ్రౌనుదొర తెలుగులో నుండి ఇంగ్లీషులోనికి అనువాదము చేసిన గ్రంథములలో, "రాజుల యుద్ధములు" (The Wars of the Rajas) అను "అనంతపురం చరిత్ర", ఐతిహాసక ప్రాముఖ్యము గలది. 1750 - 1810 ప్రాంతమున రచింపబడిన ఇది, బ్రౌనుదొరచే, ఆంగ్లానువాదముతోబాటు మద్రాసునుండి 1853 లో ప్రచురింపబడినది. దీని ముఖపత్ర మిట్లున్నది.

---

34. "A mile or two north of Madras-town there is a fishing village called Kurumanil कुरुमनिल or 'Black sand'; the earliest Portuguese sailors pronounced this Coromandel, and called the whole coast by this name; which is unknown to the Hindus." (Ibidem; Page-148.)

    బ్రౌనుదొర వ్యుత్పత్తులను అందరును అంగీకరింపక పోవచ్చును!

35. "....and Kollam is modernized into Quilon." (Page-148.)

36. "Ramachandra Rava, Panganuri—Memoirs of Hyder and Tippoo....Translated....and illustrated with annotations, by C. P. Brown, 1849."

37. "Three Treatises on Mirasi Right: by....F. W. Ellis.... Lieutenant Colonel Black Burne....Sir T. Munro....with the remarks made by the....Court of Directors, 1822 and 1824....Edited by C. P. Brown; Madras-1852."

The
Wars of The Rajas
being the
History of Anantapuram

Written in Telugu; in or about the year
1750—1810
Translated into English
By
Charles Philip Brown
of the Madras Civil Service
Telugu Translator to Govt.
Senior Member of the College Board Etc.

Madras
Printed at the C. K. S's Press
Church Street, Vepery,
1853

ఇది తెలుగులో తొమ్మిది అధ్యాయముల, డెబ్బది తొమ్మిది పుటల గ్రంథము. చక్కని వ్యావహారిక భాషలో రచింపబడినది. అనంతపురం జిల్లాలో ప్రచలితమై యున్న కథ లిందు గలవు. కీ. శే. డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారిచే రచింపబడి పేరు పొందిన "ముసలమ్మ మరణము" కావ్యమునకు మూలమైన కథ ఇందున్నది. ఒక విధముగా చూచినచో, ఇది "హండే" వారి వంశ చరిత్ర అని చెప్పవచ్చును. ఆ వంశముయొక్క చరిత్ర; ప్రారంభమునుండి గ్రంథము ముగియునప్పటికి "జీవంతుడై" ఉన్న "శిద్ద రామప్ప" వరకు, ఇందు వర్ణితమైనది. గ్రంథాంతమునగల, ఈ క్రింది వాక్యములే ఇందులకు నిదర్శనము.

"శాలీవాహన శకం 1733 అగు నేటి ప్రజోత్పత్తి నామ సం॥ వైశాఖ శుద్ధ॥ 15 ల సరికి జీవంతుడై వున్నాడు. (శిద్ధ రామప్ప). యీ హండేవారి మర్యాదలు: వీరు శివభక్తులు. లింగవంతులు. వీరికి కులదైవమున్ను యిష్టదైవమున్ను అయిన

విజాపురం శీమలోవున్న సొన్నలాపురం శిద్ధరామేశ్వరుణ్ణిగాని యితర దేవతలను కొలవరు. శివపూజచేయకగాని, గంగపానం చేయరు. మధురాహారములేగాని, మధుమాంస భక్షణ చేయరు. యీడేరిన చిన్నదాన్ని వివాహము చేసుకోరు. కాల ప్రమాణం తీరి నష్టము అయితే, వీరశైవాచార పద్ధతిగా సమాధి చేస్తున్నారు [38]."

ఈ గ్రంథముయొక్క ప్రారంభ మిటున్నది—

"పంపాతీరమందు, విద్యానగరమును బుక్కరాయలవారు యేలుచున్నుండగా, అతనికి ప్రధానియైన చిక్కప్పవొడయరు శాలివాహన శకం 1286 అగు నేటి క్రోధి సంవత్సరమందు ఆ విద్యానగరమునకు దక్షిణ ప్రాంత్యమందు, నందేల తాలూకాలో దేవడకొండ దగ్గిర కంబుగిరి స్వామి కొండలో పుట్టివస్తూవుండిన పాండునదిని చూచి, దాన్ని దేవడకొండకు అడ్డము కట్టి, వొక తటాక నిర్మాణము చేసి..... ..." [39]

ఇందు తూర్పిండియా కంపెనీ వారితో, ఈ "హండే" వారికి సంభవించిన లావాదేవీలు కూడ వర్ణితము లగుటచేతను, తరువాత ఉభయులకు పొత్తుకుదురుట కూడ వర్ణింపబడుటచేతను; దీనికి నాడు రాజకీయ ప్రాముఖ్యము కలిగి, బ్రౌనుదొర దీనిని ఆంగ్లీకరించుట జరిగినది. ఆంధ్రదేశములోని అనంతపుర ప్రాంతమున "కంపెనీ" వారి పలుకుబడి ఎట్లు వ్యాపించినదో తెలిసికొనుటకు ఈ ఐతిహాసిక రచన మిక్కిలి ఉపకరించును. ఆంగ్లానువాదము నాటి పాశ్చాత్యుల కుపయోగించి నట్లే, తెనుగు రచన నేటి తెనుగు వారికి పనికివచ్చును.

ఉద్యోగ ధర్మము ననుసరించి ఆంధ్రభాష నేర్చుకొనుచున్న ఆంగ్లేయోద్యోగుల కొరకు, నాడు క్రొత్తగా ప్రభుత్వముచే స్థాపింపబడిన బడులలో బాలురు చదువుట కొరకు; బ్రౌనుదొర కాలమునాడు, ఆంధ్రదేశమున కథావాఙ్మయము విశేషముగ వ్యాప్తికి వచ్చినది. మహాపండితులైనవారు, వ్యావహారికభాషలో ఈ సాహిత్యమును సృష్టించుట నాటి వింత. రావిపాటి గురుమూర్తిశాస్త్రివంటి పండితా

---

38. The Wars of the Rajas – 1853; Page – 79. (Para – 18.)

39. Ibidem. Page – 1. (Para – 1.) కీ॥ శే॥ డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డిగారు "ముసలమ్మ మరణము" మొదటి కూర్పులో - "ఒకానొక త్రిలింగ దేశీయునిచే వ్రాయబడి, బ్రౌన్ దొరగారిచే ప్రకటింపబడిన" అనంతపుర చరిత్రము అను గ్రంథము నుండి ఇందలి కథంగైకొంటిని", అని వ్రాసిరి.

ఖండలుడు (1770 - 1836) వ్యావహారికభాషలో "విక్రమార్కుని కథలు" (1819), "పంచతంత్ర కథలు" (1834) మొదలైనవి రచించి, ఈ ఉద్యమము నకు చాల సాహాయ్యము చేసెను.

ఈ మార్గముననే పోయినవి "తాతాచారి కథలు", వీనిని తన పండితుడైన తాతాచారి చెప్పగా బ్రౌనుదొర సంకలనముచేసి 1855 లో ప్రకటించెను.[40] దీనికి ఆంగ్లమున "పాప్యులర్ తెలుగు టేల్స్" (Popular Telugu Tales) అని పేరు. ఈ పండితుని మెచ్చుకొనుచు, పీఠికలో బ్రౌనుదొర వ్రాసిన దానినిబట్టి ; ఆ పండితుని వ్యక్తిత్వమును, బ్రౌనుదొర సౌజన్యమును మనకు తెలియుచున్నది. దీని ముఖపత్ర మిట్లున్నది —

---

40. గ్రంథము యొక్క Preface, ఏప్రిల్ 17 వ తేదీ (1855)వి, మదారిసులో వ్రాయబడినది. ఇంచలి మొదటి పేరాను - తాతాచారికి సంబంధించిన దానిని - ఇచ్చుచున్నాను. "Preface"

"The following tales were recited to me by Tatachari, a learned Bramin (a native of Nellore) who died in my employ in the year 1843. Tatachari uses a style free from pedantry; his tales were written down from his dictation: and furnish good models of the colloquial Telugu. Several turn upon points of Sanscrit learning." (17th Madras April, 1855) Charles Philip Brown "విషయములు" తరువాత "Notice Regarding Tatachari." అవి, తెలుగు భాషలో ఈ క్రింది వాక్యములు కలవు.

"నెల్లూరి దేశస్థుడైన తాతాచార్యులు కావ్యతర్క వ్యాకరణములయందు నిండా ప్రవీణత గలవాడు. యితను ప్లవనామ సంవత్సరమునకు సరి అయిన ౧౮౪౧ లో సం॥లో చెన్నపట్నములో వుండే, సి.పి.బ్రౌణుదొరగారి వద్దికి వచ్చి తాను బ్రతికి వుండిన పరియంతరము ఆయనవద్ద కొలువులో వుండినాడు. యీ తాతాచార్యులు నిండా పెద్దమనిషి సరసుడు గనుక, సంభాషణలో సమయోచితమైన చిత్ర చిత్ర కథలు చెప్పుతూ వచ్చినాడు ఆ కథలు క్రమముగా వొక గ్రంథముగా వ్రాయించి వాటితో కూడా వేరే కొన్ని కథలు చేర్చి వొక గ్రంథముగా అచ్చువేయడమైనది."
C. P. Brown.

తా తా చా రి క థ లు

Popular Telugu Tales
By
Tatachari

Collected And Published By
Charles Philip Brown

Madras
Printed by D. P. L. C. Connoe, At the Christian Knowledge
Society's Press, Church Street, Vepery.
1855

ఆనాటి పండితులు, పాఠశాలలలో ఈ వ్యావహారిక కథలను పాఠముచెప్పినట్లు తెలియుచున్నది. నాడు, వీనిని తరచుగా పరీక్షలలో విద్యార్థులకు అనువాదమునకై ఇచ్చెడివారు. ఈ కథలు వ్యావహారిక భాషకు చక్కని నిదర్శనములని బ్రౌనుదొర అభిప్రాయపడెను.

ఈ కథలతోబాటు – హైదరాలీ జీవితమునకు సంబంధించిన ఒక ఘట్టము ("హలీముఖాఁ మోసపోయిన కథ") కూడ ముద్రింపబడినది. ఇంక కొన్ని, ఆఖ్యానాత్మకములైన వచనములు ("గాలివాన కథ") కూడ ఇందులో కలవు. ఈ గాలివాన 1851 మే నెలలో మద్రాసు, తత్పరిసరములయందు వచ్చినది. ఇంకను తనదగ్గిర ఉన్న కొన్ని కథలను ముద్రించుటకు ముందే, అనారోగ్య కారణమున బ్రౌనుదొర స్వదేశమునకు తరలిపోయెను.

ఆ రోజులలో, ప్రజలు నిత్య వ్యవహారమున తెలుగు పంచాంగమునే వాడుచుండిరి. శాలివాహన శకమే వాడుకలోనుండెను. కాని, క్రమక్రమముగా ఇంగ్లీషు వారి పరిపాలన స్థిరపడజొచ్చిన తరువాత ; శక సంవత్సరమును, క్రీస్తుశకమును కూడ ప్రజలు నిత్యజీవితమున ఉపయోగింపజొచ్చిరి. ఐనను, ప్రజలు తమ తమ జాబులలో, అధికారులకు చేసికొను విన్నపములలో, గ్రామాధికారులు పంపు రిపోర్టులలో, తెలుగు తిథులనే వాడుచుండిరి. కాలక్రమమున, ఇంగ్లీషు – తెలుగు

తేదీలు గల పంచాంగములు అచ్చయిన తరువాత, ఇంగ్లీషు తేదీలు ప్రచారమునకు వచ్చెను. "తెలుగు రీడరు"నకు తాను చేసిన ఆంగ్లానువాదములో, తేదీలను గూర్చి వ్రాయునప్పుడు, నాటి పరిస్థితులను బ్రౌనుదొర, ఇట్లు రెండు స్థలములందు, ప్రస్ఫుటీకరించెను.

"The Villager's reports are always dated according to the Hindu Calendar: explained in the Ephemeris which I lately printed. But in all the police offices, there are printed Telugu or Tamil almanacs, which show the English date. Thus the English system is becoming known throughout Southern India."[41]

"The English dates are coming into use among Hindus: and are ascertained by means of almanacks printed yearly in Sanscrit, in the Telugu character. But among themselves the Hindus still use only the ancient Hindu method."[42]

ఇందు బ్రౌనుదొర పేర్కొన్న "పంచాంగము" ను అతడే, 1850 లో అచ్చువేయించెను. ఇది అతని పర్యవేక్షణమున జ్యోతిష దొకడు గుణించెను. క్రీ॥ శ॥ 1751 నుండి 1850 వరకును గల కాలమానమునకు సరియైన ఆంగ్ల, హిందు, ముస్లిమ్ కాలములను తెలుపు పంచాంగమిది. ఇది ఆరువందల పుటల గ్రంథము. ఒక్కొక్క పుట, రెండునెలల పంచాంగము నిచ్చును. గవర్నమెంటు ఆఫీసులలో ఉపయోగించుట కొరకు బ్రౌనుదొర దీనిని ప్రభుత్వము కోరిపై సిద్ధము చేయించెను[43]. దీని విషయమై అతడు కావించిన పర్యవేక్షణము, అతనిసర్వతోముఖ ప్రతిభకు నిదర్శనము.

తన నిర్విరామ కృషిచే బ్రౌనుదొర అలంకరించిన ఇంకొకరంగము చరిత్రకు సంబంధించినది; కాలనిర్ణయ విషయకమైనది. కల్నల్ కాలిన్ మెకంజీ, సేక

---

41. English Translation of the Telugu Reader; Page – 34.
42. Ibidem; Page – 55.
43. "......Ephemeris, showing the corresponding dates according to the English, Hindu and Mussalman Calendars, from A. D. 1751 to A. D. 1850."
(Some Account of the Literary Life of C. P. Brown.)

రించిన లిఖిత పుస్తకములను, ఐతిహాసిక సామగ్రిని, పరిశీలించునప్పుడు; కాల క్రమ నిర్ణయముచేసి, చరిత్రను పరిశోధింపవలెనను కుతూహలము బ్రౌనుదొరకు కలిగెను. వివిధదాక్షిణాత్య భాషలలోగల, సామగ్రిని ఉపయోగించు కొనుటకు తగిన పాండిత్యమును, ఉత్సాహమును గల బ్రౌనుదొర ఈ పనికి పూనుకొనెను. నాడు తెలుగుదేశచరిత్ర, కాలక్రమానుసారముగ వ్రాయబడిలేదు. ఆధారములునుతక్కువగనే యుండెను. ఉన్నసామగ్రియు,'దారితెన్ను'లేని మహారణ్యమువలె గజిబిజిగా ఉండెను. ఆ మహారణ్యములో దారి ఏర్పరిచి, కొన్నికొన్ని మజిలీలను స్థాపించుటకు బ్రౌను దొర సంకల్పించినను; అతనికి సాయము చేసిన వారుగాని, చేయగలిగినవారుగాని ఎవరును లేరైరి. తుదకు, తనకు సహజమైన ధైర్యముతో బ్రౌనుదొర మిక్కిలి శ్రమపడి, చరిత్రయందు పూర్వాపర తిథులను నిర్ణయించి; తేదీ ప్రక్కను ఐతిహాసిక విషయమును వేయుచువచ్చి ఐదుసంవత్సరముల కృషి తరువాత తొమ్మిదివందల సంవత్సరముల చరిత్రను కాలక్రమాను సారముగా సరిపెట్టెను[44]. ఈ పని చాలకష్టముతో కూడినది. సామగ్రి చాలవరకు సిద్ధముగనున్న నేటికాల మందే, ఈపని "ప్రత్తిపని"! నాటిసంగతి చెప్పనక్కర లేదుగదా!

తెలుగు కన్నడ దేశముల చరిత్రకు సంబంధించిన "పట్టికలు" (Cyclic Tables of Hindu and Mahomedan Chronology, regarding the History of the Telugu and Kannadi Countr es) మద్రాసులో 1850 లో బ్రౌనుదొరచే ముద్రింపబడెను. ఇందలి విషయ సూచికలో, గ్రంథమున పది అంశములున్నట్లుగా చూపబడినది. అవి ఇవి.

---

44. "At the end of five years, reading whenever I had leisure, I was in possession of a complete clue through nine centuries."

"... ..Next to the Telugu Grammar, this is the most intricate task I ever undertook. The book will have few readers, but it will solve many a doubt." (Ibidem)

ఎప్పుడో కలుగు సంశయము నివారింపబడుటకై బ్రౌనుదొర ఇంత శ్రమపడినా డన్నచో, అతని పరిశోధనా దృష్టి స్వయం వ్యక్తముగదా!

1. Cyclic Tables A. D. 967 until 1866.
2. Synonymous key.[45]
3. Index to Dates.[46]
4. Table of Kali, Salivahana Sakam, and A. D.
5. Enigmatical phrases for Numerals.
6. On names used in the Zodiac.
7. Geneological Notices — మైసూరు, యాదవ, విజయనగర, చాళుక్య, కొంకణ, కొల్లం family and era.
8. On fragments of earlier History.
9. On the Kali era.
10. On Hejri, Vilayati and Samvat.

ఈ "విషయసూచిక"యే, గ్రంథము సిద్ధముచేసిన బ్రౌనుదొర యొక్క పాండిత్యమునకు "పతాక".

ముస్లిముల "హిజరీ" ని గురించి వ్రాయుచు బ్రౌనుదొర, అది దక్షిణమున క్రీ॥ శ॥ 1600 నుండి బాగుగా కన్పట్టుచున్నదనియు, "ఫసలీ"ననుసరించిన లెక్క క్రీ॥ శ॥ 1650 కంటె ముందు కన్పట్టుట లేదనియు వ్రాసెను[47].

---

45. "In the following two tables any cyclic year in the last three centuries (between the 77th and 82nd cycles) may be easily found......In the first table the sixty names stand in the Indian Cyclic order. In the second they are arranged according to the English alphabet." (Cyclic Tables by C. P. Brown–1850.)

46. ఉదాహరణార్థము, ఒకపేరు దగ్గర వ్రాయబడినదానిని చూపుచున్నాను.

"Tanisha, Tannashah; a title borne by Abdul Hasn Padshah: who ruled Golconda from 1529. His ministers were Accanna and Madanna, 1539." (Ibidem; Index.)

47. "The Musulman Aera named Hejri was introduced into the Indian Peninsula about A. D. 1600; and the Fasli reckoning cannot be discoved in any document earlier than A. D. 1650." (Ibidem; Page–63.)

తూర్పిండియా కంపెనీయొక్క "హిందూ గుమాస్తాలు" మాత్రమే "ఫసలీ" లెక్క నుపయోగించు చున్నారనియు; క్రీ॥ శ॥ 1800 నాటికి దేశము ఇంగ్లీషువారి చేతులలోనికి రాగానే ఈ లెక్కకు ప్రాముఖ్యము హెచ్చినదనియు, అప్పుడు "ఫసలీ" సంవత్సరము జూలై 13 వ తేదీని వచ్చినందున, నాటినుండి ఇది సౌర మాన సంవత్సరముగ మారి, లెక్కలలోనికి వచ్చినదనియు దీనికి నెలలు లేవనియు; బ్రౌనుదొర విపులముగా వ్రాసెను[48].

తరువాత "కొల్లం" శకమును గూర్చి వ్రాయుచు, ఇది "క్విలాన్" (Quilon) అని నేడు పిలువబడుచున్న నగరమునకు మలయాళ నామమనియు, ఈ శకము కేరళదేశమున ప్రచారము నందున్నదనియు, ఇది క్రీ॥ శ॥ 825 నుండి వాడుకలో నున్నదనియు, బ్రౌనుదొర వ్రాసెను[48].

"కలి" శకమును గూర్చి ఇందు బ్రౌనుదొర విపులముగా చర్చించెను. క్రీస్తు పూర్వము 3101 లో నిది ప్రారంభమైనదనియు, నాటినుండి హిందువులు, కాల మును అరువది సంవత్సరముల ప్రమాణము ననుసరించి, భాగములుగ విభజించుచు వచ్చిరనియు నాతడు వ్రాసెను. హిందువులు కలియుగము — ప్రమాదినామ సంవత్సర చైత్ర శుద్ధ శుక్రవారము నాడు ప్రారంభమైనదని అందురనియు, అది— అంతకు పూర్వమున్న అరువది సంవత్సరముల ప్రమాణములో, 13వ సంవత్సర మనియు బ్రౌనుదొర వ్రాసెను. ప్రభవనుండి, మొదటి అరువది సంవత్సరముల

---

48. "The Fasli is used solely by Hindu clerks in the East India Company's service....About the year A. D. 1800 when the country became subject to the English, the Fasli year happened to commence on the 13th of July. Whereupon the English constituted that day as the beginning of the Fasli year : which thereupon was metamorphosed into a solar reckoning : but devoid of months : being a mere official year."

(Ibidem ; Page–64.)

48. 'The town of Collam, which we call Quilon has given its name to the aera used in the Malayalam country. That aera is reckoned from about A. D. 823." (Ibidem; Page-64)

ప్రమాణమును లెక్కించినచో, అది కలియొక్క 48 వ సంవత్సర మగుననియు అతడు విమర్శించి వ్రాసెను[49].

ఈ "పట్టిక" ల తరువాత; ఈ రంగముననే అతడు చేసినకృషి, 1863 లో లండను నుండి "కర్ణాటిక్ క్రోనాలజీ" (Carnatic Chronology) అను పేర గ్రంథ రూపమున వెలువడెను. మన దేశమును విడిచి వెళ్ళిపోయిన తరువాత ఎనిమిది సంవత్సరములకు ఈ పుస్తకము అచ్చయినది. ఇందు "పట్టిక"లలోని విషయము కూడ కొంత చేర్చబడినది. "పట్టిక" లు అచ్చగు నాటికి తెలియని విషయములు — చరిత్రకు సంబంధించినవి — కొన్ని తెలియగానే, ఆ విజ్ఞానదృష్టి ననుసరించి "పట్టిక"లలోని విషయమును దిద్ది, ఈ గ్రంథమున బ్రౌనుదొర పునర్ముద్రణము కావించెను. ఇట్లు, ఈ "క్రోనాలజీ" కాలపరిణామము ననుసరించి బయలుదేరిన సమగ్ర గ్రంథము. కాని, ఇందును నేటి ఐతిహాసిక విజ్ఞానము ననుసరించి పరీక్షించి నచో, దొసగులు కన్పట్టును. తన కాలమునాటికి ఉపలభ్యమానములైన "సామగ్రి"ని బ్రౌనుదొర ఎట్లు వినియోగించుకొనినాడో చూడవలసిన బాధ్యత ముఖ్యమైనది గనుక, ఆ పరిశీలనమే ఇట చేయబడుచున్నది. ఆధారములంతగా లేని, సామగ్రి విస్తృతముగా లభింపని, ఆరోజులలో ఈ మాత్రమైనను చేయగలిగినాడే! చేసినాడే! యని మనమాతని కృషిని మెచ్చుకొనుచున్నాము.

"కర్ణాటిక్ క్రోనాలజీ" (Carnatic Chronology) యొక్క విషయ సూచికను పరిశీలించినప్పుడు, దీనికిని "కాలనిర్ణయ పట్టిక" (Cyclic Tables) కును గల పోలికలు - తేడాలు పొడగట్టును.

---

49. "The Kali Aera or Age of the World commences in the year 6101 before Christ : and the Hindus have measured the years after that date by dividing time into cycles of sixty years each . . . . they declare that the Kali Yuga is reckoned from Friday (Sudha) the first day of the moon, in the month Chaitra in the year ప్రమాది ; which is not the first but the 13th year of the preceding cycle. For the first cycle is reckoned from Prabhava which is the 48th year of the Kali Aera."

(Ibidem ; Page - 68.)

" Contents "

"Uali, Salivahana, Hejri, Kollam, Samvat, Northern and Southern reckoning;

On Symbols used for Numbers;

The Katapayadi System;

Zodiac;

A New Titular method of Memory;

Method of Lunation;

A Page of the Ephemeris;

Tippoo's system;

Historical Notices — Inscriptions A. D. 990 until 1500;

Historical Records — A. D. 1500 to 1863.

Appendix — On the Cycle of Sixty years;

On Eclipses;

On Initial days;

Names of lands and languages;

Numerous names of the Telugu Country;

Variations in the Calenddr;

Memoir of Col. Mackenzie;

List of C. P. Brown's books."

ఈ విధముగా ; ఇది ఐతిహాసిక విషయములకు, గణిత జ్యోతిష విషయములకు, సాహిత్య సంబంధములైన వాటికి, కూడలి. ఆనాడు తనకు తెలిసిన హిందువుల విజ్ఞాన విషయముల నన్నింటిని, ఈ పుస్తకమున బ్రౌనుదొర ఒకచోటికి చేర్చినాడు. దీని తరువాత,, బ్రౌనుదొర వ్రాసిన ముఖ్యమైన పుస్తకము లేదు. ఈ విధముగా 1863 లో అచ్చయిన ఇది, ఆతని రచనలలో విశిష్టమైనది.

ఈ పుస్తకములో, చరిత్రకు సంబంధించిన సామగ్రి నంతటిని, నిర్ణీత పద్ధతిలో చక్కదిద్ది, కాలక్రమానుసారముగా ఒకచోట బ్రౌనుదొర చేర్చినాడు. క్రీ. శ. 1500 వరకు గల చరిత్రను తెలుపుటకు శాసనాధారములను, 1500 మొదలు 1863 వరకు గల చరిత్రను తెలుపుట గ్రంథస్థ సామగ్రిని, బ్రౌనుదొర

వినియోగించుకొనెను. క్రీ. శ. 1500 పూర్వమునగల ఐతిహాసిక విషయ వివరణకు ; మెకంజీదొర పండితులు సేకరించి ఉంచిన శాసనములే ముఖ్యాధారము లనియు, ఆతని పండితులు కృష్ణానది మొదలు కన్యాకుమారి అగ్రమువరకు గల ప్రాంతమున పర్యటించి, ఐతిహాసిక సామగ్రిని సేకరించిరనియు, బ్రౌనుదొర వ్రాసెను.[50] అనాటికి, ఈ శాసనములలో చాల భాగము ప్రచురింపబడలేదు. ఈ సామగ్రి నంతటిని పరిశోధనాదృష్టితో పరిశీలించి, బ్రౌనుదొర ప్రాచీన రాజ వంశముల వంశవృక్షములను సిద్ధముచేసెను.

ఈ రాజవంశములలో, ఐతిహాసిక ప్రసిద్ధిని పొందిన వంశములనే — యాదవ, చాళుక్య, కొంకణ, విజయనగర, మైసూరు, కొల్లం రాజవంశములనే— బ్రౌనుదొర పరిశీలనకు తీసికొని, వారి వారి వంశవృక్షములను, ఆ యా రాజుల పరిపాలనా కాలమున జరిగిన ముఖ్య విషయములను; ఆతడు పేర్కొనెను [51]. ఈ రాజుల కాలమును నిర్ణయించుటకు; హిందువుల కాలనిర్ణయ పద్ధతులు, కాల పరిగణన పద్ధతులు, ముందు తెలిసికొన వలెను గనుక, వాటిని గూర్చి బ్రౌనుదొర ఈ పుస్తకమున తెలిపెను. ఇట్టి పుస్తకము, ఐతిహాసికముగనా డుపలబ్ధమానము లైన సామగ్రితో కూడినంత వరకు — పూర్ణమైనదని చెప్పవచ్చును.

ఈ సందర్భమున వ్రాయుచు; కొందరు హిందువుల పద్ధతులను ఖండింతు రనియు, తన పని అది కాదనియు, లభించిన సామగ్రి ననుసరించి నిర్వచించుట

---

50. "The following statements....are chiefly taken from Sanscrit Inscriptions, engraven on rocks or on temples in Southern India They were transcribed under the directions of Col. Mackenzie, whose messengers seem to have searched the country between the Krishna and Cape Comorin" (Carnatic Chronology Page – 50.)

51. "Having explained the methods of reckoning time, we proceed to various genealogies of Rajas....I have noticed only the families that are of historical importance; the yadavas, Chalukyas, Koncan, Vijayanagar, Mysore, and Collam". (Ibidem; Preface; Page – V)

మాత్రమే తన పనియనియు వ్రాసి, పరిశోధనలో ఒక ముఖ్యమైన సూత్రమును - సమన్వయము చేయుట అను దానిని — ప్రకటించెను[52].

ఐతిహాసిక కాలమును బ్రౌనుదొర మూడు భాగములుగ విభజించెను. ప్రాచీన కాలమునుండి, క్రీ. శ. 1500 వరకు మొదటి భాగము; 1500 మొదలు 1750 వరకు రెండవ భాగము. 1750 మొదలు 1857 చివరి వరకు మూడవ భాగము[53]. మొదటి భాగములో — హిందూ రాజులు, ముస్లిము నవాబులు పరిపాలించిన కాలమునాటి పరిస్థితులు చెప్పబడినవి. హిందూరాజులను గూర్చి వ్రాయుటకు శాసనాదికమును, ప్రజల వాడుకలో నున్న గాథలను, బ్రౌనుదొర వినియోగించుకొనెను. ముస్లిము నవాబులను గూర్చి వ్రాయుటకు "ఫెరిష్టా" యొక్క "దక్కను చరిత్ర" (Ferishta's History of the Deccan) బ్రౌను దొర ఆధారముగా తీసికొనెను.[54]

రెండవ భాగమున - మనదేశములో పరాసు, పోర్చుగీసు, డచ్చి కంపెనీల చరిత్ర, వ్రాయబడినది. ప్రారంభమునందు వాటి జయము, రానురాను అవి అన్నియు అపజయమును పొంది, ఇంగ్లీషు వారికి తావిచ్చిన విధానమును అందు చెప్పబడెను.

---

52. "Some readers will condemn this system as arbitary and intricate. This cannot be helped. It is their plan, and it is my business to explain it." (Ibidem; Preface; Page – II)

53. "In the first portion of this, I have noticed chiefly the occurrences in the Peninsula....drawn chiefly from unpublished Sanscrit inscriptions. The next pages, as for as the year 1750, there are some curious details regarding the rise and fall of the Portuguese dominions, and the prosperity and failure of the French conquerors. After 1750, the English period commences......" (Ibidem; Preface; Page–V.)

54. "Regarding Musulman history my chief guide has been Ferishta's History of the Deccan; his account, beginning about A. D. 1100 and ending in 1585, is excellently translated by Colonel Briggs, who has rendered the dates clear." (Ibidem)

1750 తరువాత, ఇంగ్లీషు యుగము ప్రారంభమగుననియు, దానికి తాను ప్రత్యేకమైన స్థానమిచ్చితిననియు వ్రాయుచు, యావద్భారత చరిత్రలో దక్షిణ ప్రాంతమున కెక్కువ ప్రాముఖ్యమిచ్చితినని బ్రౌనుదొర చెప్పెను. "ఇంగ్లీషు యుగము" చరిత్రను, పూర్ణముగ చేయుటకై, వివిధములైన పాశ్చాత్యదేశముల రచయితలు, అప్పటప్పట చెప్పిన వాక్యముల నన్నింటిని ఒకచోట చేర్చినట్లును, ఇంత సమగ్రముగ ఐతిహాసిక విషయములు ఒకస్థలమందంతకు పూర్వము ఎచ్చటను లేనట్లును; బ్రౌనుదొర సగర్వముగ వ్రాసెను.[55]

ఇది క్షమింపదగిన గర్వము, నూరు సంవత్సరములకు పూర్వము (1863), మనదేశచరిత్రకు ఒక మార్గమును చూపిన బ్రౌనుదొర వ్రాసినది, అతిశయోక్తి అనుటకు వీలులేదు.

"కర్ణాటిక్ క్రోనాలజీ" లో, ఐతిహాసిక విషయములకు సంబంధించిన భాగముల తరువాత, బ్రౌనుదొర బహుముఖ ప్రజ్ఞకు నికషోపలములు, మన ఖగోళ శాస్త్రమును గూర్చియు జ్యోతిషమును గూర్చియు, అతడు వ్రాసిన భాగములు. "హిందువు"ల ఘనతను గూర్చి చెప్పుచునే, వారికి చరిత్రదృష్టి లేకపోవుట శోచనీయమని తలంచినాడు[56]. ఇట్లు మంచిచెడ్డలను వేర్పరచిచెప్పు సత్యతత్పరతయే అతనిలోని వైశిష్ట్యము.

నాడు, సర్ విలియమ్ జోన్స్ మొదలైన పాశ్చాత్య విద్వాంసుల కృషి ఫలితముగా, ప్రాచీనమైన భారతీయ ప్రతిభ విదేశములలో గుర్తింపబడుచు వచ్చినది. ఆ తరువాతి తరమునకు చెందిన విద్వాంసుడు బ్రౌనుదొర. ఈతడును తన

---

55. "After 1750 the English period commences; and, while I have given particular attention to the South, in later periods the history of all India has been described. I endeavoured to collect all the statements made by authors of all nations; and believe that this is a more complete Chronology of India that has hitherto appeared. It closes with the end of the great mutiny and the apprehension of Nana Sahib."

(Ibidem; Preface; Page - V)

56. "The Hindus themselves, laboriously exact in astronomical observations and calculations, have neglected history."

(Ibidem; Preface; Page - I)

రచనలవలన, పాశ్చాత్యలోకములో — మన ఆధిక్యమును, సాంస్కృతిక రంగములో మన పూర్వులు సాధించిన ఘనవిజయములను, స్థాపించి మన దేశమునకు మహోపకారము చేసెను. "కాలవశమున భారతీయులు పరప్రభుత్వమునకు లోబడి యున్నను, వారు ప్రతిభలేనివారు కారు", అను విషయము బ్రౌనుదొర వంటివారి రచనల వలననే విదేశములలో వెల్లడైనది. నైతికముగ దెబ్బతినియున్న మన వారికి, ఇట్టి రచనలు ఆత్మవిశ్వాసమును కలిగించినవి.

శాసనములలోను, లిఖిత ప్రతులలోను తేదీలను వ్రాయు పద్ధతిని గూర్చి బ్రౌనుదొర చెప్పుచు, ప్రాచీన భారతీయు లవలంబించిన పద్ధతి, తేదీని సులభముగా జ్ఞాపకముంచు కొనుటకు పనికివచ్చునని వ్రాసెను. "దైవజ్ఞ భూషణము" అను గ్రంథమునందు తానా పద్ధతిని చూచినట్లాతడు వ్రాసెను[57]. ఇది మనకు తెలిసిన పద్ధతియే. అంకెలకు బదులుగా; ప్రచారములోనుండి సులభముగా సంఖ్యను జ్ఞప్తికి తీసికొనివచ్చు మాటలను ప్రయోగించుటయే ఆ పద్ధతి. 5 అంకెకు బదులు "శర" మని, 7 నకు బదులు "ఋషి" అని, 9 కి బదులు "గ్రహ" మని — ఇతర సంఖ్యలకు ఇతరములైన సంజ్ఞలను — వాడుట, మనకు తెలిసినదే. కాని, ఇది పాశ్చాత్యులకు క్రొత్త కనుక, దీనిని గూర్చి బ్రౌనుదొర వ్రాసి, నిఘంటువున వలె, ఇట్టిమాటల పట్టికల నిచ్చినాడు.

దీని తరువాత నతడు "కటపయాది" సూత్రము నిచ్చినాడు. ఇది కూడ అంకెలకు సంబంధించినదే. అంకెలను సులభముగా జ్ఞాపక ముంచుకొనుటకు కల్పింపబడినదే. ఒక అంకెకు ఒక అక్షరము నియమింపబడినది. అక్షరము యొక్క వరుస, అంకెయొక్క స్థానమును (ఒకట్లు, పదులు, వందలు, వేలు) నిర్ణయించును. దీనినిబట్టి పెద్దపెద్ద అంకెలను గూడ సులభముగా జ్ఞాపకముంచుకొన వచ్చును. పద్యములలోగాని, శ్లోకములలోగాని సంఖ్యను సులువుగా ఇమడ్చ వచ్చును. లేదా, సులువుగా అక్షరములలో జ్ఞాపకముంచుకొన వచ్చును.

---

57. "Some dates in Sanscrit inscriptions of the Salivahana Sacam are recorded in words on the plan of a Memoria Technica.... These Jyantish phrases are stated in a book called Daivajna Bhushanam." (Ibidem; Page – 20.)

క ట ప యా ది

1	క	ట	ప	య
2	ఖ	ఠ	ఫ	ర
3	గ	డ	బ	ల
4	ఘ	ఢ	భ	వ
5	ఙ	ణ	మ	శ
6	చ	త		ష
7	ఛ	థ		స
8	జ	ద		హ
9	ఝ	ధ		ళ
0	ఞ	న		

ఇందలి హల్లులతో, ఉచ్చారణ సౌలభ్యమునకై అచ్చులు చేర్చబడినవి. వాటికి వేరుగా ఇంక ప్రయోజనములేదు. ఉదాహరణగా 1798 ని గ్రహింతము. "అంకానాం వామతో గతిః" అను సూత్రమునుబట్టి; ఇది 8971 గా వేయబడి, 1798 గా గ్రహింపబడును. పై "కటపయాది" సూత్రమును బట్టి ఇది — "జధసట" అగును[58].

బ్రౌనుదొర, ఈ గ్రంథములో రాశులను (Zodiac) గూర్చి వ్రాసిన భాగము, మన కుతూహలమును ఇనుమడింప జేయునది. ప్రాచీన భారతీయులు, చంద్రుని యొక్క గమనమును పరీక్షించి, చేసిన గణితము, పాశ్చాత్యుల నందరిని ఆశ్చర్య చకితులనుగా చేసినది[59]. ఈ రాశుల పేరులను గూర్చి వ్రాయుచు, బ్రౌను

58. "The first syllable written is the unit, then the ten etc. The number 1798 would be written 8971, represented by the syllables 'Jadhasata'. The vowels are not reckoned, being used merely to from syllables. The system is named, after the Hindu fashion, by the first syllables, Ka Ta Pa Ya with ādi (etcetra) Ibidem Page – 22.

59. The unremitted labour of ages has been devoted by the Hindus to perfecting the calculation of the Lunar motions — in which their correctness is surpassed only by the European improvements of very modern times." ('Treatise on the Chronology of the Hindus' నుండి బ్రౌనుదొర 'Carnatic Chronology' లో ఉదహరించెను.

దొర బృహజ్జాతక మందును, జాతక పారిజాతమందును, సంస్కృతనామములతో బాటు గ్రీకు నామములు కూడ శ్లోకములలో గలవని చూపెను. 1827 లో, విష్‌దొర (Mr. Whish) హిందువుల జాతక పరిజ్ఞానమును గూర్చి వ్రాయుచు, పైని పేర్కొనబడిన రెండు సంస్కృత గ్రంథములందును, గ్రీకు మాటలు కలవని, ఆ మాటలు గల శ్లోకములను చూపెను[60]. తనకీ విషయము ముందే తెలియుననియు, విష్‌దొర వ్రాసినది సత్యమనియు బ్రౌనుదొర వ్రాసి, ఆ శ్లోకముల నుదాహరించెను. మాటలు, గ్రీకు భాషలోనివిగమక, సంస్కృతమున వాటి స్వరూపము కొంత మారియున్నది. ఈ మాటలు గల శ్లోకమునకుముందు, గల సంస్కృతరచయిత, "రాశులకు ఈ పేర్లను గలవు" అని గ్రీకు మాటలను శ్లోకములో నిమిడ్చెను.

బ్రౌనుదొర ఈ రెండు శ్లోకములను; తెలుగు అక్షరములు, గ్రంథాక్షరములు గల మూలములనుండి, ఇంగ్లీషులిపిలో తన పుస్తకమున ఇచ్చెను[61]. బృహజ్జాతక, జాతక పారిజాతములలో, ఈ పేరుల విషయమున కొన్ని పాఠభేదములు కలవు. కాని, గ్రీకుభాష తెలియనివారిచే, ప్రతులు వ్రాయబడుటచే ఈ పాఠభేదములు వచ్చినవని నిర్ణయింపవచ్చును. ఇప్పుడు అచ్చగుచున్న బృహజ్జాతకమున, ఈ గ్రీకు మాటలు గల శ్లోకము ఇట్లున్నది.

"క్రియ తావురు జితుమకులీరలేయ
పాథోన జూక కౌర్ప్యాఖ్యాః ।
తౌక్షిక ఆ కోకేరో, హృద్రోగశ్చాన్త్యభం
చేత్థమ్" (శ్లో॥ 8॥)

---

60. On the origin and antiquity of the Hindu Zodiac–Whish C M.

61. జాతక పారిజాతము — Kriya tauru jutuma kulira
Leya Parthona Juka Korpakhyah
Tawxica Akokero
Hridrog aschsthasih cramasah
(బ్రౌనుదొర ఇచ్చిన పాఠము)

బృహజ్జాతకము — Kriya tavuru jituma kulira
Leya Parthona juaka korpyakhyah
Tauxica Akokero
Hridrog asch – antyabham chettham
(బ్రౌనుదొర ఇచ్చిన పాఠము)

(Carnatic Chronology; Page – 23.)

ఈ శ్లోకములోని మాటలకు, గ్రీకు మూలమును, ఇంగ్లీషు, అనువాదమును బ్రౌనుదొర ఇట్లు చూపెను [62]

"Krios (the Ram) — Kriya (అని వ్రాయబడినది)
Taurus (the Bull) —Tavuru
Didymus (the twins) — Juthuma, Jituma
Karkinos (the crab) — Kulira ("The only Sanscrit word. I believe Karkina to be the proper word.". — C. P. Brown.)
Leon — Leya (the lion)
Parthenos (the Virgin) —Parthona
Zygus (the scales) — Juka
Scorpios (the scorpion) — Korpya
Taxicos (the archer) — Taukshica
Aigokeros (the sea-goat) — Akokero
Hydrochoos (Aquarius) — Hridroga
Ichthyes (the fish) — Isthusi"

ఇప్పుడు, సంస్కృత శ్లోకములోని గ్రీకుమాటలు ఎట్లు రూపాంతరములు పొందెనో తెలియుచున్నదిగదా ! గ్రీకు భాష తెలియని లేఖకుల వలన ఇట్టి మార్పులు పొందిన వనవచ్చును.

ఇట్లు బ్రౌనుదొర "కర్ణాటిక్ క్రోనాలజీ" లో రాశుల పేర్లను గూర్చి సవిమర్శముగ వ్రాసి, తన పాండిత్యమును ప్రకటించెను.

ఈ అంశములపై రచనలేగాక ; అందు తెలుగు, తెనుగు, ఆంధ్ర శబ్దముల విచారము, తెలుగుదేశముయొక్క ఎల్లలు మొదలైన విషయములపై చర్చలు గలవు. గ్రంథాంతమున, కల్నల్ కాలిన్ మెకంజీ యొక్క జీవిత చరిత్ర అతి

62. Ibidem ; Page - 23.
"I was already aware of the existence of the Greek words in Sanscrit treatises, having met with them in a manuscript key to astrology. It is in the Arya metre, resembling that used by Horace." (C. P. Brown.)

లఘువుగా వ్రాయబడినది. పుస్తకము, బ్రౌనుదొర అచ్చువేసిన గ్రంథముల పేర్లతో, ముగియుచున్నది. ఈ గ్రంథమున బ్రౌనుదొర తనకు తెలిసిన విషయముల నన్నింటిని, వేరు వేరు శీర్షికల క్రింద ప్రకటించి, లఘు విజ్ఞాన సర్వస్వముగ దానిని రూపొందించినాడు. ఈ విస్తృతిని బట్టియే, దీనిలో ఐతిహాసిక విషయము లందు కొన్ని పొరపాట్లు పడినవి. అందులకు కారణము నాటి విజ్ఞానము పరిమిత ముగ నుండుటయే గాని, వేరేదియు కాదు.

ఈ పుస్తకములో బ్రౌనుదొర చేర్చిన వ్యాసములు కొన్ని, నాటి ప్రముఖ పత్రికలలో అచ్చయినవి. అన్నియు నొకచోట ఉన్నచో బాగుండునని కాబోలు, వాటిని కూడ అతడు ఇందు చేర్చెను. తాను వేరుగా కొన్ని వందల పుటలలో ముద్రించిన "పంచాంగము" (Ephemeris) నుండి, ఒక మాదిరి పుటనుకూడ ఇందు చేర్చినాడన్నచో, ఈ "కర్ణాటిక్ క్రోనాలజీ"ని ఎంత సమగ్రముగా చేయవలె నని బ్రౌను తలంచెనో తెలియుచున్నది. ఇది లండను నుండి అచ్చగుటచే, బ్రౌను దొరకు కావలసిన సామగ్రి అంతయు అందుబాటులో నుండి ఈ పుస్తకమున దానిని చేర్చుటకు వీలైనది. దీనిలోని విషయము ఇప్పుడు కొంత ప్రాతపడినను, బ్రౌనుదొర నాటి కృషికి విలువ తగ్గదు.

బ్రౌనుదొర క్రైస్తవ మతమునకు, సాహిత్య దృష్టి ననుసరించి చేసిన సేవ కలదు. అతడు తన పాండిత్య వైభవమును - బైబిలు ననువాదము చేయుటలోను, తత్సంబంధమైన కథలను పరిశోధనా దృష్టితో, పరిశీలించుటలోను, వినియోగించెను. ఇట్టివాటిలో ప్రవక్త బలామ్ (Prophet Balaam) నకు సంబంధించిన విషయమొకటి.[63] హీబ్రూ భాష బాగుగా వచ్చిన బ్రౌనుదొర, దానికి సంబంధించిన వాదోపవాదములలో పాల్గొని, ప్రవక్త బలామ్ పేరు ననుసరించి వచ్చు అంకెలను, సరిగా లెక్కించెను. ఇది, ఒక లేఖా రూపమున 1847 లో "క్రిస్టియన్ అబ్జర్వర్" (The Christian Observer)

---

63. "In 1847 I wrote an article in the Christian Observer in answer to a silly story respecting the prophet Balaam, in which the Hebrew characters are counted up as equalling 666."
(Some Account of the Literary life of C. P. Brown.)

పత్రికలో బ్రౌనుదొర ప్రకటించెను.[64] హీబ్రూ భాషయం దాతనికింత పాండిత్య మున్నది !

సెయింట్ లూక్ (St. Luke) సువార్తను తెలుగులోనికి అనువాదముచేసి బ్రౌనుదొర దానిని 1838 లో ప్రచురించెను. నాడిది, క్రైస్తవమత ప్రచారము చేయుచుండిన రచనలలో పేర్కొనబడి పొగడబడినది.[65] దీనినే, తన పోష్య వర్గమున నున్న ఒక జంగము కవిచే, బ్రౌనుదొర పద్యములలోనికి వ్రాయించెను. ఈ పద్యానువాదము 1854 లో ముద్రింపబడినది.

ఫ్రాన్సు దేశమునకు చెందిన ఒక క్రైస్తవ భక్తురాలి అనుభవములను, బ్రౌనుదొర సంపాదించి 1859 లో ప్రకటించెను. ఇది పద్యరూపమున నున్నది. ఈమె సామాన్యురాలు. పేదరాలు. ధనవంతుల ఇండ్లలో సేవకురాలు. అయినను

---

64. ఈ పత్రికలో, ఫిబ్రవరి 1847 లో (పేజి-78) ప్రవక్త బలామ్‌ను గురించి ఇట్లున్నది-
"If, now, we apply the calculation which the cabalists called gematria to the word Balaam, we find its numerical value to be only 142. But if we take the full title, as it stands in Jos. XIII. 22; Balaam son of Beor Sorcerer, this gives the exact Apocalyptic number, 666." దీనికి సమాధానముగా, డిసెంబరు 1847 లో బ్రౌనుదొర ఈ క్రింది లేఖను ప్రచురించెను.

"To the Editor of the Christian Observer.

Sir,—In your Number for February, page 78, your correspondent M. J. M. has calculated that the name of "Balaam, son of Beor, Sorcerer," in Hebrew, gives by calculation the number 666. But he has not copied the Hebrew letters faithfully. The words are "Balaam, beni Baor ha-Kusem," which summed up, amount to (683) six hundred and eighty-three.

Your servant,

G. P. O. Madras, 14th Sep. 1847. C. P. B.

(ఇది, డిసెంబరు 1847 పత్రికలో, పుట - 722 లో అచ్చుయినది. The Christian Observer, Conducted by Members of the Established Church, London.)

65. (1) 36th Report of the British and Foreign Bible Society, Page – 51.

(2) The Bible in Everyland, 1860; Page – 141.

భగవద్భక్తురాలని పేరుపొందినది. ఈ అనుభవముల రెండవ ముద్రణము బ్రౌను దొర ప్రకటించెను[66].

బ్రౌనుదొర పరిశోధించి అచ్చువేసిన క్రైస్తవ గ్రంథములలో "నిస్తర రత్నాకరము" ఒకటి. క్రైస్తవ మత ధర్మములను గూర్చి తెలుగు పద్యములలో చెప్పు గ్రంథమిది. దీని పద్యరచన అంత బాగుగా లేక పోవుటవలన, ఒక కవిచే దానిని సరిచేయించి, 1852 లో బ్రౌనుదొర దానియొక్క 3,000 ప్రతులు అచ్చు వేయించెను. ఈ గ్రంథములో నున్న హిందూమత దూషణమును తొలగించి అచ్చు వేసి, బ్రౌనుదొర తన విశాలదృష్టిని ప్రకటించెను[67].

బైబిలు (The Holy Bible) యొక్క ఆంధ్రాను వాదముతో బ్రౌనుదొరకు సంబంధమున్నది. ఈత డాంధ్రదేశములో నున్నకాలమందే(1817-1855) బైబిలును తెలుగులోనికి తీసికొని రావలెనను తీవ్రకృషి జరిగినది. తెలుగులో బ్రౌనుదొరకు గల పాండిత్యము, నాటి పాశ్చాత్యలోకమున విదితమైనది గనుక, బైబిలు కమిటీ వారు, అతని సాహాయ్యమును అర్థించుట జరిగినది. కాని, కమిటీలోని వారికి తెలుగు సరిగా రాకపోవుటవలన, ఈతడు మొట్టమొదట పంపినమాదిరి తర్జుమాలను వారు నిరాకరించిరట[68].

ఇంక కమిటీవారికి తేలని సమస్య మరొకటి సంభవించినది. ఏ "గ్రీకు" మూలమును, ఏ "హీబ్రూ" మూలమును గ్రహించి పాఠ నిర్ణయము చేయవలెను

---

66. The Experience of A. Nicolas, (in Verse) Second Edition (Edited by C. P. Brown) — 1859.

"Commonly called the good Armelle ; a poormaid servant in France . . . . . and yet a noble . . . . servant to the King of Kings."

67. "The Apostles taught Christianity without revieng idols. Why should not modern teachers imitate this courteous method ?"

(Some Account of the Literary Life of C. P. Brown.)

68. "Meanwhile the Telugu translation of the Bible was carried on though slowly. The Bible Society Committee rejected the first specimens which I prepared, for the members knew nothing of Telugu." (Ibidem.)

అను ప్రశ్నకు వారిలో వారికి ఏకవాక్యత కుదరలేదు. కమిటీలో సభ్యుడయిన రివరెండు టి. బ్రోథర్‌టన్ (Rev. T. Brotherton) అను మిషనరీ, ఈ విషయమును బ్రౌనుదొరకు లేఖ మూలమున తెలియజేయుచు, సభ్యుల వాదోప వాదములకు అంతములేదనియు, ఇవి ఇటులనే కొనసాగినచో తుట్టతుదకు బైబిలు అనువాదమే యుండదనియు, కనుక బ్రౌనుదొర స్వయముగా అనువాదమునకు పూనుకొని, తెలుగు దేశములో "చర్చి" కి పునాది వేయవలెననియు, ప్రార్థించెను[69].

మూల గ్రంథము యొక్క పాఠనిర్ణయమున శ్రమలిట్లుండగా, అనువాద విషయమున బ్రౌనుదొర పడినపాట్లు లెక్కలేనన్ని తెలుగులోనికి, బైబిలును అనువదించు నప్పుడు బ్రౌనుదొర — సంస్కృత, వంగ, తమిళ, మహారాష్ట్రి, కన్నడ భాషలలోగల బైబిలు అనువాదములను తరుచుగా సంప్రతించెడివాడు. అనువాదము పూర్తియైన భాగమును గ్రీకు, హీబ్రూ మూలములతో పోల్చి చూచెడివాడు[70], బహుభాషావేత్తయైన బ్రౌనుదొర, నలుగురైదుగురు పండితులు చేయవలసిన పనిని తానొక్కడే నిర్వహింప గలిగినాడు. ఇంత పాండిత్యము కమిటీవారికి నచ్చలేదు కాబోలు!

69. "In a letter addressed to me by the Rev. T. Brotherton, a Zealous missionary, a member of the Committee, I find these words. 'The Committee have not decided which edition of the Greek text they will use. The controversy will probably terminate when they have decided that "no part of the text is genuine This will show you that there is no hope of getting a Telugu version of the Old Testament Scriptures. The disputes about the Hebrew text will be endless. You must therefore yourself lay the foundation of the Church in the Telugu country, or it will never be founded at all.

(Ibidem)

70. "In preparing a Telugu version of the scriptures, I continually used the translations printed in Sanscrit, Bengali, Tamil, Marata and Kannadi ; in revision I compared the work with the original Hebrew and Greek. In rendering words I have chiefly adhered to D'oyly and Mants' commentary, and that by Dr. Adam Clarke." (Ibidem)

బైబిలును భారతీయ భాషలలోనికి పరివర్తనము చేయుటలో గల ముఖ్య కష్టము, ఆయాభాషలలో తగిన పదజాలము లేకుండుటయే యనియు, కేవల వచనాను వాదము వలన మూలములోని సొగసు చెడుననియు బ్రౌనుదొర తన అభిప్రాయమును చెప్పెను[71].

ఎల్లరును అనువాదము చేయగలమను వారేగాని, సరిగా చేయగలిగిన వారు లేరనియు, దేశభాషలను పదిసంవత్సరములైనను, అభ్యసించినగాని ఒకమాదిరి అనువాదము నైనను చేయగలుగుట అసంభవమనియు బ్రౌనుదొర వ్రాసెను[72]. కొందరనువాదకులకు గల దురభిమానము, అజ్ఞాన జనితమని కూడ వ్రాసెను. ఈ వాక్యములో, "కమిటీ" వారు తన అనువాదమును లెక్కచేయక పోవుటకు సమాధానము కనబడును. అందును, అంతశ్శైత్యము లున్నవి గాబోలు!

బైబిలును తెలుగులోని కనువదించునప్పుడు, అనువాదకునకు మూలములోని మాటలకు తగిన పదములు తెలుగులో దొరకనప్పుడు, మూలములోని మాటలనే వర్ణక్రమ పద్ధతిని వ్రాసి విడుచుట మంచిదని బ్రౌనుదొర యూహ. తన యనువాదమున కొన్నిచోట్ల బ్రౌనుదొర ఈ పద్ధతినే యవలంబించెను. క్రైస్తవ మతమునకు జీవగఱ్ఱలైన; బాప్టిజమ్ (Baptism), వైన్ (Wine) మొదలైన మాటలు; అర్థానుసారముగ అనువాదము చేసినచో, వాటికిగల ధార్మికార్థము

---

71. "Many passages which in English seem easy, are hard to translate correctly. In fact to translate the Bible into any one of the Indian Peninsular languages is a task resembling that of making bricks without straw. The words required in some important passages do not exist in Telugu. If the New Testament, written in prose originally, suffers in a literal version, how much greater is the sacrifice of elegance when the poetry of Isaiah or David has its carved work beaten to pieces with the hammers of a prose translation." (Ibidem)

72. "The wranglings among those who fancy they can translate, arise from want of learning; having little they squabble about it. Had they the patience to study for ten years they would be wiser. They talk about translating into Hindu tongues, and pass judgement on translations, while they are mere beginners." (Ibidem)

సరిగా రాదుగనుక, వాటినట్లే, బ్రౌనుదొర తన యనువాదమున నుంచెను[73]. కొన్నిచోట్ల క్రొత్తమాటలను సృష్టించి, ప్రయోగించెను. మిగిలిన భాషలలో వలెనే, తెలుగులోకూడ, క్రైస్తవమతము నూతన పదజాలమును సృష్టించి, ప్రచారమునకు దెచ్చునని బ్రౌనుదొర వ్రాసెను[74].

తెలుగు బైబిలు 1857-1860 సంవత్సరముల నడుమ, మద్రాసునుండి పూర్తిగా ప్రచురింపబడెను. ముఖపత్రమునుబట్టి అది "గార్డన్", "ప్రిషెట్" అను దొరలచే, 1815-1840 సంవత్సరముల మధ్యకాలమున, అనువాదము చేయబడిన దని తెలియుచున్నది. కాని, దానిలోని చాలభాగము బ్రౌనుదొర ఇంటిలో సిద్ధము చేయబడినదట[75]। ఇదియే 1859 లో, "వార్డ్లా", "హే" దొరల అనువాదముగా (Wardlaw and Hays' version) చిన్నచిన్న మార్పులతో ప్రచురింపబడినదట। ఈ మార్పులంత పేర్కొనదగినవి కావని, బ్రౌనుదొర వ్రాసెను.

ఈ విధముగా బ్రౌనుదొర, క్రైస్తవ మత సంబంధమైన గ్రంథముల విషయమునను కష్టపడి పనిచేసెను. ఆంధ్రభాషా సాహిత్యముల అభివృద్ధికి ఆతడు కృషిచేసినంత మాత్రమున, ఆతడు తన దేశాభిమానమునుగాని, మతాభిమానమును గాని విడిచినాడని తలంపరాదు. నాడుగాని నేడుగాని, విడువవలెనని ఎవరును

---

73. "In preparing a new Telugu version of the Holy Bible (a task which I commenced twenty years ago) I have retained a few words untranslated, for instance, Wine: which is derived through Greek and Latin from Hebrew. All the versions say draxa rasam (grape juice) but this is not correct We might as well use wool for shawl or silk instead of balloon .....Some words, as "baptism" should be preserved untranslated......" (English-Telugu Dictionary; Page - 5.)

74 "In Tamil and Telugu, as well as in Greek and Latin, Christianity will gradually produce a some what new dialect: in Tamil it is already perciptible." (Ibidem)

75. "The title page states that it is the translation prepared by Messrs. Gordon and Pritchett in the years 1815-1840, but the phraseology shews that many pages are printed from the version prepared in my house." (Some Account of the Literary Life of C. P. Brown.)

వాంఛింపరు. ఇవన్నియును వ్యక్తిగతములైనవి. వీటివలన సంకుచితత్వ పరిమితత్వములు మానవుని మానవత్వమునకు రానంతవరకు, ఇతరులకివి అనావశ్యకములు. వీటివలన బ్రౌనుదొరకు, సంకుచితత్వ పరిమితత్వములు వచ్చినట్లులేదు।

తెలుగు భాషనేర్చుకొనగోరు ఆంధ్రేతరులకు - ముఖ్యముగా నాటి ఇంగ్లీషు వారికి - పనికివచ్చు గ్రంథజాలము నంతటిని, బ్రౌనుదొర ఒక్కడును సంసిద్ధము చేయగలిగెను. తెలుగునకై వ్యాకరణము ఛందస్సు, వాచకములు, నిఘంటువులు మొదలగునవి వ్రాసి తెలుగు నేర్చుకొనుటకు కావలసిన సమగ్రపుస్తక సంపత్తిని కల్పించిన ఖ్యాతి బ్రౌనుదొరకు దక్కినది. వాచకములో మొదటి భాగములో కథలు, ఉత్తరములు, నేరముల విచారణలు; ప్రజల భాషలో ప్రజలనుగురించి కలవు. రెండవ భాగములో ఆంగ్లానువాదము; మూడవ భాగములో వ్యాకరణాంశములు. చిన్న నిఘంటువు కలవు. ఇది తెలుగునేర్చుకొనగోరు విదేశస్థులకును, ఆంగ్లము నేర్చుకొను స్వదేశస్థులకును కూడ ఉపయోగపడునట్లు వ్రాయబడినది. దీని ముఖపత్ర మిట్లున్నది :—

The Telugu Reader

Being

A Series of Letters, Private and on Business :

Police and Revenue Matters,

With

An English Translation,

Notes explaining the Grammar

And

A little Lexicon

By

Charles Philip Brown

Madras Civil Service,

Member of the College Board, Telugu

Translator to Government, Etc.

Madras.
Printed at the Christian Knowledge Society's Press,
Church Street, Vepery.
1852

దీని పీఠికలో ; తెలుగు నేర్చుకొనగోరువారికి, ఇంగ్లీషు నేర్చుకొనగోరు స్వదేశీయులకు పనికిరావలెనను ఊహతో నిది వ్రాయబడినదని చెప్పబడెను.[76]

దీనిలోని ఒక "మాదిరి కథ"ను క్రింద ఉదాహరించెను. ఇది మొదటి భాగములోనిది. వ్యావహారిక భాషకు విశేషగౌరవమును తన నిఘంటువులందు కల్పించిన బ్రౌనుదొర, ఈ కథను వ్యావహారిక భాషయందే ఉంచెను.

"ఒక దినము, వొక బ్రాహ్మణుడు వొక వూరికి పోతూవుండెను. అప్పుడు చాలా యెండగా వుండెను. గనుక, ఆ బ్రాహ్మణుడు మిక్కిలి అలసి, దోవలో వొక తాటిచెట్టు కింద కూర్చుండి పాలుతాగుతూ వుండెను, అప్పుడు, అక్కడికి కాస్తదూరములో వున్న బ్రాహ్వణులు అతణ్నిచూసి, యీ బ్రాహ్మణుడు తాటి చెట్టు క్రింద కూర్చుండి, పాలు తాగుతూవుండెను, అప్పుడు అక్కడికి కాస్త దూరములో వున్న కొందరు బార్హ్మణులు అతణ్ణి చూచి, యీ బార్హణ్మడు తాటిచెట్టు క్రింద కూర్చుండి, యేమి తాగినాడని, విచారించగా, తాటిచెట్టులో కల్లు అవుతున్నది ; బ్రాహ్మణులు కల్లు త్రాగరాదు ; ఈ బ్రాహ్మణుడు కల్లుతాగినాడని, వారిలో కొందరు చెప్పిరి. అంతట, అందరున్ను అతణ్ని దూషించిరి. కాబట్టి, చెడ్డస్థలములో చేసిన మంచి పనులున్ను చెడ్డపనులుగానే యెంచబడును."

(Page-5.)

ఈ "తెలుగు వాచకము"లోని విషయములకు "ఆంగ్లానువాదము" నొక దానిని ; "English Translations of the Exercises and Documents printed in the Telugu Reader," సిద్ధముచేసి బ్రౌనుదొర దానిని 1852 లోనే ముద్రిం

76. "This volume is intended to aid those gentlemen who are commencing the study of Telugu and those natives who wish to learn English" (Ibidem)

చెను. దీనిలోని విషయమును కొంత గ్రహించుటకు, ఆంగ్లానువాదములోని కొన్ని వాక్యములను చూపుచున్నాను. "Baron - రాజు ; Carriage - బండి (Bandy)"

" The student will observe that the full stop is here used in English, but in Telugu the senence runs on." (Page-12)

తెలుగులో విరామచిహ్నములు విరివిగ వాడబడుట, పాశ్చాత్య సంపర్కము మనకు కలిగిన తరువాతనే అను విషయము ప్రాచీన తాళపత్ర గ్రంథములను చూచినవారి కందరికిని తెలిసిన విషయమేగదా !

బ్రౌనుదొర, "తెలుగు వాచకము"లో తాను ముద్రించిన ఒక లేఖయొక్క ప్రథమభాగముయొక్క ఆంగ్లానువాదము, నిట్లు ప్రకటించెను.

" Addressed to my mother Achamma, sacred as the holy streams of Ganga and Bhagirathi ; (this mode of address is used to widows) your son Jatalkoti Kuppaya writes as follows." (Page - 25)

వితంతువులను సంబోధించి వ్రాయునపుడు "గంగాభాగీరథీ సమానురాలు" అని వ్రాయుట మన సంప్రదాయముగదా ! ఈ విషయమునే బ్రౌనుదొర, పై ఆంగ్లానువాదములో కుండలీకరణ భాగమున వివరించెను. — మన సంప్రదాయములను గురించి అతని కంత తెలియును !

"తెలుగు వాచకము" తరువాత బ్రౌనుదొర సంసిద్ధము చేసినది "వాక్యావళి." ఇంగ్లీషు వ్యాకరణమునకు సంబంధించిన విషయములు, అభ్యాసములు ఇందుకలవు. "పియర్ సన్" వంగభాష వాల్యూము ననుసరించి ఇది వ్రాయబడినదట.[77] ఇది తెలుగు, హిందూస్థానీ, తమిళ భాషలలో అచ్చువేయబడినది. "తెలుగు - ఇంగ్లీషు సంభాషణలు" (Dialogues in Telugu and English with a Grammatical Analysis (Second Edition — 1853, Madras) ; "రూపభేదములతో వుండే టటువంటి ఇంగ్లీషు భిన్నరూప క్రియలయొక్క మాలిక" (A Catalogue of Irregular Verbes in the English Language, with their inflec-

---

77. ".....a series of exercises in English grammar, copied from Pearson's Bengali Volume...." (Ibidem)

tions); "లఘు నిఘంటువు" (A Little Lexicon, explaining such words as occur in the first three chapters of the Telugu Reader and in the Telugu Dialogues — Madras, 1852.) మొదలగునవి వేరు వేరుగా అచ్చువేయించి బ్రౌనుదొర తన కృషి అందరికిని అందుబాటుగ చేసెను. తన "సంభాషణలు" (Dialogues In Telugu and English) అను పుస్తకము పీఠికలో, తెలుగు పదజాలమును ప్రారంభకులు గ్రహించుటకును "సంభాషణలు" చాల తోడ్పడునని వ్రాసెను. ఇది కన్నడ తమిళభాషలలో కూడ ముద్రింప బడెనట.[78] దీనిలోని రచనా విధానము తెలియుటకై ఒక ఉదాహరణము నిచ్చు చున్నాను. (Dialogues - Page—32) "నిప్పులు కురుస్తున్నవి - It rains flames. (A Hindu phrase) నిప్పులు Fires; noun. plu. of నిప్పు n. s. fire, కురుస్తున్నవి are raining, ie. are falling in showers. 3rd pers. plu. neuter pres. tense of కురియుట V. n. to rain."

బ్రౌనుదొరయొక్క తెలుగు వాచకమునకు ఆ రోజులలో విశేష ప్రచార ముండెను. ఆంగ్లము నేర్చుకొనగోరిన మన దేశస్థులు కూడ ఈ పుస్తకమును విశేషముగా నుపయోగించినట్లు తెలియుచున్నది. ఈ గ్రంథములోని బోధన విధానమునే యవలంబించి తమిళము, కన్నడము మొదలైన భాషలలో కూడ పుస్తకములు సిద్ధమయ్యెను. ఈ "వాచకము", 1851 లో "ఒరియా" భాషకు తగినట్లుగ, బ్రౌనుదొర పోష్యవర్గమున నున్న ఒక ఒరియావానిచే అనుసరింప బడినదట!

ఇంత శ్రమపడి కృషిచేసెను గనుకనే నాడు ప్రభుత్వ పరీక్షలకు పాఠ్య గ్రంథములుగ నిర్ణయింపబడిన వన్నియు బ్రౌనుదొర రచనలే. 1855 లో మన దేశమునుండి ఇంగ్లాండు దేశమునకు, ఆతడు ఉద్యోగమును విరమించుకొని పోయిన నాటినుండియు, ఆతని రచనలే తప్పక పాఠ్యపుస్తకములుగ నిర్ణయింపబడుచు వచ్చెనని అతడే వ్రాసెను.[79] నాటికిని నేటికిని (నూరు సంవత్సరముల తరువాత)

---

78. "The same work has also been printed in Tamil and Kannada." (Ibidem)

79. "Since I returned to England my publications have become the sole text-books used by the Government examiners." (Ibidem)

గూడ తెలుగు నేర్చుకొన గోరు ఆంధ్రేతరులకు బ్రౌనుదొర పుస్తకములను మించిన పుస్తకములు ఆంగ్లములో లేవనుట అతిశయోక్తి కానేరదన్నచో ఆతని గ్రంథముల వైశిష్ట్యము వెల్లడియగును.

పైని పేర్కొనబడిన రచనలే కాక, బ్రౌనుదొర ప్రభుత్వము కొరకును, విద్యాసంస్థల కొరకును వందలకొలది పుటలను, ఆంగ్లమునుండి తెలుగులోని కనువదించెను. ఇవన్నియు, ఆతని ఉద్యోగ ధర్మము ననునరించి చేసిన రచనలు కనుక వాటిని విశేషముగా పేర్కొనలేదు.

ఇంత కృషిని చేసినను, వినయముతో ఆతడిట్లు వ్రాసెను.

"I have printed a good deal, but I perceive in every page things which I could amend."[80]

ఇట్లాతడు వ్రాసినను ఈ "లఘు రచనలు" బ్రౌనుదొరయొక్క బహుముఖ ప్రజ్ఞకు తార్కాణములు.

---

80. (Ibidem.)

తెలుగు ప్రజలు — బ్రౌనుదొర

"కంపెనీ" ఉద్యోగియైన బ్రౌనుదొర, ఉద్యోగ ధర్మము ననుసరించి — కడప, మద్రాసు, గుంటూరు, మచిలీపట్టణము, రాజమహేంద్రవరములలో చాల కాలము ఉండవలసి వచ్చెను. ఇంచు మించుగా ఈ నగరము లన్నియు ఆంధ్రనగరము లగుటచే, ఇవియే ఆతని భాషా సాహిత్యముల కృషికి కేంద్రములైనవి. ఈ నగరములనుండి పరిసరములకు ఉద్యోగరీత్యా, ఆతడు రాకపోకలు చేయుటతో— సుమారుగా తెలుగుదేశ మంతటితోడను ఆతనికి పరిచయ మేర్పడెను. నాడు మద్రాసు ప్రెసిడెన్సీకి, మద్రాసు రాజధాని అగుటచే, దక్షిణ ప్రాంతముననున్న తెలుగువారితోడను ఆతనికి సన్నిహితత్వ మేర్పడెను. ఈ సందర్భమున మనము ముఖ్యముగా గుర్తింపవలసినది, ఈ సన్నిహితత్వముయొక్క తత్త్వము. నాటి పరిస్థితుల ననుసరించి, ఆతనికి ఆంధ్రసమాజముతో స్నేహమేర్పడుట కష్టము. ఇందులకై ఆతడంత ప్రయత్నమును చేయలేదు [1]. చేసినను, పాలకపాలితుల నడుమ నిది గాఢముగ పరిణమించుటకును అవకాశములు తక్కువ. కాని, తన భాషా సాహిత్యముల కృషికి ప్రత్యక్ష సహాయకులును, దోహదకారులునైన వారితో మాత్రము బ్రౌనుదొరకు స్నేహము కలదనుటకు నిదర్శనములున్నవి. మిగిలిన ప్రజల విషయమున, ఆతనికి సానుభూతి యుండెడిది [2]. ఉద్యోగమును బట్టి,

---

1. "For the lasr thirty years I never mixed with Hindu Society, feasts or celebrations, and except those who worked with me I had few Hindu acquaintances." (Some Account of the Literary Life of Charles Philip Brown.)

2. "The Telugus are a people quite as highly civilized as any in Europe: occasionally their modes of speech resemble those of Italy."

   (A Grammar of the Telugu Language by C. P. Brown; Second Edition - 1857; Page - 165.)

ఆతనికి ప్రజలతో మిక్కిలి పరిచయముండుటయు ధర్మము కాదు. న్యాయస్థానమున, విచారణ సలిపి న్యాయాన్యాయ నిర్ణయము చేయవలసిన ఆతడు, సమాజములో విశేషముగా సంచరించుటయు తగని పని. ఈ పరిస్థితులు, ప్రజల కాతనిని కొంత దూరమున నుంచినను; "బ్రౌనుదొర దగ్గర న్యాయము దొరకును" అని ప్రజలలో వాడుకపడుటచే, ఆతనికి అర్తులెందరో జాబులు వ్రాసికొనెడి వారు. వాటినన్నింటిని సావధానముగా పరిశీలించి, బ్రౌనుదొర న్యాయము చేసెడివాడు. ఈ జాబులు నాటి జనజీవితమును తెలిసికొనుటకు ముఖ్యాధారములు. ఇవిగాక, లిఖిత ప్రతులను వివిధ ప్రాంతములనుండి తెప్పించుటకై ఆతడు వ్రాయించిన లేఖలును గలవు. ఇవన్నియు బ్రౌనుదొర విషయమున, నాటి ప్రజలకున్న భావములను విశదము చేయగలవు. ఈ జాబులు వ్రాసిన 'వారిలో; పండితులు, పామరులు, కంపెనీ ఉద్యోగులైన తెలుగువారు, ఆతనికి సలహాలను చెప్పు చిన్న ఉద్యోగులు, వర్తకులు, యాచకులు - అందరును కలరు. ఈ లేఖల వైవిధ్యమే, బ్రౌనుదొర - ఉద్యోగమునుబట్టి మాత్రమే కాక - నాడు తెలుగు ప్రజల నడుమ సంపాదించిన ఆదరాభిమానములను, గౌరవమర్యాదలను తెలుపును.

ఏదైన ఉద్యోగమును ఇప్పించవలసినదని, బ్రౌనుదొర నాడు వచ్చిన జాబులకు లెక్కయే లేదు. కొంచెము చదువు వచ్చిన వారందరు, వ్రాయగలిగిన వారందరు; "మమ్ము, మీరువ్రాయించుచున్న తెలుగుపుస్తముల ప్రతులను వ్రాయనిండు." అని అడిగెడివారు. మిగిలినవారు,"గ్రామములలో తిరిగి గ్రంథములను సంపాదించు పనిలో మమ్ములను నియోగింపుడు" అని కోరెడివారు. ఈ రెండు పనులలోను నియుక్తులై, బ్రౌనుదొర దగ్గర ఎప్పుడును మనుష్యులుండెడివారు [3]. "మీరు తలచుకొన్నచో నాకు వివాహమగును" అని వ్రాసినవారుకూడ కలరన్నచో, నాటి తెలుగు ప్రజలు బ్రౌనుదొరను ఆత్మీయునిగా చూచుకొనెడి వారని తెలియునుగదా !

ఉద్యోగము నిప్పింపుడని వ్రాసిన వారి జాబులలోనుండి కొన్ని భాగముల నుద్ధరించి క్రింద నిచ్చుచున్నాను. ఈ జాబులలో చాలభాగము, బ్రౌనుదొర ముద్రించి

---

3. ". . . . . Indeed there were always from ten to twenty . . . . in my pay, employed in transcribing native authors, in preparing correct editions, in framing indexes and commentaries ......" (Some Account of the Literary Life of Charles Philip Brown.)

"తెలుగు రీడర్" నుండి ఉద్ధృతములు. ఇవి, నిజమైన జాబులే యనియు[4], తెలుగు నేర్చుకొనగోరు వారికి ప్రారంభమున వ్యావహారిక భాష నివి నేర్పుననియు నాతడు వ్రాసెను. ఈ జాబులను నే నింకొక విధముగా నుపయోగించుకొను చున్నందులకు బ్రౌనుదొర క్షమించును గాక!

జాబులలో కొన్ని, తనతో ఏ విధమైన పరిచయమును లేనివారు వ్రాసిన వనియు, వారి ప్రార్థన ఒక్కొక్కప్పుడు నవ్వు తెచ్చుననియు, కొన్ని కొన్ని చోటులందు బ్రౌనుదొర వ్రాసెను[5]. ఈ క్రిందివి అట్టివి.

"నేను పచ్చప్పమొదలారి పల్లెకూటములో యింగిలీషు చదువుకొంటూ వుండగా కంటినొప్పి కనుపించి...నా కుడికన్ను పోయినందున ఆ పల్లెకూటములో చదవడము విడిచిపెట్టినాను. నాకు తెలుగు అరవము కూడా తెలుసును ... నాకు తెలిసియుండే యీ 3 భాషలలో మీ ఆఫీసులోనైనా సరే, లేక యింకా యెక్కడనైనాసరే, లెక్కపనిగాని, లేక, తమకు యిష్టమైన యేదైనా మరివొక పనిగాని, దయచేసి నన్ను కాపాడవలసినది..." (తెలుగు రీడరు; పుట-23, 24.)

"నేను బహు బీదవాణ్ణి; తల్లిదండ్రాదులు చనిపోయినారు......తమరు నాయందు కటాక్షము వుంచి చదువు చెప్పించినాసరే; లేని పక్షమునకు, తమరు వ్రాయిస్తూవున్న తెనుగు గ్రంథాలలో యేదైనా వొకటి యిచ్చి, వ్రాయించి, నన్ను పోషించవలెనని, మనవి వ్రాసుకొన్నాను......" (తెలుగు రీడరు; పుట-33, 34.)

"నిరుపేదనైన నా యెడల పుత్రవాత్సల్యత వుంచి, నా వద్ద చక్కగా నవుకరి పుచ్చుకొని, నాకు జీవనము కలుగచేసి, వృద్ధాప్యదశలోవున్న నాయొక్క తల్లిదండ్రులనున్ను, బాల్యదశలోవున్న నా సహోదరులనున్ను, పోషించి, ఆ కీర్తి

---

4. "......is intended to aid those gentlemen who are commencing the study of Telugu........The documents are authentic; they are printed from unpublished originals".

(The Telugu Reader by C. P. Brown; 2nd Edition - 1867; Preface.)

5. "This simple style of address will be met in numerous letters addressed to me......The coolness of the request may excite a smile." (English translation of the Telugu Reader, 2nd Edition; 1865; Page - 17).

తాము వహించవలెనని, తమఘనాన్ని మిక్కిలి ప్రార్థిస్తూ సముఖము కనిపెట్టుకొని వున్నాను." (తెలుగు రీడరు; పుట – 70.)

ఇట్లు, 'ముక్కు మొగము' తెలియని వారు వ్రాసిన ప్రార్థన లటుండగా; బ్రౌనుదొరను ఎరిగియుండి; తమ్ము కష్టములనుండి, ఉద్యోగము మూలమున, తప్పింపగలడని నమ్మి, జాబులు వ్రాసినవారు కొందరున్నారు. వీరిలో చాలమందికి బ్రౌనుదొర వారివారికి తగిన విధముగా సాయము చేసెను. ఈ క్రింది జాబులు అట్టివి, కొన్ని.

"......తమరు బందరు జిల్లాలో కలకటరు హోదాలో వున్నప్పుడు, మా పినతండ్రిగారిని తమరున్ను యెరిగేవున్నారు. అందుల సంగతులు తమకున్ను విశదమయ్యే వున్నవి. నాకున్ను తెనుగు భాష బాగా తెలుసును; మా కుటుంబ జీవనము జరగడమునకు, బహుకఠినముగా వున్నది. గనుక, తమ సముఖములో వొకపని యిప్పించి, మా కుటుంబ జీవనము జరిపించవలెనని, ప్రార్థింపుచున్నాను. యిప్పుడు, యిచ్చట, పు॥ హయగ్రీవ శాస్త్రులవారి అచ్చుఆఫీసులో గుమస్తాగా వున్నాను. అయితే, వారు యిచ్చే జీతము నాకు మాత్రము జీవనము జరగడమేగాని మా కుటుంబ జీవనము జరిగేదిలేదు......గనుక, నాకు తమ ఆఫీసులో వొకపని యిప్పించి, మాకుటుంబ జీవనము జరిపించవలెనని, మిక్కిలి ప్రార్థింపుచున్నాను." (తెలుగు రీడర్; పుట – 37.)

"...... పూర్వమందు మా గ్రామ కాపురస్థుడయిన బ్రహ్మశ్రీ వఠ్యం అద్వైత బ్రహ్మశాస్త్రులు వారు యిచ్చట సదరుకోర్టు పండితుడుగా నియమింపబడ్డప్పుడు, మా అన్నగారయిన అప్పయ్య ఆ బ్రహ్మయ్యశాస్త్రులుగారితో కూడా బయలుదేరి యిచ్చటికి వచ్చి, కొంత కాలం మట్టుకు వారి సన్నిధినేవుండి, కొంతమంది ప్రభువులయొక్క వాత్సల్యతను సంపాదన చేసుకొని, యింగిలీషు మొదలయిన విద్యలను అభ్యసించి, మా కుటుంబ సంరక్షణ చేయడమునకు ప్రయత్నము చేస్తూవుండగా, ఆయన దైవవశాత్తు యిచ్చటనే పరమపదం వేంచేసినారు ... మా వూళ్ళో జీవనం జరగడమునకు మాకు యెంతమాత్రం ఆధారం లేనందున ఇప్పుడు తమ సన్నిధికి రావడమైనది......తమ సన్నిధిని మా కుటుంబసంరక్షణ జరుగ గలందులకు నాకు యేదైనా జీవనోపాయం కలగజేతురని మిక్కిలి ప్రార్థిస్తూ వున్నాను. మా అన్నగారయిన అప్పయ్యను దేవరవారు చిత్తగించే వుందురు..." (తెలుగు రీడరు; పుట – 106, 10,7)

విద్యావంతులైన వారే కాక, సామాన్య ప్రజలును తమ కష్టసుఖములను బ్రౌనుదొరకు వ్రాసికొని, ఏదైన బ్రతుకుతెరువు చూపింపుడని కోరుకొనుటయు కలదు. . అట్టి లేఖలు కొన్ని "తెలుగు రీడరు" లో కలవు. ఈ "రీడరు" నకు అనువాద గ్రంథమైన ఇంగ్లీషు పుస్తకములో, బ్రౌనుదొర కొన్నిజాబుల అనువాదముల క్రింద, ఆయా ప్రార్థనలకు, విజ్ఞాపనలకు, తానుచేసిన పనులను గూర్చి ఆంగ్లమున వ్రాసినాడు. సహజముగనే; అతని క్రియలు కొన్ని దరఖాస్తు దారులకు అనుకూలముగను, కొన్ని వ్యతిరేకముగను, కొన్ని తటస్థముగను నుండెను. వీటిలో, విలక్షణములైన కొన్ని జాబులను క్రింద నిచ్చుచున్నాను.

"మహారాజశ్రీ సీ-పీ-బ్రౌన్ యిస్కాయరు కలకటరు జిల్లా గుంటూరు సర్కారు ముర్తుజానగరు తా॥ పల్నాడు వగైరాగారి సముఖానకు,
వోలూరు తాణాలో చేరిన మ॥ తమ్మవరం కాపురస్థుడయిన తమ్మవరపు నరసిహ్మలు వ్రాసుకొన్న అర్జీ విన్నపము.

నవాబు బసాలజంగు వారికింద ముర్తుజాన్నగరు విళంబి సంవత్సరము (A. D. 1778) వరకు జరుగుతూ వుండెను. అప్పట్లో హైదరు బహదరువారు గుత్తి భళ్ళారి కడప శిద్ధవట్టం సర్కార్లు తమ స్వాధీనము చేసుకొంటూ, బలవంతులై వస్తూవుండిరి గనక, నవాబు బసాలజంగుగారు తమకు సహాయము నిమిత్తము, మీరు ఫత్తుల్లాఖానుని వారిని చెన్నపట్నము పంపించిరి. ఆయన అక్కడ అధికారిని కలుసుకొని మూర్తుజాన్నగరు కంపిణీవారి స్వాధీనము చేసేకొరకు, ఫస్టుపటాళము సమేతు నాలుగు, పటాళాల బారుకర్నల్ బేలీ దొరగారితో కూడా తీసుకొని, వికారి సంవత్సర చైత్రమాసములో (A. D. 1779 March) వాడ దిగి, లష్కరుతో కూడా పందెళ్ళపల్లె ప్రవేశించిరి. అప్పట్లో, ఆదోనికి లష్కరుతో కూడా వోవడానకు నవుకలజాను కుదిర్చేయెడల, మా అన్నగారిని, నన్ను, నవుకరిలో వుంచినారు".

దీని తరువాత, అర్జీదారుడు సుదీర్ఘముగా, అప్పటి పరిస్థితులను, ముట్టడులను వర్ణించిచెప్పి, యుద్ధము ముగిసిన వెనుక తనకు పనిపోయినదని వ్రాయుచు జాబు నిట్లు ముగించెను.

"నేను బహూదినముల నవుకరును; బహూకుటుంబిని. నా ముగ్గురు కొమాళ్ళున్ను నవుకరి చేయడానకు లాయకు అయి వున్నారు.........యింకా కొన్ని

సంవత్సరములు కుంఫిణీ నవుకరీ చేయవలెనని నాకు యిచ్ఛకలిగి వుండేటందువల్ల, బహుజన పోషకులున్ను, నావంటి దీనులను అనేకమందిని పోషించే ప్రభువులున్నైన తాము, నాయందు పుత్రవాత్సల్యత వుంచి, నేను వ్రాసుకొన్న అర్జీ చిత్తగించి, నాకున్ను నాకొమారుడికిన్ని పేష్కారి అయినా, ఠాణా మద్దగారి అయినా, దయ చేయించి, పోషించవలెనని వేడుకొంటున్నాను. దివ్యచిత్తానకు తేవలెను".

(తెలుగు రీడరు; పుటలు - 138, 140, 141.)

ఈ అర్జీయొక్క ఇంగ్లీషు అనువాదము క్రింద: "Note - This request was granted"[6] అని బ్రౌనుదొర వ్రాసెను.

బ్రౌనుదొరకు వచ్చిన జాబులలో విలక్షణమైనది, ఆతనికి బహుశః మంద హాసము తెచ్చినది, అయిన జాబునిట నిచ్చుచున్నాను. ఈ జాబు వ్రాసిన అర్జీదారుని కోరికను ఆతడు తీర్చలేదు. ఆ విషయమును "రీడరు" యొక్క ఆంగ్లానువాదమున బ్రౌనుదొరయే చెప్పెను. ఈ జాబు, నాటి తెలుగు ప్రజల నడుమ బ్రౌనుదొర సంపాదించిన గౌరవమును, తమకేది కావలసివచ్చిన దానికొరకు ఆతనిని సమీపింప వచ్చునను ధైర్యము ప్రజలు పొందుటను, సూచించును.

"మహారాజశ్రీ సీ-పీ-బ్రౌన్ యిస్కొయరుగారి సముఖానకు, గుంటా నాగన్న సా॥ బుట్టయ్యపేట వ్రాసుకొన్న అర్జీ విన్నపం. సకలధర్మ స్వరూపు లయిన హానరేబిల్ కుంఫిణీవారి అధికారము వచ్చిన తర్వాత, యీ బందరుపట్నం బస్తీకావడానకు, మేస్తరు తామస్ వొక్సు కల్కటరుగారు తమపేరిట యినుగుదురు దగ్గెర వొక పేటానున్ను, మేస్తర్ రాబర్ట్సన్ అసిస్టాంటు కల్కటరుగారు తమ పేరిట వొక పేటానున్ను, కట్టించినారు. యీ పేటలు కట్టించడమువల్ల బస్తీకి బహుశోభితముగా వున్నది. తమరు అదృష్టవిశేషమువల్ల అసాధ్యకరమైన ఆంధ్ర గీర్వాణములను అభ్యసించి, సకల ధర్మశాస్త్ర పురాణములను పండితులను దగ్గిర వుంచుకొని శోధించి, వాటి సంగతులు యావత్తు ప్రకటనలోకి తెస్తున్నారు. గనక, యీ బస్తీకి తమరు న్యాయకర్తలయివచ్చి వుండడమువల్ల, సమస్తమయినవారు బహు సంతోషిస్తున్నారు".

"ఇప్పుడు నేను మనవి వ్రాసుకోవడమేమంటే; బుట్టయ్యపేట శ్రీ స్వామి వారి సన్నిధిని సకల వుత్సవములు జరిగిస్తూవున్న కరెడ్ల శీతారామ నాయడుగారు

6. Ibidem ; Page - 84.

ఆ కోవెలలో స్వామివారికి నిత్యోత్సవ అలంకరింపు నిమిత్తం, తులసీ, పుష్పముల చేతతో మాలలు కట్టించి, సమర్పణచేయిస్తూ వుండగలందులకు నన్ను చిన్నప్పటి నుంచి నియమించి వుంచి, నాకుటుంబ సంరక్షణ చేస్తూవుండేవారు. నా దురదృష్టం చేత నాలుగు సంవత్సరముల కిందట ఆయన చనిపోయినారు. నాటనుండి నిరు పాధికుణ్ని అయి, స్వామివారిని కనిపెట్టుకొని వున్నాను. యీ బస్తీలో వేంచేశి వుంచే శ్రీ శివకేశవుల యొక్క కోవెలలో, తులసీ, పుష్పములచేత కట్టిన మాలి కలు సమర్పణ అయ్యేలాగున తమపేర కొంత వట్టిస్థలము యేర్పరచి నా వశాన దయచేయిస్తే, తులసిన్ని, అనేక పూలచెట్లున్ను నిండుగావేయించి, రెండు నెలల కంతా తులసీ పుష్పములు స్వామి కైంకర్యమునకు అక్కరకు వచ్చేలాగు జాగ్రత చేస్తాను. తమపేర యీ బస్తీలో శాశ్వతముగా యీ కైంకర్యము జరుగుతూ వుండవలెననికోరి, మనవి వ్రాసుకొన్నాను. దివ్యచిత్తానకు తేవలెను".

"ఆన ౧౮౩౨ సంవత్సరం ఆగష్టునెల 3 తేది".

(తెలుగు రీడరు; పుటలు—188, 189).

పాలితుల మతవిషయములందు జోక్యము కలగచేసికొనే నిష్టములేక కాబోలు, బ్రౌనుదొర ఈ "మనవి" ని చిత్తగింపలేదు. కాని, ఈ కోరిక యొక్క విలక్షణ తను గుర్తించియే, "Theis singular request was not granted"[7], అని ఆంగ్లాను వాదమున వ్రాసినాడు. ఈ నిరాకరణను బట్టి, బ్రౌనుదొరకు హిందూ మతమందు గౌరవము లేదనరాదు. నిస్తర రత్నాకరమను క్రైస్తవ గ్రంథమును 1852 లో నాతడచ్చు వేయించుచు, ఆ గ్రంథమునగల హిందూమత దూషణను తొలగించెను. ఆ సందర్భమున అతడు వ్రాసిన ఈ క్రింది వాక్యములు, అతని సహనబుద్ధికి తార్కాణములు.

"The Apostles taught Christianity without reviling idols. Why should not modern teachers imitate this courteous method"[8].

తమ తమ గృహకలహములను, కష్టసుఖములను గూర్చి కూడ, బ్రౌను దొరకు జాబులు వ్రాసినవారున్నారు. న్యాయస్థానమునకురాని, విషయములతో తనకు

---

7. Ibidem; Page - 117.

8. Some Account of the Literary Life of Charles Philip Brown.

సంబంధము లేకుండుటచే, బ్రౌనుదొర అట్టి జాబులు వ్రాసినవారికి తనకా విషయము లందు ప్రసక్తి లేదని చెప్పెడివాడు. ఈ క్రిందిజాబు, దానికి బ్రౌనుదొర యిచ్చిన సమాధానము, పై అంశమును నిరూపించును.

"మహారాజశ్రీ సీ-పీ-బ్రౌన్ యిస్కా-యరు కల్కా-టరు జిల్లా గుంటూరు సర్కా-రు ముర్తుజాంనగరు తాలూకే పల్నాడు వగైరాగారి సముఖానకు.

పోలూరు తాణా యిలాకా మ॥ దగ్గుపాటి కరణము దగ్గుపాటి రామయ్యా వ్రానుకొన్న అర్జీ విన్నపము. మజుకూరిలో నేను ముప్పై సంవత్సరముల నుంచి జమీదారి హయాంలోనేమి, కుంఫిణీవారి హయాంలోనేమి, కరిణీకములో తిర్గాడుతూ, సర్కా-రు పనులు భయభక్తులు కలిగి, చక్కా-గా జరిగించుకొంటూ వున్నాను".

దీని తరువాత, అర్జీదారుడు తన కుటుంబ విషయములను గూర్చియు; తన ముగ్గురు కొడుకులలో, రెండవ వానిని మూడవ వానిని దత్తత ఇచ్చుటను గూర్చియు, విపులముగా వ్రాసికొని, ఈ దత్తత వలన తన పెద్దకుమారునితో తనకు విరోధము వచ్చుటను గూర్చి ఇట్లు తెల్పుకొనెను."......నా పెద్దకొమారుడైన వెంకటనరుసు నాతో కలహము పెట్టుకొని, తన తమ్ములను యిద్దరిని పరిత్యజించవలెననిన్ని, తానుమాత్రమే మా యింట్లో వుండవలెననిన్ని......నామీద తంటాలుచేస్తూ, యింట్లో వుండక, వేరే......యింట్లో నివాసముచేస్తూ, అనేక విధముల నన్ను రొష్టుపెడుతూ వున్నాడు. యిందున గురించి వొకరితో చెప్పుకోవడానకున్ను, తగుపు ఆడడానకున్ను, నాకు వుచితముగా కనుపడలేదుగనుక; తమరు సకలధర్మ స్వరూపు లున్ను, న్యాయకర్తలు అయినందున, నా యొక్క-సంగతి యావత్తు అర్జీ రూపముగా తమ చిత్తానకు విశదపరుచుకొన్నాను. యిందుకు న్యాయకర్తలయిన తమరు నిండా విచారణచేయించి ముఖ్యముగా జరిగించవలసినందుకు, సెలవు దయ చేయిస్తే, నేను గ్రామములో వుంటున్నాను. లేని పక్షమందు......మిగిలిన చిన్న వాండ్లను కూడా తీసుకొని, నేను విదేశగతుణ్ని అయిపోతూ వున్నాను గనుక, ప్రభువుల చిత్తానకు విశదము నిమిత్తము మనవి వ్రాసుకొన్నాను. దివ్య చిత్తానకు తేవలెను". (తెలుగు రీడరు; పుటలు-125, 126, 127).

దీనిక్రింద "రీడరు" లో బ్రౌనుదొర యొక్క- ఈ నోటు ఉన్నది. "ఈ సంగతి మేజస్ట్రీటులోనేమి, ముల్కీ-లోనేమి, చేర్చబడముకు అనుకూలమైన మొకద్దమా కాదు

గనుక, మేము విచారించడము కుయుక్తపడదని ఫిర్యాదితో చెప్పడమయినది" అంగ్లాను వాదములో — "Answer. The petitioner was informed that as this matter concerns neither Revenue nor Police, I cannot interfere" అని ఉన్నది[9].

ప్రత్యక్షముగ తన ఉద్యోగమునకు సంబంధింపని పనుల విచారణకు, పూను కొన కున్నను ఆర్తులకు తనచేతనైనంత సాయమును బ్రౌనుదొర చేయుచునే వచ్చెను. జమీందారులు మొదలు తాపీపనిచేయు మేస్త్రీయొక్క భార్యవరకు — అందరు, తమ తమ అవసరములను బట్టి దరఖాస్తు జాబులు వ్రాసికొనుట కలదు. వారికి చేతనైనంత సాహాయ్యమును బ్రౌనుదొర చేయుటయు కలదు.

చనిపోయిన తన భర్తయొక్కపని, తన మరిదికి ఇచ్చినచో; ఆ మేస్త్రీ పని చేసి ఆతడు తనను, బిడ్డలను పోషించునని, చనిపోయిన మేస్త్రీభార్య వెంకమ్మ పంపించుకొనిన ఈ క్రిందిఅర్జీ; బ్రౌనుదొర పేదవారికెంత సులభుడో తెలియగలదు.

"మహారాజశ్రీ మచిలీపట్నం జిల్లా అదాలతు కోర్టు జడ్జీగారయిన సీ-పీ-బ్రౌన్ దొరగారి సముఖానకు,

కాసెమేస్త్రిరి అయిన చనిపోయిన కోట వెంకటరెడ్డికి భార్య అయిన వెంకమ్మ......వ్రాసుకొన్న అర్జీవిన్నపము.

ఇదివరకు ౫-౬ నెలలనుంచి, నాపెనిమిటి అయిన వెంకటరెడ్డి, తమ కచేరిలో కాసెమేస్త్రిరి పనిలోవుండి, మమ్మున సంరక్షణచేస్తూ వుండేవాడు. నాదుర దృష్టముచేత, అతడు ఆన ౧౮౩౨ సంవత్సరము దిఃా జూలాయి తారీఖున...... చనిపోయినాడు.........మాకు అన్నవస్త్రములు జరగడమునకున్ను, బహు ప్రయాసగా వున్నది. గనక, ధర్మాత్ములున్ను బహుజన పోషకులున్ను న్యాయ కర్తలున్ను అయిన తమకు, మనవి వ్రాసుకొనేది యేమంటే; దీనురాలనయిన నాయందు, నాచిన్నవాండ్లయందు తమ యొక్క కరుణాకటాక్షం వుంచి, మమ్మున సంరక్షణ చేసేనిమిత్తం, నాపెనిమిటిపని యీ అర్జీ దాఖలుచేసిన నా మరది అయిన వెంకటస్వామికి యిప్పించిన పక్షమందు, నన్ను నా చిన్నవాండ్లను పోషణ చేస్తాడు గనక, మీరు అనుగ్రహంవుంచి, ముఖ్యముగా యీపని అతనికి దయచేయించ

---

9. English translation of the Telugu Reader; 2nd Edition; 1865 Page – 76.

వలెనని వేడుకొంటూ వున్నాను. దివ్యచిత్తానకు తేవలెను". (తెలుగు రీడరు; పుటలు—78, 78).

ఇట్టివారి కెందరికో, బ్రౌనుదొర ఉద్యోగములనిచ్చి ఉపకారము చేసెను. అర్జీదారుడు యోగ్యుడు, తగినవాడు అని తనకు తోచినప్పుడు; అట్టివాని కీయుటకు పని ఏదియు సిద్ధముగా లేనప్పుడు, ఏదియో ధనరూపమున వానికి ముట్టజెప్పి, పని యున్నప్పుడు పిలిపింతునని చెప్పుటయు కలదు. ఈ క్రిందిజాబు, దీనికి తార్కాణము.

"దరబందగీ హుజరత్ పోష్టుమేష్టర్ జనరల్ సీ–పీ–బ్రౌన్ దొరగారి యొక్క పాదార విందములకు,

రాయపేట నారాయణసామి అనేక సలాములుచేసి వ్రాసుకొన్న విజ్ఞాపనములు. ౧౮౩౦ యో సం॥ జనవరి నెల ౨౮ తారీఖున ... ... వొక అర్జీ యిచ్చి వున్నాను. అందులో ... ... నాకు తమవద్ద యేదైనా వొక పని యిప్పించ పలెననిన్ని, అట్లా తమవద్ద అదనుకు పనిలేని పక్షమందు టప్పాలాఫీసులో, లెటరు పియూను పనియైనా దయచేయవలెననిన్ని, కోరి వ్రాశివున్నాను. మీరు దాన్ని చదివి చూచిన తర్వాత, నన్ను పిలవనంపించి, రెండు రూపాయలు యిప్పించి, రేపు రమ్మని శలవిచ్చినారు. అట్లాగే తమ ఆజ్ఞప్రకారం మరునాడు వచ్చినాను. అప్పుడు, మీరు నన్నుచూచి పనివచ్చినప్పుడు పిలిపిస్తామని చెప్పితిరి. నా యొక్క అదృష్టము యింకా కలిసిరాలేదని, వ్యసనపడుతూ, తమ సేవకు వస్తూపోతూ వున్నాను". (తెలుగు రీడరు; పుటలు – 76, 77.)

బ్రౌనుదొరకు, జమీందారులు; క్షామ పరిస్థితులలో కంపెనీ వారికి చెల్లింప వలసిన పేష్కష్, చెల్లింపలేమనియు, కొంత దయ చూపవలసిన దనియు; తాము స్వయముగా వ్రాసికొనుటగాని, తమవకీలు ద్వారా వ్రాయించుటగాని కలదు. ఈ లేఖ లన్నింటి యందును; బ్రౌనుదొరయొక్క న్యాయబుద్ధి, మానవత్వము, తెలుగు భాషా సాహిత్యముల యందాతనికి గల శ్రద్ధలను గూర్చి వ్రాయుట కలదు. ఆ రోజులలో బ్రౌనుదొరను సమీపించుటకు, చదువుకొన్న పేదవానికున్నంత అవకాశము, చదువులేని ధనవంతున కున్నట్లులేదు. పుస్తకముల పేరు చెప్పినచో, ఆతని గుండె కరుగునని అందరు గ్రహించిరి. విద్యావిహీనులు తప్ప – వారాతని ఔదార్యమును నమ్మి యుండెడివారు – మిగిలిన వారందరు, ఆతని పండిత పక్షపాతమును అండగా నిడుకొని, తమ తమ కోరికలను మనవి చేసికొనెడివారు. కొందరాతని న్యాయ

తత్పరతను, ధర్మబుద్ధిని నమ్మి విన్నపము చేసికొనెడివారు. ఆతనికి ప్రజలు వ్రాసి కొనిన లేఖల నుండి, వీటి కన్నింటికి ఉదాహరణలను చూపింపవచ్చును. బ్రౌను దొర యొక్క న్యాయదృష్టి యందు ప్రజలకంత నమ్మకము. అనావృష్టివలన క్షామ పరిస్థితు లేర్పడుటచే, కంపెనీ వారి పేష్కష్ పూర్తిగా చెల్లింపలేమని, ఒక జమీందారు యొక్క వకీలు వ్రాసికొనిన లేఖలోని ఈ భాగము, దీనిని రుజువు చేయగలదు.

"మహారాజశ్రీ సీ-పీ-బ్రౌన్ యిస్క్వాయరు బహదర్ దొరగారి సముఖానకు, రాజమహేంద్రవరం జిల్లాలో చేరిన ద్రాక్షారామ కాపురస్థుడున్ను, శ్రీ రాజా అంగర బ్రహ్మాజీ కృష్ణోపంతులు బహదరు యేన్‌షియెంటు జమీదారుగారి వకీలున్ను అయిన, దేవరకొండ లక్ష్మీకాంతం అనేక సలాములుచేసి వ్రాసుకొన్న అర్జీ విన్నపము-తమరు యీ దేశమునుంచి, ఇంగ్లండుకు విజయము చేయ గలందులకు కోరంగి రేవుకు వచ్చిన[10] శీమవాడ మీద వేంచేసివుండగా, మారాజా గారితో కూడా నేనున్ను తమ దర్శన లాభమును పొంది, సెలవు పుచ్చుకొని వచ్చినది మొదలు, తమరు కార్యసఫలమును పొంది త్వరగా విజయము చేశేలాగు, భగవంతుణ్ని వేడుకొంటూ వుంటిని. యీ జిల్లాలో వుండే అన్యాయమనే చీకటి, తమ న్యాయాధికారమనే సూర్యోదయముచేత హతమైనందున, దుర్మార్గ ప్రజలు దేశాంతర వ్యవస్థితులై పోయినారు. ఈ జిల్లాలో వుండే ప్రజల యొక్క దుర దృష్టంచేత తమరు సీమకు పోవడం తటస్థమై నందున, దుర్మార్గులకు యేమి హర్షణ ముగా వున్నదోగాని, యితరులు తమరు యెప్పుడు విజయము చేతురని, తమరాక కెదురు చూస్తున్నారు".

"ఇటువంటి న్యాయకర్తలున్ను, మారాజాగారికేమి, నాకేమి, ప్రాపకులున్నైన తమ దర్శనము కలగకుండా అయిన వ్యవధికి, మేము పొందుతూవున్న వ్యాకుల సముద్ర తరంగముల పరిమితము తెలియపరచడమునకు శక్తి చాల నందున, వివరం వ్రాసుకోలేదు............"

---

10. "17th December 1834." (Ibidem; Page – 127.) బ్రౌనుదొర మూడు సంవత్సరముల సెలవుమీద ఇంగ్లండునకు పోవుచు, కోరంగి రేవునకు వచ్చిన "శీమవాడమీద" ఉన్న తేది.

"ఈ సంవత్సరం యీ జిల్లాలో సంభవించిన అనావృష్టి దోషమువల్ల బహు క్షామంగా వున్నది. మా రాజాగారి తాలూకాలో బొత్తిగా వర్షములు లేనందున, సర్కారు పేష్కష్ వరహాకు పావుమట్టుకైనా వచ్చేటందుకు అయివజు కనుపించ కుండా వున్నది. దేవుడి అనుగ్రహాము చేతనున్ను, తమ కటాక్షము చేతనున్ను, యీ సంవత్సరం దాటిపోవలెనుగాని, మా యత్నంచేత యేమిన్ని కనిపించి వుండ లేదు. ....శీమ వదిలి తమరు చెన్నపట్నానికి విజయం చేయగానే, నేను పొందిన సంతోషము వెంటనే విన్నపము చేసుకోవలెనని అనుకొన్నాను. అయితే, మా రాజాగారి ద్వారా యావత్తు సంగతులు తమ చిత్తానకు విశద మవుతున్నది ....నేను తమ దర్శనము నిరీక్షిస్తూ వుండే సంగతి తమ చిత్తానకు తెలియ గలందులకు మిక్కిలి వినయ విధేయ పూర్వకముగా ప్రార్థిస్తున్నాను. అర్జీ తప్పులు క్షమించ కర్తలు. దివ్యచిత్తానకు తేవలెను".

"ఆన ౧౮౩౮ సం॥ డిసెంబరు నెల ౧౯ తేది".

(తెలుగు రీడరు; పుటలు - 203, 204, 205.)

బ్రౌనుదొరకు తెలుగు సాహిత్యముతో పరిచయ మున్నదని గాబోలు కొందరు అర్జీదారులు, తమ తమ విన్నపములలో తెలుగు పద్యముల నుదాహరించు టయు గలదు. ఉద్యోగము నిప్పింప వలసినదని ప్రార్థించు అర్జీదా రొకడును; పోలీసు అధికారులు అన్యాయముగా తనకు పన్ను విధించిరి గనుక దానిని తీసి వేయింపుడని యొకడును, తాము వ్రాసికొనిన అర్జీలలో-భాగవతములోని గజేంద్ర మోక్షము నుండి పద్యములను గ్రహించి, మనవిగా చెప్పుకొనిరి. ఈ రెండు జాబులకును - తెలుగు రీడరునకు ఇంగ్లీషు అనువాదముగా అచ్చువేయించిన పుస్తకములో (English Translations of the Exercises and Documents printed in the Telugu Reader) ఆంగ్లానువాదముల నిచ్చు సందర్భమున, జాబులలో నుదాహృతములైన భాగవత పద్యములకును, ఆంగ్లానువాదములను బ్రౌనుదొర ఇచ్చెను. ఇట్లిచ్చుటయేగాక, అవి తాను ముద్రించిన భాగవత గ్రంథ మున నెచ్చట వచ్చునో, సూచించెను.

ఈ రెండు జాబులను; 1833 ప్రాంతమున, ఆంధ్ర దేశమును దుర్భర క్షామము పీడించుచుండగా, పీడితులైన అర్జీదారులు, బ్రౌనుదొరకు తమ కష్టము లను నివేదించుకొనుచు వ్రాసికొనిరి.

"కచ్చేరిలో ప్రాపకములేని" కారణమున, పది సంవత్సరముల నుండి ఉద్యోగములేక బాధపడుచున్న "సోమయాజుల రామయ్య" వ్రాసికొనిన "అర్జీ విన్నపం" మొదటిజాబు, "కొల్లిపురం కాపురస్థుడయిన" ఈతడు ఈ విధముగా వ్రాసికొనెను.

"నేను పది సంవత్సరముల నుంచి నవుకరిలేక బహుకష్టపడుతూ వుండి, కచ్చేరిలో ప్రాపకం లేనివాణ్ని గనుక, మేసర్ దొరగారు యీ జిల్లా కలక్టరుగా వస్తున్నారని విని, సమయముకాచి, కంభం వద్దికి యెదురుగా వెళ్ళి, అక్కడ దర్శనము చేసుకొని, గుంటూరికి కూడా వచ్చి, తదారభ్య పల్నాడు వగైరా ప్రతి ప్రదేశములో, విరామము లేకుండా హాజరు బాషిచేసి, పనులు ఖాలీ అయిన సమయములలో, యింగ్లీషున అర్జీలు వ్రాయించి, టప్పా మూలముగా దాఖలు చేసుకొంటూ వచ్చినప్పటికిన్ని......పని యిప్పించక పోయినారు. క్షామ[11] దినములు కూడా వచ్చినవి గనుక, పిల్లలు, నేను బ్రతకడానకు యే విధమయిన తారకము కనుపించక, పెద్దాపురములో మా బంధువులు వుండగా, వారు యేమయినా సహాయము చేతురేమో అని, అక్కడికి వెళ్ళిన సమయమునందు, తమరు గుంటూరు జిల్లాకు కలక్టరుగా విజయముచేసి, చిల్కలూరు పాటి తాలూకా జప్తు చేసినారు. ఆ సమయాన కూడా నేను వుండడానకు లేకపోయినది."

"తర్వాత, యీ సంగతి నేను అక్కడనే విని తక్షణమే ప్రయాణమై గుంటూరు వచ్చేవరకు, తమరు పల్నాడు విజయము చేసినారు. ......పనులు ఖాలీ అయ్యే సమయమందు నేను దగ్గిర వుండకుంటే, నాకు పని దొరకదు గనుక నున్ను; తమ సముఖములో వచ్చి కనిపెట్టుకొని వుందామంటే, భత్య ఖర్చుకు యిబ్బందిగా వున్నది గనుకనున్ను; యెటూతోచక, అర్జీ మూలముగా నయినా నా సంగతి తెలియ చేసుకొందామని విన్నపము వ్రాసుకొన్నాను".

ఈ అర్జీ చిత్తగించి, వచ్చేలాగున ఆజ్ఞ దయచేయిస్తే, భత్య ఖర్చుకున్ను అప్పు పుట్టుతున్నది. వచ్చేటందుకు ధైర్య శక్తికిన్ని తారకముగా వుంటున్నది. ......నేను బహు దీనదశలో వున్నాను. యిప్పుడు నేను వుండే తీరు యీ పద్య భావముగా వున్నది."

11. "This famine lasted for three years and its effects have been felt for ten years more." (Ibidem ; Page – 109.)

"లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె ప్రాణంబులుఁ, ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చె తనువుఁ డస్సెఁ శ్రమంబయ్యెడిం. నీవే తప్ప నితఃపరం బెరుగ మన్నింపం దగుం దీనునిఁ, రావే యీశ్వర కావవే వరద" అని విష్ణుమూర్తిని గురించి గజేంద్రుడు మొరబెట్టుకొన్న ప్రకారము, తమ్మిన మిక్కిలి ప్రార్థిస్తూన్నాను. మరిన్ని "దీనుల కుయ్యాలింపను, దీనుల రక్షింప మేలు దీవెన లొందఁ, దీనావన నీ కొప్పును, దీనపరాధీన" అనే భావన తమ్మిన చెంది వున్నది గనుక, రక్షకులకు తరుచుగా వ్రాసుకో గలదిలేదు. దివ్యచిత్తానకు తేవలేను".

అన ౧౮౩౩ సంవత్సరం ఫిబ్రవరి నెల ౨౯ తేది".

(తెలుగు రీడరు; పుటలు_178,179.) "సోమయాజుల రామయ్యావ్రాలు".

ఈ జాబులోని భాగవత పద్యములకు, బ్రౌనుదొర యొక్క అనువాద మిట్లున్నది.

"I have not the Cast strength : resolution is dissolved : my spirits have left me : fainting comes o'er me : my limbs are wasting away : it is ill with me : I know none but thee : it is right that thou shouldst rescue me : come to aid me O Lord ! Deliver me thou who grantest our prayers !"

"To listen to the prayer of the wretched, to rescue the humble, to gain the highest praise O Saviour of the helpless, is thine alone ! thou who art the refuge of the miserable !"[12]

"మోతరఫాపన్ను" ఇచ్చికొనలేక, దానిని "మాఫు" చేయివలసినదని ప్రార్థించుచు, "నకరకంటిపేట కాపురస్థుడయిన......గంధం సుబ్బంశెట్టి వ్రాసుకొన్న అర్జీ"లో కూడ, భాగవతములోని "లావొక్కింతయులేదు......" అను పద్యము ఉదాహరింపబడినది. ఇది కూడ, క్షామ పరిస్థితులు[13] ఆంధ్ర దేశమున దుర్భరముగనున్న కాలమందే (1833) "అర్జీ దారుడు" వ్రాసికొన్న జాబు.

"నేను మ॥ మజుకూరిలో కాపురము వుండి ... ... మోతరఫా పన్ను యిస్తూవున్నంతల్లో, అదివరకు నా సంసారము చాలా క్షీణించి, వాణిజ్యము

12. Ibidem ; Page – 110.
13. "In this year there was a dreadful famine." (Ibidem; Page–71.)

చేసుకోవడమునకు దారుఢ్యము లేక పోయినందున, ఆ పన్ను యివ్వలేక నున్ను. అక్కడ జీవనములేక నున్ను నరసారావుపేట డివీజన్ యిలాకా రూపనగుంట్ల అనే గ్రామానకు లేచివస్తే, నాయొక్క స్థితి విచారించకనే, నకరకంటిలో యిస్తూ వున్న ... ... పన్ను దవులున కట్టి నన్ను తెమ్మని తగాదా చేసినందున, వొక చెంబున్ను వొక పళ్లెమున్ను వుండగా, అది తెగనమ్మి, ఆ సంవత్సరము పన్ను యిచ్చి, ఆ వూరిలో వుండి జీవనము చెయ్యలేక, కూలిచేసుకొని అయినా, బ్రతుకు దామని, తిరిగి నకరకల్లుకు పోతిని. అక్కడా నున్ను యెప్పటివలెనే సన ౧౨౪౧ ఫసలి (A. D. 1832, C. P. Brown) సాలుకు దవులు కట్టి, పయికము తెమ్మని తగాదాచేస్తే, భిక్షముయెత్తి పయికము దాఖలుచేసినాను. సన ౧౨౪౨ ఫసలి (A. D. 1833, C. P. Brown) సాలుకు తిరిగి దవులు కట్టి పయికము తెమ్మని తగాదా చేస్తారనే భీతాహము చాలా వున్నది ... ... భిక్షము యెత్తడానకు దుర్భిక్ష కాలము అయినందు వల్లనున్ను ... ... యిప్పుడు నేను వేడుకోవడ మేమంటే ;

"లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె ప్రాణంబులుఁ, ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చె తనువుం డస్సెన్ శ్రమంబయ్యెడి న్నీవే తప్ప యితఃపరం బెరుగ మన్నింపందగుం దీనునిం, రావే యీశ్వర కావవేవరద" అని గజేంద్రుడు మొరబెట్టు కొన్నట్టుగాను, 'నా విష్ణుః పృథివీ పతిః' అనే న్యాయముచేతను విష్ణు అంశా సంభూతులైన తమ్మున నేను వేడు కొంటున్నాను గనుక, నా స్థితి విచారించి, నాకు పన్ను మాపు దయచేయించ వలయునని కోరుతున్నాను."

(తెలుగు రీడరు ; పుటలు_119,120).

ఈ భాగవత పద్యమునకు, ఆంగ్లమున పద్యానువాద మిట్లు సాగినది.

"I faint for breath! my strength is gone! I die
My soul is spent; this is my latest sigh
I sink, my limbs are yielding, I am gone,
Thou art my sole reliance, thou alone!
Save me O Lord, rescue my sinking heart
My hope, my life, my all alone thou art!"

'నా విష్ణుః పృథివీ పతిః' అన్నదానికి, బ్రౌనుదొర లాటిన్ భాషలోని "Nisi Jupiter nullus rector terrae" అను వాక్యము నిచ్చి, ఫుట్‌నోట్‌లో,

"Nā Vishnuh prithivi patih. In Telugu Vishnuvu Cāni Vādu vāzu cādu ; he who is not God is no ruler" అని ఇచ్చెను.[14]

'తెలుగు రీడరు'యొక్క ఫుట్‌నోట్‌లో, ఈ పద్యమును గూర్చి యిట్లు వ్రాసెను. "A stanza quoted from the గజేంద్రమోక్షం in the 8th book of the Bhagavatam, the quarto edition 1854, page 317."[15]

ఆ క్షామ కాలములో ప్రజలు పడిన కష్టముల నెరింగిన బ్రౌనుదొర వీరికి సాయముచేసి యుండుననుటలో సంశయములేదు.[16]

కన్యాశుల్కమున్న ఆ రోజులలో ; "... యింకా కొన్ని దినములు సంసారము చెయ్యవలెననే యిచ్ఛ" ఉన్న ఒక కరణముగారు, పెండ్లికూతురునకు శుల్కముగా ధనమీయవలసి యున్నది గనుక, తనకు ధన సాహాయ్యము చేసి, "కన్యాదానం చేయించి, యిల్లు నిలుపవలెను," అని బ్రౌనుదొరకు జాబు వ్రాసికొనెను. ఈతనికి బ్రౌనుదొర సాయముచేసెనో లేదో తెలియదు గాని, ఆంగ్లానువాదములో - ముఖ్యముగానది ఇంగ్లీషువారి కొరకు గనుక - కన్యాశుల్క మన నేమో తెలిపెను. కరణముగారికి కావలసినది అరువది రూపాయలు మాత్రమే; కాని, ఆ రోజులలో -

---

14. Ibidem ; Page – 71.
15. The Telugu Reader (2nd Edition – 1867), Page – 119.
16. కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, బ్రౌనుదొరను గూర్చి ముచ్చటించు నొక సందర్భమున ; "బ్రౌనుదొరగారి కెవఁడో దీనుఁడు ఈ క్రింది పద్యమను అర్జీగా వ్రాసి పంపుకొన్నాఁడట" అని, "లావొక్కింతయు లేదు...." అను పద్యము నిచ్చి, తరువాత నిట్లు వ్రాసిరి. "బ్రౌనుదొరగారా దీనునికేదో కొంత సొమ్ముతోపాటు ఆ యర్జీ మీఁదనే 'ఎండార్సుమెంటు' గా ఈ క్రింది పద్యమును వ్రాసి పంపినారట :"

  -"ఏను మృతుండ నౌదునని యింత భయంబు మనంబు లోపలన్
  మానుము సంభవంబుగల మానవకోట్లకు చావు నిక్కమౌఁ
  గాన హరిం దలంపు మిఁక గల్గదు జన్మమునీకు ధాత్రిపై
  మానవనాథ ! చెందెదవు మాధవలోక నివాస సౌఖ్యముల్."

"బ్రౌనుదొరగారికి కూడా భాగవత మింత పరిచితమయినది !" 'చాటు పద్య మణిమంజరి' యందును, ఈ విషయము 69 - 70 పుటలలో గలదు.

ఈ 'ఎండార్సుమెంటు', మోతరఫా పన్ను యిచ్చుకొనలేని సుబ్బంసెట్టికి పోయినదో, "కచ్చేరిలో ప్రాపకములేని" సోమయాజుల రామయ్యకు పోయినదో ;

డబ్బునకు విలువ ఎక్కువ గనుక ; సంవత్సరము, క్షామ సంవత్సరమైన 1833 గనుక — అంత మొత్తము లభించుట కష్టమై, అర్జీదారుడు బ్రౌనుదొరకు విన్నపము చేసికొనవలసి వచ్చెను. ఇట్టి అర్జీ పెట్టవలెనను ఊహ తట్టుటకు, బ్రౌను దొర యొక్క మంచితనమును గూర్చి అర్జీదారుడు వినుటయే కారణము కావచ్చును. తెలుగు ప్రజలలో బ్రౌనుదొర విషయమున ఎంతటి చనువు కలదో చూపుటకు ఈ "అర్జీ విన్నపం" చక్కని తార్కాణము.

"మహారాజశ్రీ సీ-పీ-బ్రౌన్ యిస్కాయరు కలక్టరు జిల్లా గుంటూరు సర్కారు ముర్తుజాన్నగరు తాలూకే వల్నాడు వగైరా గారి సముఖానకు, రాచూరి తాలూకాలో చేరిన ఆత్మకూరి కరణమైన ఆలూరి నారాయణప్ప వ్రాసుకొన్న అర్జీ విన్నపం. లోవయినం పది సంవత్సరముల కిందట నాకు వివాహమై, నిరుడు దైవోపహతంచేత నాభార్య వియోగమయినది. యీ సంవత్సరము పునః ప్రయత్నం చేసేటందుకు, కాలం బెట్టగా వుండడమున్ను, పంటలు లేక పోవడమున్ను ... హేతువుల వల్ల, నిత్యకృత్యానికే చాలా శ్రమగా వున్నది ... మొదటి పెండ్లికే చిన్నదాని నిమిత్తమై వందల పరియంతం పుచ్చుకొంటారు. యీలాగంటి పనికి రెండో పెండ్లి అనగానే, నాలుగు వందల రూపాయీలు అడుగుతారు. గనుక, నా విష్ణుః పృథివీ పతిః అనే నాయకర్తలయిన తమకు మనవి వ్రాసుకొనేది యేమంటే ;

మా గ్రామములో ...... పిల్ల వున్నది ... నాచేత అరువై రూపాయలు దత్తముగా పుచ్చుకొని, ఆ చిన్నదాన్ని నాకు యిస్తామనిన్ని, నెలలో పెండ్లి చేసు కొంటేనే కాని, చిన్నదానికి యేండ్లు మించి వున్నందువల్ల, తలిదండ్రులు గంగా ప్రవేశం కావలసి వస్తున్నదనిన్ని, నీచేత రూపాయలు తేలని పక్షమందు, మరి వొకరికి యిచ్చుకొంటామనిన్ని చెప్పినారు. అంతట, యీ రూపాయలను గురించి యెన్ని విధముల విచారించినా, పంటలు లేనందున, నావల్ల పరపతి పుట్టకపోయినది. నేను వివాహము చేసుకోకుండా విరక్తి మార్గాన వుండడానకు, యింకా నాకు కొన్ని దినములు సంసారము చెయ్యవలెననే యిచ్ఛ వున్నది గనుక, తిరిగీ గృహస్తాశ్రమానకు రావడము యుక్తముగా వున్నది. యీ చిన్నది పరస్పరముగా పోయిన పక్షమందు, నాలుగయిదు వందల రూపాయల పర్యంతము అడుగుతారు గనక, అప్పట్లో నాకు వివాహంకానేరదు. సకల ధర్మస్వరూపులయిన తమరు నావంటి దీనునికి కన్యాదానం చేయించి, యిల్లు విలుపవలెను ...... "

"ఆన ౧౮౩౩ సంవత్సరం ఫిబ్రవరు నెల ౨౬ తేది."

(తెలుగు రీడరు ; పుటలు - 195, 196)

తెలుగురీడరు, ఆంగ్లానువాదమున, ఈ లేఖ ననువదించు సందర్భమున బ్రౌనుదొర 'కన్యా శుల్కము'ను గూర్చి ఇట్లు నోటు వ్రాసెను. "...... the more daughters a man has, the better off he is ; as there is always a rapid demand for them ; but to get a son married is difficult and costs a large sum. A widower finds the difficulty still greater."[17]

ఈ అర్జీ విన్నపమును బ్రౌనుదొర మన్నించెనో లేదో తెలియదు గాని, నాటి తెలుగు ప్రజలకు ఆతనియందున్న 'ఆత్మీయత' నీ విన్నపము రుజువు చేయు చున్నది.

కేవలము, కోర్టు పనులకు సంబంధించిన అర్జీలు లెక్కలేనన్ని గలవు. వీటియందును, బ్రౌనుదొర విషయమై సమకాలిక ప్రజలకు గల సద్భావమును వెల్లడించు సూచన లెన్నియోగలవు. చిరకాలమునుండి ; స్థానిక ప్రభువుల నడుమ గల అంతఃకలహముల వలన శాంతి భద్రతలను నోచికొనని ప్రజలు, నిరంకుశత క్రింద నలిగిపోవుచున్న జనులు — అందరికిని ఒకే విధముగ న్యాయమును ప్రసాదించుచున్న ప్రభుత్వము — అది పరప్రభుత్వమైనను — రాగానే, ఆ ప్రభుత్వము నకు బ్రౌనుదొర వంటివాడు ప్రతినిధియైన అధికారిగా రాగానే ; ఆతనికి తమ కష్ట సుఖములను — ఒక్కొక్కప్పుడు, ఉచితానుచితత్వములను గణింపకయే — మనవిచేసికొన జొచ్చిరి. తమ గృహచ్ఛిద్రములను కూడ ఆతనికి వ్రాసికొన జొచ్చిరన్నచో ఆతనియందు వారికెట్టి భావ ముండెడిదో మనకు తెలియగలదు.

స్వయముగ నాతనికి వ్రాసికొనిన జాబులలోనే గాక, తెలుగువారు తమలో తాము వ్రాసికొనిన జాబులందును, బ్రౌనుదొర యొక్క న్యాయదృష్టిని, సత్య తత్పరతను ఉగ్గడించిరి. ఆంధ్రదేశములోని వివిధ ప్రాంతములవారు ; బ్రౌనుదొర తమ తమ జిల్లాలకు ఎప్పుడు ఉద్యోగిగా వచ్చునా, ఎప్పుడాతనికి పెద్ద ఉద్యోగ మగునా, ఆశ్రితులకు ఉపకారములు జరుగునా అని నిరీక్షించెడి వారన్నచో, ఆతని

17. English Translations of the Exercises and Documents printed in the Telugu Reader ; Second Edition ; 1865. Page – 122.

యందు తెలుగు ప్రజల కెంతటి ఆదరాభిమానములు గలవో తెలియును. ఈ విషయమును రుజువుచేయు జాబులలోని కొన్ని భాగములను ఇట నిచ్చుచున్నాను.

“శ్రీరస్తు కందుల సుందరయ్య మా కొమాళ్ళు గున్నయ్యను సుబ్బన్నను ఆయురారోగ్యైశ్వర్య పుత్రపౌత్రాభి వృద్ధిగాను” దీవించుచు “వైశాఖ శుద్ధ ౧౨ బుధవారము (Ist May 1833)” నాడు వ్రాసిన జాబులో, తమ సంసారముయొక్క కష్టములను గూర్చి వ్రాయుచు; బ్రౌనుదొరను గూర్చి, “ ...... మునసపులకు జీతములు యేర్పరచి, మునసపు కోర్టులలో గుమాస్తాలను నిర్ణయించబోతారని చెప్పుకొంటూ వున్నారు. యీ సమయములో మన ప్రభువువారు యిక్కడ వున్నట్టయితే, సుబ్బన్నకు వొకపని అవశ్యం అవును. అట్లా కాకపోవడానకు వారు యిక్కడ లేకపోయినారు ...... యీ వుత్తరము మీకు అందినట్టుగానే అక్కడి, రాచకార్య విశేషములున్ను, మహారాజశ్రీ బ్రౌన్‌దొరవారు తిరిగీ యిక్కడికే వస్తారని అనుకొంటున్నారో, లేక, మరివొక చోటికి గొప్ప వుద్యోగము చేసుకొని పోతారని అనుకొంటున్నారో ఆ సమాచారమున్ను, చక్కగా ఆకళింపుచేసుకొని, వ్రాయించవలెను.” (తెలుగు రీడరు ; పుటలు – 146, 147)

బ్రౌనుదొరను తిరిగి అధికారిగా మా జిల్లాకు పంపించవలసినదని, ప్రజలు ప్రభుత్వమునకు మహజరులు పంపించుట కూడ గలదు. ఇట్టి “మహజరు” నొక దానిని పంపించు చున్నామనియు, అధికారికి ఈ విషయము ముందు తెలియజేయ వలెనను భావముతో తానీలేఖను వ్రాయుచున్నాననియు తెలుపుచు,“నీలపల్లికి” చెందిన “నేదునూరి మల్లపరాజు” అను నాతడు బ్రౌనుదొరకు 12 మే 1840 నాడు ఒక జాబువ్రాసెను. అందులో “మహజరు” నకు సంబంధించిన భాగము నిట ఉదాహరించు చున్నాను.

“తమరు యీ జిల్లాలో న్యాయాధిపతులై వున్నప్పుడు, బహున్యాయముగానున్ను, బహుదర్పముగానున్ను,అధికారం చేసినందున, అబద్ధపు వ్యాజ్యగాండ్లందరు తమ యొక్క ధాటికి నిలవలేక పారిపోయి, అరణ్యములలో దాగివుండిరి. అప్పట్లో వాండ్లవల్ల మావంటి గొప్ప వర్తకులకు యేవిధమైన తొందరలు లేకుండా మేము బహునెమ్మదిగానున్ను, బహు సురక్షితముగానున్ను వుంటిమి. తమరు యీ జిల్లా నుంచి వెళ్ళగానే ఆ అబద్ధపు వ్యాజ్యగాండ్లందరు తిరిగీ రాజమహేంద్రవరం ప్రవేశించి, మావంటి గొప్ప వర్తకులమీద అబద్ధపు పాపరు వ్యాజ్యములువేసి, చాలా తొందర పెట్టుతున్నారు. గనక, తమరు యీ జిల్లాకు తిరిగీ న్యాయాధిపతులయి

విజయముచేస్తే, మావంటివారికేమి, యితరమైన ప్రజాసముదాయమునకేమి చాలా సౌఖ్యముగా వుండునని ఆలోచించి, తమరు లోవయినం యీ జిల్లాలో జరిగించిన న్యాయమునున్ను, యీ ఫోజదారీ వ్యాజ్యగాండ్లు ప్రజలను వొందింపచేస్తూవుండే శ్రమనున్ను, గౌరణమెంటు వారికి తెలియచేసే నిమిత్తము వొక అర్జీ వ్రాయించి, ఆ అర్జీలో యీ చుట్టుపట్ల గ్రామాదులలో వుండే వాడ వర్తకులచేతనున్ను, యితరమైన ప్రముఖుల చేతనున్ను, మహజరు దస్కతులు చేయిస్తున్నాను. అది నేట రేపట పంపిస్తున్నాను. గనక, విశదంకొరకు వ్రాసినాను".

(తెలుగు రీడరు; పుట - 202).

వర్తకులలో, ప్రజలలో, చిన్న ఉద్యోగులలో, రైతులలో బ్రౌనుదొరకు, యోగ్యుడైన ఉద్యోగి అని పేరువచ్చినది. లంచగొండులైన అధికారులు, బ్రౌను దొర పేరు విన్నంతనే భయపడి, తాము తీసికొన్న లంచమును తిరిగి ఇచ్చి వేయుటయు కలదన్నచో, బ్రౌనుదొరకున్న పేరు ఎట్టిదో తెలియును. దీని కుదాహరణ ప్రాయముగా; "మట్టపల్లి భగవానులు" అను గుంటూరు వర్తకుడు, తనను చిన్నచిన్న ఉద్యోగులు వర్తకముచేసికొన నీకుండ, లంచమిమ్మని ఎట్లు బాధించుచున్నారో, బ్రౌనుదొరకు అర్జీమూలమున తెలియజేసికొనుచు వ్రాసిన జాబులోని ఈ క్రింది భాగమును గ్రహింపవచ్చును.

"...యిప్పుడు పేష్కారు నన్ను వర్తకము చేసుకోకుండా సకల నిర్బంధములు పెట్టుతూ, నిహేతుకముగా నాదగ్గిరవొక అర్ధరూపాయికూడా, అపరాధము పుచ్చుకొని, తమరు విజయము చేస్తారని తెలిశి, నిన్న ఆ అర్ధరూపాయి మళ్ళీనాకు యిచ్చివేసినాడు..."

(తెలుగు రీడరు; పుట - 152.)

న్యాయాధికారిగా బ్రౌనుదొర పేరున కంతవిలువ ఉన్నది. కంపెనీ యొక్క ఉద్యోగులైన స్వదేశస్థులచే, ఎవరు తన కధికారముగల జిల్లాలో పీడింపబడు చున్నను, బ్రౌనుదొర అచ్చట న్యాయాన్యాయ విచారణచేసి; ప్రజలకు న్యాయము నిచ్చెడివాడు. దీనికితోడు ఆతనికి దేశీయ భాషా సాహిత్యములయందుగల ప్రీతి, పాండిత్యము కూడ, తెలుగు ప్రజలను విశేషముగ నాకర్షించెను.

బ్రౌనుదొరకు నాదుత్తరములు వ్రాసిన వారందరు, ఆతని వలన ఉద్యోగ లాభమును పొందవలెనని తలంచినవారుకారు. ఆతడు లిఖితప్రతుల సేకరణము,

సేకరించిన గ్రంథములకు వ్యాఖ్యానములు వ్రాయించుటయు, చేయుచున్నాడని నాడు సర్వజన విదితము. తెలుగునకు ఆంగ్లమున వ్యాకరణాదులను రచించుచున్నా డనియు అందరికి తెలియును. కనుక, ఇట్టి కృషులందు కుతూహలమున్న తెలుగు వారు, తమకు తమ పనులయందు సాయము కావలసి వచ్చినప్పుడు, బ్రౌనుదొరకు జాబులు వ్రాసికొనుటయు కలదు. ఇట్టి జాబుల నుండి, విలక్షణములైన వానిని రెండింటి నిట చూపుచున్నాను. ఈ జాబులు, బ్రౌనుదొర కృషి విషయమున, సమకాలికుల కెట్టి భావముండెడిదో, తెలుపును.

"మహారాజశ్రీ–సీ–పీ–బ్రౌన్ దొరగారి సన్నిధికి, చింతాద్రిపేటలో వుండే చిత్రాల వీరాస్వామినాయుడు అనేక సలాములుచేసి వ్రాసుకొన్న మనవి యేమంటే, తాము యీ దేశములో గల నానా విద్యలను గ్రహించినదేగాక, అనేక గ్రంథములు, లేఖరులవల్ల బుట్టిన తప్పులను దిద్ది, శుద్ధ ప్రతులు చేయించి వున్నారని, బహు జనులవల్ల విని యున్నాను. నేను అనేక దినములుగా, యేదైనా భగవత్పర మయిన వొక గ్రంథమును చాపా వేయించి, అందువల్ల భగవద్దయా పాత్రుడను కావలెనని యెంచి వుండేటందువల్ల, తమ వద్ద శుకప్రణీతంబయిన కృష్ణకర్ణా మృతము వుండుటకు, సందేహములేదు గనక, దయచేసి, ఆ కృష్ణకర్ణామృతము పద్యపూర్వకముగా వుండేదాన్ని నాకు యిప్పించ వలెనని వినయముతో వేడుకొను చున్నాను. దివ్యచిత్తానకు తేవలెను".

(తెలుగు రీడరు; పుట – 115)

ఈ లేఖనుబట్టి, నాడు చదువుకొన్న తెలుగు వారిలో బ్రౌనుదొర విష యమున ఎట్టి నమ్మక ముండెడిదో తెలియును. "కృష్ణకర్ణామృతము వుండుటకు, సందేహము లేదు గనక......" అని వ్రాయుటయందే, లేఖారచయితకు బ్రౌను దొరయొక్క "కృషి" విషయమున గల విశ్వాసము వ్యక్తమగుచున్నది. ఈ జాబులోని "చాపా వేయించి" (అచ్చు వేయించి) అను మాట, నాటి తెలుగువారి వ్యవహారమున 'హిందుస్థానీ' మాటలకు గల ప్రాచుర్యమును, తెలుపుచున్నది.

ఇక రెండవ జాబు; "ఇంగ్లీషు గ్రామర్ భావమునకు అనుగుణ్యముగా తెనుగున వొక గ్రంథము చేయవలెనని" యోచించుచున్న "నేదునూరి మల్లప రాజు", తనకు ఈ రచనయందు సాయము చేయవలసినదిగా బ్రౌనుదొరకు వ్రాసి నది. ఈ లేఖనుండి, ప్రస్తుత విషయమునకు సంబంధించిన పేరాను చూపుచున్నాను.

"ఇంగ్లిషువారు తెనుగు నేర్చుకోగలందులకు తెనుగు గ్రామరు చేయబడి వున్నది గాని, తెనుగువారు ఇంగ్లిష నేర్చుకోవడమునకు వుపయోగమైనది కాదు. కాబట్టి, తెనుగువారు ఇంగ్లీషు విద్యను సులభముగానున్ను, లక్షణ యుక్తముగా నున్ను, అభ్యసించడమునకు సాధన మయ్యేటట్టు, ఇంగ్లిషు గ్రామర్ భావమునకు అనుగుణ్యముగా తెనుగున వొక గ్రంథము చేయవలెనని యోచిస్తున్నాను. కాబట్టి, యిటువంటి గ్రంథము చెన్నపట్నములో యిదివరకు యెవరైనా చేసి వున్నారో, లేదో, ఆ సంగతి నాయందు చాలా అనుగ్రహము వుంచి వ్రాయించవలెను. ఇంగ్లీషు, తెనుగు విద్య, యీ రెంటి యందున్న సమానమైన పాండిత్యము కలవారు యీ చుట్టుపట్ల యెవరున్ను లేరు. అయితే, తమరు యీ రెండు విద్యల యందున్ను, విశేషమయి నటువంటిన్ని సమానమైనటువంటి పాండిత్యము కలవారు గనక, తమవంటివారి సహాయము వుంటే, యీ గ్రంథము సులభముగా అవుతున్నది. కాబట్టి, యేతద్విషయమై తమ సన్నిధానమునకు కొద్ది రోజులలోనే రావలెనన్న తాత్పర్యము నాకు వున్నది. యీ విషయమై నేను తమ సన్నిధి యందు వున్నట్టే, నా యందు చాలా అనుగ్రహము వుంచవలెను. యిందుకు ప్రత్యుత్తరం వ్రాయించి పంపిస్తే పోష్టు రూకలు యిక్కడ యిచ్చుకొంటాను. చిత్తగించవలెను; యిదే పదివేల విన్నపములు".

(తెలుగు రీడరు; పుటలు - 202, 203)

ఈ జాబులోని చివరి వాక్యము, లేఖారచయిత బ్రౌనుదొర విషయమున గౌరవము కలవాడేగాని, జీవికకు ఆతనిపై ఆధారపడి యున్నవాడు కాడనియు, దొరను పొగడవలసిన పని ఉన్నవాడు కాడనియు, తెలుపును. ఇందువలన, ఈ జాబునకు ప్రత్యేకమైన విలువ కలదు. బ్రౌనుదొర విషయమున, లేఖారచయిత వెల్లడించిన భావము, నాటి తెలుగువారి కందరికిని కలదు. బ్రౌనుదొర, అధికారి గనుక, ఆతని కృషిని పండితులు, పామరులు, మెచ్చుకొనిరని తలంచుటకు వీలులేదు.

తెలుగు రీడరు, ఆంగ్లానువాదమున, ఈ లేఖ ననువదించు సందర్భమున, బ్రౌనుదొర 'ఫుట్‌నోట్', ఇట్లు వ్రాసెను. "The simple soul who wrote this had but poor success in his undertaking"[18] "మల్లపరాజు" తనపని

18. Ibidem; Page - 127.

యందు కృతకృత్యుడు కాలేకపోయినను, బ్రౌనుదొరకు అతనియందు గౌరవాభిమానము లున్నవి.

గుణవంతులైన పండిత పామరు లందరును నాడు బ్రౌనుదొర యొక్క ఆదరాభిమానములను చూరగొన్నవారే! దేశీయుల ఆచార వ్యవహారములను, సాహిత్య సంస్కృతులను; బాగుగా గ్రహించి, అర్థము చేసికొని, తమ ఉద్యోగ ధర్మములను నిర్వహించుకొనిన నాటి పాశ్చాత్యులలో బ్రౌనుదొరయే అగ్రగణ్యుడు.

పైని చెప్పబడిన, మల్లపరాజే బ్రౌనుదొరకు వ్రాసిన లేఖలోని ("శార్వరి నామ సం॥ వైశాఖ బ॥ 12 గురువారము—" 12 మే నెల, 1840.) ఈ క్రింది వాక్యములు ఇందులకు తార్కాణము.

"తమరు యీ జిల్లాలోనుంచి సీమకు విజయంచేశి, సీమనుంచి తిరిగీ చెన్నపట్నం ప్రవేశించి చాలా దినములు అయినవి. తదారభ్య తమరు నాకు వొక వుత్తరమైనా వ్రాయించనందున, తమరు నన్ను మరచినారని నిశ్చయించుకొని, నాయందు తమకు జ్ఞాపకం వుండే కొరకు యీ వుత్తరం వ్రాసుకోవడమైనది. నేను యిదివరకు అనేకమంది దొరలతో సాంగత్యము చేసినాను కాని, ఆంధ్ర గీర్వాణ ముల యందు చాలా ప్రవేశం కలిగినటువంటిన్ని, యీ దేశస్థుల యొక్క మర్యాదలు బాగా తెలిసినటువంటిన్ని సకల అంశములయందు విశేష ప్రవీణత కలిగిన తమవంటి వారిని యెప్పుడున్ను చూడలేదు. తమరు నీలపల్లికి విజయముచేసినప్పుడు, తమవద్ద వున్న గ్రంథములు నాకు అగుపరచి, నాకు చేసిన మర్యాద నేను మరిచిపోలేదు. యిక ముందున్ను మరవను. లోవయినం యీవైపున సంభవించిన గాలివాన వుపద్రవం చేత, నేను ముప్పైవేల రూపాయల పర్యంతము నష్టము పొందినాను. కాని, ఈశ్వరకటాక్షము వల్లనున్ను, తమవంటి స్నేహితుల దయవల్లనున్ను, మాయింట్లో పిన్న పెద్దలందరు యేవిధమైన వుపద్రవములేకుండా సురక్షితముగా వున్నారు." (తెలుగు రీడరు, పుటలు – 201, 202)

ఈ జాబులోని, "తమవంటి స్నేహితుల దయవల్ల" అనునది, బ్రౌనుదొరకు "మల్లపరాజు"నకు గల పరిచయమునకు కొలబద్ద. తెలుగువారిని ఎట్లు మర్యాద చేయవలెనో, బ్రౌనుదొరకు తెలియును గనుకనే; "మల్లపరాజు" లేఖలో "నాకు చేసిన మర్యాద నేను మరిచిపోలేదు" అని వ్రాయుట సంభవించినది.

ఇట్లు బ్రౌనుదొర, గుణవంతులైన తెలుగువా రందరితోడను స్నేహితునిగ వ్యవహరించినను, ఆతనికి అత్యంతాప్తులైనవారు — ఆతని పండితులు ; ఆంత

రింగికులైన తెలుగు ఉద్యోగులు. ఆతడెంత పండిత పక్షపాతియో అంతరంగికులైన విశ్వాస పాత్రులగు తన క్రింది ఉద్యోగులందును, అంత పక్షపాతము కలవాడు. తనను నమ్మికొని యుండి పనిచేసిన, తెలుగువారి కందరికిని, ఆతడు వారి వారి యోగ్యతల ననుసరించి సాహాయ్యము చేసినాడు. ఇట్లని ఆతనిని మనము ఆశ్రిత పక్షపాతి యని నిర్ణయింప వీలులేదు. తా నెరుగని యోగ్యులకు పనుల నిచ్చినట్లే, తా నెరింగిన వారికిని ఇచ్చినాడంతియే. తన్నాశ్రయించినను, ఒక పనికి ఒకరు సమర్థులు కారని తోచినప్పుడు, వారిని ఉపేక్షించి, వారికి తగిన పని వచ్చువరకు వేచియుండుటయును కలదు. ఇది కొందరాశ్రితులకు బాధాకరమై జాబులు వ్రాసి కొనుటయు కలదు. ఈ జాబులు, పరోక్షముగ బ్రౌనుదొర సత్ప్రవర్తనమునకు ఉదాహరణము లనవచ్చును. ఇట్టి జాబులలో నుండి గుండవరపు కృష్ణయ్య వ్రాసికొనిన జాబునుండి కొంతభాగము నుదాహరించుచున్నాను. ఇతడు కొంత కాలము బ్రౌనుదొర దగ్గిర కాపీవ్రాతగానిగా పనిచేసినాడు. కొంతకాలము ప్లీడరుగా పనిచేసినాడు. కాని వీటిలో దేనియందును కిట్టుబాటు లేక కాబోలు, ఇంకేదైన ఉద్యోగము నిప్పింపుడని బ్రౌనుదొరకు వ్రాసికొను సందర్భమున, ఈ క్రింది వాక్యములను వ్రాసెను.

"ఎనిమిది సంవత్సరముల నుంచి తమయొక్క అనుగ్రహమునకు పాత్రుణ్ణి అయివున్న సంగతి సర్వత్రా తెలిసివున్నందువల్ల, తమరే యీ గుంటూరు జిల్లా కల్కటరు వుద్యోగమునకు వచ్చి, అనేక మందికి — అనగా తమ్మాన ఆశ్రయించిన వారికిన్ని, ఆశ్రయించని వారికిన్ని, అనేకపనులు దయచేసి, నా విషయములో నిరాదరణ జరిగించడముచేత, నాకు సంభవించిన చిన్నతనము యింతని మనవి వ్రాసుకోచాలను." (20-11-1833)

(తెలుగు రీడరు ; పుట - 183)

కృష్ణయ్యకు పెద్దఉద్యోగము లభించినదియో లేదో మనకు తెలియదుగాని, బ్రౌనుదొర తన ఆశ్రితులకు మాత్రమే ఉద్యోగముల నిప్పించినవాడు కాడని దీనివలనతేలినది :

తన ఇంటినే "కాలేజి"[19] గా మార్చిన బ్రౌనుదొర, పండిత పక్షపాతి యన్నచో అతిశయోక్తి కానేరదు. ఇరువది సంవత్సరములు — పండితులను,

19. "The establishment of bramins in my house for twenty years was always called a college"—C. P. Brown.
(111వ పేజీక్రింది సూచికలో. Ibidem.)

వ్రాయసగాంధ్రను, లిఖిత ప్రతులను సేకరించు వారిని, బ్రౌనుదొర పోషించినా దన్నచో, అతని ఆంధ్ర భాషాభిమానము తేటతెల్లమగును.

అతని దగ్గర పనిచేసిన పండితులలో — కంభం నృసింహాచార్యులు, జూలూరు అప్పయ్య పంతులు, పయిడిపాటి వెంకటనరసయ్య,[20] తాతాచార్యులు,[21] ములపాక బుచ్చయ్యశాస్త్రి, మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రి అనువారు ముఖ్యులు. రావిపాటి గురుమూర్తిశాస్త్రి[22] ఆతనికి గురుతుల్యుడు. కఠిన పదములకు, అర్థ వివరణము కావలసి వచ్చినప్పుడు, గురుమూర్తిశాస్త్రి సహాయ్య మాతనికి లభించె డిది. ఈ విషయము, బ్రౌనుదొరకు 22-11-1827 తేదీని గురుమూర్తిశాస్త్రి వ్రాసిన లేఖలోని, ఈ క్రిందిభాగము వలన తెలియుచున్నది. ఇట్టి వింకను ఎన్నియో జాబులు పోయి ఉండవచ్చును.

"తమరు అలవోక — డాబాలు అనే శబ్దములకు అర్థము వ్రాసి పంపించు మని వ్రాయించినారు ... ... "

"... ... ఇదిగాక తమరు హంసవింశతిలోని కొన్ని పద్యాలకు శబ్దార్థ

20. "తమ పండితులైన కంభం నృసింహాచార్యులను, జూలూరు అప్పయ్య పంతులను, పయిడిపాటి వెంకటనరసయ్యను, వారు చూస్తూవున్న పనులతోకూడా, తమ ఆజ్ఞ ప్రకారము తమ సముఖములోకి పంపించడమయినది." ("తమ నవుకరు మాధవరం వీరాసామి", బ్రౌనుదొరకు వ్రాసిన లేఖలోని భాగము; తెలుగు రీడరు; పుట-75.)

21. "The anecdlotes collected in this volume were chiefly related to me by a Telugu Brahmin named Tatachari in the year 1842." (తాతాచార్యుల కథలు - 1855; Introduction లో C. P. Brown; 18-1-1855.)

22. "That distinguished scholar, the late Head Telugu Examiner of the College, Gurumurthy Sastry, who died about three years ago fully concurred in the opinions given in the present essay. I mention his name because, his talents, learning and good sense always entitled his judgement and respect." (Essay on Telugu Literature by C. P. Brown; Madras, Journal of Literature and Science, July - 1839.)

మున్నూ తాత్పర్యమున్నూ వ్రాసి పంపించుమని వ్రాయించినారు. తోచినమట్టుకు వ్రాసి యిందులో బిడాయించి సముఖానకు పంపించినాను."[23]

నాటి పండితులలో వఠ్యం అద్వైత బ్రహ్మశాస్త్రి, బ్రౌనుదొరకు "మిత్రుడు,"[24] లిఖిత ప్రతుల సేకరణమున, వివిధ భాతరలిపులలో గల సంస్కృత గ్రంథములను, తెలుగు లిపిలో వ్రాయించి పంపించుటయందు, ఈ పండితుడు చాల సాయము చేసెడివాడు.

బ్రౌనుదొరకు గల లౌకికులైన పండిత మిత్రులలో, ఏనుగుల వీరాస్వామయ్య (1780 - 1836) ముఖ్యుడు. వీరిరువురి నడుమ ఉత్తర ప్రత్యుత్తరములు నడచుచుండెడివి. వీరాస్వామయ్య 'కాశీయాత్ర'ను (18-5-1830 నుండి 3-9-1831 వరకు) గూర్చి, బ్రౌనుదొరకు లేఖ వ్రాసెను. లేఖలోని భాగము కొంత, దిగువ నీయబడుచున్నది.

" During my last travel to Benares, I took my route in going thro Cuddapah, Hyderabad, Nagpore, Jabalpore, Mirjapore, and Allahabad. In return I came by Gazpore, (Chaprah),

---

23. ఈ జాబు ; రావిపాటి గురుమూర్తిశాస్త్రి 'తెలుగు వ్యాకరణము' యొక్క 1951 ముద్రణమున, పీఠికలో ముద్రింపబడినది. ఈ వ్యాకరణము యొక్క ప్రథమ ముద్రణము 1836 లో జరిగెను.

24. "The Sanscrit language is written in all those alphabets of India, which, like English, are written from left to right. I had obtained this volume; and as no one with me knew the character, I sent it to my freind the pandit who wrote this letter. A copy was then made for me in the Telugu character." (English Transtation of the Telugu Reader — Second Edition; 1865; C. P. Brown; Page - 121.) పేర్కొనబడిన పుస్తకము : "వో[ఢ్రాక్షరములతోవున్న.........సంస్కృతపు రాఘవపాండవీయము." 'వఠ్యం' జాబు.

Patna, Gyah, Calcutta, Pooree, Ganjam, and all the Northern districts, and kept a correct journel of the same . . . . . ."[25]

తెలుగుదేశము నాలుగు చెరగుల నుండి, లిఖిత ప్రతులను సేకరించుటలో నిమగ్నుడై యున్న బ్రౌనుదొరకు, ఆ విషయమున కూడ, వీరాస్వామయ్య సాయము లభించినది. నాడు దుబాసీగా, పండితునిగా, లౌకికునిగా పేరుపొందిన అవధానం (లంగరు) పాపయ్య అను నాతడు చనిపోయిన తరువాత, ఆతనియొద్ద తెనుగు గ్రంథములేవైన కలవేమో తెలిసికొనుమని బ్రౌనుదొర వీరాస్వామయ్యకు వ్రాయగా ఆ విషయము తెలిసికొని ఆతడు బ్రౌనుదొరకు జాబు వ్రాసినాడు. ఆ జాబులోని కొంతభాగము నిట నిచ్చుచున్నాను.

"నేను చెన్నపట్టణం చేరిన తరువాత కీ॥ శే॥ లంగరు పాపయ్యగారి భార్యను కొమాళ్ళను కలుసుకొని వారి దగ్గరనున్న స్కాంద్దం అనే గ్రంథం యొక్క వివరాల నడిగి తెలుసుకొన్నాను. ఈ స్కాంద్దంలో 6 సం గుంహితలు, 50 కాండ్లు ఒకలక్ష గ్రంథం ఉన్నది...... ఈ యారు సంహితలలో పాపయ్యగారు అయి దవదైన శంక్కర సంహిత నిద్దుష్టమైన చక్కని తెలుగు పద్యములలోని కనువ దింప జేశారు. దానిని నేను తెచ్చినాను. తమరు పంపమంటే ఆ ఆరు సంహితలను బంగీలో పంపుతాను. లేదా శంక్కర సంహిత తెలుగు తర్జుమా మాత్రమే పంపు తాను. ఏ సంగతిన్నీ తెలుప కోరుతాను......"[26].

ఏనుగుల వీరాస్వామయ్య; నాటి "మద్రాసు సుప్రీమ్‌కోర్టు" లో తెలుగు, తమిళము, ఇంగ్లీషు భాషలలో తర్జుమాలుచేయు పనియందు 1819 లో చేరి, "హెడ్ ఇంటర్‌ప్రెటర్" పదవిని పొందిన ప్రఖ్యాతవ్యక్తి.

---

25. ఇది, మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారములోగల 'కాశీయాత్ర చరిత్ర' లిఖిత ప్రతి (No. 1407) తుదను అతికించబడియున్నది.

26. బ్రౌనుదొరకు, ఏనుగుల వీరస్వామయ్య వ్రాసిన (15-12-1831) లేఖలోని భాగము. శ్రీ దిగవల్లి వేంకటశివరావుగారు, బెజవాడలో అచ్చువేసిన 'కాశీయాత్ర చరిత్ర' (తృతీయ ముద్రణము - 1941) నుండి, ఈ లేఖాభాగము (పుట-8)గ్రహింపబడినది.

ఈ విధముగా, బ్రౌనుదొరకు పందొమ్మిదవ శతాబ్ది పూర్వార్ధమున ప్రతిభా వంతులైన వారందరితో, పరిచయమున్నదని తేలుచున్నది. పైనపేర్కొనబడిన వారేగాక; ఇంకను ఎందరితోడనో, తాత్కాలికముగా పరిచయము కలుగుటతో — బ్రౌనుదొర పరిచితుల సంఖ్య, అసంఖ్యాకమగును. భాషాభిమానమున్న వ్యక్తి, ఎవరైనను ఏ ఉద్యోగమున నున్నను, బ్రౌనుదొరకు మిత్రుడే.

మచ్చా వేంకటకవి (1856-1903; పర్లాకిమిడి కాలేజిలో కొంతకాలము ప్రధాన పండితులు) యొక్క "వైదర్భీ పరిణయము" న, ఆయన తండ్రియైన "గంగయాహ్వయుడు" బ్రౌనుదొరను కలిసి మాటాడినట్లు, కలదు. పటాలములో నుద్యోగియగు గంగయ్య ఆంధ్ర భాషాభిమానియు, సాహిత్యమును చదివినవాడు నగుటచే, ఈతనికి బ్రౌనుదొరతో పరిచయ మేర్పడి యుండును. "వైదర్భీ పరిణ యము" లోని పద్యమిది-

"సీ. పీ. బ్రౌన్దొరగారు మండలపు జడ్జీ సుప్రమేయంబు నం
దే పారంజని గంగయాహ్వయుఁడు హాయింగాంచి తానాంధ్ర వి
ద్యా పాండిత్యము మేటిగ్రంథ పఠనాద్యస్తోక నైపుణ్యమున్
జూపెన్ రాజమహేంద్ర పట్టణమునన్ సూర్యుత్తముల్ మేలనన్"

ఇట్లే, చాలమంది బ్రౌనుదొరను కలిసికొని యుందురు. ఆతని మెప్పుపొంది యుందురు. కొంత లాభమును గూడ పొంది యుందురన వచ్చును.

"రావణ దమ్మీయము" అను నామాంతరము గల "లంకా విజయము" ను (1797) రచించిన పిండిప్రోలి లక్ష్మణకవి; తన మేనల్లుడైన మంగన్న కొక వ్యాజ్యె మున, న్యాయాధికారి లంచము తీసికొని వ్యతిరేకముగ తీర్పునీయ, తీర్పునకు అపీలు చేయించి, ఆతనిని రాజమహేంద్రవరమున మండల న్యాయాధిపతిగమన్న బ్రౌనుదొర దగ్గరకు తీసికొని పోయెనట! పండిత పక్షపాతియగు బ్రౌనుదొర వారికి దర్శన మీయగనే, లక్ష్మణకవి ఆశువుగా పద్యమున దొరపేరు కూర్చి, ఇట్లు చదివెనట!

"మధువైరికిన్ వనమాలికిఁ గౌస్తుభ
హారునకును సంశ్రితావనునకు
రాధికా ప్రియునకు రామ సోదరునకు
జగదీశునకు దయాసాగరునకు
శ్రీనాథునకును రక్షితదేవ సమితికిఁ
బ్రౌఢ భావునకు నారాయణునకు
సురగేంద్ర తల్పున కరిశంఖధరునకు
దొగలరాయనిగేరు మొగము దొరకు

రణనిహత దుష్టరాక్షస రమణునకును
గానమోహిత వల్లవీకాంతునకును
రిపు విదారికి హరికి శ్రీకృష్ణునకును
కిల్బిషారికి నే నమస్కృతి యొనర్తు"[27].

పద్యమును వినిన బ్రౌనుదొర సంతోషించి, వారివలన విషయమంతయు విని, తరువాత న్యాయము చేసెనట।

ఇంచు మించుగా నలుబది సంవత్సరములు (1817-1855) తెలుగు ప్రజల నడుమనున్న బ్రౌనుదొర; వందలకొలది భాషాభిమానులను, పదులకొలది పండితులను, కవులను కలిసికొని యుండుననుటలో అతిశయోక్తి లేదు. అటులనే, అతని వలన కొలదిగనో, గొప్పగనో ఉపకారమును పొందని వ్యక్తియులేదు. ఇట, ఉద్యోగరీత్యా అతనిని కలిసికొని, ఉపకారములను పొందినవారి ప్రసక్తి చేయలేదు. అట్టివారు లెక్కలేనంత మంది యుందురనుటలో సంశయములేదు. పరిశోధనా దృష్టితో పరిశీలించి చూచినంతవరకు, ఎక్కడను అతనివలన యోగ్యున కపకారము జరిగినట్లు కన్పట్టలేదు. అతనివలన తెలిసి సత్కరింపబడని పండితుడులేడు. జాత్యహంకారముచే అతడు పరిభవించిన వ్యక్తియులేడు. ఇట్టి సత్ప్రవర్తనము కూడ

27. చాటు పద్యరత్నాకరము ; ప్రథమ తరంగము : పుట - 36.

కలవాడు గనుకనే, పండితులు పామరులు – అందరు – ఆతడు బదిలీ ఐ, ఇంకొక జిల్లాకు పోవుచున్నాడన్నంతనే, తమ తమ విచారములను వెలిబుచ్చుచు, జాబులు వ్రాసెడివారు. ఆతడు తిరిగి తమ జిల్లాకు వచ్చుచున్నాడని విని ఆనందించెడివారు. సర్ థామస్ మన్రో (1761–1827) మద్రాసు గవర్నరు (1820–1827) గా ఉన్నప్పుడు ఉద్యోగములో నియమితుడైన బ్రౌనుదొర; మన్రోదొర యొక్క "మంచి" ని గుర్తించుటయు, ఆతని ఆదేశములను శిరసావహించుటయు జరిగినది. బ్రౌనుదొర యావజ్జీవితమును ఈ ఆదర్శములనే పాటించెను. అందుచేతనే, ఆతడు తెలుగు వారిని తెలుగుభాషను అభిమానింప గలిగెను. తెలుగు వారాతనిని, స్నేహితునిగా గుర్తించి గౌరవింప గలిగిరి. ఆతని కృషి ఫలవంతమగుట కిదియే కారణము.

బ్రౌనుదొరకు ఆంతరంగికులైన తెలుగు ఉద్యోగులలో అయోధ్యాపురం కృష్ణారెడ్డి ముఖ్యుడు. సంపన్న కుటుంబమునకు చెందిన ఇతడు, బ్రౌనుదొర వలన ఉద్యోగలాభమును పొందుటయేగాక, ఆతనికి సలహాలను కూడ చెప్పజాలిన మిత్రుడైనాడు. కృష్ణారెడ్డి యొక్క న్యాయదృష్టి, కార్య నిర్వహణమున గల నేర్పు, స్వార్థరహితమైన పనులు, కల్మషరహితమైన మనస్సు, జంకుగొంకులు లేకుండ తాను సత్యమైనదిగా నమ్మిన విషయమును చెప్పెడి సాహసము; బ్రౌనుదొరను విశేషముగా ఆకర్షించినవి.

కృష్ణారెడ్డి కడప ప్రాంతమునకు చెందినవాడు. బ్రౌనుదొరకు మొట్టమొదట ఉద్యోగరీత్యా కడపతో పరిచయ మేర్పడినది (1820). ఆతడు తెలుగుభాష బాగుగా మాటాడుట మొదలైన వన్నియు — అంతకు పూర్వము మద్రాసు కళాశాలలో తెలుగును కొంతనేర్చి ఉన్నను — కడప యందే ప్రారంభమైనవని చెప్పవచ్చును, ఆతని తరువాతి రచనలనుబట్టి కూడ; రాయలసీమ మాండలిక మెంత బాగుగా ఆతనికి తెలియునో, మనకు తెలియుచున్నది. బ్రౌనుదొర కడపలో ఉన్నంతకాలము చక్కవితోట నడుమనున్న ఒక బంగాళాలో నుండెడివాడు, ఉద్యోగధర్మము ననుసరించి, కడపను విడిచి మిగిలిన ప్రాంతములకు పోయినను, బ్రౌనుదొర కడపలోని ఇంటిని మాత్రము తన అధీనముననే, చాల సంవత్సరములవరకు నుంచుకొనెను. ఆ ఇంటియొక్క, ఆ తోటయొక్క మంచిచెడ్డలను విచారించుపని, స్థానికుడైన కృష్ణారెడ్డి చేతులలో నుండెను. ఈ పనిని ఆతడెంత శ్రద్ధతో, చాకచక్యముతో

నిర్వహించుచుండెనో తెలిసికొనుటకు, బ్రౌనుదొర కాతడు వ్రాసిన జాబులలోనుండి కొన్నిభాగముల నెత్తి చూపుచున్నాను.

"తాము నాయందు సంపూర్ణమయిన దయచేత నవంబరు నెల 15 తేది, 16 తేది వ్రాయించిన ఆజ్ఞాపత్రికలు ముట్టి, చదువుకోగా చాలా సంతోషమయినది. తమయొక్క బంగాళాలోనున్ను, బంగాళావసారాలలోనున్ను, దరవాజాలలోనున్ను, గచ్చుగుంతలుపడి బెళ్ళుయెత్తిపోయినదని, వివరగతిగా నేను అర్జీ వ్రాసుకొని వున్నందుకు, తమరు మరమ్మతు నిమిత్తమై ర్పు 50 లకు హుకుము దయచేసినారు ......బంగాళానిండా అలంకారముగా వుండేటందుకుగాను, బంగాళా మేడపయినా నున్ను, బంగాళావెలిగా గోడలకున్ను స్తంభాలకున్ను, వండుసున్నము పూయించి చక్కచేయించినాను..."

"అయితే......యే యే దినము, యే యే బేలుదారు యే యే కూలిమనిషి యే యే పనిచేసినదిన్ని, వాండ్లపేళ్లున్ను, వారు వారు చేసిన పనికి యెన్నెన్ని పయిసాలు యివ్వవలసినదిన్ని, వివరగతిగా వొక పుస్తకములో మొదలుపెట్టి, అర అర దినము లెక్కబయావరిగా వ్రాసి, సాయంత్రము కాగానే, కచేరివారి సమక్షములో వారి వారి కూలి వారికి యిచ్చి, అందుకు వాండ్లచేతనున్ను, కచేరీ వారి చేతనున్ను, ఆ పుస్తకములో చేవ్రాలు చేయిస్తూ వచ్చినాను...—వొకగవ్వ అయినా నిరర్థకము కాకుండా, జాగ్రత చేసివున్నాను..." (12 డిసెంబరు 1828)

(తెలుగు రీడరు; పుటలు - 147, 148, 149.)

"తమయొక్క తోటమాలీలు నిత్యముయేమేమి పనిచేసేదిన్ని, చెయ్యనిదిన్ని, ప్రతిదినము సాయంత్రము పోయి విచారిస్తున్నాను." 13 మే 1829.

(తెలుగు రీడరు; పుట - 173.)

వేసవి కాలములో, నీటి ఎద్దడి వలన తోట ఎండిపోకుండుటకై, నూతిని త్రవ్వించిన మంచిదని బ్రౌనుదొరకు కృష్ణారెడ్డి సలహా ఇచ్చి, ఆ పని నెంతయో చాకచక్యముతో నిర్వహించి, దొరయొక్క మెప్పు నాతడు పొందెను. కడపలోని బ్రౌనుదొర ఇంటిలోనున్న సేవకులకు జీతముల నిచ్చుటయు, ఇంటిలో అద్దెకున్న వారి యొద్దనుండి అద్దె వసూలు చేయుటయు మొదలైన పనుల నెన్నింటినో, కృష్ణారెడ్డి నమ్మకముగ, నిర్వహించెను. బ్రౌనుదొర డబ్బును తాను వాడుచున్నందున, మిక్కిలి జాగరూకతతో కృషారెడ్డి వ్యవహరించెడి వాడనుటకు, తార్కాణముగా అతడు వ్రాసిన ఒక లేఖలోని ఈ క్రింది భాగమును గ్రహింప వచ్చును.

"......నిలిచిన రూపాయలలో, తోసివేసిన నౌకర్లకు యివ్వవలసిన జీతములను గురించి బుద్దెన్నకు రు. 3 లు, సుబ్బడికి రు 4 లు, అప్పన్నకు రు 3 లు, వెంకటాచలానికి ను 4 లు, వెరశి రు 14 లు యిచ్చినాను. వొక్క అణా నా దగ్గర చిలుకు వున్నది."

(తెలుగు రీడరు. పుట - 178.)

ఇంత "నిజాయితీ" గల వ్యక్తి గనుకనే. కృష్ణారెడ్డిని బ్రౌనుదొర మిక్కిలి అభిమానించినట్లున్నది. మొట్టమొదట ఆరువరహాల జీతము మీద చిన్న ఉద్యోగిగా నున్న కృష్ణారెడ్డి, క్రమ క్రమముగా కడపజిల్లాకోర్టు/నాజరై, తరువాత చనిపోవు నాటికి మునసబుగ నుండెను. ఈ విషయమును గూర్చి బ్రౌనుదొర, తెలుగు రీడరు యొక్క ఆంగ్లానువాదమున, కృష్ణారెడ్డి ప్రసక్తి వచ్చినప్పుడు, ఫుట్‌నోట్‌లో ఇట్లు వ్రాసెను.

"The writer of this letter was the son of a Telugu farmer in the neighbourhood of Kadapa. He subsequently was made a Munsif and died on the 26th. March 1844, holding that appointment. [28]"

కృష్ణారెడ్డి మధ్యవయస్సులో చనిపోయినట్లున్నది. బ్రౌనుదొరకు ఈతని యందు నమ్మకము, అభిమానము చాల గలదు. నాటి సంప్రదాయము ననుసరించి, కృష్ణారెడ్డి మిక్కిలి వినయముతో బ్రౌనుదొరకు జాబులు వ్రాసినను, ఆతడెన్నడును తాను నమ్మిన సత్యమును — అది అప్రియమైనను — చెప్పుటకు వెనుదీయలేదు. బ్రౌనుదొరయు, ఆతని హృదయ నైర్మల్యము నెరింగిన వాడగుటచే, కృష్ణారెడ్డి మాటలకు కోపగించుకొన్నట్లులేదు. బ్రౌనుదొర యొక్క "హితాభిలాషి" గా, కృష్ణారెడ్డి వ్రాసిన ఈ క్రింది జాబును చూచినచో, వారిరువురి "స్నేహము" యొక్క "లోతు" తెలియగలదు.

బందరు జిల్లా జడ్జిపని మానివేసి, బ్రౌనుదొర రెసిడెంటు పనిని స్వీకరింప నున్నాడను "వదంతి"ని విని, కృష్ణారెడ్డి ఆతనికిట్లు కర్తవ్యము నుపదేశించుచు, కడప నుండి జాబు వ్రాసెను :

---

28. English Translation of the Telugu Reader – Second Edition : 1865 ; C. P. Brown ; Page – 89.

"ఈలోవైనం తమ పేర నాలుగు విజ్ఞాపన పత్రికలు వ్రాసుకొనివున్నాను. అవి తమకు చేరినదిన్ని లేనిదిన్ని తెలియలేదు. యిప్పుడు తమరు తిరచనాపల్లిలో వుండేదిన్ని, చెన్నపట్టణములో వుండేదిన్ని, తమయొక్క క్షేమసమాచారము వొకటిన్ని తెలియనందున, నాకు నిండావ్యసనముగా వున్నది. గనుక, తాము చిత్తగించి వొక చీటి దయచేయించి, నేను సంతోషాన్ని పొందేటట్లు చెయ్యవలెనని మిక్కిలి తమయొక్క ఘనాన్ని గూర్చి ప్రార్థిస్తున్నాను."

"ఇదిగాక తమరు బందరు జిల్లాలో వుండే రిసీడెంటు పనికిన్ని రిసైడెంటు వారు తమ యొక్క జడ్జీ పనికిన్ని, మార్చుకొంటున్నారని, యిక్కడ వదంతిగా వున్నది. బందరులోనున్న యీ వదంతి వున్నట్టుగా విన్నాను. ఆ రిసైడెంటు పనిలో వున్నవారికి, యెన్నిదినాలకున్ను గొప్పవుద్యోగము కాదనిన్ని, అది విరధి కారమైన వుద్యోగమనిన్ని, ఆ పనిలో వుండేవారు తిరిగీ జుడీషియల్ పనికిగాని, రివిన్యూ పనికిగాని, రారనిన్ని చెప్పుతున్నారు. గనుక, చిత్తానకు వేద్యము చేసినాను. యిప్పుడు తమరు వుండే జడ్జీపని రిసైడెంటు పనికంటె విశేషమైనదిన్ని, సర్వాధి కారపు పనిన్ని, అయివున్నది. యీ జడ్జీ పనియందు తమరు అభ్యసించిన తెనుగు విద్యయున్ను, యిందులో గ్రహించిన న్యాయములున్ను, సార్థక్యాన్నిపొంది, తమ యొక్క కీర్తి బహుదూరము వ్యాపిస్తున్నది. అందువల్ల త్వరలో తమకు గొప్ప ప్రభుత్వమున్ను అవుతున్నది. యీ పనిలో తమకు విశేష సావకాశమున్ను దొరుకును. కాలేజీ పనిన్ని బాగా జరిగించవచ్చును. అధికారపు పనిలో వుంటే, తమరు సన్నాహము చేసిన తెనుగు విద్యకు కావలసిన పుస్తకములు మొదలయినవి దొరుకుతవి".

"మరిన్ని, తమ్మును నమ్మిన వాండ్లను కృతార్థులనుచేస్తే, వారు జీవమున్నంత మట్టుకు తమ్మును తలుచుకొంటూ వుండడానకు హేతువు అవుతున్నది. ఆ రిసైడెంటు పనిలో ప్రవేసించిన తర్వాత, మీరు చింతించ బోదురని తోస్తున్నది. వొకవేళ బందరు జడ్జీ పనికి పోవడానకు తమకు సమ్మతిలేని పక్షమందు, రిసైడెంటు పనులు వినహా, జుడీషియల్ పనులలోగాని, రివిన్యూ పనులలోగాని, సెక్రెటేరి పనులలోగాని, ప్రవేసించడము నిండా వుత్తమముగా వున్నది. నేను నిరంతరము తమ యొక్క క్షేమమున్ను ప్రభుత్వమున్ను, అభివృద్ధి కావలెనని కోరుతుండే వాణ్ని అయినందున, యీ సంగతి మనవి చేసుకొన్నాను. ఆ రిసైడెంటు పని తమకు కాకుండా పోయినదని, యెప్పుడు విందునా అని, నిరంతరము భగవంతుణ్ని

గూర్చి ప్రార్థిస్తున్నాను. తమ యొక్క క్షేమమును గురించిన్ని వుద్యోగమును గురించిన్ని వొక చీటి వ్రాసి, నన్ను కృతార్థుణ్ని చెయ్యవలెనని కోరుచున్నాను".

"కాలేజీవారు జరిగించడానకు పనియేమీ లేదు. బంగాళా తోట చక్కగా వున్నది. చిత్తగించవలెను".

"జనవరి నెల 30 తేది". "కృష్ణారెడ్డి వ్రాలు".

(తెలుగు రీడరు; పుటలు - 180, 181.)

19 వ శతాబ్ది పూర్వార్ధమున, ఒక తెలుగువాడు పాలకులైన ఆంగ్లేయుల ప్రతినిధియైన ఒక పాశ్చాత్యునకు, ఇట్టి జాబు వ్రాసినాడన్నచో; ఆతనికి ఆ ప్రతినిధి యొద్దగల చనవు, ఆ ప్రతినిధికి ఈ తెలుగువాని హృదయ నైర్మల్యము నందున్న నమ్మకము తెలియుచున్నది !

తెలుగువాడై, "తెలుగు విద్య"ను ప్రేమించిన కృష్ణారెడ్డి, "తెనుగు విద్యను అభ్యసించిన "బ్రౌను దొరకు," అధికారపు పనిలో వుంటే, తమరు సన్నాహము చేసిన తెనుగు విద్యకు కావలసిన పుస్తకములు మొదలయినవి దొరుకుతవి", అని వ్రాయుట ఎంతయు ఉచితముగ నున్నది. బ్రౌనుదొర, భాషాభిమానియైన అధికారి గనుకనే, తెలుగునకు అంత సేవ చేయగలిగెను.

ఈ జాబునకు ఆంగ్లానువాద మిచ్చుచు, ఫుట్ నోట్ లో బ్రౌనుదొర; కృష్ణారెడ్డి, లిఖిత ప్రతుల సేకరణమున తనకు చేసిన సాహాయ్యమును గురించి ఇట్లు వ్రాసెను.

"In these plans the Zealous writer of this letter was a most able and excellent assistant".[29]

బ్రౌనుదొర నుండి ఇట్టి పొగడ్తను పొందిన కృష్ణారెడ్డి తెలుగు సాహిత్యమున కెంతటి మేలు చేసెనో యూహింపవచ్చును. లిఖిత ప్రతుల సేకరణముననే గాక, తదితరములైన అన్ని పనుల యందును కృష్ణారెడ్డి నిమగ్నుడై, బ్రౌనుదొర తలపెట్టిన "తెలుగు విద్య" అభివృద్ధి పొందుటకు సాయపడెను. బ్రౌనుదొర పండితులతో "కొలువుదీర్చి", శుద్ధప్రతుల నిర్మాణమున మునిగియుండగా, కృష్ణారెడ్డి అందులకు కావలసిన "సామగ్రి"ని సేకరించి పెట్టెడి వాడని తోచుచున్నది.

29. Ibidem; Page - 111.

1829 మే నెల 13 వ తేదీని, ఆతడు బ్రౌనుదొరకు వ్రాసిన ఈ లేఖలోని భాగమును చూచినచో, ఈ విషయము తెల్లమగును.

"ఇదిగాక ౨౧ దస్తా కాకితాలున్ను ౧౯౬౽ పేనాలున్ను తీసుకొని పెద్దబోయి గురువప్ప, అంకాళు, వీరు యిద్దరు యిక్కడికివచ్చి చేరినారు. పట్నానికి యింగిలీషు పుస్తకాలు తీసుకపోవడమునకు కూలివాండ్లనుంచికాదు. గనక, కూలికి బండ్లు మాట్లాడి నాలుగు దినములలో రవానా చేస్తున్నాను".

(తెలుగు రీడరు: పుట - 173).

ఈ పనులేగాక, బ్రౌనుదొర యొక్క వ్యక్తిగతములైన కార్యముల నిర్వహణమునను, కృష్ణారెడ్డి ప్రసక్తి యుండెడిది. కడపలోనున్న "బ్రౌనుదొర ఇల్లు", అద్దెకున్న దొరలకు వాసయోగ్యముగ నుండునట్లు చేయుటలో కృష్ణారెడ్డి పూనుకొని యున్నట్లే; బ్రౌనుదొరకు అనావశ్యకములైన సామానును, యుక్తధనమునకు విక్రయించి, ఆ ధనమును భద్రపరచుట యందును కృష్ణారెడ్డికి ప్రసక్తి కలదు. ఈ విషయమును గూర్చి, ఆతడొక జాబులో ముచ్చటించి యున్నాడు.

"ఇక్కడవుండే తమ సామానులలో యేదైనా యే దొరగాని ఖరీదుకు అడిగితే యిచ్చేదో, వద్దో, ఆ సంగతి వ్రాయించి దయచేయవలెను".

(తెలుగు రీడరు; పుట - 173.)

ఇట్లు, బ్రౌనుదొరకు లౌకిక కార్యనిర్వహణమున కుడిభుజమై కృష్ణారెడ్డి పనిచేసెను. ఈతనికి - తెలుగు, ఫారసీ, ఇంగ్లీషు భాషలు బాగుగా వచ్చును. ఆ నాటికింకను ఫారసీ, అధికారుల వ్యవహారమున ప్రచారమున నుండెను. కృష్ణారెడ్డియే బ్రౌనుదొరకొక జాబులో, "నేనున్ను హెగ్గుదొరవారికి ఫారసీతో అర్జీ వ్రాసి యిచ్చినాను" (తె॥ రీ॥ పుట - 171). అని వ్రాసినాడు. ఆతని తమ్ముడైన నారాయణరెడ్డియు ఫారసీ బాగుగా నభ్యసించినవాడే! ఈ విధముగా, నాడు తెలుగు దేశములో సంపన్న కుటుంబములకు చెందినవారు, ఆంధ్రాంగ్లములతో బాటు ఫారసీ కూడ నేర్చుకొనెడి వారని తెలియుచున్నది.

బ్రౌనుదొర యొక్క "కాలేజీ" పని, ఆతడు లేనప్పుడు ఏవిధముగా జరుగుచుండెడిదో, పర్యవేక్షించు పనికూడ కృష్ణారెడ్డి చూచు చుండెడివాడు. పండితులు గాని, వ్రాయసగాండ్రుకాని, సేవకులుకాని, పనిలేకుండ ఊరక జీతములు పుచ్చు

కొని కూర్చుండుట అతనికి బాధాకరముగ నుండెడిది. బ్రౌనుదొర యొక్క డబ్బు సద్వినియోగము కావలెనని అతని పట్టుదల కాబోలు! అతడు చాల జాబులలో, వారివారి పనులను గూర్చి వ్రాయునప్పుడు, ఎవరెవరేపనులలో నిమగ్నులై యున్నారో వ్రాయుటతోబాటు, ఫలానావారు పనిలేక "ఊరికే" ఉన్నారని కూడ వ్రాసెడివాడు. ఉదాహరణగా ఒక జాబులోని ఈ క్రింది వాక్యములను గ్రహింపవచ్చును.

"జనవరి నెల ౫ తేదీన వసుచరిత్ర దిద్దుబాటు సమాప్తమైనందునను. అది మొదలుకొని యేమి పనిలేనందునను, గరిమెళ్ళ వెంకయ్య అశక్తతవల్ల కచ్చేరికి రానందునను, యీ మార్చి నెల ౧ తేదివరకు, కచ్చేరివారు యేమిన్ని పని జరిగించలేదు. యిప్పటికిన్ని వెంకయ్య రావడములేదు. వెంకటాచలమున్ను, అంకాళున్ను వూరికె వున్నారు".

(తెలుగు రీడరు; పుట - 176.)

ఈ జాబులోని "వూరికె" శబ్దము యొక్క శక్తిని గుర్తించిన బ్రౌనుదొర, ఈ జాబు యొక్క ఆంగ్లానువాదము నిచ్చుచు, ఫుట్‌నోట్‌లో (ఇంగ్లీషువారి కొరకు గనుక) ఇట్లు వ్రాసెను: "Observe the force of the world 'wrike' ! that is without (employ.)"[30]

కృష్ణారెడ్డి ఇంతటి విశ్వాసపాత్రుడు గనుకనే, తనను గురించి బ్రౌనుదొర, "సరకారు వుద్యోగములో నీవు ప్రవీణుడవయ్యే నిమిత్తమున్ను, దొరల పరిచయము నీకు కలిగి, దొరలు నిన్ను మంచిపనివాడని చెప్పేనిమిత్తమున్ను ప్రస్తుతం నీకు యీపని యిచ్చినామనిన్ని కొన్నాళ్ళలో సముఖములోకి నిన్ను పిలిపించుకొంటామనిని" చెప్పినట్లుగా వ్రాసినాడు.

ఈ విధముగా, పండితులలో వఠ్యం అద్వైతబ్రహ్మ శాస్త్రియు, లౌకికులలో కృష్ణారెడ్డియు బ్రౌనుదొరకు మిక్కిలి ఇష్టులు.

భారతీయులను విపులార్థమున, సామాన్యముగా 'హిందువులు' అను శబ్దమును, బ్రౌనుదొర వాడుచువచ్చెను. హిందూ సమాజము — తో తనకెక్కువ

---

30. Ibidem; Page – 107.

సంబంధము లేదని బ్రౌనుదొర చెప్పుచు వచ్చినను,[31] ఆంధ్రదేశమం దాతడొక 'సహగమనము' (సతి) ను, ఆపినట్లున్నది. ఆ రోజులలో నది ఇంకను ప్రభుత్వముచే నిషేధింపబడలేదట ![32] బ్రౌనుదొర నివసించియున్న ప్రాంతమునకు సమీపముననే, విద్వాంసుడైన బ్రాహ్మణు డొకడు చనిపోగా, ఆతని భార్య సహగమనమునకు సంకల్పించి తాసిల్దారును అనుజ్ఞకై అడిగినదట ! తాసిల్దారు భయపడుచు, బ్రౌనుదొరను సలహా అడిగెనట ! తనకు అధికారము లేకున్నను, బ్రౌనుదొర కల్పించుకొని, బ్రాహ్మణిని బంధువులచే భర్తశవమునుండి వేరుచేయించి, శవ దహనమును తనయెదుటనే, రాత్రియే జరిపించి, సహగమనమును మాన్పించెనట ! ఈ వార్త, నాటి 'మదరాసు గెజట్' (Madras Gazette) లో ప్రకటింపబడగా, దానిని 1828 సంవత్సరము, 'ఏషియాటిక్ జర్నల్' (The Asiatic Journal) పునర్ముద్రించినది. ఇందు, బ్రౌనుదొర పేరు చెప్పబడకున్నను, ఆతడీ విషయమును తన 'సాహిత్య జీవితము'న (Some Account of the literary life of C. P. Brown) పేర్కొనుటచే, ఇది ఆతనికి సంబంధించిన వార్తయే యని నిర్ణయింప వచ్చును. ఇందుండి, కొంత భాగమును ఉల్లేఖించుచున్నాను.

"The following statement is made by an anonymous correspondent in the Madras Gazette."

"Allow me to give you the circumstances of a suttee prevented in my neighbourhood ten days ago."

"The deceased was a very learned Brahmin; he died in the morning, and the widow sent a messenger to the tahsildar, or native head officer of police, to obtain leave to burn. Such occurrences are happily very rare events in the telugu districts, and no suttee had occurred here within the memory of man .... The tahsildar was puzzled how to act, and referred the bramin

---

31. "For the last thirty years I never mixed with Hindu Society, feasts or celebrations......" (Some Account of the Literary Life of C. P. Brown.)

32. "..... prevented a Suttee, which in those days was not illegal." (Ibidem) 'సతి' (సహగమనము) వి. లార్డ్ విలియమ్ బెంటింక్, 4 డిసెంబరు 1829 నాటినుండి, చట్టముచే నిషేధించెను.

messenger to me. I answered them that they might please themselves, but there should be no suttee, I certainly wished I had been in power; but, as connected with such a matter, I had no authority except what the tahsildar's timidity pushed upon me .. .. I desired that the corpse might be brought out, and the widow .. .. came out with her mother and sister .. .. I immediately sent the three women up another street out of sight .. . and ordered the funeral to be performed forthwith in my presence .. .. "[33]

సహగమనము, క్రూరమైనది గనుక, దానిని అపుట ధర్మమని యెంచి, తన కధికారము లేకున్నను — నాటి సమాజమున తన స్థానమును, పలుకుబడిని గుర్తించిన వాడు గనుక — బ్రౌనుదొర స్వయముగా శ్మశానవాటికకు పోయి, శవదహనము తన ఎదుట చేయించినాడు. దీనిని గురించి వ్రాసినప్పుడు కూడ; సమకాలికులైన కొందరు పాశ్చాత్యులవలె, భారతీయులను విమర్శించుటయే పనిగా పెట్టుకొనినవాడు కాడు గనుక, బ్రౌనుదొర; "తెలుగు జిల్లాలలో ఇది చాల తక్కువ" అని చెప్పినాడు. ఇది ఆతని సహృదయత!

తెలుగువారితో కలిసి, ఇంచుమించుగా నాలుగు దశాబ్దులు, వ్యవహరించిన బ్రౌనుదొరకు, ప్రజల ఇష్టానిష్టములను గూర్చియు, ఆచారవ్యవహారములను గూర్చియు బాగుగా తెలియును. తెలియుటయే గాక, తెలిసినవానిని ఆచరణలో పెట్టి; తనతోడి ఇంగ్లీషు ఉద్యోగులు వానిని గ్రహించుటకై హెచ్చరించుటయు కలదు. మన సంప్రదాయములు తెలియని పాశ్చాత్యులకు, తన గ్రంథములలో ప్రాసంగికముగ, తెలుగువారి సంప్రదాయములను గూర్చి బ్రౌనుదొర చెప్పుట గలదు. దీనికి తార్కాణముగా 'ఎంగిలి మాటలు' అను ప్రయోగమును గూర్చి, తన 'తెలుగు వ్యాకరణము' యొక్క 'విశేషణ పరిచ్ఛేదము' లో చెప్పుచు, 'పుట్

33. The Asiatic Journal; London - 1828; July to December; Asiatic Intelligence - Miscellaneous; Page - 615.

నోట్' లో ; "హిందువులు ఎంగిలిని అసహ్యించు కొందురు గనుక, పెన్సిల్ గాని, పెన్ గాని నోటికి తగలనీయరాదు"[34] అను వాక్యమును గ్రహింపవచ్చును.

'ఎవరైనను తమ తమ మతముల ప్రచారమును, ఇతర మతములను, విశ్వాసములను దూషింపకుండ చేసికొనవచ్చునను నమ్మకము బ్రౌనుదొరకు కలదు. ఇది, పందొమ్మిదవ శతాబ్ది పూర్వార్ధమున, పాశ్చాత్యులలో చాల తక్కువ — ముఖ్యముగ భారతదేశమునకు వచ్చినవారిలో — నుండెను. వారిలో అధిక సంఖ్యాకులకు అపవాదముగ, కొందరు లేకపోలేదు. అట్టివారిలో — బ్రౌనుదొర ఒకడు. క్రైస్తవ మత ధర్మములను గూర్చి తెలుగు పద్యములలో చెప్పు 'నిస్తర రత్నాకరము' అను పుస్తకమును, బ్రౌనుదొర ముద్రించునప్పుడు, అందుగల హిందువుల ఆరాధనాదికమునకు సంబంధించిన దూషణలను, తొలగించెను. ఆ సందర్భమున అతడు వ్రాసిన ఈ క్రింది వాక్యములు ; పరమత సహనము, సభ్యత కలవారెల్లరు గౌరవించునవియే.

"The Apostles taught Christianity without reviling idols. Why should not modern teachers imitate this courteous method ?"[35]

క్రైస్తవుడును, యావజ్జీవితమును క్రైస్తవ మత ప్రచారమునకై శ్రమించిన, రివరెండు. డేవిడ్ బ్రౌన్ కుమారుడును ; అయిన బ్రౌనుదొర వ్రాసిన ఈ వాక్యములు, అతని హృదయ వైశాల్యమునకు పతాకలు. ఇట్టి మానవత్వము కలవాడు గనుకనే, నాటి తెలుగువారు — పండిత పామరు లందరును — ఆతనిని గౌరవించిరి. ఆత డెన్నడును మత ప్రచారమునకు గడంగలేదు.[36] అట్లని, ఆతడు

34. "The Hindus look upon spittle with disgust and are much gratified if we so far respect their feelings as to avoid touching our mouths in their presence with either the hand, a pen or pencil." (A Grammar of the Telugu language by C.P. Brown; 2nd Edition : 1857 ; Page – 182.)

35. Some Account of the Literary Life of C. P. Brown.

36 నాడు, జిల్లా అధికారులుగ పనిచేసిన వారిలో కొందరు తమ అధికారమును స్వమత ప్రచారమునకును, పరమతదూషణకును వినియోగించిరి. ఈ సందర్భమున ; తన స్వార్థరహిత కృషిచే రైతుల హృదయములను చూరగొన్న సర్ థామస్ మన్రో, గవర్నరుగానుండి బళ్లారి కలక్టరును గూర్చి వ్రాసిన వాక్యములను పరిశీలించినచో,

స్వమతమును విడిచినాడనియు కాదు. ఆ రోజులలో సామాన్యముగా, పాశ్చాత్యులలో, కానరాని సహనదృష్టిని ఆతడు ప్రదర్శించి, తన ప్రత్యేకతను రుజువు చేసి

బ్రౌనుదొర యొక్క ఆధిక్యము పొడగట్టును. ఇట, నేను 'జాన్ బ్రాడ్షాదొర' (మద్రాసులో ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్) యొక్క 'సర్ థామస్‌మన్రో జీవిత చరిత్ర (Ruteris of India Sersies: Sir Thomas Munro— Oxford: 1894) నుండి ఉదాహరణముగా, బళ్లారి కలక్టరును గూర్చిన వాక్యములు. ఇచ్చుచున్నాను (Pages — 182, 183, 184.)

"In 1822 some trouble was caused by the efforts made by a sub-collector in Bellary to convert the natives to christianity; and from Sir Thomas Munro's long and able minute on the subject, the following extracts are worth quoting:-

'Everything in the sub-collector's report is highly commendable, excepting those passages in which he speaks of the character of the natives, and of his having distributed books among them. He evinces strong prejudice against them, and deplores the ignorance of the Rayats, and their uncouth speech . . . . . He speaks as if these defects were peculiar to India, and as if all the farmers and labourers of England were well educated and spoke a pure dialect. . . .'

'......did all that a missionary could have done; he employed his own and the district cutcheries in the work; and he himself both distributed and explained If he had been a missionary, what more could he have done? He could not have done so much. He could not have assembled the inhabitants, or employed the cutcheries in distributing moral and religious tracts. No person could have done this but a civil servant. . . . yet he cannot in this discover official interference . . . . . .".

'He employs his official authority for missionary purposes; and when he is told by his superior that he is wrong, he justifies his acts by quotations from Scripture.........'

'The agency of collectors and magistrates, as religious instructors, can effect no possible good......'

ఇట్టి పరిస్థితులున్న దినములలో, బ్రౌనుదొర తన అధికారమును దుర్వినియోగము చేయలేదన్నచో, అతని వైశిష్ట్యము స్వయంవ్యక్తము గదా!

కొనినాడు. ఇదియే, తెలుగువారి హృదయముల నాకర్షించి, అతనిని వారికి సన్నిహితునిగ చేసినది.

భారతీయులు, ఇంగ్లీషువారు ఒకరి భాష నొకరు నేర్చుకొని, పరస్పరము అర్థముచేసికొనిన గాని, ఇరువురి నడుమ సౌహార్దము పెంపొందదనియు, అట్లర్థము చేసికొనుటకు తనరచన లేమాత్రము సాయపడినను, తాను కృతార్థత చెందినట్లే యనియు, బ్రౌనుదొర భావించెను.[37] ఇట్లు భావించుట కూడ నాడు విప్లవాత్మకమైనదే.

బ్రౌనుదొర తాను తెలుగు పండితుల వలన లాభమును పొందినట్లే, తానును తెలుగువారు ఇంగ్లీషు నేర్చుకొను విషయమున లాభమును వారికి చేకూర్చెను. చాల మంది, తాము ఇంగ్లీషు నేర్చుకొందుమని అతనిసాయ మపేక్షించుటయు,[38] వారి కది లభించుటయు జరిగినది. అట్లు నేర్చుకొనుచున్నవారి ఇష్టానిష్టములను గూర్చి వ్రాయుచు — వారికి పిల్గ్రిమ్స్ ప్రోగ్రెస్ (Pilgrims Progress) రాబిన్‌సన్ క్రూసో (Robinson Crusoe) బైబిల్ (The Holy Bible) అనునవి సులభసాధ్యములును, ఆకర్షకములును అని తెలిపెను.[39]

---

37. "Unless we read their books, and have daily communications with the Hindus, what insight can we obtain into the minds of the people ? In like manner the prejudices of Hindus regarding ourselves, can only be removed by a course of English reading." (A Grammar of the Telugu Language ; Preface ; Page–VII)

38. "తిరువళ్ళూరు కాపురస్థుడయిన రామయ్య మిక్కిలి వినయముతో సలాములుచేసి వ్రాసుకొన్న మనివర్తియేమంటే: నేను విద్యాపేక్షగలవాడనై యిచ్చటికి వచ్చి, అన్న పానాదులకు కూడాలేక, మిక్కిలి శ్రమపడుతున్నాను. ఇంగ్లీషు చదవడమునకు మాత్రము తెలుసుకొనివున్నాను. గనక, ధర్మప్రభువులైన తాము నాయందు మిక్కిలి విశ్వాసము వుంచి, పైన వుదాహరించిన ఇంగ్లీషు చదువును నేను వృద్ధిచేసుకొనే లాగుననున్ను అన్నపానాదులకు జరుపుకొనేలాగునను. యేమయినా దయ చేయించవలెనని కోరుతున్నాను." (తెలుగు రీడరు ; పుట - 97.)

39 "Many Brahmans have applied to me for instruction in English, and they have found Bunyan's Pilgrim's Progress,...... Robinson Crusoe; and the Holy Bible, the easiest and most attractive books. They have read others with me, but nothing has equalled these three:" (Some Account of the Literary Life of C. P. Brown.)

తెలుగు ప్రజలకు సాయము చేయవలెనను దృష్టి[40], ఆతనికి మొదటి నుండియు కలదు. ఈ దృష్టితోడనే ఆతడు తన గ్రంథములలో చాలభాగము రచించెను. అవి, తెలుగువారికి ఆంగ్లమును, ఇంగ్లీషు వారికి తెలుగును, నేర్చు కొనుటకు వీలుగ నుండవలెనని ఆతడుద్దేశించెను. కనుక నిఘంటువులు మొదలైన వానిలో పాశ్చాత్యులు పునరుక్తియనిగాని, అనావశ్యకమనిగాని తలంచువానిని, తెలుగు వారికొరకై ఉంచెను[41]. ఇదిగాక, ఆంగ్లము నేర్చుకొనగోరు తెలుగువారికి పనికివచ్చు భాషాసామగ్రిని, గ్రంథారంభమున ముద్రించెను.[42] ముఖ్యముగా తన ఇంగ్లీషు — తెలుగు నిఘంటువు, తెలుగువారు ఇంగ్లీషు సాహిత్యమును చదివి ఆనందించుటకు పనికివచ్చునని బ్రౌనుదొర తలంచెను[43]. ఇదిగాక, తెలుగులోనికి సరిగా అనువాదము చేయుటకు వీలుకాని, ఇంగ్లీషు పుస్తకములను తెలుగువారు చదివి అర్థము చేసికొనుటకు కూడ తన ఇంగ్లీషు - తెలుగు నిఘంటువు పనికివచ్చునని బ్రౌను దొర ఊహించెను[44].

ఇట్లు తెలుగువారికి, ఇంగ్లీషువారికి కూడ పనికివచ్చునట్టి గ్రంథములను వ్రాయుటయేగాక; తెలుగువారికొరకై బడులను కూడ బ్రౌనుదొర స్థాపించెను. ఈ బడులలో; తెలుగు హిందుస్థానీ, ఫార్సీభాషలు నేర్పబడు చుండెడివి. 1821 లో కడపలో రెండు పాఠశాలలు, 1823 లో మచిలీపట్టణములో రెండును, స్థాపింప

---

40. "To benefit the Hindus was always my primary object." (Ibid.)

41. "Writing particularly to assist the Hindus, I have given some minute explanations which Englishmen may deem superfluous. But to the Hindus they are advantageous." (English-Telugu Dictionary—C. P. Brown, 1852. Page – 5. Preface.)

42. "At-the request of some Telugu friends I have reprinted a system of English pronounciation ; which they believe greatly enhances the utility of the Dictionary." (Ibidem.)

43. "This work may render English literature accessible to all the Hindus who fill the Indian Peninsula." (Ibidem.)

44. "......in writing the English - Telugu Dictionary, one object has been, to provide the Telugus with a means of understanding some English books which cannot be satisfactorily translated into Telugu." (Ibidem)

బడినవి. *1844* లో మదరాసులో ఒక "ధర్మబడి" స్థాపింపబడినది. ఇందు ఇంగ్లీష తెలుగు, తమిళ విద్యార్థులు ఎనుబదిమంది వరకు కలరట।[45]

ఈ బడులు కొన్ని సంవత్సరములు చక్కగా పనిచేసినవి. తరువాత తనకు వాటిని జాగరూకతతో పరీక్షించుటకు కాలము కుదర కుండుటచేతను, వాటి నిర్వహణమున కొన్నిలోపములు గోచరించుట చేతను, బ్రౌనుదొర వాటితో తన సంబంధమును వదలించుకొనెను. తరువాతనివి, రివరెండు క్రిష్టియన్ అరులపెన్ (Rev. Christian Arulapen) అనునాతని చేతిక్రిందికి వచ్చినవట।

బ్రౌనుదొర స్థాపించిన ఈ పాఠశాలలు, పేదవారైన వారిపిల్లలు చదువు కొనుటకు చాల పనికివచ్చెను. ముఖ్యముగా, ఇంగ్లీషు చదువుకొన నెంచిన బాలుర కివి చాల సాయపడినవి. ఈ చదువు కొరకు; నాడు బాలురు, వారి బంధువులు ఎంతశ్రమ పడెడివారో, ఎంతదూరము పోయెడివారో, మనకు చక్కగా తెలుపుటకు ఈ క్రిందిజాబు పనికివచ్చును.

"తమ సేవకుడు వోరుగంటి వరదయ్య మిక్కిలి వినయపూర్వకముగా అనేక సలాములుచేసి వ్రాసుకొన్న మనవి యేమంటే......మాతండ్రి...పరమ పదము వేంచేసినాడు. పిమ్మట, మాతల్లి కూలికి దంచి, నన్ను కాపాడుతూ వచ్చెను. నేను చదువుకోవలెనంటే, నాకు బందరులోనే, వొక అయ్యవారికి నెల ౧ కి పావులా యిప్పించి, తెనుగు చదువు నేర్పించినది. అటుతర్వాత, యింగ్లీషు నేర్చుకోవలెనంటే, చెన్నపట్నములో ధర్మబళ్ళు శానావున్నవని, నన్ను యీ దేశము లోకి తీసుకొనివచ్చి, యెళుంబూరిలో వుండే తమ ధర్మబడిలో విడిపించి, ఆమె యెప్పటివలెనే కూలికిపోతూ, నన్ను కాపాడుతూ వుండెను".

(తెలుగు రీడరు; పుట - 73).

---

45. "At different times I opened free schools with native masters to teach Telugu and Hindustani. In 1821 two such began at Kadapa, and two at Masulipatam in 1823. In 1844 I established a free school at Madras, for about eighty English, Telugu, and Tamil pupils." (Some Account of the Literary life of C P. Brown.)

"ఎఱుంబూరు" ను "ఎగ్మూరు" అని ఇంగ్లీషువారు ఉచ్చరింతురని బ్రౌనుదొర, ఈ లేఖ యొక్క ఆంగ్లానువాదములో వ్రాసెను[46].

బ్రౌనుదొర స్థాపించిన "తెలుగుబళ్ళ"లో, విద్యార్థులకు భోజన వసతి కూడ యుండెడిదని తెలియుచున్నది. కడప, మచిలీపట్టణములలోని వీటియందు బాలురు చేరి; తెలుగు, హిందూస్థాని, ఫార్సీ మొదలైన భాషల నభ్యసించెడివారు. ఈ క్రిందిజాబు, అట్టి బడిలో తనకు ప్రవేశమును కల్పింపుడని ఒక విద్యార్థి వ్రాసి కొన్నది. "తమరు నావంటి రిక్తులను చేబట్టి, ధర్మార్థముగా అన్నానకు యిస్తూ, చదువు చెప్పిస్తూ వున్నారని తెలిసినది గనుక, నాయందున్ను దాక్షిణ్యము వహించి, నాకున్ను అన్నానకు యిచ్చి, సంరక్షణ చెయ్యవలెననిన్ని, తమరు ధర్మార్థముగా వుంచిన తెనుగు పాఠశాలలో, నన్ను ప్రవేశపెట్టవలెననిన్ని, వినయ పూర్వకముగా ప్రార్థిస్తున్నాను".

(తెలుగు రీడరు; పుట - 9.)

బ్రౌనుదొర స్థాపించిన బళ్ళలో ఫార్సీ కూడ చెప్పెడి వారనుటకు నిదర్శనముగా, అయోధ్యాపురం కృష్ణారెడ్డి వ్రాసిన లేఖలోనుండి ఉదాహరించు చున్నాను. ఇది ఆతడు బ్రౌనుదొరకు వ్రాసినది.

"తమ సముఖములోకి నన్నురప్పించే ప్రయత్నముచేస్తే, యిక్కడ తమ తోట బంగాళా చెడిపోవునని, మీరు ఆలోచింతురేమో. నా తమ్ముడయిన నారాయణ రెడ్డి అనేవాడు, యేమిపనిలేక వూరికెవున్నాడు, ఫారిషిన్ని తమ బడిలో అభ్యసించినాడు. తమ బంగాళానున్ను తోటనున్ను కాపాడేపాటి శక్తిగలవాడై వున్నాడు".

(తెలుగు రీడరు; పుట - 174, 275).

ఇట్లు పాఠశాలలను స్థాపించియు, తన యొద్ద చదువనెంచిన వారికి ఇంగ్లీషు చెప్పియు, బ్రౌనుదొర తెలుగు వారిలో నూతనతేజము వృద్ధిపొందుటకై కృషి చేసెను. తెలుగు ప్రజలతో కలిసి మెలిసి తిరుగకున్నను, తన సాయము కావలసిన వారి కెప్పుడును బ్రౌనుదొర అందుబాటులోనే యుండెను. ఉద్యోగధర్మము ననుసరించి, జిల్లాలలో తిరుగుట వలన కూడ, ప్రజల మంచిచెడ్డల నాతడు బాగుగా

46. "......which the English pronounce Egmore." (English Translation of the Telugu Reader; Page - 41.)

గ్రహింప గలిగెను పండితుల పాండిత్యము యొక్క లోతు గ్రహింపగలిగెను.[47] లౌకికులైన తెలుగువారు వేగముగా ఇంగ్లీషును నేర్చుకొనుచుండుటను చూచి మెచ్చుకొనెను. తనకు సమకాలికులైన కొందరు పాశ్చాత్యులు భారతీయులను, వారి తెలివితేటలను హేళన చేసిన సందర్భమున; ఆ "దొరల"ను హెచ్చరించుచు నాతడనిన వాక్యములు, బ్రౌనుదొరకు తెలుగువారి విషయమైగల గౌరవాదరములను వ్యక్తము చేయును.

"I do not undervalue the scholarship of the Hindus; with their limited means they have done excellently. Few of us have a moderate acquaintance with their tongues, while thousands of them have a respectable acquaintance with English. If we possessed their patience and determination in acquiring knowledge, we should think less lightly of their proficiency."[48]

ఇట్టి సద్భావమే బ్రౌనుదొరను 'ప్రజల మనిషి'గా చేసెను.

47. "While I was engaged in printing the Dictionaries, and translating the Bible, my pandits steadily proceeded in the task of editing the native authors, preparing telugu commentaries and indexes. Thus there were three separate sets of Brahmans engaged under my roof, which people called "Brown's College" (Some Account of the Literary Life of C.P. Brown)

48. Telugu-English Dictionary; 1852; Preface. Page-IV.

BIBLIOGRAPHY

Brown's Works :

Prosody of the Telugu and Sanscrit languages explained - Madras, 1827.

The verses of Vemana - Madras, 1829.

A familiar analysis of Sanscrit prosody - London, 1837.

A new Telugu version of the Gospel according to St. Luke - Madras, 1838.

A grammar of the Telugu language - Madras, 1840; 1857.

Memoires of Hyder and Tippoo (Translated fiom Marathi) Madras, 1849.

Cyclic tables of Hindu and Mahomedan chronology, regarding the history of the Telugu and Kannadi countries - Madras, 1850.

An Ephemeris (1751–1850), Madras, 1850.

The Telugu Reader, being a series of letters, private and on business, police and revenue matters, with an English translation; notes explaining the grammar and a little lexicon. Madras, 1852.

English translations of the exercises and documents printed in the Telugu Reader. Madras, 1852.

Analysis of the words in the first chapter of the Telugu Reader. Madras, 1852.

A little lexicon - Madras, 1852.

A Catalogue of irregular verbs in the English language *Madras, 1852.*

The Telugu — English dictionary - Madras, *1852; 1903.*

The English — Telugu dictionary - Madras, 1852; 1895.

The Zillah dictionary - Madras, 1852.

Vakyavali - Madras, 1852.

Three Treatises on Mirasi rights (Edited) - Madras, 1852.

Dialogues in Telugu and English (Second edition) - Madras, 1853. (The same in Tamil, Kannada and Hindustani)

The wars of the Rajas (Telugu original, with English translation) - Madras, 1853.

Disputations on village business (Telugu originals, with English translation) - Madras, 1855.

Popular Telugu tales - Madras, 1855 - (Telugu original, with English translation)

A Titular memory - London, 1861.

Carnatic chronology - London, 1863.

Sanscrit prosody and numerical symbols explained. London, 1869.

Articles, Notices etc :—

'On the proportions of statues' — The Asiatic Journal. London, Nov. 1828. (Page - 596)

Essay on the language and literature of the Telugus - The Madras Journal of literature and Science (Vol - X) Madras, July - Oct, 1839. (Pages. 43–59, 360–367)

Essay on the Creed, Customs and Literature of the Jangams. (Vol XI), Madras, 1840. (Also The Journal of the Royal Asiatic Society. Vol - V. N. S. 141 - 146.) London, 1871.

Notices of some Roman Catholic books existing in the Telugu language (Vol. XII. P. 5) Madras, 1840.

On Malabar, Coromandel, Quilon. (The Journal of the Royal Asiatic Society - N. S. Vol. V, 1871 - P. 147-148)

On the Numerals of Balaam's name. (Page - 722) The Christian Observer, London, 1847 (December)

Notices of Books and Authors mentioned in the Preface to Telugu - English Dictionary - Madras, 1852.

Translation of a Mahratta Document Account of the Tribes of Mahratta Brahmans. No. 851 of the Mackenzie Collection.

In Sanscrit — The Book of Psalms and the Book of Proverbs in metre. (Reprinted in Telugu character, from originals) published in Bengal in the Nagari Script

Some Account of the Literary Life of C. P. Brown. London, 1866.

Translations done as Persian and Telugu Translator to the Government of the East India Company.

Other Works :

Arden, A. H. — A Progressive Grammar of the Telugu language, Madras, 1873.

Bowrey, Thomas — Countries round the Bay of Bengal. Cambridge, 1905.

Bradshaw, John — Sir Thomas Munro, Oxford, 1894.

Brown, Hilton — The Sahibs. London, 1948.

Brown, William — A Grammar of the Gentoo language. Madras, 1817.

Buchanan, Dr. Cladius — The Star in the East. New York 1809.

— Christian Researches in Asia. London, 1840.

Buchanan, F. H. — A Journey from Madras. London, 1807.

Burnell, A. C. and Yule, H. — A Glossary of Anglo-Indian Colloquial words and phrases. London, 1886.

Caldwell — A Comparative Grammar of the Dravidian languages. Madras, 1855, 1875.

Campbell, A. D. — A Grammar of the Telugu language. Madras, 1816, 1820, 1849.

Campbell, Sir George — Memoirs of my Indian career. London, 1893.

Campbell, Rev. William — British India. London, 1858.

Carey, Dr. William — A Grammar of the Telinga language. Serampore, 1814.

— Serampore Letters.

Carey, W. H. — The good old days of Honorable John Campany. Simla, 1882.

Chesney, Sir G — Indian Polity. London, 1894.

Christian Biography (Religious Grace Society)

Dubois, Abbe J. A. — Hindu Manners, Customs and Ceremonies, Oxford, 1906.

Dutt, Romesh — Economic History of British India. London, 1902.

— India in the Victorian age. London, 1904.

Elliot, Sir H. M. — The History of India as told by its own historians (1867–1877)

Foster, Sir William — Early English Travellers in India. 1921.

— The English factories in India (1637–1641). 1942.

Frazer, R. W. — British Rule in India. New York, 1897.

Griffiths, Sir Percival — The British impact on India. London, 1952.

Hamilton, Captain Alexander — A new account of the East Indies. Edinburgh, 1727.

Heber, Dr. Raginald — Narrative of a Journey. Philadelphia, 1829.

Howitt, W. — Colonization and Christianity. London, 1838.

Hunter, W. W. — A History of British India. London, 1899.

Jones, Sir William — Complete Works (8 Vol.) London, 1799-1801.

Kaye, Sir J. W. — History of Christianity in India. London, 1845.

— The Administration of the East India Company, London, 1853.

— Lives of Indian officers. London, 1904. (New Edition)

Keith A. B. — Speeches and documents on Indian policy (1750–1921). London, 1922.

Kincaid, Dennis — British Social life in India. London, 1939.

Leonowens, A. H. — Life and Travel in India. Philadelphia, 1884.

Marshman, J. C. — Life and Times of the Serampore Missionaries. London, 1859.

Master, Streynsham — The Diaries. London, 1911.

Memorial Sketches of the Rev. David Brown. London, 1816.

Penny, Rev. Frank — The Church in Madras.

Prinsep, J. T. — Essays an Indian Antiquities.

Roberts, (Miss) Emma — Scenes and Characteristics of Hindustan. London 1835.

Roberts, F. S. R. — Forty one years in India. London, 1908.

Sankaranarayana, P. — An English - Telugu Dictionary. Madras, 1928.

Shipp, John — Memoris, New York, 1890.

Simeon, Rev. Charles — Memoirs, New York, 1859.

Smith (Captian) — System of Government in India.

The Bible in Everyland, 1860.

The Dictionary of National Biography. London.

Thomson, E. J. — Rise and fulfilment of British rule in India. London, 1934.

Thomson, George — Lectures on British India.

Wheeler, J. T. — India under British rule. London, 1886.

Willson, Beckles — Ledger and Sword. New York, 1903.

Wilson, Horace Hayman — A glossary of Judicial and Revenue terms. London, 1855.

Wilson, R. S. — The Indirect effect of Christian Missions in India. 1928.

Woodall, W. L. — William Carey of India. New York, 1951.

Catalogues, Reports, Journals Etc.

A Catalogue Raisonnee of Oriental Manuscripts - Madras, 1857.

A Descriptive Catalogue of Mackenzie's Collections, with his life (Second Edition) Madras, 1882.

A Descriptive Catalogue of the Telugu Manuscripts in the Govt. Oriental Manuscript library - Vol, IX - Madras, 1947.

A Descriptive and Historical Account of the Godavery District in the Presidency of Madras (Henry Morris) - London, 1878.

Gentleman's Magazine - London, 1788.

Imperial Gazetter of India - Provincial Series - Madres I, Madras, 1908.

Journal of the Royal Asiatic Society (London) 1834, 1835, 1836, 1885.

Lord Macaulay's Minute of Dissent (2-2-1835)

Notes on and Extracts from the Government Records of Fort St. George - 1871.

Report from Select Committee on the affairs of the East India Company - Vol VI - 1832.

Report (36th) of the British and Foreign Bible Society.

Sir Thomas Munro's —

Minute on the Study of Native languages (7-11-1823)
Minute on Native Education. (10-3-1826)
Minute on Promotion of Natives (27-4-1827)

The Asiatic Journal (London - 1818, 1821, 1828, 1835,1837.)

The Madras Journal of Literature and Science.

The Madras Journal of Education (1868)

The Madras Government Gazette Extraordinary (9 July, 1827)

తెలుగు పుస్తకములు :

కాశీయాత్ర చరిత్ర — ఏనుగుల వీరస్వామయ్య (దిగవల్లి వేంకట శివరావుగారి తృతీయ ముద్రణము 1941.)

చాటుపద్యరత్నాకరము

తెలుగు మెఱుగులు — వేటూరి ప్రభాకర శాస్త్రిగారు.

తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము — కొత్తపల్లి వీరభద్రరావు

మనుచరిత్ర — అల్లసాని పెద్దన (బ్రౌనుదొర ప్రోత్సాహమున జూలూరిఅప్పయ పండితుని వ్యాఖ్యతో 1851 లో అచ్చయినది.)

ముసలమ్మ మరణము — కట్టమంచి రామలింగారెడ్డిగారు.

లంకా విజయము (రావణ దమ్మీయము) — పిండిప్రోలి లక్ష్మణకవి.

వసుచరిత్ర — భట్టుమూర్తి (రామరాజ భూషణుడు) — (బ్రౌనుదొర ప్రోత్సాహమున జూలూరి అప్పయ పండితుని వ్యాఖ్యతో 1844 లో అచ్చయినది)

వైదర్భీపరిణయము — మచ్చా వేంకటకవి.

పత్రికలు మొదలైనవి :

ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక (పరీధావి, మార్గశీర్షము)

ప్రతిభ (గిడుగు వేంకట రామమూర్తిగారి స్మారక సంచిక; సంపుటి_4)

భారతి, స్రవంతి మొదలైన పత్రికలలోని వివిధ వ్యాసములు.

అనుబంధము

సి. పి. బ్రౌన్ చిత్రపటము కొరకు చాల ప్రయత్నములు చేసితిని. మన దేశములోను, పాశ్చాత్య దేశములలోను కూడ నది లభింపలేదు. మన దేశమునుండి 1960 లో, బ్రిటిష్ హై కమిషనర్‌గారి ద్వారా కూడ ప్రయత్నించితిని. కాని లాభము కలుగలేదు. ఆ సందర్భములోని లేఖలను కొన్నింటి నిట చూపుచున్నాను. అప్పుడు హై కమిషనర్‌గా, ది రైట్ ఆనరబిల్ మాల్కొలం మేగ్డనాల్డ్‌గారున్నారు.

2 King George's Avenue,
New Delhi,
22nd April, 1960.

Dear Dr. Veerabhadra Rao,

Thank you for your very kind letter of April 11th, I enjoyed meeting you the other evening at Gwyer Hall, and hearing about your writings. I was particularly interested to learn of your book about Charles Philip Brown.

I am at once getting on to the job of trying to trace a photograph of him. I may not be successful, but I shall do my best. When I know the result I shall write to you again.

With all good wishes

Yours sincerely,
(Sd.) Malcolm MacDonald.

దీని తరువాత, 'బ్రిటిష్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్' వారి వద్దనుండి బ్రౌనుదొర చిత్రపటమునకై ప్రయత్నించుచున్నట్లు జాబు వచ్చినది.

British Information Services,
Office of the U. K. High Commissioner in India,
Chanakyapuri,
New Delhi - 21.
27th April, 1960.

Dear Dr. Rao,

The High Commissioner has asked me to see whether we can obtain for you a picture of Charles Philip Brown.

This is to let you know that we have written to London with a request for a portrait, if one is available.

You will be informed of the outcome of this request as soon as we hear ourselves.

Yours sincerely,
(Sd.) R. W. Boxter.
(Editor-in-Chief)

ఈ జాబు తరువాత కొంత ఆశ కలిగినది. కాని తుదకు లాభము లేకపోయినది. ఈ విషయమును పై 'సర్వీసెస్' వారు, క్రింది లేఖలో నిట్లు తెలిపిరి.

British Information Services,
Office of the U. K. High Commissioner in India.
Chanakyapuri,
New Delhi-21,
30th May, 1960.

Dear Dr. Rao,

With reference to your letter of April 11 and mine of April 27:

I have just heard from the Central office of Information, London, to the effect that they have tried all likely sources including the Royal Asiatic Society, the India Office Library, various branches of London University and the national Portrait Gallery, but unfortunately have not been able to find any picture of Charles Philip Brown.

I am sorry we have not been able to help.

Yours sincerely,
(Sd.) R. W. Boxter,
(Editor-in-Chief)

ఈ విధముగా ప్రయత్నము లన్నియు వమ్మైనవి. తరువాత నేను లండను వెళ్ళినప్పుడు ప్రయత్నించితిని. అమెరికాలో ప్రయత్నించితిని. స్థానిక పత్రికలలో దీనిని గూర్చి ప్రకటించితిని. లాభము లేక పోయినది. కాని, బ్రౌనుదొర యొక్క సోదరి సంతతి ఇంకను ఐర్లండులో కొందరున్నట్లు తెలిసినది. అక్కడ కూడ ప్రయత్నించుచున్నాను. ముందు ముందు బ్రౌనుదొర చిత్ర పటము దొరకవచ్చునను ఆశలేకపోలేదు. అంత వరకు, అతని యశఃకాయమే మన ముందుండునది.

అ ను బం ధ ము II

బ్రౌనుదొర గ్రంథములు : అచ్చు పుస్తకముల ప్రథమ ముద్రణ ముఖ పత్రములు (ఛాయా బింబములు)

A

GRAMMAR

OF THE

TELOOGOO LANGUAGE,

COMMONLY TERMED THE GENTOO,

PECULIAR TO THE HINDOOS INHABITING THE NORTH EASTERN PROVINCES

OF THE

INDIAN PENINSULA.

BY A. D. CAMPBELL,

OF THE

HONORABLE EAST INDIA COMPANY'S CIVIL SERVICE

ON THE

MADRAS ESTABLISHMENT,

MEMBER OF THE BOARD OF SUPERINTENDENCE

FOR THE

COLLEGE OF FORT St. GEORGE.



MADRAS.

Printed at the College Press.

By M. Sashachellum.

1816.

276 సి. పి. బ్రౌ న్

CYCLIC TABLES

OF

HINDU AND MAHOMEDAN

CHRONOLOGY,

REGARDING THE HISTORY OF

THE TELUGU AND KANNADI COUNTRIES.

TO WHICH ARE ADDED THE

GENEALOGIES OF PARTICULAR HINDU FAMILIES, WITH ESSAYS ON VARIOUS MATTERS OF ENQUIRY.

PREPARED BY

CHARLES PHILIP BROWN,

MADRAS CIVIL SERVICE, MEMBER OF THE COLLEGE BOARD, TELUGU TRANSLATOR TO GOVERNMENT, &c.

MADRAS:

PRINTED BY REUBEN TWIGG AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS, CHURCH STREET, VEPERY.

1850.

CYCLIC TABLES,

EXPLAINING THE DATES USED IN

HINDU AND MAHOMEDAN CHRONOLOGY:

REGARDING THE

HISTORY OF THE TELUGU AND CANARESE COUNTRIES.

PREPARED BY C. P. BROWN,

MADRAS CIVIL SERVICE,

TELUGU TRANSLATOR TO GOVERNMENT, &c.

A. D.	Sálivâhana Sacam.		Title	Notes.
Probable.	True.	*Variation.*		
967	889		1 Prabhava	Contractions of Sanscrit epithets used in these Ta-
968	890		2 Vibhava	bles.
969	891		3 S'ucla	S. Srī *meaning* 'His Grace.'
970	892		4 Pramodúta	D. Dēva 'Noble.'
971	893		5 Prajótpatti	M. Maha 'Great.'
972	894		6 A'ngírasa	R. Raja, Raya, Râyalu 'Prince, King. Baron.'
973	895		7 Srímukha	P. Pratápa 'Illustrious.'
974	896		8 Bháva	N. Náyac Lord.
975	897		9 Yuva	V. Vīra Honorable.
976	898		10 Dhátu	Chac. Chacravarti, Emperor.
977	899		11 I's'wara	
978	900		12 Bahudhánya	
979	901		13 Pramádi	
980	902		14 Vicrama	Kālachurya Chac. R. Murāri-Sovi D. ruler of Kalyā-
981	903		15 Vishu	nam, capital of (Soonda) the Koontala Désam.
982	904		16 Chitrabhánu	
983	905		17 Swabhánu	
984	906		18 Tárana	
985	907		19 Pārthiva	Year 4086 of the KALI ÆRA.
986	908		20 Vyaya	
987	909		21 Sarvajit	Year 377 of the HEJIRA.
988	910		22 Sarvadhári	Banavasí, a city in the Sunda country, was ruled by
989	911		23 Viródhi	Tailapa D, son of VRD, who was son of Kámi
990	912		24 Vicriti	DR.
991	913		25 Khara	
992	914		26 Nandana	
993	915		27 Vijaya	
994	916	915	28 Jaya	These two Titles frequently change places
995	917		29 Manmatha	Káláchurya Bhuja Bala Chacravarti, Murári Sódi DR
996	918		30 Durmukhi	Note regarding the column of Variations.
997	919		31 Hévilambi	Usually the Titles are quoted correctly, according
998	920		32 Vilambi	to the regular SS. numeral: but occasionally the
999	921		33 Vicári	numeral varies.
1000	922		34 Sárvari	
1001	923		35 Plava	Year 100 of the KOLLAM ÆRA.

THE

ZILLAH DICTIONARY,

IN THE

ROMAN CHARACTER:

EXPLAINING THE VARIOUS WORDS

USED IN BUSINESS

IN INDIA.

BY

CHARLES PHILIP BROWN,

OF THE MADRAS CIVIL SERVICE, MEMBER OF THE COLLEGE BOARD, ETC.



MADRAS.

PRINTED BY D. P. L. C. CONNOR, AT THE CHRISTIAN KNOWLEDGE SOCIETY'S PRESS
CHURCH STREET, VEPERY

1852.

CARNATIC CHRONOLOGY.

THE HINDU AND MAHOMEDAN

METHODS OF RECKONING TIME

EXPLAINED:

WITH ESSAYS ON THE SYSTEMS;
SYMBOLS USED FOR NUMERALS, A NEW TITULAR METHOD OF MEMORY,
HISTORICAL RECORDS; AND OTHER SUBJECTS.

BY CHARLES PHILIP BROWN,

Member of the Royal Asiatic Society; late of the Madras Civil Service, Telugu Translator to Government; Senior Member of the College Board, &c.; Author of the Telugu Dictionaries and Grammar, &c.

—:—

LONDON:
SOLD BY BERNARD QUARITCH, 15, PICCADILLY.

1863.